Volume XVII
No. 3

13th August 1958
(Wednesday)

ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Part II—Proceedings other than Questions and Answers.

Contents.

	PAGES
Point of information re : Supply of Copies of the Hanumanth Rao Committee Report	125
Business of the House	125
Privilege Motion re: Remarks alleged to have been made by the Chief Minister at Koilkuntla — Not admitted	127
Paper laid on the Table of the House — Finance Accounts of the Government of Andhra for the year 1955-56 and the Audit Report, 1956	132
Motion on Address by the Governor	133

NOTE :— * At the commencement of the speech denotes confirmation not received in time from the Member.

PRINTED BY B. V. S. [illegible] FOR THE DIRECTOR, GOVT. [illegible]

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

(Part II — Proceedings other than Questions and Answers)

OFFICIAL REPORT

Third Day of the Seventh Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 13th August, 1958.

The House met at Half Past Eight of the Clock.

(*MR. SPEAKER IN THE CHAIR*)

QUESTIONS AND ANSWERS

(See Part I)

Point of Information Re: Supply of Copies of the Hanumantha Rao Committee Report.

శ్రీయమ్. సత్యనారాయణరాజు, (చీపురుపల్లి-జనరల్): అధ్యక్షా, హనుమంత రావు కమిటీ రిపోర్టును సభ్యులకు అందజేస్తారా ?

రెవిన్యూమంత్రి (శ్రీ కె. వెంకటరావు): అధ్యక్షా, ఆ రిపోర్టు సిద్ధంగానే ఉంది. సభ్యులకు ఇవ్వాళో రేపో అందజేయబడుతుంది.

BUSINESS OF THE HOUSE

శ్రీ కె. ఎల్. నరసింహారావు (ఎల్లందు - జనరల్): అధ్యక్షా ! నేను నాల్గు రోజులనుండి చూస్తున్నాను. మీకు, ముఖ్యమంత్రిగారికి మధ్యనున్న స్థలములో ఎవరో కుర్చీలో కూర్చొనివుంటున్నారు. వారు ఎవరో తెల్పుతారా ?

Mr. Speaker : The hon. Deputy Chairman of the Legislative Council has come here. So, we all welcome him here and we are all glad. He is sitting and nothing how we are conducting the proceidngs of the House.

[13th August, 1958

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం): వారు ఆ విధంగా కూర్చుంటే మాకు అభ్యంతరం లేదు కాని సభాసాంప్రదాయాలకు అది మంచిది అనిపించుకోదేమో! స్పీకర్ గ్యాలరీ - గవర్నరు గ్యాలరీలో కూర్చోపెడితే బాగుంటుంది. లేదా, మరొక గ్యాలరీని ప్రత్యేకంగా స్పీకర్ గారికి ఇటుప్రక్క కట్టిస్తే బాగుంటుందేమో ఆలోచిస్తారా?

మిస్టర్ స్పీకర్: ఇదివరలో కేంద్రప్రభుత్వమంత్రులు, మద్రాసు మంత్రులు, Hon'ble Speaker of Mysore Legislature వచ్చినపుడు ఇక్కడనే కూర్చోబెట్టినాము. ఇంతకంటె better arrangements చేయడానికి వీలుంటే చూస్తాము.

శ్రీ పి. సుందరయ్య: ఇదివరలో ఇట్టి పరిస్థితి వచ్చినపుడు protest చేస్తే బాగుండదని ప్రతిపక్షానికిచెందిన అన్ని పక్షాలవారము ఒక నిర్ణయానికి వచ్చాము.

మిస్టర్ స్పీకర్: నేనువచ్చిన తరువాతనేనా?

శ్రీ పి. సుందరయ్య: తమరు వచ్చిన తరువాతనే. అప్పట్లో protest చేయ దలచుకోలేదు. అయితే ప్రతి పర్యాయం ఇట్లే జరుగుతుంటే మర్యాదగా ఉండదు. పార్లమెంటులో ప్రత్యేకంగా President's Gallery అని ఉన్నది.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: ఇక్కడ స్థలం లేకపోవడంవల్ల inadequate arrangements ఉన్నవి. పార్లమెంటులో వేరే Speaker's gallery అని, President's gallery అని ఉన్నది. అది అందమైన భవనం; అందుకే ప్రత్యేకంగా కట్టబడ్డది. అక్కడ space ఉన్నది. కాబట్టి క్రిందనే rooms మాదిరి కట్టారు. ఇక్కడమీదా అటు ప్రక్కన కడితే బాగుంటుందేమో పరిశీలించవచ్చును.

Mr. Speaker: We shall examine and try to make better arrangements.

శ్రీ పి. సుందరయ్య: Speaker's gallery అక్కడా పైనేవుంది; ఇక్కడా పైనేఉంది.

Mr. Speaker: I shall put it before the Business Advisory Committee.

శ్రీ జి. నరసింహమూర్తి: (అమలాపురం-జనరల్): క్రితం సమావేశంలో కేరళమంత్రులు వచ్చినారు; వారిని ఎక్కడ కూర్చోబెట్టినారు?

మిస్టర్ స్పీకర్: వారుకూడా ఇక్కడనే కూర్చున్నారు; ఎవరు వచ్చినా ఒకటే.

శ్రీ ఎన్. వెంకయ్య: (అద్దంకి): శాసనసభ రూల్సు ఇంగ్లీషులో పంచిపెట్టినారు? తెలుగులోకూడా పంచిపెట్టే ఏర్పాట్లు చేస్తారా?

మిస్టర్ స్పీకర్ : చేస్తాము వీలైనంత తొందరగా.

వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఒక Privilege motion ఇచ్చినారు.

PRIVILEGE MOTION RE · REMARKS ALLEGED TO HAVE BEEN MADE BY THE CHIEF MINISTER AT KOILKUNTLA.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి). ది 12—8—58 వ తేదీన శాసనసభలో కోవెలకుంట్ల నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీ బి వి. సుబ్బారెడ్డిగారు గౌరవ ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు "కోవెలకుంట్లలో ప్రసంగిస్తూ గాడిదలకు మేతవేసి ఆవులను పాలు ఇమ్మంటే ఇస్తవా" అని తమ్ము నిందించారని ఆరోపించగా అందుపై ముఖ్యమంత్రిగారు తాము బి. వి. సుబ్బారెడ్డిగారిని వ్యక్తిగతంగా అనలేదని ఏ పార్టీకి చెందని స్వతంత్ర సభ్యులను శాసనసభకు ఎన్నుకొన్నారనే దానిని ఉద్దేశించి మాత్రమే అన్నానని విశదపరచారు. దానినిబట్టి స్వతంత్ర శాసనసభ్యులను గాడిదలతో పోల్చడం కాని, అనడంకాని స్వతంత్ర శాసనసభ్యుల హక్కులకు గౌరవ భంగాన్ని కలిగించడం, కించపరచడమే అవుతుంది కావున తాము తగుచర్య తీసుకొని శాసనసభ్యుల హక్కును, గౌరవాన్ని తన్మూలంగా శాసనసభా గౌరవాన్ని రక్షించ గోరుతున్నాను. ఇది నా Privilege motion.

మిస్టర్ స్పీకర్ : చదివినారుగదా! చాలును. నిన్న గాడిదలు, కుక్కలు వరకు రాలేదు, Sri B. V. Subbareddi in his speech yesterday made a very irrelevant and confused attack on the Chief Minister. Therefore, I had to stop it. Except that, there is nothing else. ఆయన అన్నదేమో తెలియదు ; ఎక్కడ అన్నారో తెలియదు. నన్ను ఏదో అన్నారని ఈయన అంటే, మిమ్మల్ని అనలేదు అని ఆయన అన్నారు. ఏదో ఓట్లు ఇవ్వడము విషయమై అన్నానని అన్నారు. నిన్న గాడిదలు ప్రస్తావన ఏమీ రాలేదు. I am ruling this as out of order.

శ్రీ కె. యల్. నరసింహారావు : ఈ విషయమై ముఖ్యమంత్రిగారు నిన్న ప్రకటన చేశారు. "మిమ్మల్ని పేరుపెట్టి అన్నానా, వ్యక్తిగతంగా అన్నానా, మొత్తం ఉపన్యాసంలో మీపేరు ఎక్కడైనా వచ్చిందా, స్వతంత్రులను ఎన్నుకోవడం విషయమై అన్నాను" అని చెప్పారు. అవసరమైతే పార్టుహాండులో వ్రాసుకున్న విలేఖరులున్నారు. వారినుంచి సమాచారం తీసుకోవచ్చును. ముఖ్యమంత్రిగారు అనలేదని చెప్పి reject చేయడం సరిఅయినదికాదని మనవిచేస్తున్నాను. అదికాక స్వతంత్రులను ఎన్నుకోకూడదని స్వతంత్రులు గాడిదలని అనే అధికారం సంజీవరెడ్డిగారికి ఉన్నదా? అని అడుగుతున్నాను. ఎన్నుకున్న ప్రజలను దూషిస్తున్నారు అన్నమాట. ఎన్నికల సమయంలో వారికి ఓట్లు ఇవ్వకూడదని చెప్పడం వేఱు. దీనివల్ల సభహక్కులకు, సభ్యుల హక్కులకు భంగం కలుగుచున్నది. దీనిని అంగీకరించాలని అభిప్రాయపడుతున్నాను.

శ్రీ ఎన్ పి. చెంగల్రాయనాయుడు (వేపంజేరి) On a point of order, Sir, కొంచంగా చెప్పడానికి బదులు ఉపన్యాసం ఇస్తున్నారే—ఇవ్వవచ్చునా ?

మిస్టర్ స్పీకర్ : ఇవ్వకూడదు.

శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం). On a point of order, Sir, అసలు విషయం కోవెలకుంట్లలో ముఖ్యమంత్రిగారు నిందించారా, లేదా అన్నది కాదు. ఏ నియోజకవర్గంలోని వోటర్లకైనా తమకు ఇష్టం వచ్చిన అభ్యర్థిని ఎన్నుకునే హక్కు ఉన్నది, అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థిని మాత్రమే ఎన్నుకోవాలని లేదు. అధికార పక్షానికి చెందిన అభ్యర్థిని ఎన్నుకొనని నియోజకవర్గాలలో ఏ అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేయము అని ప్రభుత్వం కాని, మంత్రులు కాని అంటే ప్రజాస్వామిక ప్రాథమిక సూత్రానికే భంగం కలుగుతుంది. ప్రజాస్వామిక మూలసూత్రానికి వ్యతిరేకమైన చర్యను ముఖ్యమంత్రి తీసుకొనడం తీవ్రమైన సమస్య తప్పనిసరిగా దీనిని చర్చించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : నిన్న అంతా wrong approach జరిగింది. సభ ముందుకు తెచ్చినది చాలా serious matter. "ముఖ్యమంత్రిగారు ఏదో చెప్పారు. అందులో ఒక గౌరవ సభ్యుని attack చేశారని,' Leader of the House మీద మరొక Hon'ble Member తెచ్చిన ఆరోపణ. ఇందులో అసలు Leader of the House కు privilege ఉన్నది. అటువంటి ఆరోపణ చేయదలచుకున్నపుడు మామూలుగా చేయవలసింది ఏమిటంటే 'ఫలానా పత్రికలో ఈ విధంగా పడినది, అది నిజమా, అబద్ధమా' అనేది తేల్చుకోవాలి. అది చేయకుండా most objectionable language లో ఉపన్యాసం ప్రారంభించడం చాలా తప్పు. నిన్న జరిగినదంతా irrelevant. బి. వి సుబ్బారెడ్డిగారి ఉపన్యాసం—దానికి ఏమి సమాధానం ఇచ్చినది నాకు అవసరం లేదు- అంతా irrelevant. I, as the Speaker, give my ruling that the whole discussion yesterday was irrelevant. There is no matter for privilege in this. I disallow this motion.

శ్రీ పి. సుందరయ్య : Privilege motion ను rule out చెసినారు; ఆ విషయం సరే. Rule out చేస్తూ తమరు కొంత *obiter dicta* గా చెప్పినారు. Leader of the House ను గురించి వారు చేసిన ప్రసంగాలను గురించి ఎవరైనా—

మిస్టర్ స్పీకర్ : Leader of the House అయినా సరే Leader of the Opposition అయినా సరే ఎవరైనా ఒకటే. Serious గా దానిని తీసుకోవాలి.

శ్రీ పి. సుందరయ్య: సరే. Leader of the House అయినా Leader of the Opposition అయినా, మంత్రి అయినా శాసనసభ్యుడైనా—ఎవరైనా శాసన సభా వేదికలో మాట్లాడేటప్పుడు ఒకే రకమైన హక్కులు కలిగిఉంటారు. ఎవరికి

ఇందులో ప్రత్యేకమైన privileges ఉండవు. మన రూల్సు ఆ విధంగా ఉన్నాయి. ప్రత్యేకమైన privileges ఎవరూ కోరుతారని కూడా నేను అనుకోవడంలేదు. Leader of the House అయినా Leader of the Opposition అయినా మరెవ్వరైనా శాసనసభ బయట చేసిన ప్రసంగం ఒక సభ్యుని గౌరవానికి, సభ గౌరవానికి భంగంగా ఉందని అన్నపుడు పత్రికలనుంచి చదివి ఏ విధంగా గౌరవభంగం అవుతుందో చెప్పాలి అన్నారు. పత్రికలలోని వార్తలు నిజం కాకపోవచ్చును. పత్రికల వార్తలే యథార్థం కాకపోవచ్చునని ఇదివరలో రూలింగ్సు కూడా ఇచ్చారు. పత్రికలలో వచ్చినా పార్టీ పత్రికలు అంటారు. పార్టీ పత్రికలు కానివేవో నాకు తెలియదు. "విశాలాంధ్ర" కమ్యూనిస్టు పార్టీ పత్రిక అయితే, "ఆంధ్రప్రభ", "ఆంధ్రపత్రిక" కాంగ్రెసు పార్టీ పత్రికలు. అదీకాక ఇక్కడ గౌరవ సభ్యుడు తన knowledge లో ఉండి తాను స్వయంగా విన్న విషయాలను గురించి చెబుతున్నారు. స్వయంగా విన్న విషయాలని చెబుతున్నపుడు పత్రికలలోనుంచి quote చేయమని అంటే ఎట్లా? ఒకరు మర్యాదగా ఉంటే రెండవవారూ మర్యాదగా ఉంటారు. మర్యాద అనేది రెండు పక్షాల వారికి చెందినది. ఇంతకీ ఈ విషయం పత్రికలలో కూడా వచ్చినది. "గోల్కొండ" వంటి కాంగ్రెసు పత్రికలలో కూడా వచ్చినది. పత్రికలలో పడిన దానినిబట్టి, నేను లేకపోయినా మా సభ్యులు note చేసుకున్న దానినిబట్టి, సంజీవరెడ్డిగారు వ్యక్తిగతంగా అనకపోయినా, general గా కాంగ్రెసు పార్టీ అభ్యర్థులను ఎన్నుకొనకుండా స్వతంత్రులను ఎన్నుకోవడం "గాడిదలకు గడ్డివేసి ఆవును పాలు ఇమ్మంటే ఎట్లా ఇస్తుంది" అన్నట్లు తెలుస్తున్నది. ఫలానా శాసనసభ్యుడు "గాడిద" అని అనకపోయినా అందులో వున్న implication తెలుస్తూనే ఉంది. స్వతంత్ర సభ్యుణ్ణి ఎన్నుకున్న ప్రజలు ఏవో పనులకోసమై వచ్చినపుడు ఏదో రాజకీయ పార్టీకి చెందినవారిని ఎన్నుకొనండి, గాడిదలవంటి స్వతంత్ర పార్టీవారిని ఎన్నుకొనవద్దు అంటే పరోక్షంగానైనా స్వతంత్ర శాసనసభ్యునిపై అభాండాలు వేయడమే అవుతుంది. ముఖ్యమంత్రిగారు వ్యక్తిగతంగా అనలేదు; ముఖ్యమంత్రి హోదాలో అనలేదు, కాంగ్రెసు నాయకునిగా అన్నాను అన్నట్లు తెలుస్తున్నది. ముఖ్యమంత్రి హోదాను, కాంగ్రెసు నాయకుని హోదాను ఈ సందర్భంలో విభజించడం న్యాయం కాదు.

Sri E. Ayyapu Reddi (Nandikotkuru - General): We are not able to follow on which subject the Leader of the opposition is speaking.

శ్రీ పి. సుందరయ్య: ఈ ప్రివిలేజ్ మోషన్ rule out అయినప్పటికినీ, "ముఖ్యమంత్రిగా అనలేదు, కాంగ్రెసు నాయకునిగా అన్నాను, అందుచేత నాకు బాధ్యత లేదు" అనడం పరోక్షంగా శాసనసభ్యులపై అభాండాలు వేయడం అవుతుంది. ఇది సవ్యమైన మార్గం కాదని, అనేక చిక్కులకు దారితీస్తుందని చెప్పకతప్పదు.

Sri E. Ayyapu Reddi : We are not able to follow the Leader of the Opposition as to on what topic he is speaking. The hon. Speaker has already ruled out the privilege motion Yesterday the whole subject was discussed ..

Mr. Speaker : Mr. Ayyapu Reddi will please take his seat.

Sri P. Venkatasubbayya : (Rajamepet-Reserved) On a point of clarification, Sir.

Mr. Speaker : No clarification now. Please sit down.

Sri B. V. Subba Reddi : (Koilakuntla) On a point of order, Sir. I take exception to the remark of the hon. Speaker that my statement was an irrelevant one, because I am a practising lawyer and I know what is relevant and what is not relevant. I take objection to the remarks of the hon. Speaker. Then, there is another point. Sri N. Sanjeeva Reddi was saying that he went to Koilkuntla in his individual capacity as a Congress Leader. But, I cannot understand why the police, the armed reserve police, and a number of officials, all of them, came along with him if he came in his individual capacity. He came as Chief Minister escorted by them and he made the remark. I feel, and every Member of this House feels equally as myself, that the privileges have been violated by such a speech.

Mr. Speaker : Thank you. Let us proceed to the next item on the agenda.

Sri P. Venkatasubbayya : Since you have allowed him, please allow me also to speak on a point of clarification.

Mr. Speaker : No.

Sri P. Venkatasubbayya : I will cite an incident which happened in the Madras Legislative Assembly.

Mr. Speaker : Please sit down. Otherwise I will ask you to withdraw.

శ్రీ సుబ్బారెడ్డిగారికి ఈ విషయముతో సంబంధం ఉన్నది కనుక వారు ఏదో చెబితే allow చేశాను. ఆయన చెప్పినది irrelevant అని నేను అన్నాను. అందువల్ల ఆయన తన అభిప్రాయము చెప్పారు. ఇతరులు దీనిని గురించి మాట్లాడటానికి అవకాశము ఇవ్వను.

Therefore I do not allow anybody else to speak now.

13th August, 1958]

Sir B. V. Subba Reddi: I have got Express Newspaper cutting with me now.

Sri E. Ayyapu Reddi: Sir, you are giving time and occasion for people who violated your orders. For people who want to raisea point of order or point of information, the Speaker is not giving time. As a matter of fact, when a ruling is given by the hon. Speaker. it has to be obeyed, but those people who have disobeyed your order are given time and occasion. I protest against this type of rulings.

Mr. Speaker: You are committing contempt of the Speaker. You are imputing the Speaker with partiality and improper behaviour. Therefore, will you please withdraw those words, or shall I ask you to get out?

Sri E. Ayyapu Reddi: What is it I have to withdraw?

Mr. Speaker: I do not want to allow such things that the Speaker is allowing some members ....

Sri E Ayyapu Reddi: I have merely brought to the notice of the hon. Speaker that the rulings given by the Speaker are being violated by Members.

Mr. Speaker. You should not talk like that here If you have anything to say, you can talk to me in my Chamber.

Sri E Ayyapu Reddi: I am only bringing to the notice of the hon. Speaker......

Mr Speaker: You must withdraw those words.

Sir E. Ayyapu Reddi: Sir, I have no objection to withdraw those words. I am only bringing to the notice of the Speaker the general feelings of the Members of the House. When the Speaker gives a ruling it has to be obeyed, let it be Leader of the Opposition or the Leader of the House.

Sri P. Sundarayya: Let it be Sri Ayyapu Reddi himself.

Mr. Speaker: I have allowed Mr. Subba Reddi because it is he that raised this subject in the begining. Therefore, there is no point of order now. Let us see when the question comes up again in a proper manner.

Sri E. Ayyapu Reddi: Simply because that it does not come under the ruling given by the Speaker, the very same thing is being

discussed and it is not a different thing. Saying that it does not come under the ruling given by the hon. Speaker, at the same time members are going on repeating it as it pertains to the whole discussion in general.

Mr. Speaker: It is in my discretion to allow, and I have allowed it.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ: ఒక సభ్యుడు "Leader of the Houseను మా ప్రాంతానికి వస్తే, లేక మా గ్రామానికి వస్తే జాగ్రత్త!" అని బెదిరించవచ్చునా?

మిస్టర్ స్పీకర్: అదే మీరు వ్రాసి యిస్తే Privilege motion క్రిందకు వస్తుందేమో చూస్తాను.

శ్రీ ఎన్. పి. చెంగల్‌రాయ నాయుడు: ఒకసారి మీరు రూలింగ్ యిచ్చిన తరువాత దానిని గురించి discuss చేయవచ్చునా?

మిస్టర్ స్పీకర్: వారు మాట్లాడినది నా రూలింగును గురించి కాదు.

Sri M. Nagi Reddi (Macherla): As per your ruling, has Mr. E. Ayyapu Reddi withdrawn the statement?

Mr. Speaker: Yes, he has already withdrawn.

Sri M. Nagi Reddi: Already withdrawn?

Mr. Speaker: Yes.

Sri A. C. Subba Reddi (Nellore): On a point of order, Sir. When the Speaker said that a particular speech is irrelevant, is he going to expunge that from the proceedings!

Mr. Speaker: No.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: అధ్యక్షా మీరు చెప్పినారు కాబట్టి మీరే expunge చేయకూడదా?

Mr. Speaker: You have raised that point and I shall consider it.

PAPER LAID ON THE TABLE OF THE HOUSE.

Finance Accounts of the Government of Andhra for 1955-56 and the Audit Report, 1956.

Sri K. Brahmananda Reddi: Sir, I beg to lay on the Table of the House a copy of the Finance Accounts of the Government of

13th August, 1958]

Andhra for 1955-56 and the Audit Report, 1956, under Article 151 (2) of the Constitution of India.

Mr. Speaker : Paper laid.

MOTION ON ADDRESS BY THE GOVERNOR.

Mr. Speaker : Hon. members will now move the amendments to the motion on Governor's Address.

Sri Vavilala Gopalakrishnayya : Mr. Speaker, Sir, I beg to move :

1. Add the following at the end :

"but regret for not declaring the Telugu as the State Official language."

2. Add the following at the end :

"but regret for not solving the unemployment in the Educated and other youth."

3. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే తెలుగును రాజ్యప్రభుత్వ అధికారభాషగా నిర్ణయించుతూ, ప్రకటించనందుకు విచారించుచున్నాము."

4 తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి

"అయితే హరిజన క్రైస్తవ విద్యార్థులకు తోడుగా యితర బీదవిద్యార్థులకు ఉచితవిద్య యివ్వబడునని తెలియజేయనందుకు విచారించుచున్నాము."

5. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి

"అయితే నిరుద్యోగ నిర్మూలనకు తగు పరిష్కారమార్గాలు సూచించనందుకు చింతించుచున్నాము."

6. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే యన్. జి. ఓ. లకు తాత్కాలిక జీతాల పెంపుదల ప్రకటించనందులకు విచారించుచున్నాము."

7. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి .

"అయితే భూకమతాల గరిష్టప్రమాణం తెలంగాణాలో ఇప్పుడున్నంతవరకు అయినా రాజ్యవ్యాప్తంగా నిర్ణయించనందుకు విచారించుచున్నాము."

Mr. Speaker: Amendments moved.

Sri P. Narsing Rao: Mr Speaker, Sir, I beg to move

8. Add the following at the end.

"but regret to note the omission about the failure of the Government to implement the recommendations of the Hanumantha Rao Committee in toto and the failure of the Government in making arrangements for the timely supply of text books and other course books to the students; and for not mentioning a definite date to bring a bill about the constitution of Panchayat Samithis, Zilla Parishads etc."

Mr. Speaker: Amendment moved.

Sri B. Ranganath Rao: Mr. Speaker, Sir, I beg to move.

9. Add the following at the end:

"but regret to note that the safeguards given to the Linguistic minorities are not properly protected in Educational affairs."

10. Add the following at the end:

"but regret to note that in nominating in Block Panchayat Samithis of Laxettipet and the District Planning and Development Committee, Adilabad, congressites are included which shows the partial attitude of the Government."

11. Add the following at the end:

"but regret to note that the Government is not taking proper and necessary steps to root out the corrupt practices in Administration."

Mr. Speaker: Amendments moved.

Sri A. Yeraku Naidu: Mr. Speaker, Sir, I beg to move:

12. Add the following at the end:

"but regret to note the omission to make mention about the implementation of recommendations made by Sri T. N. Venkata-Subba Reddy Committee for the supply of sugar cane to the sugar factories in the State."

13. Add the following at the end:

"but regret to note that no mention has been made for providing medical relief to rural population in the State."

13th August, 1958]

14. Add the following at the end :

"but regret to note that no mention has been made for the reasons in not taking up the execution of Vamsadhara Project so far."

Mr. Speaker : Amendments moved.

Sri B. Sri Rama Murthy : Mr. Speaker, Sir, I beg to move:

15. Add the following at the end :

"but regret to note the failure of the Government to accept the recommendations of the Hanumantha Rao Committee fully thereby giving rise to a serious situation of strike to begin from 25th of August which will involve about 30,000 workers belonging to various trade unions in the State."

16. Add the following at the end :

"but regret to note the failure of the Government to expedite introduction of a comprehensive Bill fixing up minimum wages in respect of the Agricultural labour in various districts of the State."

17. Add the following at the end :

"but regret to note the failure and incompetency of the Government to impress and prevail upon the Centre for allocation of adequate funds for the Nagarjunasagar Project as also for starting new industries like Fertlizer factory, News print factory etc, besides securing sanction of the Centre for the High level canal of Tungabhadra Project."

18. Add the following at the end :

"but regret to note the failure of the Government to evolve effective and immediate measures for preventing and eliminating wastage in the execution of the Projects and redtapism and corruption in Administration."

19. Add the following at the end :

"but regret to note the undemocratic and authoritarian attitude of the Government in superseding the Tenali Municipality on flimsy and untenable grounds on consideration of party politics thereby striking at the roots of the concept of democracy and self Government in the Local Bodies."

20. Add the following at the end :

"but regret to note the deliberate and purposive introduction of party and group politics in the sphere of Co-operative movement

at the instance and under the inspiration and patronage of the Ministers thereby creating unhealthy and sectarian outlook resulting in untoward incidents in certain places which undermine the basic concept of the Co-operative movement as evidenced by the recent elections to the Central Co-operative Bank, Srikakulam which were adjourned sine die amidst grim scenes of tension of conflict calling for the intervention of the Police force."

21. Add the following at the end:

"but regret to note the recent decision of the Govt. to take the waters of Gosthani reservoir at Thatipudi in Srungavarapukota taluq to Visakhapatnam for the supply of waters to Caltex Oil Refineries, Railway Stations and Vizagapatnam town totally ignoring the ayacut lands in Vizianagaram, Srungavarapukota and Bhimuni taluqs for the purpose of irrigation requirements of which lands the said scheme was originally contemplated and investigated."

22. Add the following at the end:

"but regret to note the failure of the Government to prevent and check the incessant price loot in respect of the Agricultural produce which has been repeating year after year in the process of steep raise of prices between the harvest season and afterwards."

Mr. Speaker: Amendments moved.

Sri Baswa Maniah: Mr. Speaker, Sir, I beg to move.

23. Add the following at the end:

"but regret to note that no mention has been made about the prohibition in Telangana area."

Mr. Speaker: Amendment moved.

Sri Ch. Rajeswara Rao: Mr. Speaker, Sir, I beg to move.

24. Add the following at the end:

"but regret to state that the problem of unemployment in our State was not dealt with in his address."

25. Add the following at the end:

"but regret to state that the problem of Minor Irrigation was not given its due place in his address."

13th August, 1958]

26. Add the following at the end :

"but regret to state that the policy of political discrimination in matter of planning pursued by the Minister and the party in power was not criticised in his address."

27. Add the following at the end :

" but regret to state that the reasons for not implementing the Hanumantha Rao Committee report in full were not given in his address."

28. Add the following at the end :

" but regret to state that the failure of the Government in checking corruption was not dealt within his address."

29. Add the following at the end :

" but regret to state that the taking over of all private Colleges in Telangana area was not given due consideration in his address."

30. Add the following at the end —

"but regret to state that the failure of the Government in getting Text books ready by the time Schools started this year and the failure of the Govarnment in sending sufficient number of teachers to schools was not dealt within his address."

Mr. Speaker: Amendments moved.

Sri P. Chokka Rao. Mr. Speaker, Sir, I beg to move :

31. Add the following at the end—

"but regret to note that no mention has been made as to how much land be extracted from the landlords and distributed among the landless poor peasants."

32. Add the following at the end—

"but regret to state that the existing system of the State into Zilla Parishads is an undemocratic performance to begin with."

33. Add the following at the end—

"but regret to note that the Government is not capable of utilising the full amount of money allotted for the Second Five Year Plan in both the regions."

34. Add the following at the end—

"but regret to note that while on account of drought and heavy rains the crops of Andhra Pradesh seem to be failure in many

13th August, 1958]

districts and the address mentions the programme for an additional production of 5-39 tons."

35. Add the following at the end—

"but regret to note when the prices of raw materials of hand-loom industry rising high day by day and the finished products of the industry accumulating in the godowns without sale depriving livlihood of thousands of weavers, the address did not even touch the matter."

36. Add the following at the end—

"but regret to note that no mention has been made about the supply of electricity to the villages for agricultural purposes since electricity is the kev to the economic development of the State."

37. Add the following at the end—

"but regret to state that no mention was made about the rotten and feudalistic system of the village officers of the hereditary right which is a great, hindrance to the progress of the people of the State.

38. Add the following at the end—

"but regret for not mentioning the introduction of free education upto third form in Telangana area."

Mr. Speaker: Amendments moved.

శ్రీ బసవ మానయ్య : Sir, I move:

39. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే లంచగొండి విధానమును ప్రభుత్వ యంత్రములో అణచనందులకు విచారము."

40. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే పెద్ద ఉద్యోగుల జీతములు తగ్గించనందులకు విచారము."

Mr. Speaker: Amendments moved.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : Sir I move :

41. "తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"రాష్ట్రంలో ఆహార పదార్థములు, జీవితావసర వస్తువుల ధరలు పెరిగినందున ప్రజల యొక్క జీవిత పరిస్థితులు రోజురోజుకు దుర్భరమై పోతున్న విషయం ప్రస్తావించనందుకు."

13th August, 1958]

42. "తీర్మానమునకు చివర యీ క్రింది విషయముగు చేర్చాలి :

"రాయలసీమ, శ్రీకాకుళం జిల్లాలలో అనావృష్టి వల్ల ఏర్పడిన కరువు పరిస్థితులను గురించి, అందుకు ప్రభుత్వం తీసుకొన్న చర్యలను గురించి ప్రస్తావించనందులకు."

43. తీర్మానమునకు చివర యీ క్రింది విషయము చేర్చాలి :

"ప్రభుత్వ పరిపాలనలో ఆనాటికానాడు పెచ్చు పెరుగుతున్న పక్షపాత వైఖరిని గురించి ప్రస్తావించనందులకు."

44. "తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"ప్రభుత్వం ఏర్పర్చిన జిల్లా ఇరిగేషన్ అడ్వయిజరీ కమిటీలు పక్షపాతంతో అధికార వర్గంలో నింపటం."

45. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"బ్లాకు కమిటీలు, బ్లాకు సమితులును ప్రభుత్వం తమ అనుయాయులతో నింపుట."

46. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"ప్రభుత్వం విశాల సహకార సంఘం డైరెక్టర్లను నామినేషనులలో తగు ఆశ్రితకోటితో నింపుట."

47. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"భూసంస్కరణలు తెస్తామని ఎన్నికలలో చేసిన వాగ్దానమునకు విరుద్ధంగాను, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక సూచనలకు విరుద్ధంగాను సీలింగును రు 5,400-ల ఆదాయం పేర్కొనడం."

48. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"తెలంగాణాలో రైతాంగం అనేక పోరాటాల ఫలితంగా సంపాదించుకొన్న వ్యవసాయ సంస్కరణల చట్టంను వెనుకకు నెట్టుటకు తీసుకుంటున్న చర్యలు."

49. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"వ్యవసాయ సంస్కరణల బిల్లు ప్రజానీకంలో వున్న వ్యత్యాసాలను తొలగించి అధికోహారోత్పత్తికి సహాయపడేదిగా తీసుకొని రాకుండా భూస్వాములకు రక్షణ కలుగచేసేదిగా తెచ్చే విషయంగా పేర్కొనడం."

50. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"బీద ప్రజలను బంజరు భూములనుండి తొలగించు విషయం, అధిక పెనాల్టీలు విధిస్తున్న విషయం పేర్కొనక పోవడం."

51. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"స్థానిక పంచాయితీ పాలన ప్రజానీకంకు అప్పచెబుతామంటూ అధికార పార్టీ ముఠాతో పంచాయితీ సమితులను నింపి పక్షపాత దృష్టితో వ్యవహరించడం."

52. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి

"కృష్ణా బ్యారేజి తలుపులు అమర్చకపోవుటను గురించి ప్రస్తావించకపోవుట."

53 "తీర్మానమునకు యీ క్రింది విషయమును చేర్చాలి

"బుడమేరు డ్రైవర్షను స్కీము పని పూర్తిచేయక జాప్యం చెప్పుటను గురించి ప్రస్తావించకపోవుట."

54. "తీర్మానమునకు యీ క్రింది విషయమును చేర్చాలి

"బుడమేరు డ్రైవర్షను స్కీము కాల్వకు పని సకాలములో పూర్తిచేయక రైలు బ్రిడ్జి నిర్మాణమునకు వెనువెంటనే పూర్తిచేయకపోవుటవలన కాలవలో సిల్టు పేరుకొనుట, కృష్ణ వరదవలన కాలువ కట్టలు కొట్టుకొని పోవుటవల్ల చాల డబ్బు వృధా ఖర్చు కావడం ప్రస్తావించకపోవుట."

55. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అధికాహారోత్పత్తికిగాను బంజరు భూములు సాగుదార్లపై అధిక పెనాల్టీలు విధించుట, భూములలో నుండి తొలగించుట ప్రస్తావించకపోవుట."

56 తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి ;

"అనావృష్టివలన రాయలసీమలో కొన్ని ప్రాంతాలలోను కరువు పరిస్థితు లేర్పడగా అధికంగా ఉత్పత్తి పెరిగి పోతున్నదనే భ్రమలు కలుగజేయుచున్నందులకు."

57. "తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"కరువు ప్రాంతాలలోని ప్రజానీకంను ఆదుకొనుటకు వెంటనే చౌకధియ్యం దుకాణాలు, కరువు బాధితులకు పనులు కల్పించుటకు సత్వర చర్యలు పేర్కొనక పోవుట."

58. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు ప్రోత్సహించుటను గూర్చి పేర్కొనకపోవుట."

59. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"నిరుద్యోగ సమస్య పెరిగిపోవుటను ప్రస్తావించకపోవుట."

60. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"చేనేత కార్మికులకు రక్షణ గురించి ప్రస్తావించకపోవుట."

61. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"నూలు ఖరీదు విపరీతంగా పెరిగి పోవుటను అరికట్టుటకు ప్రభుత్వం తీసుకునే చర్యలను ప్రస్తావించక పోవుట."

62. "తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"నాగార్జున కాలువలకు, ఆనకట్టకు తక్కువ మొత్తంను కేటాయించుటవలన

కలిగిన పరిస్థితులను ప్రస్తావించక పోవుట."

63. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"ఆంధ్ర తెలంగాణాలో ప్రయాణ సౌకర్యములు కలుగచేస్తూ అదనంగా మరికొన్ని బస్సులను నడుపుటను గురించి ప్రస్తావించక పోవుట."

64. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"ఆంధ్ర తెలంగాణా బస్సు కార్మికుల జీతాలకు ఒకే స్కేలు నిర్ణయించుటను ప్రస్తావించక పోవుట"

65 తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"రహదారిశాఖ కార్మికులందరకు ఉద్యోగాలను ఖాయపర్చుటను ప్రస్తావించక పోవుట."

66. తీర్మానమునకు యీ క్రింది విషయమును చేర్చాలి :

"రహదారిశాఖ కార్మికులందరికి కరువు భత్యంను యిస్తూ ప్రభుత్వం ప్రకటించక పోవుటను గురించి ప్రస్తావన లేదు."

67. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"విద్యార్థులకు పాఠ్యపుస్తకములను 2 నెలలు గడచినను అందజేయకపోవుటను గురించి ప్రస్తావన చేయకపోవుట."

68. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూల్సు యాజమాన్యంను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనుటలో అన్ని స్కూల్సు స్వాధీనం చేసుకొనక, సరిగా లేనివాటిని స్వాధీనం చేసుకోకపోవుటను గురించి ప్రస్తావన చేయకపోవుట."

69. తీర్మానమునకు యీ క్రింది విషయమును చేర్చాలి :

"సహకార సంఘాల నూతన చట్టంను గురించి ప్రస్తావన చేయకపోవుట."

70. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"ప్రతి గ్రామీణ కుటుంబం సహకార సంఘాలలో చేరే అవకాశం కలుగ జేయకపోవుటను గురించి ప్రస్తావన లేకపోవుట."

71. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:- నల్లగొండ జిల్లాలో కలరా చాల ప్రబలంగా వున్నది. దానికి కారణమును గురించి ప్రస్తావన చేయకపోవుట."

72. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

'నాగార్జునసాగర్ ప్రాజెక్టును ఒకే దశ పనిగా నిర్ణయిస్తూ, ప్రాజెక్టు పూర్తి ప్రయోజనంలేకుండా చేస్తున్న విషయం, తక్కువ మొత్తాలు కేటాయిస్తూ ద్వితీయ

13th August, 1958]

పంచవర్ష ప్రణాళికా కాలం పూర్తి అయ్యేలోగా నీరు అందించేందుకు తగు చర్యలు తీసుకొనుటకు పూనుకోనందులకు, ప్రాజెక్టును బహుళార్థ సాధక ప్రాజెక్టుగా కేంద్ర ప్రభుత్వం గుర్తించని విషయాన్ని గురించి ప్రస్తావించనందులకు.''

73. తీర్మానమునకు యీ క్రింది విషయమును చేర్చాలి:

''చిన్న చిన్న ఉద్యోగులు, ప్రభుత్వ పరిశ్రమలలోని కార్మికులు ఆగస్టు 27 నుండి తమ కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించనందుకు నిరసనగా చేయనున్న సమ్మెను గురించి, కోర్కెలను పరిష్కరించుటకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను గురించి ప్రస్తావించనందులకు.''

74. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

''ప్రొబేషను పూర్తిచేసి, కొన్ని యింక్రిమెంట్లు తీసుకొని ఎన్నో సంవత్సరాలు సర్వీసుకలిగిన గుంటూరు జిల్లా బోర్డు ప్రాథమికోపాధ్యాయులను వందల సంఖ్యలో రిట్రెంచ్ చేసి నిరుద్యోగాన్ని ఎక్కువచేస్తున్న విషయాన్ని గురించి ప్రస్తావించనందులకు.''

75. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

''ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వ యాజమాన్యం క్రిందికి తీసుకొనుట అన్ని జిల్లాలకు వర్తింపజేయక పోవుటను గురించి ప్రస్తావించనందులకు.''

76. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

''నాగార్జునసాగర్ ప్రాజెక్టు పనులలోవున్న కార్మికులందరికి యిండ్లవసతి కల్పించకపోవుట, తగు వైద్యసౌకర్యాలు కల్గించకపోవుట, గాయపడిన వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించకపోవుట, వందల సంఖ్యలో ఉద్యోగులను రిట్రెంచ్ చేయుట, ఎన్నో పర్యాయములు అగ్ని ప్రమాదములు సంభవించినప్పటికి అగ్నిమాపక దళాలను పెట్టక పోవుటను గురించి ఉద్యోగులు, కార్మికులు ఎన్నో పర్యాయములు ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికీ ప్రభుత్వం తగు చర్యలు తీసుకొనని విషయాన్ని గురించి ప్రస్తావించనందులకు.''

Mr. Speaker: Amendments moved

శ్రీ ఎ. వెంకట్రామరాజు: Sir, I move:

77. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

''గోదావరి డెల్టాలో నానాటికీ నీటికొరత ఏర్పడుతూన్న పరిస్థితిని చక్కపరచుటకు ధవళేశ్వరం అనకట్ట షట్టర్లను 3 నుండి 6 అడుగుల వరకు పెంపుచేయు విషయమును ప్రస్తావించనందులకు.''

78. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

''ప్రభుత్వ ఆస్పత్రులలో మందుల కొరత వల్ల వైద్య సౌకర్యం దాదాపు కుంటుపడుతూ ఉండడం ఒట్టి చేతులలో వైద్యశాఖ నిరుత్సాహాలు నిశ్చ్పృహాలు వెల్లడించుతున్న విషయం ప్రస్తావించనందుకు.''

79. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

''మఠ, ధర్మాదాయ సంస్థల ఆస్తులు వ్యక్తుల భుక్తంలో చిక్కుకొని లక్షలు

13th August, 1958]

ఆదాయం వచ్చేవాటి యెడ పాక్షిక వైఖరి అవలంబించబడుతూన్న విషయమును ప్రస్తావించనందుకు."

80 తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి —

"ప్రొహిబిషను అనేది పూర్తిగా వికృత రూపం దాల్చి ప్రజలలో నగుపాట్ల పాలై లంచగొండితనం విచ్చలవిడిగా ప్రోత్సహించబడుతూన్న విషయం ప్రస్తావించ నందుకు."

81 తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి -

"శాసనమండలి ఎన్నికల సందర్భంలో నామినేషన్లు పూర్తికాబడిన పిదప నప్లిమెంటరిలిష్టులు ప్రవేశపెట్టిన క్రమవ్యతిరేక పద్ధతులను ప్రస్తావించనందుకు"

82. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి -

"తేదీలు నిర్ణయించబడిన పురపాలక సంఘాల ఎన్నికలను వాయిదావెసి శాసనమండలి ఎన్నికలలో ఓటు హక్కులను మృగ్యంచేసిన విషయమును ప్రస్తావించ నందుకు."

83 తీర్మానమునకు యీ క్రింది విషయము చేర్చాలి -

చక్కని అధిక ఆహారోత్పత్తికి అవసరమైన రసాయన ఎరువులు సక్రమధరలకు అందుబాటు చేయు బాధ్యతను విడనాడి అధిక ధరలకు రైతాంగాన్ని గురిచేసి ఉత్పత్తిని కుంటుపరుస్తూన్న విధానమును ప్రస్తావించనందుకు."

84. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి.-

"మన్య ప్రాంతాలలోని పోడు వ్యవసాయమునకు నరకబడ్డ కర్రను తీసుకునిపోవుటకు అనే పేరుతో లీజ్‌దార్లలో మన్యములో కృత్రిమ పోడులు సృష్టించి అతి విలువగల కర్రలను బాహాటంగా తీసుకొనిపోతూన్న ప్రభుత్వ ధనాన్ని అదుపులో పెట్టని విషయమును ప్రస్తావించనందుకు."

85. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి.-

"మన భూసంస్కరణల విధానం కర్షక జనాభ్యుదయ మహాసౌధానికి పునాదులనే నిరాకరించి, రాష్ట్ర వ్యవసాయాభివృద్ధికి, ఆర్థికాభ్యుదయానికి తిలోదకాలిచ్చిందనడంలో సందేహంలేదు. అంతేగాక భూమి శిస్తులు (వృద్ధి క్రమానుసారంగాక) అధిక మొత్తంలో అధికాధికమైన సంఖ్యలో చెల్లించేవారికి చెల్లించుకునేవారికే గుర్తింపులేని సంఖ్యలో విభజించి సాధించిన స్వాతంత్ర్యాన్నే (సామాన్య ప్రజలు, రైతాంగం) కించపరచే స్థితిని గూర్చి ప్రస్తావించనందుకు."

86. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :-

"సహకార సంస్థల స్వభావం కొద్దిమంది వ్యక్తుల ప్రయోజనాలకు, వ్యాపార సౌలభ్యానికి కేంద్రాలుగా దాదాపు మారిపోయాయి. చట్ట నిబంధనలను తిరస్కరించడం, షైలాలను సాధించకపోవడం, డిపార్టుమెంటులను తమ అదుపులో

పెట్టుకొనడం, అజమాయిషీలను అదిరించడం పరిపాటైన విషయమును ప్రస్తావించనందుకు."

Mr. Speaker: Amendments moved.

శ్రీ జి. సూర్యనారాయణ:- Sir. I move:

87. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:-

"విశాఖ, శ్రీకాకుళం, జిల్లాలలో బస్సురవాణా జాతీయము చేయుట విషయమై గవర్నరు ప్రసంగములో లేకపోయినందుకు విచారించుచున్నాను."

88. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:-

"భూసంస్కరణలు విషయమై రు. 3600-లు నికరాదాయముగా గరిష్ఠ ప్రమాణమును నిర్ణయించుటకు ప్రసంగము లేకపోయినందులకు."

89. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:-

"విశాఖ పట్నం జిల్లాలో మైనరు, మేజరు యిరిగేషను స్కీములు గురించి గవర్నరుగారి ఉపన్యాసములో లేకపోయినందులకు విచారించుచున్నాను."

90. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:-

"విపరీతంగా పెరిగిపోయిన ఆహార ధాన్యాల ధరలు తగ్గింపు విషయమై గవర్నరుగారి ఉపన్యాసములో లేకపోయినందులకు విచారించుచున్నాను."

91. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:-

"విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో తోలు పరిశ్రమలు ఏర్పాటు చేసే విషయమై గవర్నరుగారి ఉపన్యాసములో లేకపోయినందులకు విచారించుచున్నాను."

92. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి.

"దినదినము భీకర స్వరూపము దాల్చుచున్న నిరుద్యోగ సమస్య విషయమై ఒక్క వాక్యముకూడ లేకపోయినందులకు విచారించుచున్నాను."

93. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:-

"సముద్రతీర ప్రాంతీయుల కష్టనిష్ఠురుల విషయమై గవర్నరుగారి ఉపన్యాసములో ఒక వాక్యము కూడ లేకపోయినందులకు."

94. తీర్మానమునకు చివర యీ క్రింద విషయమును చేర్చాలి:-

"మునిసిపాలిటీలో పాకి పనివారల గృహ నిర్మాణముల విషయమై గవర్నరుగారి ఉపన్యాసములో లేకపోయినందులకు విచారించుచున్నాను."

95. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:-

"విశాఖ, శ్రీకాకుళము జిల్లాలో గ్రామ ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి సరఫరా చేయడంలో ప్రభుత్వం పూర్తిగా అశ్రద్ధ చేయుచున్నను గవర్నరుగారి ఉపన్యాసములో లేకపోయినందులకు."

13th August, 1958]

96. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"హరిజనులకు బంజరుభూముల పంపకము విషయమై గవర్నరుగారి ఉపన్యాసములో లేకపోయినందులకు విచారపడుతున్నాను".

Mr. Speaker : Amendments moved.

శ్రీ ఆర్. నరసయ్య : Sir, I move.

97. తీర్మానమునకు చివర యీ క్రింది విషయములను చేర్చాలి :

" అయితే ఫ్లూ వ్యాధి సందర్భంలోను, మశూచికవ్యాధి సందర్భంలోను నల్లగొండజిల్లా గ్రామాలలో ప్రజల ఆరోగ్యమును కాపాడుటకు తగు ఏర్పాట్లు చేయని విషయం ప్రస్తావించనందుకు ".

98. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి

" అయితే నల్లగొండజిల్లాలో మిర్యాలగూడెం, నల్లగొండ, మహబూబ్‌నగరు తాలూకాలలో కలరావ్యాధి ఉధృతంవల్ల రెండువారాలలోనే 210 మంది చనిపోయిన విషయం ప్రస్తావించనందుకు. "

99. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

" అయితే నల్లగొండజిల్లాలో గత సంవత్సరం పంటలు దెబ్బతిని కరువు పరిస్థితులు దాపురించిన విషయం ప్రస్తావించనందుకు "

100. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి.

" అయితే మేతకొరత ఏర్పడి దేవరకొండ, మిర్యాలగూడెం, నల్లగొండ తాలూకాలలో వేల సంఖ్యలో పశువులు చనిపోయి వ్యవసాయం దెబ్బతిన్న విషయం ప్రస్తావించనందుకు. "

101. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి:

" అయితే హరిజనుల ఇండ్లస్థలాలు మంజూరు ఇచ్చుటలో విపరీతమైన జాప్యం జరుగుతున్న విషయం ప్రస్తావించనందుకు. "

102. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

" అయితే పోలీసు అధికారులు హుజూరునగరు తాలూకాలో రాజకీయ కక్షలతో ఒక పక్షముమీద హద్దులుమీరిన నిర్బంధాలు ప్రయోగించుతున్న విషయం ప్రస్తావించనందుకు. "

103. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

" అయితే నల్లగొండ తాలూకాలోని నారాయణపురం పోలీసు సానుభూతిపరులమీద తప్పుడు కేసులు సృష్టించుతున్న పోలీసు అధికారుల చర్యలను ప్రస్తావించనందుకు. "

104. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

" అయితే నల్లగొండతాలూకా మొదలగు ప్రదేశములలో గ్రామాధికారులు

కాంగ్రెసు మండల కమిటీలలాంటి సంస్థలలోవుండి ప్రజలమీద దౌర్జన్యచర్యలు కొనసాగించుతున్న విషయం ప్రస్తావించనందుకు "

105. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి

"అయితే వేములూరు ప్రాజెక్టు నిర్మాణం పూర్తిగా నిర్లక్ష్యపరచుతున్న విషయం ప్రస్థావించనందుకు."

106. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే మునగాల పరగణాభాగంలో జాతీయరోడ్డు ఎలాంటి మరమ్మత్తు చేయకుండా వుంటున్న విషయం ప్రస్థావించనందుకు."

107. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే హుజూరునగరు తాలూకాకు రెండు సంవత్సరాలుగా వాగ్దానం చేస్తూ, రాజకీయదృష్టితో బ్లాకు ఏర్పాటు చేయకుండుటను ప్రస్థావించనందుకు."

108 తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే మునగాల పరగణాలో అభివృద్ధి స్కీములు నిర్లక్ష్యం చెయబడుతున్న విషయం ఉదహరించనందుకు "

109. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే జగ్గయ్యపేట తాలూకాలో విడిపోయివున్న మునగాల పరగణాకు ప్రత్యేక బ్లాకుగా నడిగూడెంను బ్లాకు సెంటరుగా నిర్ణయించని విషయం ఉదహరించనందుకు "

110 తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే వ్యవసాయాభివృద్ధి, అధికాహారోత్పత్తి స్కీముల క్రిందవచ్చు తక్కావీ అప్పులు, సబ్సిడీలు రాజకీయ వివక్షతతో పంపకం చేయబడుతున్న విషయం ప్రస్థావనలో లేనందుకు."

111. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే గత సంవత్సరం మిర్యాలగూడెం తాయాకాలో వర్షాలులేక కాటక పరిస్థితులు ఏర్పడ్డవని కలెక్టర్లు రిపోర్టులున్నప్పటికీ రాజకీయదృష్టితో కొరత ప్రాంతముగా ప్రకటించని విషయం ప్రస్థావనలో ఉదహరించనందుకు."

112. తీర్మానమునకు చివర యీ క్రింది విషయము చేర్చాలి :

"అయితే 8 సంవత్సరాలుగా నల్లగొండజిల్లాలో కల్లుగీత పారిశ్రామికులు సహకార సంఘములలో చేసినప్పటికీ సహకార పద్ధతిమీద నిర్ణయించిన దుకాణములు వేరే ప్రదేశములకే కేటాయించబూనుకున్న విషయం ఉదహరించనందుకు."

113. తీర్మానమునకు చివర యీ క్రింది విషయము చేర్చాలి :

"అయితే గ్రామీణ సహకార సంఘాలకు తగినంత మొత్తములు సమయంలో అప్పులు ఇవ్వకపోవడంవల్ల వడ్డీ వ్యాపారుల వత్తిడికి రైతులు గురిఅవుతున్న విషయం ప్రస్థావించనందుకు."

13th August, 1958]

114. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

" అయితే అన్ని స్థాయిలలో ప్రభుత్వము నామినేటుచేసే సంస్థలలోకి కమ్యూనిస్టుపార్టీవారిని తీసుకోవడంలో పక్షపాతవైఖరి అనుసరించుతున్న విషయాన్ని ప్రస్తావనలో ఉదహరించనందుకు. "

115. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

" అయితే దినదినము ప్రభుత్వ కార్యాలయాలలో పెరిగిపోతున్న లంచగొండి విధానమును గురించి ప్రస్తావించనందుకు. "

116. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే వ్యవసాయ తక్కావిఅప్పులు ఇచ్చుటలో భూమి విలువను కట్టుటలో చిన్న రైతాంగమునకు మంజూరులు లభించని పాలసీలు అమలు జరుగుతున్న విషయం ప్రస్తావనలో లేనందుకు "

117. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

" అయితే పైర్లకు వచ్చే క్రిమి, కీటకాదుల సంబంధమైన నిరోధకచర్యలు తీసుకోకపోవడంవల్ల ఉత్పత్తికి జరుగుతున్న నష్టమును ఉదహరించనందుకు. "

118 తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

" అయితే ఎరువులు, మందులు మొదలగునవి వ్యవసాయశాఖవారినుండి సమయంలో లభించకపోవడంవల్ల జరుగుతున్న నష్టము గురించి ప్రస్థావనలో లేనందుకు. "

119. " తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

" అయితే ప్రతి రెవిన్యూఫిర్కా కేంద్రముకాక వ్యవసాయశాఖవారి బ్రాంచి ఎరువుల డిపో నెలకొల్పకపోవడమును గురించి ప్రస్థావించనందుకు. "

120. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

" అయితే హుజూరునగరు మొదలగు అనేక ప్రదేశములలోవున్న చేనేత సహకార సంఘములలోని సొమ్ము దుర్వినియోగం చేయబడుతున్న విషయం ప్రస్థావనలో లేకపోవడం గురించి. "

121. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

" అయితే హుజూరునగరు టాకా సంస్థ ఎన్నికలు రూలింగు పార్టీవారి ప్రాబల్యం పోతుందని బుద్ధిపూర్వకంగా అప్పుచేస్తున్న విషయం ప్రస్థావనలో లేనందుకు. "

122. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి "

" అయితే గ్రేన్ బ్యాంకుల నిలవలు కాజేసినవారినుండి రాబట్టుటకు ఏమాత్రం ప్రయత్నం చేయకపోవడంను ఉదహరించనందుకు. "

123. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

" అయితే గ్రామపంచాయితీ ఎన్నికలు హుజూరునగరు తాలూకాలో జరుప కుండా వాయిదావేస్తున్న విషయం ప్రస్తావనలో ఉదహరించనందుకు."

124. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

" అయితే గడువు గతించిపోయినప్పటికీ హుజూరునగరు మున్సిపాలిటీ ఎన్నికలు రాజకీయదృష్టితో వాయిదావేస్తున్న విషయం ప్రస్థావనలో ఉదహరించనందుకు."

125. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

" అయితే నాగార్జునసాగరు ముంపు గ్రామాల ప్రజలకు పునర్నిర్మాణం గురించి ప్రభుత్వం తగినంత శ్రద్ధ కనబరచకపోవడం గురించి ప్రస్థావనలో ఉదహరించనందుకు."

126. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

" అయితే విశ్వవిద్యాలయాల స్వతంత్ర ప్రతిపత్తికి భంగకరమైన పద్ధతులు తలపెట్టబోతున్న విషయం ప్రస్థావనలో ఉదహరించకపోవడం గురించి."

127. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

" అయితే హుజూరునగరు తాలూకా అమీనాబాదు హరిజనకాలనీని నిర్మించిన వెంటనే కూలిపోయి కాపురముండుటకు పనికిరాకుండా పోయిన విషయం ఉదహరించక పోవడం గురించి."

128 తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

" అయితే హుజూరునగరు తాలూకా విలుకూరు బంజారా కాలనీ 3 సంవత్సరాలుగా వాగ్దానంచేస్తూ ప్రారంభించకపోవడం గురించి ప్రస్తావనలో ఉదహరించక పోవడం గురించి."

Mr. Speaker : Amendments moved.

శ్రీ ఎస్. రాజేశ్వరరావు : Sir I move :

129. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి:

"ములుగు తాలూకాలో పశువులు రోగముల వల్ల విపరీతముగా చనిపోవుచున్నవి. ప్రభుత్వ అధికార్లకు తగు చర్యలు తీసుకోమన్న, మందులు సరిగా సరఫరా లేవని చెప్పుచున్నారు. అధికోత్పత్తికి చాల నష్టము జరుగుచున్నది. ఇట్టి విషయం గురించి ప్రస్తావనలో తెల్పనందుకు విచారము తెల్పుచున్నాను."

130 తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి:

"ములుగు తాలూకాలో లకునారం, రామప్ప చెరువుల కాల్వలు బాగులేక గండ్లుపడి పైర్లకు నీరు సక్రమముగా రాక ఎండిపోవుచున్నవి. ఈ చెరువుల వెనుక వృధాగా పోవు నీరుకు బంధములు లేక, మట్టి మాట్లు వర్షములచేత కొట్టుకొని పోవుచున్నందున యెక్కువ నష్టములు జరుగుచున్నవి. అధికోత్పత్తికి అవసరమగు ఇట్టి విషయమును గురించి ప్రస్తావన తెల్పనందుకు విచారము తెల్పుచున్నాము."

13th August, 1958]

131. "తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"ములుగు తాలూకాలో పెద్ద భూస్వాములగు చక్రవర్తి కుటుంబమునకు 850 యకరాలు లక్ష్మిదేవి పేట, 350 యకరాలు రామానుజపురం గ్రామాదులలో గవర్నమెంటు భూములు (ఎక్సెస్సు ల్యాండు) ఆక్రమించుకున్నట్లు బందోబస్తు సర్వేలో తెలినందున పై భూములనుంచి తొలిగిపోయే కొరకు భూస్వామి 1955-56 లో రాజీనామా చేసినారు. జమా బందిలో ఖారజచేసినారు. తిరిగి భూస్వామి భూముల నుంచి తొలుగక తమ కుటుంబము పేర పట్టా యిచ్చుటకు ప్రయత్నము చేస్తూవున్నారు. ఇంతవరకు తొలిగించి భూములు లేనివారలకు ఇవ్వనందుకు యీ విషయం గురించి ప్రస్తావనలో తెల్పనందుకు విచారము తెల్పుచున్నాము."

132. తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చవలెను :

"ములుగు తాలూకాలో రామానుజపురంలో రోడ్డుసైడున ఇండ్లు కట్టుకొనుటకు బుగ్గారం, చాతరాజపల్లె వెలుతుర్లపల్లె వగైరా గ్రామాదుల రైతులు తమ తరి భూములు రామప్ప చెరువు వెనుక (పై రోడ్డు సైడుదగ్గరలోవుండి) తమ గ్రామాదులు 5, 6 మైళ్లుపైన ఉన్నందున హరిజన, వ్యవసాయ కూలీల కుటుంబాలకు పై గ్రామాదులలో ఇండ్లకు చోటు లేక మరియు 5, 6 మైళ్లు పైనవచ్చి ఖాలిచేసుకోవలెననిన్నీ, మరియు గుంటూరు పల్లెమోరవంచనది వొడ్డున వుండి వర్షాకాలములో గ్రామంలోకి నీరు వచ్చి, నానాబాధలు పడుచు పై కారణములచేత వ్యవసాయము సైము మీద సేద్యము కాక నష్టములు జరుగుచున్నవి. పై గ్రామాదులనుండి 200 కుటుంబములవారు 1955 లో కమ్యూనిటీ ప్రాజెక్టు బ్లాకు ఆఫీసరుగారికి దరఖాస్తులు పెట్టుకొనగా వారు సైటు సర్వే చేయించి ప్లానువేయించి రైతులకు సైడు క్లియర్ చేసుకొమ్మన్నారు. సైడు క్లియర్ రైతులు చేసుకున్న తరువాత ల్యాండు Occupy చేయలేదు. రైతులు 6 సంవత్సరముల నుంచి దరఖాస్తులు పెట్టుకొనుచున్నారు. అధికోత్పత్తికి చాల నష్టము జరుగుతున్నది. ఇట్టి విషయం గురించి ప్రస్తావన తెల్పనందుకు విచారము తెల్పుచున్నాము."

133. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"ములుగు తాలూకాలో బందోబస్తు సర్వే జరిగి 10 సంవత్సరములపైన అయినది. ఇంతవరకు సెటిల్‌మెంటు ప్రకటించకపోవుట వల్ల రైతాంగానికి కలిగిన చిక్కుల గురించి ముఖ్యముగా అధికోత్పత్తి గురించి అప్పులు వగైరా తీసుకొనుటలో ఆటంకములు కల్గుచున్నవి. భూస్వాముల స్వాధీనములో ఉన్న ప్రభుత్వ భూములు బైటకు తీయుటకు సెటిల్ మెంటు ప్రకటన తోడుపడుతది. అట్టి భూములను, భూములు లేనివారలకు యిచ్చిన అధికోత్పత్తి జరుగగలదు. ఇట్టి అధికోత్పత్తి గురించి ప్రస్తావన తెల్పనందుకు విచారము తెల్పుచున్నాము."

Mr. Speaker : Amendments moved.

Sri B. Sankaraiah : Sir I beg to move :

134. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని గౌరవనీయులైన గవర్నరుగారు తన ప్రసంగములో, యీనాం గ్రామాల లోను, గవర్నమెంటు గ్రామానికి మజరాలుగా నున్న యీనాం కంద్రికలలోనూ రైతుల హక్కులను కాపాడేందుకు సదరు గ్రామాలు, మజరాలు ఎస్టేట్ల క్రిందకు వచ్చునట్లు మద్రాసు ఎస్టేటు ల్యాండు ఆక్టును సవరించుతామని ప్రభుత్వం ఇచ్చిన హామీ ఎప్పుడు నెరవేర్చబడుతుందో తెలుపనందులకు విచారము తెలుపుచున్నాము."

135. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"గౌరవనీయులైన గవర్నరుగారు తమ ఉపన్యాసములో ఎస్టేట్ల క్రిందగాని యీనాం గ్రామాల రైతుల యొక్క యీనాం కంద్రికలలోని రైతుల యొక్క హక్కులను తాత్కాలికంగా నైనా కాపాడుతూ రైతులను భూములనుండి వెళ్ళగొట్టకుండా ఉండేందుకు తగిన సూచనలు చేయనందులకు విచారము తెలుపుచున్నాము."

136. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"గౌరవనీయులైన గవర్నరుగారు తమ ఉపన్యాసములో యీనాం గ్రామాల లోనూ యీనాం కంద్రికలలోను చెరువులు మరమ్మతులేక వ్యవసాయం క్షీణించి పోతున్నా సదరు చెరువుల మరమ్మతుకు ఎట్టి సూచనలు చేయనందులకు విచారము తెలుపుచున్నాము."

137. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"గౌరవనీయులైన గవర్నరుగారు తమ ప్రసంగంలో ఆంధ్ర ప్రాంతములో భూస్వాముల భూములు సాగుచేస్తున్నట్టి, దేవాలయ సంస్థల భూములు సాగుచేస్తున్నట్టి కౌలుదార్లకు రక్షణ ఇచ్చిన కాలపరిమితి యీ సంవత్సరముతో పూర్తి అవుతున్నా, సదరు కాలపరిమితిని పొడిగిస్తూ ఆంధ్రా టెనెంట్సు ఆక్టు సవరణ బిల్లు తేవలసిన అవసరాన్ని గురించి చెప్పనందులకు విచారిస్తున్నాము."

138. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"గౌరవనీయులైన గవర్నరుగారు తమ ఉపన్యాసములో పేదలు సాగుచేసు కొంటున్న శివాయి భూములనుండి పేదలను తొలగించి ధనికులైన రాజకీయ బాధితుల కివ్వాలని ప్రభుత్వం జరిపే ఎలెక్షన్ల వలన ప్రజలలో విపరీతమైన అసంతృప్తి, అశాంతి కలుగుచున్నా ఎలెక్షన్లు ఆపి, పేదలలో యేర్పడిన అసంతృప్తి, అశాంతి తొలగించ వలసిన అవసరాన్ని గురించి తెలుపనందులకు."

139. తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి :

"గౌరవనీయులైన గవర్నరుగారు తమ ఉపన్యాసములో పేదలు సాగుచేసు కొంటున్న శివాయి జమా భూములకు విపరీతంగా వేయబడిన పెనాల్టీలు ఆపుచేయ వలసిన అవసరాన్ని గురించి తెలుపనందులకు."

140. తీర్మానమునకు చివర ఈ క్రింది సవరణలు చేర్చాలి :

"గౌరవనీయులైన గవర్నరుగారు తమ ఉపన్యాసములో మంత్రివర్గము వారి అనుయాయులు దైనందిన సమస్యలలో కలుగజేసుకొని ప్రభుత్వ ఉద్యోగుల విధ్యుక్త

13th August, 1958]

ధర్మములు నెరవేర్చకుండా పక్షపాతముతో వ్యవహరింప జేసే విషయాలను ఆపుచేసి పరిపాలన నిష్పాక్షికంగా నడుపవలసిన అవసరాన్ని గురించి తెలుపనందులకు విచారించుచున్నాము."

141. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"నెల్లూరుజిల్లా మెట్టతాలూకాలు ముఖ్యముగా దర్శి, పొదిలి, కనిగిరి తాలూకాలలో గత సంవత్సరము అనావృష్టివల్ల పైర్లు పోయినప్పటికి ఇంతవరకు ఆవిషయము గాని, కరువుపనులు ప్రారంభించే విషయము గాని గవర్నరుగారి ఉపన్యాసములో ప్రస్తావించనందుకు విచారము తెలుపుచున్నాము."

142. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"పొదిలి, దర్శి తాలూకాలలో గత రెండు మాసములనుండి అగ్నిప్రమాదమునకు గురి అయిన వాగు మడుగు, గానుగపేట, కమవరము, దర్శి మొదలగు గ్రామములలో పేద ప్రజలకు ఇంతవరకు అప్పులు ఇచ్చుటను గురించి గౌరవనీయ గవర్నరుగారు ప్రస్తావించనందుకు."

143. "తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"రాష్ట్రములో జీవితావసర వస్తువుల ధరలు విపరీతముగా పెరిగినప్పటికి ప్రభుత్వము చర్య తీసుకొనని విషయము గౌరవనీయులైన గవర్నరుగారు ప్రస్తావించనందుకు"

144 తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"రాష్ట్రములో జీవితావసర వస్తువుల ధరలు పెరిగినప్పటికి చిన్న ఉద్యోగుల జీతములు, పెరిగిన ధరలకనుగుణముగా పెంచుటను గురించి గౌరవనీయులైన గవర్నరుగారు ప్రస్తావించనందుకు."

145. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కేంద్ర ప్రభుత్వము నాగార్జున సాగర్ ప్రాజెక్టు రెండవ దశను రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చుటకు నిరాకరించినప్పటికి దాని ఆవశ్యకతను గురించి గౌరవనీయులైన గవర్నరుగారు తమ ప్రసంగములో ప్రస్తావించనందుకు."

146. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"తుంగభద్ర ఎగువకాలువ, కావలి, కనుపూరు కాలువ, సోమశిల ప్రాజెక్టు పథకాలను కేంద్ర ప్రభుత్వము రెండవ ప్రణాళికలో చేర్చనందున, దాని ప్రాముఖ్యతను గురించి గౌరవనీయులైన గవర్నరుగారు ప్రస్తావించనందుకు."

147. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"నెల్లూరు జిల్లాలో పొదిలి, కనిగిరి, దర్శి తాలూకాలలో దశాబ్దాల నుండి మూలబడి యున్న దాదాపు నూరు చెరువులను పునరుద్ధరించి అధికాహారోత్పత్తికి తోడ్పడుటను గురించి గౌరవనీయులైన గవర్నరుగారు ప్రస్తావించలేదు."

Mr. Speaker : Amendments moved.

13th August, 1958]

శ్రీ బి. నరసింహారెడ్డి : Sir I move.

148 తీర్మానమునకు చివర ఈ క్రింది సవరణలు చేర్చాలి

"మూసి ప్రాజెక్టు నిర్మాణం ప్రకటిత ప్లాను ప్రకారం పూర్తికానందున రైతాంగానికి వాటిల్లుతున్న లక్షలాది రూపాయల నష్టం విషయం ప్రస్తావించనందుకు."

149. తీర్మానమునకు చివర ఈ క్రింది సవరణలు చేర్చాలి

"పరిపాలనా విధానంలో ప్రబలియున్న అవినీతి బంధుప్రీతి పక్షపాతం విషయమై ప్రస్తావించనందుకు."

150. "తీర్మానమునకు చివర ఈ క్రింది సవరణలు చేర్చాలి

"గ్రామాల్లో సాంఘిక సంక్షేమ కార్యక్రమాల్లో ప్రభుత్వం దారుణంగా విఫలమవుతున్నందుకు."

Mr. Speaker : Amendments moved.

శ్రీ ఉప్పల మల్సూర్ : Sir I move:

151. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలుచేర్చాలి

"అయితే యీనాడు జీవితావసర వస్తువులకు ధరలు పెరగటం వలన గ్రామాలలో వ్యవసాయ కూలీలు, ఇతర కూలీలు అనేక బాధలకు గురి అవుతున్నారు అందు కొరకు ప్రభుత్వము ఇంతవరకు కనీస వేతనాల చట్టాన్ని చేసి వేతనాలు, కూలి రేట్లు పెంచలేనందుకు విచారిస్తున్నాను."

152. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి

"అయితే గ్రామాలలోని జనానికి ఆరోగ్య వసతులగురించి తాలూకా సెంటరు లలోనే ఆస్పత్రులు ఉన్నవి వాటిద్వారా అన్ని గ్రామాలకు వైద్య వసతులు అందక నానా రోగాలకు గురి అవుతున్న ప్రజలకు ప్రభుత్వము తాలూకాలోని కొన్ని పెద్ద గ్రామాలలో వైద్య సెంటర్లు పెట్టి సకాలములో ప్రజలకు వైద్యం అందించలేక పోయి నందులకు విచారించుచున్నాను."

153. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"అయితే నల్‌గొండ జిల్లాలో హరిజనులకు ఇండ్ల జాగాలు కావాలని పెట్టుకున్న దరఖాస్తులు గత 5, 6 సంవత్సరాలనుండి ఉన్నా వాటిని పరిశీలించి సకాలంలో ఇండ్ల స్థలాలు ఇవ్వలేనందున విచారించుచున్నాము."

154. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"అయితే యీనాడు రాష్ట్రములో పల్లెగ్రామాలలో ఉన్న అస్పృశ్యతా నివారణ కార్యక్రమం చట్టరీత్యా చర్యలు తీసుకొని దానిని నివారింపలేనందుకు విచారిస్తున్నాను."

155. "అయితే పల్లెలలోగాని, పట్టణాలలోగాని ఉచిత నిర్బంధ విద్యా విధానం, దానిలో వెనుకబడిన జాతులవారి పిల్లలకు కల్పించవలసిన సౌకర్యాలను సక్రమ పద్ధతిలో సకాలానికి కల్పించలేకపోయినందులకు విచారిస్తున్నాను."

13th August, 1958]

Mr. Speaker : Amendments moved.

శ్రీ జి. నాగేశ్వరరావు : Sir, I beg to move :

156. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని భూసంస్కరణలను ప్రవేశపెట్టడంలో ప్రభుత్వం సక్రమమైన విధానాన్ని అవలంబించలేకపోయింది."

157. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి ;

"బంజరు భూముల పంపకముకోసం 25-7-58న ఒక జి.ఓ.ను విడుదలచేస్తూ తన అభివృద్ధినిరోధక విధానాన్ని ప్రభుత్వం యింకా బలపరచుచున్నది."

158. 1942, 1943, 1945 సం॥లలో జి ఎమ్ ఎఫ్. స్కీము క్రింద సాగు చేయబడి—ఇప్పటికి సాగుచేయబడుతూవున్న అభ్యంతరములేని పోరంబోకు భూములకు పట్టాలు ఇవ్వకుండా సాగుదార్లను అనేక బాధలకు గురిచేస్తూవుంది."

159. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కమిటీల నిర్మాణంలోను - ఉద్యోగుల నియామకం విషయంలోను ప్రభుత్వము పక్షపాత వైఖరిని అవలంబిస్తూవుంది."

160. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"ంకారోజుకు ప్రభుత్వ ఉద్యోగులలో అధికముపుతూవున్న లంచగొండితనాన్ని అరికట్టడానికి ఏమాత్రము ప్రభుత్వము శ్రద్ధవహించలేదు."

161. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"జీవన ప్రమాణం పెరుగుదలనుబట్టి ఉద్యోగుల జీతాలను పెంచే విధానాన్ని ప్రభుత్వం అవలంబించలేదు."

162. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"సమానమైన పనిచేసేవారికి సమానమైన కూలిగాని, జీతాలుగాని ఇచ్చే విధానాన్ని యీ ప్రభుత్వము అవలంబించలేదు."

163. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కేంద్ర ప్రభుత్వ వేతనాల చట్టాన్ని అనుసరించి ఆంధ్ర ప్రభుత్వం 1953 లో వ్యవసాయ కూలీలకు నిర్ణయించిన 1-8-0 కనీస వేతనాన్ని యింతవరకు ఆంధ్రలో గాని, తెలంగాణాలోగాని అమలు జరపడములోను—కనీసం, ముందు డెల్టా ప్రాంతాలలోనయినా అమలుజరపడములోను యీ ప్రభుత్వము ఇంతవరకు ఏమాత్రమైనా శ్రద్ధవహించలేదు."

164. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"ఆహారధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిపోయినప్పటికీ, జనాభాలో యీ ఆహారధాన్యాలను కొనుక్కొని తినే సామాన్య ప్రజలు అత్యధిక సంఖ్యలో ఉన్నప్పటికీ, యింకా ధరలు పెరిగితేనేగాని రైతులకు గిట్టుబాటు కాదు అనే పదజాలాన్ని ఉపయోగించి యీ ప్రభుత్వం భూస్వాములకు మేలుచేసే విధానాన్ని అవలంబిస్తూవుంది."

13th August, 1958]

165. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి

''ప్రతి సంవత్సరం ఆంధ్రప్రదేశ్ లో కరువుకు గురయ్యే ప్రాంతాలను ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకుని సకాలములో అటువంటి ప్రాంతాల్లో కరువుకు గురయ్యే ప్రజలను రక్షించడానికి ఒక నిర్దిష్టమైన విధానాన్ని యీ ప్రభుత్వము అవలంబించలేదు.''

166. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి

''ప్రతి సంవత్సరం గోదావరి వరదలవల్ల నష్టపోతూవున్న ఏనుగుపల్లి-పై. కొత్తపల్లి (కొత్తపేట తాలూకా) మొదలైన గ్రామాలను రాజోలు తాలూకా మొగటపల్లి-గోగుసమఠం మొదలైన గ్రామాలను రక్షించడానికి వైనతేయం నదికి ఇరుప్రక్కల ఏటిగట్టు పొడిగించే చర్య తీసుకోలేదు.

167. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి

''గోదావరి-కృష్ణా లంక భూములను సాగుచేసే లేబర్ సొసైటీపట్ల-3 సంవత్సరముల సగటు రేటును తగ్గించడానికి బదులు - దీనిపై 100 కి 40 రూపాయలు అదనంగా చెల్లించాలనే ఆర్డరును సొసైటీలు అత్యధిక భాగం అంగీకరించకపోయినా, ప్రభుత్వం యీ ఆర్డరును రద్దుచేయలేదు.''

168. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి .

''వేలానికి పెట్టబడు లంకల్లో వ్యాపార పంటలు పండించుకోడానికి అవకాశము ఇవ్వ లేదు సొసైటీలకు లీజుకు ఇచ్చే లంకల్లో అటువంటి అవకాశాన్ని ఇవ్వకుండా పెనాల్టీలను విధించే విధానాన్ని అవలంబిస్తూవుంది.''

169. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

''లంక భూముల్లో శివ వంతును పశువుల మేతకొరకు మినహాయించి వేలానికి పెడుతూవుంది. వేలం పాడుకుంటూవున్న భూస్వాములు యీ శివ వంతులో పశువుల మేత కుంచకుండా పంటలు పండించుకుంటూన్నట్టు ప్రభుత్వ దృష్టికి అనేకసార్లు రుజువులు వచ్చినప్పటికి శివ వంతును పాటకు పెట్టాలనే ఆర్డరును రద్దుచేసి ఆ శివ వంతును కూడ సొసైటలకు ఇవ్వడానికి ప్రభుత్వం ఇంతవరకు పూనుకోలేదు.''

170. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

''ఆంధ్రలో ఎఫ్ ఎల్. సి. మొదలైన లేబర్ సొసైటీలు చాలకాలంగా ప్రభుత్వంచే లీజుకు ఇవ్వబడుతూవున్నా ముఖ్యంగా పోరంబోకు భూములను - బంజరు భూములను సాగుచేస్తూవున్నాయి. కాని ప్రభుత్వము ఇంతవరకు వాటికి పట్టాలు ఇవ్వలేకపోయింది.''

171. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

''తూర్పు గోదావరి జిల్లా రాజోలు తాలూకాలో అంతర్వేది కనప, శంకరగుప్తం ఎఫ్. ఎల్. సి. సొసైటీలకు 1942 లో ప్రభుత్వము లీజుకు ఇచ్చిన బంజరు భూము

13th August, 1958]

లను తిరిగి రాజకీయ బాధితులకు యివ్వాలని ప్రభుత్వము చేస్తున్న ప్రయత్నాన్ని విరమించుకుని ఆ సొసైటీలకు ఇంతవరకు పట్టాలు ఇవ్వలేకపోయింది."

172. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"తూర్పు గోదావరి జిల్లా రాజోలు తాలూకా కేశవదాసుపాలెం ఎఫ్. ఎల్. సి. సొసైటీ ప్రభుత్వంచే లీజుకు ఇవ్వబడిన బంజరు భూమిలో తాటిచెట్లు, కొబ్బరి చెట్లు పెంచుకుంటే ప్రభుత్వము 1953 లో యీ చెట్లకు సుమారు 1400 రూపాయలు అన్యాయంగా పన్ను వసూలుచేసి - ఆ మొత్తాన్ని తిరిగి యివ్వాలి."

173. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"1956-57 లో తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట తాలూకా నరేంద్రపురం హరిజనులు 1942 నుండి సాగుచేస్తూవున్న 80 యకరముల పోరంబోకు సాగుపై గ్రామాధికార్లు సెంటుకు 1-0-0 రూ. చొప్పున పెనాల్టీ వసూలుచేసి జమాబంది వేదీని సాగుదార్లకు తెలియచేయనందుకు గ్రామాధికార్లపై చేసిన పిర్యాదును యింతవరకు ప్రభుత్వం విచారణ జరుపలేదు."

174. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"హరిజనుల ఇండ్ల స్థలాలకుగాను వచ్చిన పిటీషన్లను అంచనావేసి ప్రతి సంవత్సరం తగిన మొత్తాన్ని కేటాయించక, సంవత్సరాల తరబడి ఇండ్లు లేనివారు అనేక బాధలకు గురవుతూన్నా ప్రభుత్వము చూస్తూ ఊరుకుంటున్నందుకు..."

175. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"20 సంవత్సరాల కాలమున వాయిదాలలో ఇండ్ల స్థలాల ఖరీదును తీర్చుకుంటామనే వ్యవసాయ కూలీలకు ఇండ్ల స్థలాలను కొనిపెట్టడానికి ఒక ప్రత్యేక మొత్తాన్ని ఏర్పాటుచేయడానికి ప్రభుత్వము పూనుకోలేదు."

176. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"ప్రభుత్వము ఇండ్ల స్థలాలను గ్రాంటు చేయడములో వరద ప్రాంతాల ప్రజలకు యిచ్చిన మొదటి ప్రాముఖ్యత తరువాత - రైతు భూములలోను - భూస్వాముల భూములలోను ఉంటూ అనేక కష్టాలకు గురవుతూవున్న వ్యవసాయ కూలీలకు రెండవ ప్రాముఖ్యత (సెకండ్ ప్రయారిటీ) ఇచ్చుటకు ప్రభుత్వము పూనుకోలేదు."

177. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"ఇండ్ల స్థలాలు గ్రాంటు చేయబడిన తరువాత ఇండ్లు కట్టుకోలేని వ్యవసాయ కూలీలకు ప్రభుత్వము 20 సంవత్సరములలో వాయిదాలలో తీర్చుకోడానికి 250 రూ. లకు తక్కువ కాకుండా అప్పు ఇచ్చే పద్ధతిని ప్రభుత్వము అవలంబించలేకపోయింది."

178. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"హరిజన పాఠశాలల్లో మధ్యాహ్నం కంట్రాక్టరుచే పెట్టబడుతూవున్న (మిడ్డే మీల్స్) భోజనాలను ఆంధ్ర ప్రభుత్వము రద్దుచేసి అ. 0-2-6 లను తల్లిదండ్రులకు ఇచ్చే పద్ధతిని ఏర్పాటుచేస్తే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తిరిగి పిల్లల పొట్టకొట్టే కంట్రాక్టర్లకు అవకాశ మిచ్చింది."

179 తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి

"1952 నుండి హరిజన, హరిజనేతర పేదలున్ను ప్రభుత్వమే [illegible] వడపా [illegible] ఆందోళన జరుగుతున్నప్పటికి సగానికి పైగా [illegible] కాజేస్తున్న ప్రయివేటు మేనేజర్ల క్రిందనే ఉంచి చూస్తూ ఊరుకుంటూంది

180 తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి

"[illegible] అమలాపురం జనరల్ హాస్పిటల్సులో మందుల సంభారాలు [illegible] - అమలాపురం హాస్పిటల్లో [illegible] థియేటరును నిర్మించిన తరువాత "ఎక్స్-రే" థియేటరును నిర్మించి [illegible] ద్రవ్యము ఏమాత్రము శ్రద్ధవహించలేదు"

Mr. Speaker: Amendments moved.

Sri K. L. Narasimha Rao (on behalf of Sri B. Dharmabhisham) · Sir, I move ·

181. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి ·

"అయితే ప్రభుత్వం తెలంగాణా అంతట గీత సహకార సంఘాలు నెలకొల్పుటలో విఫలత నొంది ముస్తాజీమ అనుకూల పద్ధతిని అవలంబిస్తున్నందుకు విచారాన్ని తెలుపుతున్నాను"

182. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి

"కాని, ముస్తాజీమ విధానాన్ని రద్ది చేయుటలో గ్రూపు పద్ధతిని రద్దుచేయక, ఒక నిర్ణీత శిస్తు విధానం అవలంబించకపోవటంవల్ల విచారాన్ని తెలుపుతున్నాను."

183. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి

"కాని, నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట, నకిరెకల్లు, నారాయణపురం, చిట్యాలరు తాటికల్లు గీత సహకార సంఘాలు 1956 లో రిజిస్టర్ చేయబడినప్పటికి మామిలాలు అప్పగించకపోయినందుకు విచారాన్ని తెలుపుతున్నాను"

184 తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని, ఆబ్కారీ బకాయిలంటు ప్రకటించి లక్షాధిపతులైన ముస్తాజరులను మాత్రమే కాపాడి పేద గీత కార్మికులను నిర్లక్ష్యం చేస్తూ ఆస్తులు జప్తుచేయు విధానాన్ని మార్చుకోనందుకు విచారాన్ని తెలుపుతున్నాను."

185. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి .

"కాని, హరిజన, కాస్మొపాలిటన్, వెనుకబడ్డజాతుల విద్యార్థి వసతి గృహాలకు ఇవ్వాల్సిన డబ్బు నెలలు గడచినప్పటికి ఇవ్వకపోవటం, విద్యార్థి ఒక్కింటికి 15 రూపాయలు మాత్రమే భోజన, మొదలగు ఖర్చులకై ఇవ్వటంవల్ల అర్ధాకలికి గురిచేయటం జరుగుతుంది గాన విచారాన్ని తెలుపుతున్నాను."

186. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

13th August, 1958]

"కాని, కాస్మోపాలిటన్, మొగల్‌పుర హాస్టల్సును తెరచుటలో యధారీతిని కాకుండా నెలలుగ ఆలస్యం చేయటంద్వారా విద్యార్థులను వీధులపాలు జేసినందుకు విచారాన్ని తెలుపుతున్నాను."

187. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని, నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ హాస్టల్సు తెరచుటకుగాను జిల్లా శాసనసభ్యుల విజ్ఞప్తిని అంగీకరించి నేటికి అమలులో పెట్టకపోయినందుకు విచారాన్ని తెలుపుతున్నాను"

188. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటువారు వేసిన ట్రస్టు కమిటీలు వెనుకబడ్డ జాతుల హాస్టల్సు నడుపుటలో అవకతవకలు చేసి డబ్బు లెక్కలు చూపకుండా కాజేస్తున్న కేసులు విచారించుటకు పూనుకో సిద్ధపడని ప్రభుత్వ విధానముపై విచారాన్ని తెలుపుతున్నాను."

189. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని, జిల్లా కేంద్రమైన నల్లగొండ, ఇతర తాలూకా కేంద్రాల్లో బస్సు ప్రయాణీకుల విశ్రాంతికి, ఎండవానల రక్షణకై షెల్టర్సు నిర్మించుటలో అశ్రద్ధ చూపుతున్నందుకు విచారాన్ని తెలుపుతున్నాను."

190. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణను చేర్చాలి :

"కాని, ఆంధ్రలోని బస్సు రేట్సు లెవెల్‌లో తెలంగాణాలోని బస్సు రేట్సు తగ్గిస్తామని ఇప్పటికి అమల్లో పెట్టకపోయినందుకు విచారాన్ని తెలుపుతున్నాను."

191. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని, తెలంగాణ జిల్లాలలో బస్సుల సంఖ్యను పెంచక ప్రయాణీకుల రవాణా ఏర్పాట్లను నిర్లక్ష్యం చేస్తున్నందుకు విచారాన్ని తెలుపుతున్నాను."

192. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని, గవర్నమెంటు ఎంప్లాయీస్, హైవేసు వర్కర్సు, మున్సిపల్ వర్కర్సు, విద్యుచ్ఛక్తి వగైరా కార్మికుల కనీస కోర్కెలను అంగీకరించక ఆగస్టు 27వ తేదీ సమ్మెకు దోహదమిచ్చు ప్రభుత్వ విధానంపై విచారాన్ని తెలుపుతున్నాను."

193. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని, మాచ్‌ఖండ్ విద్యుచ్ఛక్తిని జగ్గయ్యపేట మీదుగా వకిరెకల్లునుండి నల్లగొండ, నార్కటుపల్లి నుండి హైదరాబాదుకు విస్తృతపరచుటలో, వ్యవసాయ అవసరాన్ని తీర్చుటలో విఫలత చెందినందుకు విచారాన్ని తెలుపుచున్నాము."

194. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని, మెళ్ళమ్మ చెరువు (దేవరకొండ), డారేపల్లి చెరువు (నల్లగొండ), మామిడ్యాల ఆనకట్ట (నల్లగొండ) మొదలగు మధ్యరకపు ఆనకట్టల నిర్మాణాలు ప్రభుత్వం ఆరంభించకపోవటంపై విచారాన్ని తెలుపుతున్నాను."

13th August, 1958]

195. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి.

"కాని, మూసి ప్రాజెక్టు నిర్మాణంలో కాంట్రాక్టర్లు, కార్మికుల వేతనాలు ఎగేయటం తక్కువ కూలి ఇవ్వటంవల్ల కార్మికులు తగ్గి నిర్మాణానికే ఆటంకం జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం జోక్యం కల్పించుకొనకపోతున్నందుకు విచారాన్ని తెలుపుతున్నాను."

196. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"బ్లాకు నామినేషన్లు, పంచాయతీ సమితుల నామినేషన్లు సందర్భాన ప్రతిపక్షాలను నిర్లక్ష్యం చేయు పాలసీపై విచారాన్ని తెలుపుతున్నాను."

197. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని, తెలంగాణా ప్రాంతంలోని ప్రాథమిక పాఠశాలలకు ప్రభుత్వ భవనాలను నిర్మించక పశువుల దొడ్లలో, కూలిపోతూవున్న కిరాయి ఇండ్లలో విద్యార్థులను పెట్టుతున్నందుకు విచారాన్ని తెలుపుతున్నాను."

198. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని, తెలంగాణాలోని హైస్కూళ్ళు, మల్టీ పర్పసు హైస్కూళ్ళకు కావాల్సిన సంఖ్యలో అధ్యాపకుల నియామకం జరుపకపోవటం, టెక్నికల్ పాఠాలకై శిక్షణ పొందిన అధ్యాపకులను పంపకపోవటంవల్ల ఏర్పడిన సమస్యలను పరిష్కరించ పూనుకోనందుకు విచారాన్ని తెలుపుతున్నాను."

199. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"నల్లగొండ, సూర్యాపేట హైస్కూళ్ళ విద్యార్థుల పరీక్షా ఫలితాలు పడిపోవటానికి గల కారణాలు పరిశీలించి పరిష్కరించ పూనుకోకపోవటం గూర్చి విచారాన్ని తెలుపుతున్నాను."

Mr. Speaker : Amendments moved.

శ్రీ జి. యల్లమందారెడ్డి : Sir, I move :

200. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవ దశను కేంద్ర ప్రభుత్వము గుర్తించక పోవటము, ఇంతవరకు విద్యుచ్ఛక్తి పథకాలను దానికి సంబంధించినవి ఆమోదించక పోవటమును గురించి ప్రస్తావించనందులకు విచారాన్ని తెలియజేస్తున్నాను.

201. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి.

నెల్లూరు జిల్లా మెట్టతాలూకాలకు త్వరగా విద్యుచ్ఛక్తిని సప్లయి చేయని విషయమునుగూర్చి ప్రస్తావించనందుకు విచారిస్తున్నాము."

202. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి.

"తుంగభద్ర హైలెవెల్ ఛానలు నిర్మాణ విషయములో జరుగుతున్న తీవ్రమైన నిర్లక్ష్యతను, జాప్యాన్ని గూర్చి ప్రస్తావించనందుకు విచారాన్ని తెలియజేస్తున్నాను."

13th August, 1958]

203 తీర్మానమునకు చివర ఈ క్రింది సవరణలు చేర్చాలి.

"నెల్లూరు జిల్లా మెట్టతాలూకాలలోనున్న కరువు పరిస్థితులను ప్రస్తావించక పోవడానికి విచారాన్ని తెలియజేస్తున్నాను."

Mr. Speaker .- Amendments moved

శ్రీ జి. రాములు : Sir, I move:

204. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి.

"కాని, హరిజనులకు నివేశన స్థలములను మంజూరుచేయుట, బంజరు భూములను పంపిణిచేయుట, విద్యాభివృద్ధి, ఆరోగ్య విద్యా సౌకర్యములు కల్పించుట చేయలేకపోయినందుకు ప్రభుత్వ అసమర్థత శోచనీయముగా ఉన్నది."

Mr. Speaker :- Amendments moved

శ్రీ ఎస్. వి. కె. ప్రసాద్ Sir, I move:

205. "తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి.

జిల్లా ప్లానింగు కమిటీల, డెవలప్‌మెంటు బ్లాకుల సలహా సంఘాలలోనికి అనధికారులను తీసుకొనుటగురించి, ఇతర విషయములగురించి ప్రభుత్వం పూర్తిగా పక్షపాతంగాను, పాలక వర్గ పార్టీ కోర్కెల అనుసరించిమాత్రమే పనిచేస్తున్నదని, ప్రతిపక్షాలను ఏ మాత్రం ఖాతరు చేయటంలేదని గత అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వ దృష్టికి తేబడింది. అటుతర్వాతగూడ పై విషయాలను గురించి అదే పద్ధతికొనసాగించ బడుచున్నది. ప్రజల సమస్యల పరిష్కారం విషయంలో, ఆయా సమస్యల న్యాయాన్యాయ దృష్టితోగాక అధికార పార్టీవారి అవసరాలే గణనంలోకి తీసుకో బడుచున్నవి. ఇట్టి దృష్టితో వ్యవహరించని ఉద్యోగులను ట్రాన్సుఫరు చేయటం, పాలిక వర్గపార్టీ, స్థానిక కాంగ్రెసు నాయకులకనుకూలంగా పనిచేసే వారినే ప్రత్యేకంగా నియమించటం జరుగుచున్నది. ఇట్టి వారిపై ప్రజలు చేసే కంప్లయింట్సును విచారించి, చర్యలను ప్రభుత్వం తీసుకొనుటలేదు."

"ప్రభుత్వము యీ విధానంవల్ల అడ్మినిస్ట్రేషన్ మొత్తంమీద పాలకవర్గ పార్టీ అనుయాయుల కోర్కెల, అవసరాల దృష్టితోనే ప్రధానంగా నడుపబడుతూ ప్రజల సమస్యలను న్యాయంగా పరిష్కరించక, వారిలో తీవ్ర అసంతృప్తికి, భయాందోళనకు కారణంగా అగుచున్నది."

"ఇట్టి ముఖ్య విషయాలను గురించి గవర్నరుగారు ప్రసంగించనందులకు విచారిస్తున్నాను."

206. "తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి.

షెడ్యూల్డు కాస్టు సంక్షేమం గురించి, ముఖ్యంగా వారికి ఇండ్ల వసతి, బంజరు లావనీ భూముల పంపకం మొదలైన సమస్యలగురించిన ప్రభుత్వ పథకాలు ఏమాత్రం సక్రమంగా అమలు జరుగుటలేదని అసెంబ్లీలో తెల్పబడినా, ఇప్పటివరకు యీ విధానంలో ఎట్టి మార్పురాకపోవటంగురించి, ముఖ్యంగా హరిజనులకు ఇండ్ల

వసతి కల్పించుటలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్న విషయంగురించి, రెవెన్యూ మంత్రి గారు శాసనసభలో చేసిన వాగ్దానాలకు విరుద్ధంగా బంజరు, లావనీ భూముల గురించి క్రొత్తగా ప్రకటించిన రూల్సు ఇప్పుడున్న కొన్ని హక్కులనుగూడ రద్దుచేస్తూ, పేద ప్రజల బేదఖలీకి దారితీసేవిధంగా ఉన్న విషయాన్నిగురించి ప్రస్తావించనందులకు విచారిస్తున్నాము."

207. "తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి.

ఆంధ్ర ప్రదేశ్‌లో టెక్నికల్ విద్యాసౌకర్యాలు అభివృద్ధి చేయుటకు, ముఖ్యంగా యీ విషయంలో మరీవెనుకబడిఉన్న తెలంగాణాలో టెక్నికల్ విద్యా వసతులు త్వరగా అభివృద్ధిచేసేందులకు అవసరమైన ఇంజనీరింగు, మెడికలు కాలేజీలను యీ సంవత్సరమే ప్రారంభించు అవసరాలను గురించి ప్రస్తావించనందులకు విచారాన్ని తెలియచేస్తున్నాను."

208. "తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి.

జనగామ తాలూకా కడవెండి గ్రామంలో అదనంగా ఉన్న బంచిరాయిని 1952 కిపూర్వంనుండి కాస్తు ( ) చేస్తున్నవారికి పట్టాలివ్వ మని ఆ భూమిలేని రైతులు ఎన్ని దరఖాస్తులు పెట్టుకున్నా, ఆ తాలూకా కాంగ్రెసు నాయకునికి ఇది గిట్టనందున ఆయన పెట్టే అభ్యంతరాలననుసరించి ఇంతవరకు యీ సమస్యను తేల్చలేము, రైతులు వేయు పంటలను ప్రతి సంవత్సరము మేపించటం జరుగుచున్నది. అధికోత్పత్తికి నష్టాన్ని కలిగించు ఇట్టి సమస్యను ప్రస్తావించనందులకు విచారాన్ని తెలియజేస్తున్నాను."

209. "తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి.

జనగామ తాలూకాలో అశ్వారావుపల్లి గ్రామంలో హరిజన కాలనీ నిర్మాణంలో జిల్లా సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసరు, తన బంధువులను, అన్నదమ్ములకు దీని నిర్మాణంలో ప్రత్యేకస్థానం కల్గించుటద్వారా, ఇతర విధంగాను ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశాడని ఆ గ్రామ ప్రజల దరఖాస్తులనింతవరకు సక్రమంగా విచారించక, పాలక పార్టీ కోరినట్లు ప్రవర్తిస్తున్న ప్రభుత్వ విధానాన్ని గురించి ప్రస్తావించనందులకు విచారిస్తున్నాను."

210. "తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి.

వరంగల్లు తాలూకా, ఆత్మకూరు గ్రామంలో హరిజనుల కాస్తుచేయమని ఇచ్చిన పనికిరాని పోరంబోకు భూమికి బదులు, ఆ గ్రామ రైతాంగపు పశువులకు అవసరంలేని, సేద్యయోగ్యమైన గైరాన్ భూమికి దరఖాస్తు పెట్టి కాస్తుచేస్తున్న హరిజన పేదరైతుల పంటలను నాశనంచేయుటకై స్థానిక కాంగ్రెసు నాయకులు చేసిన ప్రయత్నములను అరికట్టుటకు ప్రభుత్వం సక్రమచర్యలు తీసుకోకపోవటమే కాక హరిజన, రైతులపై దాడిచేసి వారిని తీవ్రంగా గాయపరచిన స్థానిక కాంగ్రెసు నాయకునిపై తగినచర్య తీసుకోకపోవటంవల్ల అధికోత్పత్తినష్టం కలుగుట

13th August, 1958]

యేగాక ఆ గ్రామ ప్రజలలో కల్గిన భయాందోళనగురించి ప్రస్తావించనందులకు విచారిస్తున్నాము."

211. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి.

"నెల్లికుదురు (మహబూబాబాద్ తాలూకా) పోచంపల్లి (జనగామ తాలూకా) గ్రామ హరిజనులు ఇండ్ల స్థలంకోసం దరఖాస్తులు పెట్టి 3 సంవత్సరములు అయినా, ఇంతవరకు యీ విషయంలో ఎట్టి పరిష్కారము చేయకపోవుటవల్ల హరిజనులలో ఏర్పడిన అసంతృప్తి పరిస్థితులగురించి ప్రస్తావించనందులకు విచారిస్తున్నాము"

212. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి.

"మహబూబాబాద్ తాలూకా మేతరాజుపల్లి గ్రామంలో లంబాడి రైతులు తమ తాతముత్తాతల కాలంనుండి కాస్తుచేస్తూ, రక్షిత కవులుదారీ ఫారంలు కలిగి యున్నా వారిని బేదఖలు చేయుటకై తుపాకులు, రాకెట్, బర్సెలతో మాకేడు దేశముఖు, నాయని కృష్ణారెడ్డి యీ లంబాడీ రైతులపై దాడిచేసి ఒక చేయి విరగగొట్టటం, ఇంకా కొందర్ని తీవ్రంగా గాయపరచినా, పోలీసు అధికారులు క్రమమైన చర్యతీసుకోకపోవటంచే, ఆ ప్రాంతప్రజల్లో కల్గిన భయాందోళన పరిస్థితులగురించి ప్రస్తావించనందులకు విచారిస్తున్నాము"

213 తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి.

"వరంగల్లు జిల్లాలో ఏర్పరచిన మల్టీ పర్పస్ ట్రైబలు బ్లాకు అడ్వయిజరీ కమిటీని. ములుగుపోస్టు ఇంటెన్సివ్ బ్లాక్ అడ్వయిజరీ కమిటిని, పర్కాల, వరికం ఎన్. ఇ. ఎస్. బ్లాకు అడ్వయిజరీ కమిటీలు దాదాపు పూర్తిగా పాలక పార్టీవారితో నింపుటచే ప్రజలకు కల్గించుచున్న కష్టనష్టాలను గురించి ప్రస్తావించనందులకు విచారిస్తున్నాము."

214. తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి.

"మహబూబాబాద్ తాలూకా (వరంగల్లు జిల్లా)లో ఆ తాలూకాకు చెందిన కాంగ్రెసు పెద్దనాయకునికి అనుకూలంగా ఉండే ఉద్యోగులను (పోలీసు, రెవిన్యూ డెవలప్మెంట్) మాత్రమే పోస్టుచేయటం వీరిలో ఎవరైనా వారి ఆగ్రహానికి గురిఅయినచో తక్షణం ట్రాన్సుఫరు కావించబడటం జరుగుచున్నందున, ఆ తాలూకాకు చెందిన పై శాఖల ఉద్యోగులు పై కాంగ్రెసు నాయకుని అనుచరులను బడా భూస్వాముల ప్రజావ్యతిరేక చర్యలగురించి తగుచర్యలు తీసుకోకపోవటంవల్ల, ఆ తాలూకా ప్రజల్లో ఇంతవరకు కల్గిన, ఇప్పుడు ఉన్న భయాందోళన పరిస్థితుల గురించి ప్రస్తావించనందులకు విచారిస్తున్నాము.

215. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి.

"ఐనోలు దేవాలయ కమిటీ సభ్యుడు, ఆ దేవస్థానపు ధనాన్ని వేలకొలది దుర్వినియోగం చేసినా వారిపైన వచ్చిన కంప్లయింట్సును సంవత్సరముల తరబడి విచారించక మూలపెట్టబడిఉన్నది. ఈ కమిటీ సభ్యులు జిల్లా కాంగ్రెసు

13th August, 1958]

నాయకుల ప్రాబల్యంతో తమ అక్రమాలను బయిటకి రాకుండా చేస్తూ, విచారణ జరుపకుండా చేయగల్గుచున్నారు. ప్రజోపయోగమునకు దేవస్థానపు ధనము ఇట్టి దుర్వినియోగాన్ని గురించి ప్రస్తావించనందులకు విచారాన్ని తెలుపు చున్నాము.''

216. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి.

''అధికాహార ఉత్పత్తికి అవసరమగు చలవాగు ప్రాజెక్టును (వరంగల్లు జిల్లా) ప్రారంభించక పోవుటచే ఆ ప్రాంతపు జిల్లాలో కల్గుచున్న పరిస్థితులగురించి ప్రస్తావించ నందులకు విచారిస్తున్నాము.''

Mr. Speaker : Amendments moved.

శ్రీ బి. శ్రీరామూర్తి - అధ్యక్షా, నేను గవర్నర్ స్పీచ్ గురించి ప్రత్యేకించి ప్రసంగించే ముందు భూసంస్కరణలు గురించి రెండు వాక్యాలు మనవిచేయ దలచు కొన్నాను. ఒకప్పుడు రెవిన్యూశాఖా మంత్రిగారు భూసంస్కరణల గురించి మాట్లాడుతూ ఒక రకమైన విచిత్రమైన డెఫినిషన్ ఇచ్చారు. సాంఘిక సంక్షేమానికి ఆర్థిక న్యాయానికి భూసంస్కరణలు ఒక వివాహము వంటిది అని ఆనాడు వారు నిర్వచనం చేశారు. ఈరోజు, భూసంస్కరణల బిల్లు ప్రకటించిన తరువాత ఉన్న పరిస్థితి చూసుకొంటే యీ భూసంస్కరణలు సాంఘిక సంక్షేమానికి ఆర్థికన్యాయానికి వివాహంకాదుగాని, విడాకులుక్రింద స్పష్టంగా కనబడుతున్నదని నేను మనవి చేస్తున్నాను. ఏదైనా ఒక బిల్లు శాసనసభలో ప్రవేశపెట్టినపుడు, ప్రజలకు అనుకూల మైన విధంగా మార్పులుచేసి తీసుకురావటానికి ప్రయత్నం చేయవలసి ఉంటుంది. అ రకమైన వాతావరణం మంత్రివర్గం కలిగించలేదు. భూసంస్కరణల బిల్లు సర్వసంసిద్ధమైన తరువాత చూసుకొన్నట్లయితే, భూసంస్కరణల బిల్లు ప్రవేశపెట్టిన తరువాత ఒక పిసరు భూమికూడ మిగలదని అనుమానపడుతున్నారు. ఈ బిల్లు గురించి నేను చెప్పగలిగింది ఒక్కటే ఒక్కమాట. ఈ భూసంస్కరణల బిల్లు కరిమింగిన వెలగపండువలె ఉన్నది. ఇది చాలా చక్కని మేడిపండువలె ఉన్నది. ఇంతకుమించి భూసంస్కరణల బిల్లు గురించి నేను ప్రత్యేకంగా మాట్లాడవలసినది లేదు.

నేను మాట్లాడదలచిన రెండవ విషయము హనుమంతరావు కమిటీ రిపోర్టు గురించి. ఇది చాలా ముఖ్యమైన విషయము. పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు, ఆ పరిశ్రమల యజమానులకు మధ్య వివాదాలు ఏర్పడిన పక్షములో నిర్ణయము (పరిష్కారము) చేయవలసినది ఎవరు ? జీతాలు చాలవని కార్మికులు అంటే, జీతాలు సరిపోతాయని యజమానులు అంటే, నిర్ణయం ఎవరు చేయవలసి ఉంటుంది ? ఆ నిర్ణయము ఎవరైనా మధ్యవర్తి చేయవలసిఉంటుంది. ఇక్కడ ప్రభుత్వ యాజమాన్యమున నిర్వహించబడుతున్న పారిశ్రామిక రంగాలకు సంబంధించి, ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీలో ఒక జుడిషీయల్ పర్సన్ ఉన్నారు. వారు హనుమంతరావుగారు, కార్మిక రంగంలో అనుభవం తెలినటువంటి వ్యక్తి గూడ ఇందులో ఉన్నారు. వారు దేశ్ పాండేగారు. ప్రభుత్వం నియమించిన యీ

13th August, 1958]

కమిటీ రిపోర్టును ప్రభుత్వం ఎందుకు అంగీకరించకూడదని నేను అడుగుతున్నాను. ఇంతేకాదు. ప్రభుత్వముయొక్క ఫైనాన్షియల్ కేపాసిటీని దృష్టిలో పెట్టుకొని జీతాలు పెంచలేకపోతున్నామంటున్నారు. ఫైనాన్షియల్ కేపాసిటీ అఫ్ ది కన్‌సర్న్స్ చూచుకొన్న తర్వాతనే జీతాలు పెంచాలా వద్దా అన్నది నిర్ణయం చేయండని హనుమంతరావు కమిటీ టరమ్స్ అఫ్ రిఫరెన్స్‌లో స్పష్టంగా ఉంది. అందుచేత ఆ ఆలోచన ముందుగానే చేశారు. అందువల్ల యీ రోజున యీ సాకు చూపటంలో ఏమాత్రం సబబు, న్యాయములేదు. హనుమంతరావు కమిటీ రిపోర్టు అన్నది, పేరుకు మాత్రమే తీసుకువస్తున్నారుతప్ప, నిజానికి ఆ రిపోర్టును ప్రభుత్వం కన్సిడర్ చేయనేలేదని నేను మనవి చేస్తున్నాను. ప్రస్తుతం ప్రభుత్వరంగంలో ఉన్న కార్మికులకు నెలకు సుమారు 48 రూపాయలు ముట్టుతున్నవి. హనుమంతరావు కమిటీ రిపోర్టుప్రకారం ప్రభుత్వం నిర్ణయాలు తీసుకొన్నది అని చెప్పబడుతున్నటువంటి దానిని బట్టి, కార్మికునికి 50 ప్లస్ 4 = 54 రూపాయలు ముట్టుతాయి. అనగా 48 రూపాయలు నుంచి 54 రూపాయల వరకు పెరగటం జరుగుతున్నది అన్నమాట. అంటే మొత్తం ఆరు రూపాయలు పెరుగుతున్నది. ఈ ఆరు రూపాయలు అడ్‌హాక్ ఇంక్రీజ్ అఫ్ డియర్‌నెస్ ఎలవెన్స్ క్రింద అనేక సంస్థలలో ఉన్న కార్మికులకు ఇదివరకు ఇచ్చి ఉన్నారు. ప్రభుత్వరంగంలో పనిచేస్తున్న ఎలక్ట్రిసిటీ వర్కర్లకు, పి. డబ్ల్యు. డి. వర్కర్సుకు, మరి కొందరికి ఆ ఆడ్‌హాక్ ఇంక్రీజ్ ఆఫ్ డియర్‌నెస్ అలవెన్సు ఇచ్చి ఉండలేదు. మూడు మాసాలు మాత్రం ఇచ్చారు. తరువాత దానిని విత్‌హోల్డ్ చేశారు. ఒకప్పుడు ఏ ఇంక్రీజ్ అయితే ఇచ్చారో, అదే ఇంక్రీజ్ యీ రోజున వీరికి ఇస్తున్నారు. అంతేగాని ఈ కమిటీ రిపోర్టుబట్టి ఎట్టి నిర్ణయం చేయలేదు. కమిటీ రిపోర్టును పరిపూర్ణంగా మూలకు తోశ్కారు.

హనుమంతరావు కమిటీ రిపోర్టులో ముఖ్యమైన విషయము ఇంకొకటి ఉన్నది. కేటగిరైజేషన్ గురించి ఆ కమిటీ రిపోర్టులో ఉన్నది. అది చాలా ముఖ్యమైనది. తెలంగాణా ప్రాంతంలో ఉన్నటువంటి కార్మికులలో సుమారు తొమ్మిది కేటగిరీస్ ఉన్నాయి. ఈ తొమ్మిది కేటగిరీస్ చాలా కన్‌ఫ్యూజింగ్‌గా ఉన్నాయి. స్కేల్స్ అఫ్ పే ఓవరలేపింగ్‌గా ఉన్నాయి. అందుచేత, కార్మిక సంఘాలన్నీ ఆందోళన చేస్తూ, మొత్తం కేటగరీస్‌ను తగ్గించాలని కోరుతూ ఉండటం జరుగుతున్నది. తత్కారణంగా హనుమంతరావు కమిటీ రిపోర్టులో కేటగిరీస్‌ను తగ్గించారు. 5 కేటగిరీస్ మాత్రం ఫిక్స్ చేశారు. దానికి సంబంధించినటువంటి అంశాన్ని ప్రభుత్వం పూర్తిగా రిజక్ట్ చేయటం జరిగింది. ఈ కమిటీ రిపోర్టులోని జీతాలకు సంబంధించిన విషయాన్ని ప్రభుత్వం ఆలోచించనే లేదని నేను ముందే మనవిచేసి ఉన్నాను. అదేవిధంగా కేటగిరైజేషన్ విషయంలో కూడ ప్రభుత్వం పూర్తిగా రిజక్ట్ చేయటం జరిగింది. దీనినిబట్టి, ప్రభుత్వం హనుమంతరావు కమిటీ రిపోర్టును ఆలోచనే చేయలేదనే విషయం తేలిపోతున్నది. ప్రస్తుతపు జీతాల హెచ్చింపు రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో అమలు జరగవలెనా, అక్కర లేదా అన్న విషయంలో, కమిటీవారు 1-11-56 నుండి జీతాల పెంపకం అమలులోకి

రావాలని సూచించి ఉన్నారు. రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో జీతాలు హెచ్చింపు చేయాలనేదానిని ప్రభుత్వం ఎందుకు అంగీకరించకూడదని అడుగుతున్నాను. హనుమంతరావు కమిటీ రిపోర్టు సబ్‌మిట్ అయి 17 మాసాలు అయినది. ఆ రిపోర్టు సబ్‌మిట్ అయి 17 మాసాలు అయినప్పటికీ ప్రభుత్వం దానిపై నిర్ణయము తీసుకోని కారణంగా అది మూలపడివుండవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ నిర్ణయం ఇదివరకే తీసుకొని ఉన్నట్లయితే, ఇదివరకే ఇది అమలులోకి వచ్చి ఉండేది. కాని, ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి, అశ్రద్ధచేసి, కొన్ని మాసాలు దీనిని అణగద్రొక్కింది. దానికి బాధ్యులు ఎవరు అని అడుగుతున్నాను. కార్మికుల జీతాలు పెంచకుండా ఉండటానికి ప్రభుత్వానికి అవకాశంలేదు. రెట్రాస్‌ఫెక్టివ్ ఎఫెక్ట్‌తో దీనిని అమలు చేయాలి. హనుమంతరావు కమిటీ రిపోర్ట్లను ప్రభుత్వం ఇంతవరకు కన్‌సిడర్ చేయనే చేయలేదు. అరు రూపాయలు పెంచటం మాత్రమే యీ రోజున జరుగుతున్నది. అడ్‌హాక్ ఇంక్రీజ్ ఆఫ్ డియర్‌నెస్ అలవెన్స్ మాత్రమే వాళ్ళకు ఇవ్వటం జరుగుతున్నది. ఆ కమిటీ రిపోర్ట్లను తిరిగి ఆలోచన చేయండని నేను కోరుతున్నాను.

గవర్నరుగారి ప్రసంగంలో ఇంతవరకూ జరిగిన పనులను క్రోడీకరించే కంటే భావికి సంబంధించి ప్రభుత్వం అవలంభించబోయే విధానాలను సూచించినట్లయితే బాగుండేది. గవర్నరుగారి ప్రసంగం చిత్రగుప్తుని చిట్టా వలె ఉన్నది. అసెంబ్లీ ప్రొసీడింగ్సుకు ఒక indent వలె ఉన్నది. Future ను గురించి ఏమైనా ఉన్నదా అంటే control తప్పిన steering వలె ఉన్నది. అయితే భావిలో ఏమి కానున్నది? తుంగభద్ర హైలెవెల్ కెనాల్ గురించి ఆలోచిద్దాము. "కేంద్ర ప్రభుత్వం ఆమోదం ఇస్తుందని ఆశిద్దాము" అని మాత్రము అందులో ఉన్నది. నాగార్జున సాగర్‌కు సంబంధించినంతవరకూ "if more funds are made available, better progress will be made" అని మాత్రమే ఉన్నది. అంటే అదనంగా డబ్బు ఇచ్చినట్లయితే అధికంగా పురోగమనం సాధించడానికి వీలుంటుంది. "ఇచ్చినట్లయితే" అన్నారు. మరి ఇస్తారో, ఇవ్వరో ఎవరికి తెలుసు? దానిని గురించి స్పష్టమైన అభిప్రాయాన్ని ప్రభుత్వం చెప్పలేకపోయింది. చెప్పడానికి అవకాశం కూడా లేదు. ఈ విషయమై ఆశించడానికి కొంత ఆస్కారమైనా కనిపిస్తోంది. కాని తక్కిన విషయాలలో అట్లా ఆశించడానికి కూడా ఆస్కారం లేదు. న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీ విషయం ఏమి అవుతుంది? ఫెర్టిలైజర్సు ఫ్యాక్టరీ విషయం ఏమి అవుతుంది? మేలైన డీజెలి ఇంజనుల ప్యాక్టరీ సంగతి ఏమి అవుతున్నది? వీటినిగురించి ప్రభుత్వంవారు ఏమైనా చెప్పగలుగుతారా? కేంద్ర ప్రభుత్వం దగ్గర మన ప్రభుత్వం యొక్క పెద్దల పలుకుబడి అంతా ఏమి అవుతున్నదని అడుగుతున్నాను. పూర్వం కథ చెప్పినట్లుగా—విశ్వామిత్రుడు వేసిన బాణాలన్నీ వశిష్టుడు నాటిన కమండలం ముందు ఒఱిగి పోయినట్లుగా మన ప్రభుత్వం యొక్క పెద్దలకు ఉన్న పలుకుబడి కాస్తా, పెత్తనం కాస్తా కేంద్రం దగ్గరకు వెళ్లేటప్పటికి ఉపయోగం లేకుండా పోతుందా అని అడుగుతున్నాను. అక్కడ ఏమీ చేయలేక ఇక్కడకు తిరిగివచ్చి ప్రజలనుంచి పన్నులు లాగాలని ప్రయత్నం

13th August, 1958]

చేసినట్లయితే ప్రయోజనం ఏమీ లేదని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో నేను ప్రభుత్వమునకు హెచ్చరిక చేస్తున్నాను. వీధిలోనికిపోయి, పైసకూడా లేకుండా, ఉత్తచేతులతో ఇంటికి తిరిగివచ్చి భార్యపై పెత్తనం చలాయించడం మొదలుపెడితే భార్య కూడా అందుకు అంగీకరించదు. ఇది యీనాడున్న పరిస్థితి. ఈనాడు పార్టీ నాయకత్వ ప్రస్తావనలో కేంద్రం యొక్క మంచిని సంపాదించుకోడానికి ప్రయత్నం చేయడమే తమ ధ్యేయంగా పెట్టుకొన్న మన ప్రభుత్వం యొక్క పెద్దలు కేంద్రం మీద ఏవిధమైన ఒత్తిడి తీసుకురాలేదు. మన ప్రజలయొక్క వాంఛితాలను నెరవేర్చగలరనే నమ్మకం ఏ మాత్రమూ లేదు. ఈ విషయమై నేను చెప్పగలిగినది ఇంతే.

రాష్ట్రంలో బ్రహ్మాండమైన పురోగమనాన్ని, అభివృద్ధిని సాధించినామని ప్రచారం చేసుకొంటున్నారు. ఇంకా ప్రచారం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. చిలవలు, పలవలు దిద్దుతున్నారు. ప్రభుత్వమే మరొకసారి ఆలోచించాలి. నిజంగా దేశంలో కొంతవరకు అభివృద్ధి జరిగింది. ఆ అభివృద్ధిని అరికట్టడానికి ప్రయత్నం చేసినా అరికట్టలేరు. ఇంకా అభివృద్ధి జరిగితీరుతుందని మనవి చేస్తున్నాను. ప్రజలు పురోగమిస్తారు. ఇందులో ఏమీ సందేహం లేదు. కాని, ఆ అభివృద్ధిని, పురోగమనాన్ని మేమే చేశాము అని వారు చెప్పుకొంటే చెప్పుకోనుకండి. నిజంగా ఉన్న పరిస్థితి ఏమిటి అని ఆలోచించాలి. సాధించవలసినంత పురోగమనం సాధించలేక పోయారు. పైనవున్న పురోగమనం అనే మెరుగుతో క్రిందవున్న అసంతృప్తిని ఎవ్వరూ కొలవలేకపోతున్నారు. వేలకొలది టన్నులలో ఉన్న అసంతృప్తిని, బాధను, ఘనీభవించిన కష్టాన్ని ఎవరు కొలుస్తున్నారని ప్రశ్నిస్తున్నాను. భార్య, బిడ్డలకు తిండిపెట్టలేక దహించుకుపోతే ప్రాణం పిండుకొన్న ఒక పోలీసు ఉద్యోగి విషాదకరమైన మరణానికి కారణం అధిక సంతానమే అని నిన్ననో, మొన్ననో హోం మంత్రిగారు సమాధానం చెప్పారు. ఈ దుస్సంఘటన మనమే అనుభవించినట్లయితే నిజమైన బాధ తెలుస్తుంది. కాని, ఇటువంటి సమాధానాలు చెప్పడంవల్ల ప్రజలలో ఉన్న అసంతృప్తిని, దుఃఖాన్ని అణగ ద్రొక్కలేరని మనవి చేస్తున్నాను. ఇప్పుడు అనేక ప్రాజెక్టులు తయారవుతున్నాయి. ఒకప్రక్క ప్రాజెక్టులలో పనిచేస్తున్న కార్మికులను బయటకు పంపించడం జరుగుతోంది. మాచ్ ఖండి ప్రాజెక్టునుంచి కార్మికులను బయటకు పంపించుతున్నారు. బలవంతంగా పోలీసులచేత వారిని బయటకు పంపించుతున్నారని మేము అంటే—లేదు లారీలను పంపించినాము అంటున్నారు మంత్రిగారు. ఇందులో న్యాయం ఎక్కడ ఉంది?

ఈనాడు పరిస్థితులను గమనించినట్లయితే, అయ్యవారి పొయ్యిలోంచి పిల్లి లేవకుండా ఉన్నట్లు ఉన్నది. నాన్ గెజిటెట్ ఉద్యోగుల ఇంటిముందునుంచి అప్పుల వారు కదలకుండా బాధించుతున్నారు. నిరుద్యోగం ఒక ప్రక్కన తాండవం చేస్తోంది. కండ కరగించినా, ఉద్యోగం దొరకనటువంటి పరిస్థితి ఏర్పడుతోంది. చదువుకుందామంటే విద్యాలయాలలో సీట్లు దొరకవు. తగినన్ని స్కూళ్లు లేవు. పుస్తకాలు లేవు. అవి ప్రచురణ కాలేదు. జీతాలను పెంచినారు. విద్యావిధానం యీ విధంగా ఉన్నది. కార్మిక విధానం ఇంకా దారుణంగా ఉన్నది. మరి ఇంక ప్రభుత్వం సాధించినదేమిటి?

13th August, 1958]

శాంతి భద్రతలను నెలకొల్పామనే ప్రభుత్వం కేవలం తమ పార్టీని పెంచుకోడానికే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తున్నది. గవర్నమెంటు ఆఫ్ ది రూలింగ్ పార్టీ, బై ది రూలింగ్ పార్టీ, ఫర్ ది రూలింగ్ పార్టీ. అంతేకాని గవర్నమెంటు ఆఫ్ ది పీపుల్ అని చెప్పడానికి ఎంతమాత్రమూ వీలులేదు. ఈ విధానాలు ఉంటున్నందువల్ల నా అసంతృప్తిని తెలియచేస్తూ, ఇందుకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు అర్పిస్తూ నేను ఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న:- (సోంపేట) అధ్యక్షా. గవర్నరుగారి ప్రసంగంపై ఒక్కొక్క విషయంమీదా ఇప్పుడు మాట్లాడడానికి సావకాశం లేనందున, క్లుప్తంగా కొన్ని ముఖ్యవిషయాలను మాత్రం మనవిచేస్తాను. ఆంధ్రరాష్ట్రం నిర్మాణం జరిగినప్పటినుంచి జరిగిన పనులు, ఇకముందు ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలు స్థూలంగా చెప్పడమే ఇందులో జరిగింది. కాని ఇదమిత్థంగా యీ సంవత్సరంలో ఏయే కార్యక్రమాలు చేపట్టు తున్నారో స్పష్టంగా నిర్వచించలేదు. ఇందువల్ల సభ్యులకు దీనిని పరిశీలించడానికి సరైన అవకాశం లేక పోయింది. ఇటీవల విద్య విషయంలో ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ఒక ప్రకటన చేశారు షెడ్యూలు కులాలరూ, వెనుకబడిన తరగతుల వారికీ, మాజీ నేరస్థులరూ విద్యా విషయంలో సౌకర్యాలు యథాప్రకారంగానే కొనసాగింపబడుతున్నాయనే వాక్యం గవర్నరుగారి సందేశంలో ఉన్నది. అన్ని రంగాలలోను అభివృద్ధి జరుగుతున్నట్లుగా సూచనలు, ప్రకటనలు జరుగుతున్నాయి, కాని అట్లాగే, వెనుకబడిన తరగతులవారికి, షెడ్యూలు తరగతులవారికి కూడా సౌకర్యాలు కలుగజేయుచున్నట్లు చెప్పబడలేదు. బీదతనం అనేది ప్రత్యేకంగా ఒక ప్రత్యేక కులంలోనే ఉన్నట్లు పరిగణించడానికి వీలులేదు. అన్నికులాలలోనూ బీదతనం ఉన్నది. అందువల్ల అందరికి యీ సౌకర్యాలు కలిగించవలసియున్నది అని ముఖ్యమంత్రిగారు ఇటీవల ఒక పత్రికా ప్రతినిధుల సమావేశంలో నొక్కి చెప్పినారు. ఉన్నటువంటి సౌకర్యాలను వెనుకబడిన తరగతులవారికీ, షెడ్యూలు జాతులవారికి మినహాయిస్తున్నామని చెప్పుకొనవలసిన అవసరం లేదని మరొక వాక్యం చివర చెప్పినారు. దానిపై ఇటీవల ఏర్పడిన సంఘటనలను బట్టిచూస్తే ప్రభుత్వం ప్రజలకు చెప్పుకోడానికిగాను ఏదో నామమాత్రపు విధానం అవలంభించు తున్నది తప్ప వారంటే నిజమైన అభిమానంగాని, శ్రద్ధగాని లేదని ఋజువు అయినది. ఒక ముఖ్యమైన విషయమును మనవిచేస్తున్నాను. గత సంవత్సరం మెడికల కాలేజి లలోనికి, తదితర కాలేజీలలోనికి విద్యార్థులను చేర్చుకొనే సందర్భంలో ముఖ్యమంత్రి గారి దగ్గరకు రాయబారం వెళ్ళి ఒక మెమొరాండము దాఖాలు చేయడం జరిగింది. దానిమీద తగిన చర్యమాత్రం తీసుకోలేదు. వెనుకబడిన తరుగతులవారికి, షెడ్యూలు జాతులవారికి ఇతర ఎడ్వాన్స్డ్ క్లాసులతో సరిసమానంగా అవకాశాలను పొందడానికి అవకాశం లేదు. అనే కారణంతో వారికి ప్రత్యేక అవకాశాలను కల్పిస్తూ వస్తున్నాము అనే కారణముతో వారిని అభివృద్ధిచెందిన తరగతులవారితో పాటు

13th August, 1958]

జనరల్ స్థానాలకు పోటీచేసే అవకాశములకు ప్రభుత్వం ఇంతవరకూ, ఎప్పుడూ నిరోధించలేదు. కాని గత రెండు మూడు సంవత్సరాలనుంచి వచ్చిన దరఖాస్తుల నన్నిటిని--అందులో షెడ్యూలు తరగతులవి, వెనుకబడిన తరగతులవి అని కేటాయించి ఆ రిజర్వుడు స్థానాలకు మాత్రమే ముందు సెలక్షన్సు చేయడంవల్ల జనరల స్థానాలకు వారు పోటీ చేసే అవకాశమే లేకుండా పోతున్నది. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తెచ్చినా దానికి సవరణ చేయడం జరుగలేదు. ఉస్మానియా యూనివర్శిటీ మెడికల కాలేజిల సెలక్షన్సులో కొంతమంది విద్యార్థులు విధిలేక హైకోర్టులో రిట్స్ వేయడం జరిగింది. హైకోర్టువారి జడ్జిమెంటులో ఈ విధానం తప్పు, సరైనదికాదు, షెడ్యూలు, వెనుకబడిన తరగతులవారికి అవకాశం ఇచ్చారంటే--- అది సాధారణ స్థానాలకు పోటీ చేయడానికి వీలులేనివారికి అవకాశం కల్పించడానికే కాని పూర్తిగా జనరల్ స్థానానికి పోటీచేసే అవకాశమే లేకుండా చేయడం కాదు అని స్పష్టంగా చెప్పారు. రిట్ వేసినవారికి సీట్సు ఇవ్వడం కూడా జరిగింది. ఈ విధంగా హైకోర్టు తీర్పు ఉన్నప్పటికికూడా విద్యాశాఖవారు కోర్టు తీర్పుకు విరుద్ధముగ పాత విధానాన్నే అవలంభించుతున్నారు. జనరల్ సిట్సుకు ఆ తరగతుల విద్యార్థులు దరఖాస్తుచేసే అవకాశం లేకుండా చేస్తున్నారు. వారి జనాభా ప్రతిపత్తిని దృష్టిలో పెట్టుకోకుండా, వారికై ప్రత్యేకించిన సీట్లకు మాత్రమే దరఖాస్తు చేసుకోమంటున్నారు, ఈ విధానం షెడ్యూలు తరగతులకుగాని, వెనుకబడిన తరగతులవారికి గాని న్యాయం చేయడంకాదు. వారిని ఉన్న అవకాశాల నుంచి నిరోధించడమే అవుతుంది. ఇది చాలా అన్యాయం. సామాజిక సమానత్వం స్థాపించటానికి ప్రయత్నిస్తామని చెబుతూ ఆచరణలో ఇటువంటి పనులు చేయడం దుర్మార్గమే అవుతుంది. ప్రభుత్వం ఇప్పటికైనా గమనించి, యీ విధానాన్ని మార్పుచేసుకొనక పొయినట్లయితే దేశంలో అలజడి బయలుదేరుతుంది. తీవ్రమైన ఆందోళన వస్తుంది అని ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను.

ఇతర జాతులలో Advanced తరగతులలో ఉన్నటువంటి పేదలకు సహాకారం చేయకూడదనే ఉద్దేశ్యం ఎవరికి లేదని స్పష్టపరచదలచుకొన్నాను. Advanced తరగతులలో ఉన్న పేదలకు కూడా ప్రోత్సహించండి. కొండజాతుల, షెడ్యూలు తరగతుల, వెనుకబడిన తరగతుల వారిని సమాజంలో ఉపేక్షింపబడుతున్నటువంటి తరగతులుగా గుర్తిస్తూ వారి అభివృద్ధికి ప్రత్యేక సౌకర్యాలను కలిగిస్తామనే భారత రాజ్యాంగ సూత్రాన్ని ఆచరణలో మాత్రం దానిని కుంటుపరచి నిరోధించే పద్ధతులు అవలంభించడం చాల అన్యాయమైనటువంటి పద్ధతి. వారిని ప్రత్యేకంగా కేటాయించి తగిన అవకాశములు సక్రమముగ అమలువరుస్తూ అభ్యుదయ తరగతులకెన్ని సదుపాయములు కల్పించినా వెనుకబడిన తరగతులకు గాని Schedule తరగతులకుగాని ఎలాంటి అభ్యంతరములేదు. అందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తుంది కూడ. అంతేగాని Schedule తరగతుల వారికి, వెనుకబడిన తరగతుల వారికి కేటాయింపులలో ఏ మాత్రం అభివృద్ధి చూపక

పోయినందుకు, ప్రభుత్వం యొక్క అభివృద్ధి నిరోధక విధానాలకు మాత్రం తమ యొక్క తీవ్రమైనటువంటి అసంతృప్తిని తెలియచేయకతప్పదు వీరికి అభివృద్ధి లేకపోవడం సరికదా కేటాయింపులు కూడా అంతా వారికే అన్వయించే టట్లుగానైనా జాగ్రత్తపడతారని, పడాలని నేను తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుచున్నాను, ఈ విషయంలో ఇదివరకు ఆంధ్ర ప్రభుత్వ స్థాయిలో అనేక సమస్యల మీద తీవ్రమైనటువంటి చర్చలు జరిగి ఉన్నాయి. ఉద్యోగాల promotions విషయంలోనేమి, ఉద్యోగంలోకి తీసుకోవడానికి Selection committee లో ఉన్నటువంటి interview విధానంలో గల rules గురించి అయితేనేమి ప్రభుత్వ స్థాయిలో చాల చర్చలు జరిగిఉన్నాయి. వాటిమీద ప్రభుత్వం యింకా నిర్ణయం చేసినట్లుగా కనపడదు. నిర్ణయం చేసి ఉంటే అది ప్రజలందరికి తెలిసిఉండేదని నా విశ్వాసం. వాటన్నింటిని వెనుకకునెట్టి, ఈ నాడు దేశాన్ని ముందుకు ఏసుకు పోతున్నాం. భారత దేశంలో పుట్టిన ప్రతివ్యక్తికి సమానమైనటువంటి ఆర్థిక, సాంఘిక సంపత్తిని, ప్రతిపత్తిని సాధించి పెడతాము అని ప్రకటించుకుంటూ, ఆచరణలో మాత్రం చదువులలోగాని, ఉద్యోగాలలోగాని, తదితర వృత్తి వ్యాపారాలలోగాని-వీరికి తగినటువంటి సౌకర్యాలు యివ్వక reservation అనేపేరుతో కులతత్వానికి దారి తీసేటటువంటి విధానముగా ఉన్నది. దానిని వక్రదృష్టితో వ్యాఖ్యానించడం సరైనటువంటి ధోరణి కాదని మనవి చేస్తున్నాను. వెనకబడిన తరగతులు అనేవి ఒక కులానికి సంబంధించినవి కావు. తనదే గొప్ప కులం అని, తనకే అన్ని హక్కులు రావాలని, తదితర కులాలను ఈసడించుకొని, అసహ్యపడే తత్వం కులతత్వం. దానిని ప్రతివారు ప్రతిఘటించి తీరాలి. దానిని ఎవరూ కూడా సహించడానికి వీలులేదు. వెనకపడిన తరగతులు అనేవి ఒక కులానికి సంబంధించినవి కావు. కొన్ని వందల కులాలకు సంబంధించినవి. నిజంగా కులతత్వం అనే దానిని రూపుమాపాలి. అన్ని కులాలను సమాన స్థాయికి తీసుకువెళ్ళాలి" అని అనుకొన్నప్పుడే ఈ కులతత్వం నిర్మూలనమవుతుంది గాని "కులతత్వం, కులతత్వం" అని పేరు చెప్పి ప్రతి కులం తమయొక్క వ్యక్తిగత ప్రాబల్యాన్ని నిలుపుకోడానికి ప్రయత్నిస్తూ, "అయ్యా, మాకు తగిన అవకాశం కల్పించండి" అని ఏ అనాథుడో, ఏ ఉపేక్షింపబడినటువంటివాడో మొరపెట్టుకుంటూంటే, "ఇది కులతత్వం సుమా!" అని వ్యాఖ్యానించడం మాత్రం సరైనటువంటి ధోరణి కాదని మనవి చేస్తున్నాను. ఇది అనవసరంగా కులతత్వం రెచ్చగొట్టేదానికే అవకాశం యిస్తుందని కూడా మనవి చేస్తున్నాను. ఈ విషయాన్ని మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసి ఉన్నది. కేంద్ర ప్రభుత్వ Services లో Schedule తరగతులవారికి, కొండజాతులవారికి ప్రత్యేక సౌకర్యాలు యిచ్చి, వెనుకబడిన తరగతులు అని ఒక ప్రక్క గుర్తిస్తూనే Services లో చేర్చుకోవడంలో మాత్రం వారికి ప్రత్యేకమైన సౌకర్యం యివ్వక పోవడం అనేది ధర్మం కాదు. ఇది కేంద్ర ప్రభుత్వం యొక్క దృష్టికి తీసుకొచ్చి Services విషయంలోను, విద్యార్థుల విషయంలోను, వృత్తివ్యాపారాల విషయంలోను కూడా ప్రత్యేక సౌకర్యాలు కల్పించవలసిన అగత్యం ఉన్నది. ఎంత త్వరగా అన్ని

13th August, 1958]

తరగతులవారిని మనం సమాన స్థాయికి తీసుకురాగలుగుతామో అంతవరకే వారు ప్రత్యేక సౌకర్యాలు కోరుకుంటారు. సమాన స్థాయికి రాగలిగినవారు కూడా ప్రత్యేక సౌకర్యం కావాలని కోరుకొనేవారు ఎవరూ ఉండరు. అందువల్ల దీనికి తగినటువంటి శ్రద్ధ తీసుకోవలసిన ఆవశ్యకత ఉన్నదని మనవి చేస్తున్నాను. కాలం మించిపోతోందంటున్నారు, మాట్లాడవలసిన విషయాలు అనేకం ఉన్నాయి.

శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి, Central Bank ఎన్నికలలో కూడా మంత్రివర్గం పార్టీలని, మంత్రివర్గ వ్యతిరేక పార్టీలని ప్రచారం చేసుకొనే పరిస్థితి మన దేశంలో వస్తున్నది అంటే ప్రజాపరిపాలన ఏ స్థాయికి దిగజారుతున్నదో తమరు పరిగణించవలసిన అవసరం ఉన్నది. ఇది సరైనటువంటి పద్ధతి కాదు. క్రిందటి Budget సమావేశంలోనే శ్రీకాకుళం Central Bank ఎన్నికల గురించి తమ దృష్టికి తెచ్చాను. ఇప్పటికి రెండున్నర సంవత్సరాలు అయినా ఈనాటికి కూడా ఆ Bank ఎన్నుకోబడినటువంటి వ్యక్తులచే పరిపాలింపబడే అవకాశం లేకుండా ముఠా తత్వాలతో, దౌర్జన్యాలతో సాగిపోతున్నది. ఆఖరికి Sessions Court లలో కూడా "ఫలానావారు మంత్రివర్గం పార్టీవారు, వీరు లోక్ పార్టీవారు వీరికి Bail యివ్వకూడదు" అని Public Prosecutor లు Police F. I. R. Report లు కూడా చదివి argument చేసే స్థాయికి మన ప్రజాపరిపాలన విధానం దిగజారినదని తమ దృష్టికి తీసుకొస్తూ, నాకీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలర్పిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ కె. జనార్దనరెడ్డి (నాగర్ కర్నూల్ - జనరల్): అధ్యక్షా, కొండా లక్ష్మణ్ గారు ప్రవేశపెట్టిన motion of thanks ను బలపరుస్తూ ఒక విషయం మనవి చేయదలచుకొన్నాను. పార్లమెంటులో ఉన్న పద్ధతి ఏమిటంటే—ఆ సంవత్సరం ఎప్పుడైతే joint sitting జరుగుతుందో ఆ joint sitting లో President గారు పోయిన సంవత్సరం చేసిన పనులు, వచ్చే సంవత్సరం చేయబోయే పనుల విషయం కొంత ప్రసంగించుతారు. Governor Address లో కూడా ఆ విధంగానే ప్రసంగించ బడుతుందని నేను అనుకున్నాను గాని ఈ సంవత్సరం కాబోయే పనుల గురించి వారేమి ప్రసంగించలేదు. కాని ఒక్క విషయం మాత్రం ప్రసంగించారు. మన దేశంలో Land Reforms కావలసి ఉన్నాయి. ఆ విషయం చర్చలోకి రాబోతున్నది కనుక ఆ విషయమై ఎక్కువ మనవి చేయకుండా ఒక్క విషయం మాత్రం మనవి చేయదలచుకున్నాను. 'Social justice more production' ఈ రెండు పద్ధతులపైన Land Reforms కావలసి ఉంటాయి. Lands holdings పైన ceiling రాబోతున్నది. కాని ఇతర income ల మీద ఏ విధంగా ceiling రావాలో తెలియచేయలేదు. ఒక చప్రాసీకి 50 రూపాయలు, ఒక పెద్ద సెక్రటరీకి 5000 రు॥లు ఈ విధంగా ఒకటికి నూరింతలు difference ఉన్నది. ఈ విషయం గురించి వారు చర్చించలేదు. పెద్దపెద్ద సాహుకార్లు కోట్లరూపాయలు సంపాదిస్తున్నప్పుడు, అటువంటి income మీద ceiling ఏ విధంగా రావాలో ఆ విషయం కూడా చర్చించలేదు.

ఆ విషయంలో కొన్ని సూచనలు యిచ్చివుంటే బాగుండేదని నేను అభిప్రాయపడుతున్నాను Second Five Year Plan గురించి ప్రసంగిస్తూ, "మేము ఈ సంవత్సరం ఆఖరువరకు 84 కోట్ల రూపాయలే ఖర్చుపెట్టగలిగాము" అని అన్నారు. Plan లోని మొదటి రెండు మూడు సంవత్సరాలు చాల Full swing లో ఉంటుంది. 3వ సంవత్సరం కూడా పూర్తి కావచ్చినది. ఇంతవరకు మనం 84 కోట్ల రూపాయలే ఖర్చుపెట్టాము. రెండవ పంచవర్ష ప్రణాళికలో కేటాయించిన 175 కోట్ల రూపాయల్లో మొదటి మూడు సంవత్సరాలలో 84 కోట్ల రూపాయలే ఖర్చుపెడితే 80 కోట్లో, ఎంతో మిగిలి ఉంటుంది అది ఈ రెండు సంవత్సరాలలోను ఖర్చుపెట్టగలుగుతామా అని మనం ఆలోచించవలసిఉన్నది. Second Five Year Plan లో మనం ఏవైతే Plan లో వేసుకున్నామో వాటిల్లో పని సరిగ్గా జరగడంలేదని, చురుకుగా జరగడంలేదని నేను అభిప్రాయపడుతున్నాను.

Food Production విషయమై గవర్నరుగారు ప్రసంగించారు. మొదటి పంచవర్ష ప్రణాళికలో 54 లక్షల టన్నులవరకూ పెంచామనీ, రెండవ పంచవర్ష ప్రణాళికలో—ఈ సంవత్సరంలో 70 లక్షల టన్నులవరకూ పెంచాలనీ ఉపన్యసించారు. ఈ విధంగా ప్రతి సంవత్సరమూ 4 లక్షల టన్నుల ధాన్యోత్పత్తిని అధికం చేయాలి. క్రిందటి సంవత్సరం 2 లక్షల టన్నుల ధాన్యాన్ని మాత్రమే ఉత్పత్తి చేశాము. అంటే target లో సగం అయినా చేయలేకపోయాము. ఇదే విధంగా జరిగితే ఏ విధంగా రెండవ ప్రణాళికలో అనుకొన్న target ను పూర్తి చేయగలమో ఆలోచించవలసి యున్నది. పంటలను అధికం చేయడంకోసం Plan వేశారు కాని, ఆ Plan లో ఉన్న పనులు చేయడంలో సరైన విధానాలవలంబించబడడం లేదని ప్రభుత్వానికి సవినయంగా మనవి చెస్తున్నాను. ఇందుకు కావలసిన sources విషయంలో, సరిగా శ్రద్ధ తీసుకోవడంలేదు. నాగార్జునసాగర్, కడమ్ ప్రాజెక్టు, కె. సి. కెనాల్ మొదలైన పెద్ద పెద్ద ప్రాజెక్టుల విషయంలో శ్రద్ధ తీసుకొంటున్నారు. కాని పంట రావడానికి ముఖ్యము అయిన Minor Irrigation పథకాలకోసం ఏలాంటి శ్రద్ధ తీసుకోవడంలేదు. గవర్నరుగారు ఒక్క మైనరు ఇర్రిగేషన్ ప్రాజెక్టు గురించి కూడా చెప్పలేదు. మన target ను meet కావాలంటే విధిగా minor irrigation విషయమై శ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

విద్యుచ్ఛక్తి నిచ్చే ప్రాజెక్టులు మనకు చాలా ఉన్నాయి. కాని, కొన్నికొన్ని ప్రాంతాలలో పెద్దపెద్ద ప్రాజెక్టులు రావు. తెలంగాణాలోని మహబూబ్‌నగర్ జిల్లాలో పెద్ద ప్రాజెక్టులు రావడానికి అవకాశం లేదు. అటువంటిచోట్ల వ్యవసాయంకోసం electricity ని సప్లయి చేయాలి. అట్లా చేస్తేనే మన Food Production లో ఉన్న deficit తీరుతుందని మనవి చేస్తున్నాను,

శ్రీ అమృతలాల్ శుక్లా (సిరిసిల్ల - జనరల్): అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగాన్ని యీ ప్రభుత్వం యొక్క Policy గా గుర్తించినట్లయితే—ఆ పాలసీ ఏ విధంగా ఉన్నదో తెలుస్తూనే ఉన్నది. భూసంస్కరణల విషయంలో కాంగ్రెసులోనే

రెండు గ్రూపులున్నాయి. "మేము తప్పకుండా భూసంస్కరణలు తెస్తాము, లేక మానము" అని ఒక గ్రూపు, "భూసంస్కరణలు వస్తే దేశం దరిద్రమైపోతుంది, భూస్వాములంతా దరిద్రులై పోతారు కాబట్టి ఇవి వద్దు" అని మరొక గ్రూపు అంటున్నది ఈ విధంగా రెండు గ్రూపులూ దెబ్బలాడుకొంటున్నాయి. అయితే యీనాడు భూసంస్కరణల గురించి పత్రికల ద్వారానూ, కరపత్రాల ద్వారానూ, సభలలోనూ వార్తలు వస్తూన్నాయి ఇందుగురించి భూస్వాములంతా కలిసి ఒక తీర్మానం చేశారు ఆ తీర్మానాన్ని ఈ ఉభయ గ్రూపుల కాంగ్రెసువారూ దృష్టియందుంచుకొని భూసంస్కరణలు లేనున్నట్లు స్పష్టం అవుతున్నది. సోషలిస్టు తరహా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామంటున్న ప్రభుత్వం దానికి పెద్ద గుండుసున్న పెడుతున్నది.

ఈమధ్యన పంచాయతి సమితులను ఏర్పాటు చేశారు. కాని వాటిని ఏర్పాటు చేసే విధానం ప్రజాతంత్ర వ్యతిరేక విధానమని స్పష్టంగా చెప్పక తప్పదు. ఇంతకాలం నుంచీ జిల్లా బోర్డులకు ఎన్నికలు పెట్టకుండా, ఏదో నెపంతో ఆపుచేస్తూ వచ్చారు. ఈనాడు జిల్లాకు ఒక పంచాయతీ సమితి చొప్పున ఏర్పాటు చేయబోతున్నారు. ఇది అభివృద్ధి మార్గంలో ముందడుగు అని చెబుతున్నారు. పంచాయతీ సమితులలోనికి nominations ఏ విధంగా జరిగామో, వారి పార్టీకి అధికారం ఇచ్చి కొంతకాలంపాటు పెత్తనం సాగించడానికి ఎన్నెన్ని తంటాలు పడ్డారో యింతకుముందు మాట్లాడిన సభ్యులు చెప్పారు. మొన్న ఎస్ కె. డే గారు ఒక విషయం చెప్పారు. పంచాయతీ సమితుల ద్వారా అధికారాన్ని వికేంద్రీకృతం చేసి, ప్రజల చేతులలో పరిపాలనాధికారం పెట్టుతున్నామన్నారు. అయితే ఈ విధానం ఆంధ్రలో విజయవంతం కాకపోయినట్లయితే కొన్నాళ్ళపాటు అట్టేపెట్టవలసివస్తుంది అన్నారు. ఈ విధానాన్ని ప్రారంభిస్తూనే గుండుసున్న పెడుతున్నట్లు కనిపిస్తుంది జిల్లా బోర్డులకు పట్టిన గతే వీటికి కూడా పడుతుందని అనుమానం కలుగుతున్నది. అనుమానం కలుగజేసే ఉపన్యాసాలు ఈ పట్టణంలోనే వినబడుతున్నాయి. అయితే భూసంస్కరణలకు ప్రజాతంత్ర విధానమనే ముసుగువేసి ముందుకు తీసుకువెళ్ళబోతున్నారు ఈ సందర్భంలో మురాలున్నట్లు కాంగ్రెసువారు బయట చేసే ప్రసంగాలవల్ల, ఇక్కడ చెప్పే ఉపన్యాసాలవల్ల తెలుస్తున్నది. అయితే, నూటికి 30, 40 మంది ఉన్న కూలీల విషయం ఎవ్వరూ పేర్కొనుటలేదు వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రజలు అనుభవించే కష్టాలనూ, నిరుద్యోగ బాధనూ గురించి ఎవ్వరూ చెప్పడంలేదు. వైద్యసౌకర్యాలు, విద్యాసౌకర్యాలు సరిగా లేక ప్రజలు అనేక బాధలు పడుతున్నారు ఈ విషయాలన్నీ యిలా ఉండగా, వాటిని గురించి ప్రసంగంలో పేర్కొనకుండా పరిపాలన బాగానే నడుస్తున్నది, ప్రజలు హాయిగా ఉంటున్నారనే ధోరణిలో ప్రసంగం చేయబడింది.

co-operative farms కావాలని అనేక సందర్భాలలో చెబుతున్నారు. జూలై నెలలో వ్యవసాయ సహకార సంస్థ ఏర్పాటు చేయబడింది. అయితే దానికి ఏవిధంగా సహాయం చేస్తున్నారో, దానిని ఏవిధంగా ఉపయోగించుకొంటున్నారో పరిశీలించవలసి యున్నది. అందులోని వారు తమ ఎడ్లను, నాగలిని తీసుకొని కాంగ్రెసు

నాయకులైన అన్నం రాజారెడ్డిగారి వూరికివెళ్ళి వారి భూములు దున్ని వెట్టిచాకిరీ చేసి రావలసి వస్తున్నది. నామాపురంలోని ఫారంలో కూడా యీ విధంగానే జరుగుతున్నది. అక్కడక్కడ వ్యవసాయ సహకార సంస్థలను ఏర్పాటు చేసి అక్కడ కాంగ్రెసు వారి పెత్తనం సాగించి, వెట్టిచాకిరీ చేయించుకొంటున్నారు. అయితే, సోషలిస్టు తరహా సమాజ స్థాపనకు యీ కో-ఆపరేటివ్ డిపార్టుమెంటు ఏవిధంగా ఉపయోగపడుతుందో నాకు అర్థం కావడం లేదు. మరి ఏవిధంగా చేస్తారో చూడవలసి యున్నది.

శ్రీ ఎస్. పి. చెంగలరాయనాయుడు : అధ్యక్షా, నేను మూడు రోజుల నుంచి మాట్లాడటానికి అవకాశం కోసం ప్రయత్నిస్తుంటే యీ దినం 5 నిమిషాలు అవకాశం అయినా ఇచ్చినందుకు ముందుగా మీకు అభివందనములు అర్పిస్తున్నాను. నేను చాలా వెనుకబడిన ప్రాంతం నుంచి వచ్చాను అక్కడ కొన్ని పరిస్థితులు ఏర్పడి నాయి. అవన్నీ ప్రభుత్వం వారికి చెప్పుకోవాలనుకున్నాను. కాని, యీ 5 నిమిషములలో చెప్పటకు వీలులేదు. time చాలదు. కాబట్టి నేను గవర్నరుగారి అభినందన తీర్మానాన్ని బలపరుస్తూ విరమిస్తున్నాను.

శ్రీ మిస్టర్ స్పీకర్ : మీ గవర్నమెంటు కనుక చక్కగా చెప్పుకోండి, ఎవరు వద్దు అన్నారు మిమ్ములను ?

శ్రీ ఎస్. పి. చెంగలరాయనాయుడు : మీరే time ఇవ్వనప్పుడు యింక వారెక్కడ ఇస్తారు ?

శ్రీ ఎ. వెంకటరామరాజు : (రాజోల్-జనరల్) అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం మొదటి భాగంలోనే వ్యవసాయ సంస్కరణలను గురించి ముచ్చటించారు. అయితే అది ఒక బిల్లు రూపంలో మన ముందుకు వస్తోంది. కాబట్టి నేను ఆ వివరాలలోనికి వెళ్ళదలుచుకోలేదు. ఈనాడు ఆంధ్ర దేశంలో ఉన్న పరిస్థితులు చూచినట్లయితే, day-to day administration లో ప్రభుత్వం జోక్యం, ప్రభుత్వ పక్షం యొక్క జోక్యం ఎక్కువగానున్నట్లు తెలుస్తున్నది. క్రిందివారిని treat చేయడంలో inequality అనేది స్పష్టంగా ఉన్నదని మీ దృష్టికి తెస్తున్నాను.

ముఖ్యంగా కాంగ్రెసు సభ్యుడు ఎన్నుకోబడని ప్రాంతాలలో, లేక కమ్యూనిష్టులు ఎన్నుకోబడిన ప్రాంతాలలో-అక్కడకు మంత్రులు వెళ్ళినప్పుడు "మీరు కాంగ్రెసు వారిని ఎన్నుకోలేదు. కాబట్టి మీకు మేము రోడ్డు సౌకర్యములు కలిగించనక్కరలేదు. మీకు విద్యుచ్ఛక్తి యీయనక్కరలేదు. ఏ పని కార్యక్రమమూ చేయమని మమ్మును అడగనక్కరలేదు; మేము చేయనక్కరలేదు" అని స్పష్టంగా చెబుతున్నారు. మంత్రులు పర్యటనలకు వచ్చినప్పుడు అక్కడకు అనేక శాఖల ఉద్యోగస్థులు వస్తారు. ఈ మంత్రుల ఉపన్యాసాలు, అధికారులు కూడా అదే దృక్పథంతో పని చేయడానికి దోహదం కల్గిస్తున్నాయని మనవి చేస్తున్నాను. ప్రజలకు న్యాయం కలుగజేయవలసిన

13th August, 1958]

విధి వారిమీద ఉన్నప్పటికీ ఈ ఉపన్యాసాలు వినడంవల్ల చేయలేక పోతున్నారు. ఎవరు నచ్చచెప్పినా వినరు. అలసభావం వారిలో ఏర్పడుతున్నదని మనవి చేస్తున్నాను. గవర్నరుగారి ఉపన్యాసంలో ఒక యదార్థ విషయాన్ని మరుగుపరచారని చెప్పక తప్పదు. 1952 వ సంవత్సరం నుంచి మద్రాసులోనూ, కర్నూలులోనూ యీ ముఖ్య మంత్రిగారు Public works శాఖ మంత్రిగా నున్నప్పుడూ, ఆంధ్ర ప్రదేశ్ వచ్చిన తరువాతకూడా గోదావరి ప్రాజెక్టుకు సంబంధించిన పథకం వెంటనే తీసుకురావాలని ప్రభుత్వాన్ని అనేకసార్లు కోరడం జరిగింది. ధవళేశ్వరం షట్టర్సును ఎంపుడల చేయాలని కోరడం జరిగింది. గత మార్చి సమావేశంలో దీని విషయమై పరిశీలన పూర్తి అయిందని, దాదాపు ఒక కోటి, నాలుగు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని, వెంటనే తీసుకోడానికి ఆలోచిస్తున్నామని చెప్పారు.

తిరిగి పది, పదిహేను రోజులు గడిచిన తరువాత ముఖ్యమంత్రిగారి అభిప్రాయం పత్రికలలో వచ్చింది. గోదావరి డెల్టాలోని రైతాంగమే ఒకకోటి 4 లక్షల రూపాయలు contribution యిచ్చినట్లయితే ఆ స్కీమును take-up చేస్తామని ప్రకటన రూపంలో రావడం శోచనీయమైన విషయం. ఈ ఆరు సంవత్సరాలలోను గోదావరి డెల్టా existence ను కాపాడడానికి ఏ విధమైన పథకాలూ రూపొందించబడలేదని యీసందర్భంలో చెప్పకతప్పదు. అంతేకాదు.Food production విషయంలో కేంద్ర ప్రభుత్వం Planning Commission రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఏ రకమైన పద్ధతులు అవలంబించాలి, ఏ విధంగా వికేంద్రీకరణ చేయాలనే విషయంలో కొన్ని recommendations చేస్తూ తక్షణమే రాష్ట్రాలలో తక్కువ ఖర్చుతో అధికంగా పంటలను పండించడానికి తగిన పథకాలు రూపొందించవలెనని పత్రికలలో ప్రకటిస్తున్నప్పటికీ-దానికి సంబంధించినంతవరకు existence ను కాపాడే పరిస్థితులను కూడా పరిశీలించక పోవడం చాలా అక్రమమని మనవి చేస్తున్నాను. తరువాత గోదావరి డెల్టా విషయంలో Localisation Schemes గురించి అనేకసందర్భాలలో చర్చించాము. దానిని చేయడానికి ఒక division ను కూడా కేటాయించారని తెలుస్తున్నది. ఇది second crop area కు సంబంధించినది. దీనిని పరిశీలించడానికి ఒక sub-division ను వేసిన సందర్భంలోనే తిరిగి తూర్పు గోదావరి జిల్లాలో 14, 15 వందల ఎకరాలు గలిగిన plots ను తిరిగి permanet zone లో తాత్కాలికంగా చేర్చి కొన్ని పథకాలు సాగిపోతున్నవంటే- యిది పాక్షికమైన, బాధ్యతారహితమైన వైఖరి అని చెప్పడానికి సిగ్గు పడుతున్నాను.

శ్రీ టి. జాలయ్య : (గుంటూరు-నం 1) అధ్యక్షా, నేనుకూడా గవర్నరుగారి ప్రసంగంపైన మాట్లాడడానికి మూడు రోజులు నుంచి ప్రయత్నిస్తే యీ రోజున 5 నిమిషాల టైము యిచ్చినందుకు తమకు అభినందనలు తెలుపుతున్నాను.

గవర్నరుగారి ఉపన్యాసములో-భారీ పరిశ్రమల విషయంలో మేమేదో చేస్తున్నాం గాని, కేంద్రం నుండి ఏవిధమైన సహకారమూ రావడము లేదు అనే విధంగా చెప్పారు. ముఖ్యంగా మన ఆంధ్ర ప్రదేశంలో భారీ పరిశ్రమలు భారీ ఎత్తున

నెలకొల్ప, పండిన పంటనంతనూ వాటిద్వారా మార్చిగే తప్ప డబ్బు బయటికి రాదు. దుర్భిడమువోదని నేను భావిస్తున్నాను. "అధికాహారోత్పత్తి, అధికాహారోత్పత్తి" అని ఉపన్యాసాలు చెబుతున్నారే గాని-భారీ పరిశ్రమల గురించి గాని, వీటికి కావలసిన సదుపాయములు చేయడానికి ప్రభుత్వం తగు శ్రద్ధ తీసుకోవడం లేదనే విషయం గట్టిగా చెప్పవలసి యున్నది. ఈనాడు మన రాష్ట్రమునకు 4 లక్షల టన్నుల ఎరువు కావలసి యున్నది. కాని ఎరువుల ఫ్యాక్టరీ మాత్రం లేదు. సింద్రీ ఎరువుల ఫ్యాక్టరీలో తయారైన ఎరువు ఆ ప్రాంతంలో టన్ను ఒకటికి 380 రూపాయలు అమ్ముతుంటే-ఆంధ్ర ప్రదేశ్‌లో 490 రూపాయలు అమ్ముతున్నారు. అంటే ఒక టన్నుకు 110 రూపాయల వరకు తేడా వస్తున్నదన్నమాట. ఆ విధంగా 4 లక్షల టన్నులకు 4 కోట్ల రూపాయలు అదనంగా రైతులవద్ద నుండి ఖర్చు అవుతున్నదన్నమాట. ఇందువలన వారు పండించిన పంటను వారు అనుభవించలేక పోతున్నారు. టన్ను 380 రూపాయలు అమ్మేచోట దానిలో నూటకి 90, 100 రూపాయల వరకు అక్కడ కూలీల ఖర్చుల క్రింద అవుతున్నది. ఆ ఖర్చులను మనం యిక్కడ తగ్గించినట్లయితే సంవత్సరానికి సుమారు 8 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే అవకాశముంది. ఇటువంటి లాభసాటి అయిన పనులు చేయక "ఏదో చేస్తున్నాం." అని కల్లబొల్లి మాటలు చెప్పడం సరికాదు. మన రాష్ట్రంలో భారీ పరిశ్రమలు నెలకొల్పడానికి యింతవరకూ ఎటువంటి చర్యలూ తీసుకోలేదు.

ముఖ్యంగా అమ్మోనియం సల్ఫేటు విషయంలో ఒక బస్తాకు 11 రూపాయల తేడా ఉంటోంది. 40 రూపాయలు గనుక పెట్టుబడి పెట్టామంటే - 4 సంవత్సరాలలో తాను పెట్టిన పెట్టుబడి వచ్చేస్తుంది గనుక పెట్టుబడి పెట్టడానికి చాలా మంది సిద్ధంగా ఉంటారు. కనుక ప్రభుత్వం దగ్గర డబ్బు లేకపోయినట్లయితే, కేంద్రంనుండి సహాయం రాకపోయినట్లయితే రైతులవద్ద ముష్టి ఎత్తి అయినా యీ ఫ్యాక్టరీని నిర్మిస్తే రైతుల యిబ్బందులు చాలవరకు తీరుతాయి. మన రాష్ట్రంలో కూలీలకు పనిని కల్పించినవారమవుతాము. ప్రభుత్వానికి కూడా మంచిపేరు వస్తుంది. ఈ విధంగా వెంటనే చేయవలసిందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వ యంత్రాంగంలో యిప్పుడు ఉన్న ఉద్యోగులకు భారీ పరిశ్రమల స్థాపన విషయంలో తగిన అనుభవం లేకపోయినట్లయితే-దానికి అవసరమైన కొంతమంది సభ్యులను సలహా కమిటీగా నియమించి, వారుచేసే సలహాలను పాటించినట్లయితే బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను. ఈనాడు ప్రభుత్వానికి డబ్బు కావలసి వచ్చినప్పుడల్లా ఒక్క పన్నులు విధించడం మాత్రమే మార్గంగా కనబడుతున్నది. ఇంకొకటి కనబడడం లేదు. పరిపాలనలో-ఈ పన్ను వేయడం వలన కష్టమేమిటి? సుఖమేమిటి? అనే విషయాలేమీ గమనించడం లేదు. ఏదైనా ఒక department వారు ఒక proposal ను పెడతే - దానిని గురించి ఆలోచించకుండానే పన్నులు విధించడం-అందువలన ప్రజలను యిబ్బందుల పాలు చేయడం జరుగుతున్నది. పన్నులను వసూలు చేసేటప్పుడు కూడా కొంతవరకు న్యాయాన్ని అనుసరించి జరగాలని నా అభిప్రాయం. శాసనాన్ని మరీ కఠినంగా వర్తింప చేయకుండా కొంతవరకు దాక్షిణ్యం చూపాలి. శాసనాలను తయారు చేసేది

13th August, 1958]

సంఘం యొక్క శ్రేయస్సు, సౌజన్యం కొరకే కదా! మొన్ననే శ్రీ మొరార్జీ దేశాయ్ గారు- "పన్నులు వసూలు చేసినంతమాత్రాన వారు గొప్పవారని, తెలివంతులని నేనను కోవడం లేదు. న్యాయదృష్టితో గనుక వారు పన్నులు వసూలుచేస్తేనే తెలివంతులు, గొప్పవారు అవుతారని నా అభిప్రాయం" అని ఉద్యోగులను హెచ్చరించడం జరిగింది మన ముఖ్యమంత్రి గారు, ఆర్థికశాఖమంత్రి గారు రాష్ట్రంలో అక్రమమైన పన్నులు విధింపబడకుండా చూడవలసిందిగా కోరుచున్నాను.

ఈమధ్య మన రాష్ట్రంలో రైసుమిల్లులలో మస్తరు పుస్తకాలను తనిఖీచేసి, పన్నులు విధించే విధానం అవలంభించడం జరుగుతున్నది. దీన్నిగురించి యీమధ్యనే మిల్లర్సు వచ్చి ప్రాతినిధ్యం చేయగా - ముఖ్యమంత్రిగారు, ఆర్థికశాఖమంత్రి గారు ఈ విషయాన్ని గురించి ఆలోచిస్తామని చెప్పియున్నారు. కాబట్టి దానిని గురించి వెంటనే ఆలోచించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

شری محبوب علی خان - جناب صدر صاحب ھمارے گورنر صاحب نے دونون ایوانون مین جو اڈرس پیش کیا ھے مین اس کے لئے اون کا شکریہ ادا کرتاھون چند باتین عرض کرنا چاھتا ھون - پہلی بات تو یہ ھے کہ ھمارے وزیر اعلیٰ نے اردو زبان کو ریجنل زبان قرار دیا ھے اس کے لئے پورے آندھرا پردیش کے مسلمان اون کا شکریہ ادا کرتے ھین - کیونکہ ایک زبان جو مفقود ھونے والی تھی اوسکو انہون نے پھرسے زندہ کر دیا - اس کا ھم بے حد شکریہ ادا کرتے ھین -

دوسری بات یہ ھے کہ ھمارے کالجون اور یونیورسٹیز مین طلباء کی تعداد کو کم کر دیا گیا ھے - کیا یہ عمل بچون کو آوارہ بنانے کےلئے کیا گیا ھے - واقعہ یہ ھے کہ آج بعض بچون کو جنہون نے فرسٹ کلاس سے بھی زیادہ مارکس حاصل کئے ھین کالجون مین داخلہ نہین مل رھاھے

13th August, 1958]

انسان کو حقیقت مین انسان بنانےو الا ادارہ تعلیمات کا ادارہ ھے اسلئے ضروری ھے کہ کالجون وغیرہ مین طلباء کی تعداد مین اضافہ کیا جائے۔گو کہ گورنر صاحب نے بھی اپنی اسپیچ مین اس کا ذکر کیاھے ۔ اس لئے مجھے امید ھے کہ طلباء کی تعداد بڑھانے کے سلسلہ مین حکومت ضرور غور کریگی ۔

تیسری بات یہ ھے کہ جن اضلاع مین لون دینے کی ضرورت ھے وھان لونس نہین دئے جا رھے ھین ۔ کرنول کے لئے چارلاکھ روپیہ سینکشن کئے گئے لیکن ابھی تک وہ رقم نہین مل سکی وھان پرپانی کی بڑی قلت ھے پانی نہین مل رھا ھے لیکن کوئی توجہ نہین کیگئی ۔ دریائے تنگبھدرا اور ھندری کے پانی کی وجہ سے کالرا پھیل رھا ھے اور لوگ مر رھے ھین لیکن زیادہ پانی دینے کے لئے کوئی انتظام نہین کیا گیا ۔ حالانکہ چار لاکھ روپیہ سینکشن کئےگئے لیکن کوئی انجینیر نہین آیا واٹر فیسیبلیٹی کے لئے کوئی تجویز نہین کیگئی ۔ اس لئے ضرورت ھے کہ فوری وھان پر انجینیرس بھیجے جائین ۔

روڈ ٹرانسپورٹ کے سلسلہ مین مجھے یہ عرض کرنا ھے کہ آپ اوسکو نیشنلا ئز تو کیجئے لیکن اون لوگون پربھی مہربانی کیجئے جنہون نے سرچارج داخل کر دیا ھے ۔ اور کورٹ مین جن کے مقدمات چل رھے ھین ۔ سرچارج واپس کرنے کے بعد آپ ضرور اوسکو نیشنلائز کیجئے

13th August, 1958]

انسان کی صحت سب پر مقدم ھے - اس لئے اس کالحاظ کرتے ھوئے ضرورت اس بات کی ھے کہ جو شہر اور گاوں غلیظ اور امراض کا شکار ھین وھان صفائی کا انتظام کیاجائے - جہان ڈرینج کی ضرورت نہین ھے وھان تو ڈرینج کا انتظام کیا جاتا ھے اور جہان پر حقیقت مین ڈرینج کی ضرورت ھے وھان انتظام نہین کیا جاتا - کرنول مین ڈرینج اور پانی کی سہولتین مہیا کرنے کے متعلق وزیر اعلیٰ نے اور گورنر شری تریویدی نے ایک اسکیم بنائی تھی - لیکن ابتک اس سلسلہ مین کچھ نہین کیا گیا - اس لئے گزارش خدمت یہ ھے کہ کرنول مین ڈرینج اور پانی کی سہولتین مہیا کی جائین

این - جی - اوز کی تنخواھون کے سلسلہ مین مین یہ عرض کرونگا کہ اونکی تنخواھین بہت کم ھین - اڈمنشٹریشن انہین کے ذریعہ قائم رھتا ھے - لیکن آج وہ بلبلا رھے ھین اس کے باوجود اون کی طرف حکومت غور نہین کر رھی ھے - حکومت اس پر غور کرکے اون کی تنخواھین بڑھائے -

نیرہ سوسائیٹیز کے سلسلہ مین یہ کہونگا کہ یہ نیرہ سوسائیٹیز سیندھی خانے بند کئے ھین - اس سے ھم کو (۱۴) کروڑ روپیہ کی آمدنی ھوی تھی اوسکو ھم نے سلب کردیا - اور نیرہ سوسائیٹیز کو قائم کیا - لیکن وھان حالت یہ ھے کہ نیرہ کو سیندھی بناکر بیچا جارھا ھے - اور لوگ لاکھون روپیہ کما رھے ھین - اس لئے مین کہونگا کہ فی درخت (۵) روپیہ ٹری ٹیکس لگا دیا جائے تو شائد ھمارا خسارہ پورا ھوسکے -

[13th August, 1958

Sri T. V. Raghavulu (Kovvur- Reserved) : Mr. Speaker, Sir, I would like to make certain observations in connection with the Motion of Thanks to the Governor for his address which is before us for discussion. At the outset I would like to submit that the Address given the other day by the Governor contains some bald outlines of our programmes and also of our activities in the various fields of reconstruction work. I am glad that the Governor in his Address has been kind enough to give us a correct appraisal or assessment of our progress and of our work. As the time given to me is very very limited, I propose to deal only with some of the important and salient features of the Address.

In the first place, I would like to submit that in the field of planning, our achievement is really something of which we can take legitimate pride. As a matter of fact it is only very recently, though not late, that we have taken a measure in the field of decentralisation of power. It is a very important measure and it is a very desirable step which will take us on our onward march to progress. As an experimental measure we have decided to set up Panchayat Samithis in almost all Districts, one in each District. This helps us to see that the local men get the initiative and the question of responsibility has been for the first time given to the man in the village and it really goes a long way in making our plan successful because I find wherever I go in the rural places there is a tremendous amount of change in the atmosphere in the basic outlook on life. They have become, in one word, plan-minded; they do not any longer stand on Government help or any other help; they want to do things themselves and are taking legitimate pride in doing certain things by themselves and they are willingly co-operating with our planning work. That is a splendid achievement under the able stewardship and the unparallelled statesmanship of our Chief Minister. I hope and trust that our feet will be set, firmly on the road to progress and in a very short time we shall be able to get over most of our hurdles.

In the field of foodgrains, no doubt we are facing a problem, but I do not think it is an impossibility to get over the problem although it is a herculean task and we have got to put our shoulder to the wheel. I hope we shall be able to satisfactorily tackle the problem.

In the field of Education also, we have done something. As a matter of fact, Government have rightly decided to take over the management of elementary schools and as an experiment we have tried it in Visakhapatnam and steps are being taken to expend this experiment to other Districts, for instance Anantapur.

In the field of ameliorating measures and social welfare schemes also, we have done something. Here, I cannot but mention the splendid work we have done in respect of ameliorating the conditions of the scheduled castes and tribes. As a matter of fact, the other day I was very happy to hear that in the matter of selections for admission to Medical and Engineering Colleges, 60 or 65 per cent Marks was taken as the basic qualification even in respect of Harijan candidates. That shows that most of the Harijan boys are coming up inspite of so much of competition; there is considerable advancement in the scheduled casts and scheduled tribes. I was really surprised to hear that because of the excellent facilities afforded to them in the field of education, Harijans have been coming to the forefront. For that, I place myself under a heavy debt of gratitude to Government and I hope and trust that very soon we shall be able to achieve a socialistic pattern of society.

As regards land reforms, I do not wish to touch the subject now. I refer of my views on the subject and shall express them when the subject comes up before the House in the shape of a Bill.

Thank you, Sir.

శ్రీ యన్. శ్రీనివాసరావు:- (తాడేపల్లిగూడెం - రిజర్వుడ్) అధ్యక్షా! ఆంధ్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న కార్యక్రమాలలో చాలామంది మిత్రులకు ఎక్కడో ఉన్న లోపాలే పర్వతాలుగా కనుపించాయే తప్ప, చేసిన ఒక మంచి కార్యక్రమానికి గూడ thanks అని చెప్పడానికి వారి హృదయమే ఒప్పుకొనలేదో లేక వారి సిద్ధాంతాలే ఒప్పుకొనలేదో అర్థం కాకుండా ఉన్నది. కొందరు ఏవేవో కథలు చెప్పినారు, వాటన్నిటికి జవాబిచ్చుటకు సమయంలేదు. ఈ నాడు ఇతర రాష్ట్రాలలో గూడ పరిపాలన జరుగుతున్నది. అక్కడ జరుగుచున్న పరిస్థితులు గూడ ఒకటి, రెండు మనవి చేస్తాను, తమ పార్టీ ప్రాబల్యం కోసం ఏవేవో మన ప్రభుత్వం చేస్తున్నట్లు కొందరు అన్నారు. ఐతే తమ సిద్ధాంతాల మీద నడచుచున్న కేరళ ప్రభుత్వంలో నిన్నగాక మొన్న 50 కో-అపరేటిన్ సొసైటీస్‌ను సూపర్‌సీడ్ చేసిన విషయాన్ని వారు మరచిపోయారా అని అడుగుచున్నాను. అంతేకాదు, ఇక్కడ law & order సరిగా అమలు జరుగుటలేదు. గ్రామాలలో. రాక్షస కృత్యాలు జరుగుతున్నవని చెప్పారు. కాని అనేకమైన strikes, విద్యార్థుల గలాటాలు జరిగిన విషయం తమకు తెలుసు. కాని సంజీవరెడ్డిగారి ప్రభుత్వంలో ఒక్క తుపాకికి గాని లారీకిగాని పనిరాలేదనే విషయాన్ని వారి దృష్టిలో ఉంచుకొన్నచో law and order. ఎంతవరకు ఇక్కడ ఉన్నదో తేలిపోతుంది. ఈ నగ్న సత్యాలను దృష్టిలో పెట్టుకొని మాట్లాడిన బాగుంటుందని భావిస్తున్నాను.

వారి అగ్రనాయకులలో ఒకరైన డాంగేగారు సహితం దానిని ఖండించే

స్థితికి వచ్చిన తరువాత కూడా; వారు మాట్లాడేటప్పుడు, ఇప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వాలు ఏమి చేస్తున్నాయనే పద్ధతిలో మాట్లాడితే చాలా సవ్యంగా ఉండేదని. నేను మీ ద్వారా వారికి మనవి చేస్తున్నాను.

మైనర్ ఇరిగేషన్ విషయాలను గురించి ప్రస్తావించారు ముఖ్యంగా బుడమేరు, ఉప్పుటేరు widening schemes ను అమలుపరిచినందుకు వారికి ధన్యవాదాలు. ఎట్టికాలవవల్ల వచ్చే ముంపును గనుక arrest చేయకపోయి నట్లయితే, ప్రభుత్వం ఎన్ని widening schemes అమలు జరిపినా, ప్రయోజనం ఏమీ ఉండదు. అందుచేత ఎట్టికాలవను వెంటనే Minor Irrigation schemes లో చేర్చవలసిందిగా మనవి చేస్తున్నాను. విద్యుచ్ఛక్తి విషయంలో చాలా పనులుచేసి నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. మెరక ప్రాంతాలలో Minor Irrigation, Grow More Food and Garden Crops కోసం దీనిని వినియోగించడానికి చాలా అవకాశాలున్నాయి. అందుచేత విద్యుచ్ఛక్తిని యిచ్చేటప్పుడు, బాగా వెనుకబడిన ప్రాంతాలకు, మంచినీరు కూడా లేని ప్రదేశాలకు priority ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

హరిజనుల శ్రేయస్సుకు శ్రద్ధ చూపినమాట వాస్తవము. కానీ ఇంకా ఎంతో చేయవలసి ఉన్నది. Files పైన హరిజన్ అనే పేరు ఉండకూడదనియు "హరిజన్ స్పెషల్" అని ఉండాలనే ప్రత్యేకమైన ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. రెడ్డి, చౌదరిలాంటి పేర్లు ఉండగా కేవలం "హరిజన్" అనే పేరు ఎందుకు ఉండరాదు? కులతత్వాన్ని నిర్మూలన చేయడానికి ప్రయత్నించాలి కులతత్వమనేది హరిజనులకు మాత్రమే ఉన్నదనే భావంతో కాకుండా, వారికి ఇతోధికముగా reservations చెసినపుడే, సమగ్రమైన సోషలిష్టు సమాజాన్ని నిర్మాణాంచేయగలుగుతాము.

నాలుగు ప్రాంతాలలో Small Scale Industries ను పెట్టమన్నారు. చాలా పెద్ద పరిశ్రమలు ఉన్న పట్టణాలలోనే Small Scale Industries ను పెట్టడం సబబుకాదు. ఈ నాడు గ్రామాలలో చెప్పులు చేసేవారు, తంగేడు చెక్క కొట్టేవారు, చేపలు పట్టేవారు, ఈ విధంగా అనేకరకాల వారు, గ్రామాలలో ఉన్నారు వారికి అందుబాటులో, ఒక్కొక్క firka లో ఒక్కొక్క Small Scale Industry ని పెట్టినచో వారికి teachnical knowledge లభించటానికి అవకాశం ఉంటుందని, వారు ఉత్పత్తి చేసే సరుకులకు marketing facilities కలిపించినచో, పల్లెప్రాంతాలలో ఉండే చాలా మందికి ఎక్కువ ఉపయోగంగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

పారిశ్రామిక కార్మికుల సమస్యలను గురించి హనుమంతరావు కమిటీ, సుబ్బారావు కమిటీవంటివి చాలా కమిటీలు వేస్తున్నారు. ఈ కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించబడ్డాయి. మరియు guarantee of work ఉంది. కానీ 70 % ఉన్న వ్యవసాయ కూలీలకు, గట్టిగా ఆరు మాసాలకంటె ఎక్కువ పని ఉండదు. తక్కిన ఆరు మాసాలు వారి పరిస్థితి ఏమిటని ఆలోచించడానికి ఒక్క కమిటీనీ వేయమని అతి

13th August, 1958]

వారపక్షంవారు కూడా ఎప్పుడూ ఆడక్క పోవుటకు కారణం, హెచ్చుమంది పార్టీ సభ్యులు పై తరగతినుంచి వచ్చుచేరని భావిస్తున్నాను. దీని కోసం ఎవరూ సరిగా పని చేయడంలేదు. పిచ్చ కుంచాలతో ఒక్క కాంగ్రెస్ భూస్వాములేకాదు, కమ్యూనిష్టులు కూడా ధాన్యం కొలిచి ఇస్తున్నారు, Open enquiry పెడితే ఏఏ గ్రామాలలో ఇంకా పిచ్చ కుంచాలు ఉపయోగిస్తూ, ముందుగా డబ్బు ఇచ్చి తక్కువకూలికి పనిచేస్తూన్నారో, నేను ఋజువు చేయటానికి సిద్ధంగా వున్నాను. వ్యవసాయ కూలీల పరిస్థితిని పరిశీలించడానికి ఒక కమిటీని వేయమనిన్నీ, Small Scale Industries ను ఎక్కువగా ఏర్పాటు చేయవలసిందని మనవి చేస్తున్నాను.

పంచవర్ష ప్రణాళిక క్రింద చాలా డబ్బు ఖర్చు పెడుతున్నందుకు అభి నందిస్తున్నాను. కానీ ఈ సొమ్ముతో ఎంతశాతం హరిజన పల్లెలకు ఉపయోగపడింది? ఎంతశాతం Low Income Group Housing, Co-operative Societies పేర్లతో పైకులాలవారికి వినియోగించారు? హరిజనులకు ఈ విషయంలో న్యాయం జరగ డంలేదు. పిడుక్కి, బియ్యానికి ఒకటే మంత్రం అన్నట్లు సారవంతమైన, వల్లపు తాలూకాలను, మెట్ట తాలూకాలను ఒకే list లో పెట్టి, ప్రజలు 50 % contri- bute చేస్తే ప్రభుత్వం Development works 50 % grant గా ఇస్తామంటున్నారు. భీమవరం, తెనాలి తాలూకాలవంటి fertile Taluks తమసగంవంతు డబ్బు వెంటనే కట్టి వేస్తున్నారు. కానీ చింతలపూడిలాంటి మెరక తాలూకాలు డబ్బు కట్ట లేక development కుంటు పడిపోతోంది, ఈ విషయం నేను శాసనసభలోను, విడిగా మంత్రులకు విజ్ఞప్తి చేశాను. ప్రభుత్వం ఎక్కువ contribute చేసి మెట్ట ప్రాంతాల ప్రజలు తక్కువ Percentage contribute చేసే పద్ధతిపైన ఏర్పాటు చేయమని కోరాను. ఆ విధంగాచేసిననాడే సక్రమమైన develepment కు అవకాశముంది.

నేను మాట్లాడడానికి ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు.

శ్రీ డి. కొండయ్య చౌదరి (కందుకూరు):- అధ్యక్షా! భారతదేశ అధ్యక్షులైన శ్రీరాజన్ బాబు మొదలు మన అహారశాఖమంత్రి తిమ్మారెడ్డిగారివరకు అధికాహారోత్పత్తిని సాధించి, దేశాన్ని స్వయం పోషకం చేయాలని ఉపన్యాసాలు చేస్తున్నారు. ఈ లక్ష్యసాధనకు Minor Irrigation Scheme విషయమై ఎక్కువ శ్రద్ధవహించడం ఎంతైనా అవసరం, ఈ సంవత్సరం 5.89 లక్షల టన్నుల ఆహారాన్ని అధికంగా ఉత్పత్తి చేయడానికి target పెట్టుకొన్నట్లు మన ప్రభుత్వం వారు చెప్పారు. ఈ లక్ష్యం large & medium projects వల్ల కాకుండా Minor Irrigation Projects వల్ల సాధ్యమౌతుందని ప్రభుత్వానికి కూడా తెలుసు. ఈ విషయమై గవర్నర్ గారు ఒక్క వాక్యం చెప్పి ముగించడం చాలా శోచనీయ మని మనవి చేస్తున్నాను.

13th August, 1958]

నెల్లూరు జిల్లాలో చాలా దుర్భరమైన క్షామపరిస్థితి ఉంది. దీనిని ఎదుర్కోవా లంటే Minor Irrigation Schemes ఎక్కువ సహాయపడతాయనేది ప్రభుత్వానికి తెలుసు. గత సంవత్సరం రెండు లక్షల రూపాయలు Minor Irrigation Schemes కోసం నెల్లూరు జిల్లాకు కేటాయిస్తే దానిని ఖర్చుచేయక, carry over చేసి, ఈ సంవత్సరానికి అంత మొత్తాన్నే కేటాయించడం చాలా దురదృష్టకరమైన విషయం. ఈ విషయంలో జాప్యం చేసిన అధికార్లను విచారించి, వారిపై కఠినచర్యలు తీసుకో వలసిందిగా మనవి చేస్తున్నాను. ఈ విషయంలో శాసనసభ్యుల జాప్యం ఏమాత్రం కూడా లేదు. తిమ్మారెడ్డిగారు గత సంవత్సరం నెల్లూరు జిల్లా వచ్చి, ఆ జిల్లాలోని శాసనసభ్యులందర్నీ తమ తమ నియోజకవర్గాలలోని Minor Irrigation Schemes details తయారుచేసి ప్రభుత్వానికి పంపమని చెప్పారు. ఆ ప్రకారం అందరూ చేశారు. నామట్టుకు నేను, నా నియోజకవర్గంలో ఉన్న 16 Schemes కు Technical personel చే estimates తయారుచేసి పంపించాను. ఇన్ని చేసినా రు. 2 లక్షలు lapse అయిపోయాయి. దీనికి బాధ్యులైన Local Officers పై కఠినచర్యలు తీసుకొని, ఇకముందు అట్లా జరగకుండా చూడమని మనవి చేస్తున్నాను.

విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడంలో కూడా ప్రభుత్వం సరైన పంథాను అవలంబించడంలేదు. నెల్లూరు జిల్లాలో ఒక థర్మల్ స్టేషన్ ఉంది. ఈ విద్యుచ్ఛక్తిని మెట్టప్రాంతాలల్లో Irrigations కు బావులనుంచి నీరు తోడుటకు Supply చేయ కుండా గూడూరులోని మైకా గనులకు, డెల్టా ప్రాంతాల్లో పంకాలు త్రిప్పుకోవడానికి Supply చేస్తున్నారు. సంవత్సరానికి 400 గ్రామాలకు Electricity Supply చేస్తు న్నట్లు ప్రభుత్వం చెబుతోంది. సాలుకు 4-6 వందల గ్రామాలకు Supply చేస్తే ఆంధ్ర ప్రదేశ్‌లోని 16 లక్షల గ్రామాలకు Supply చేయుటకు ఎన్ని సంవత్సరాలు పడుతుందో తెలియదు. కాబట్టి ఈ రెండు విషయాలలోను ప్రభుత్వం శ్రద్ధ వహించవలసిందిగా మనవి చేస్తున్నాను. ఈ అవకాశాన్ని నాకు ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి (డోర్నకల్): అధ్యక్షా! గవర్నరుగారు శాసన సభల సంయుక్త సమావేశములో ప్రసంగించినందుకు, వారిని, ప్రభుత్వము ఇంతవరకు తీసికొన్న నిర్ణయాలను నేను అభినందిస్తున్నాను. వారు తమ ప్రసంగములో భూసంస్కర ణలను ఏ ప్రాతిపదికలమీద తీసుకురావాలో విశదంగా చెప్పారు. తెలంగాణాలోని భూసంస్కరణలను ప్రాతిపదికగా తీసికొని దానిని మొత్తం రాష్ట్రానికి అమలు చేయాలని రెవెన్యూ మంత్రిగారు ఒక ప్రణాళికను తయారు చేశారు. కాని గరిష్ఠ ప్రమాణము ఎంత ఉండాలనే విషయములో అభిప్రాయ భేదములు వస్తున్నవి. తెలంగాణాలో 3600 గరిష్ఠ పరిస్థితి ఉంటే ఇప్పుడు 5400 ఉంచాలని చాలామంది చెప్పారు. వాస్తవంగా, దీర్ఘంగా ఆలోచిస్తే 5400 చేసినట్లయితే తెలంగాణా ప్రాంత ములో భూస్వాములకు ఎక్కువ భూమి తీసుకోటానికి అవకాశము లేదు. భూసంస్కర ణలు మాత్రమే కాక మిగతా ఆదాయాలపై కూడా వేరే బిల్లులను తేవాలని నేను ప్రభుత్వమును కోరుతున్నాను.

13th August, 1958]

పంచాయతి సమితులను ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషమే. ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని అధికార వికేంద్రీకరణ చేయటానికి ప్రభుత్వము ముందడుగు వేసింది. ప్రతి జిల్లాలో జాతీయ విస్తరణ కేంద్రములో ఒకచోట పంచాయితీ సమితిని ఏర్పాటు చేయటం జరిగింది. పంచాయితీ సమితుల అధ్యక్షుల సమావేశం గత వారం ఇక్కడ జరిగింది వారు ఆ సమావేశములో తమ అనుభవాలను ప్రస్తావించుకొన్నారు. దీనివల్ల వారు కొన్ని అధికారాలను కోరారు. ఆ హక్కులు అన్ని పంచాయితీ అధ్యక్షులకు ఇవ్వాలని మనవి చేస్తున్నాను. రెండవ పంచవర్ష ప్రణాళికలో తెలంగాణా ప్రాంతానికి కేటాయించిన డబ్బు పూర్తిగా ఖర్చుపెట్టబడలేదని చెప్పారు. ఇంకా 8 కోట్లు అదనంగా ఇచ్చి Central Govt. Permission ఇచ్చిన పిదప ఆ సొమ్మును ఖర్చు చేయాలని కోరుతున్నాను.

ఆహారోత్పత్తిని అధికం చేయటానికి మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను అధికంగా నిర్మించాలి. పెద్ద ప్రాజెక్టులతోపాటు చిన్న ప్రాజెక్టులను కూడా మనం నిర్మించుకోవాలి. జీవనదులకు ఆనకట్టలు నిర్మించి, చెరువులను మరమ్మతులు చేయించి, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను వృద్ధిలోనికి తీసుకువచ్చి అధికాహారోత్పత్తికి ప్రభుత్వము తోడ్పడాలని నేను మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

మన రాష్ట్రములో భారీ పరిశ్రమలు స్థాపించుటకు కేంద్ర ప్రభుత్వము ఎక్కువ ప్రోత్సాహమివ్వటంలేదని వారు తమ ఉపన్యాసములో తెల్పారు. కేంద్ర ప్రభుత్వమునుండి త్వరగా ఆ సహాయం లభించటానికి మన ప్రభుత్వం కృషిచేసి కొత్తగూడెంలో ఒక ఎరువుల ఫ్యాక్టరీని స్థాపించాలని నేను కోరుతున్నాను.

తెలంగాణా ప్రాంతములో విద్యుచ్ఛక్తి సరఫరా తక్కువగా ఉంది. Rural Electrification Scheme ద్వారా గ్రామాలలో విద్యుచ్ఛక్తి సరఫరాను అధికం చేయాలని కోరుతున్నాను. వరంగల్‌లో ఇంజనీరింగ్ కాలేజి త్వరగా ఏర్పాటుచేస్తే చాలా బాగుంటుందని మనవి చేస్తున్నాను. మెడికల్ కాలేజి విషయములో తగిన శ్రద్ధ వహించాలని ప్రభుత్వమునకు మనవి చేస్తున్నాను.

మత ధర్మాదాయాల సంస్థలనుండి వచ్చు ఆదాయమును వికలాంగులు నివసించు గృహ నిర్మాణమునకు వినియోగించాలని మనవి చేస్తున్నాను. ఈనాడు హైదరాబాద్‌లో భిక్షుకులు ఎక్కువగా కన్పిస్తున్నారు. వారి కొరకు గృహాలు నిర్మించటానికి ప్రభుత్వం వెంటనే ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

మన రాష్ట్రములో Law and Order బాగానే ఉన్నందుకు నేను ప్రభుత్వమును అభినందిస్తున్నాను. ప్రతి గ్రామములో కూడా శాంతిభద్రతలు నెలకొల్పటానికి పోలీసులు శ్రద్ధగా పనిచేయటానికి తగిన చర్యలు తీసికోమని మంత్రిగారికి మనవిచేస్తూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను.

శ్రీ బి. రత్నసభాపతి (బద్వేల్): అధ్యక్షా! గవర్నరుగారి ఉపన్యాసము చదివిన పిదప సంతోషించవలసిన సంగతులు దానిలో ఏమీ లేవని తెలిసింది. ఇదివరకటి

13th August, 1958]

గవర్నర్ల ఉపన్యాసాలకు, దీనికి చాలా తేడా వుంది ఇదివరకటి వాటిలో జరుగబోయే పనుల గురించి కొద్దిగానైనా తెల్పబడేది కాని దీనిలో అవేమి లేవు రాయలసీమ ప్రజలకు ఏదైనా మార్గం చూపిస్తారేమోనని నేను ఆశించాను ప్రభుత్వము చేసిన, చేయబోయే కార్యక్రమముల గురించి కూడా చెబుతారేమోనని ఆశించాను గత జనవరినుండి రాయలసీమలో క్షామపరిస్థితులు ఏర్పడినవని అందరికి తెలుసు గవర్నమెంటువారి ఎకనమిక్ అండ్ స్టాటిస్టికల్ బ్యూరోవారి బులెటిన్ ద్వారా కూడా వారికి తెలుసు ప్రత్యేకించి కడప జిల్లాలో అన్ని పంటలు అనావృష్టివల్ల పాడైపోయిన వని వారు చెప్పారు

కాకపోతే కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలలో కరువు పనుల క్రింద కొన్ని రోడ్లను వేశారు. ఈ పనులకు ఎంత allot చేసినది మాకు తెలియదు, ఏమి జరుగుతున్నదో ప్రజలకే కాదు, శాసన సభ్యులకు కూడా తెలియకుండా పోతున్నది నాకు ప్రత్యేకంగా ఉన్న అనుభవాన్ని బట్టి నా జిల్లా విషయమై చెబుతాను. ఆ జిల్లాలో కొన్ని ప్రాంతాలలో మాత్రమే కరువు పరిస్థితులున్నట్లు declare చేశారు అక్కడ కరువు పనులు ప్రారంభించారు. అయితే ప్రత్యేకించి ప్రతిపక్షానికి చెందిన సభ్యులు ఎన్నికైన నియోజక వర్గాలలో కరువు పరిస్థితు లున్నప్పటికి కరువు ప్రాంతాలుగా declare చేయడం కాని కరువు పనులు మొదలు పెట్టడం కాని జరుగలేదు. దీనికి కారణం ఏమిటని ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. ఈ విషయమై ప్రభుత్వ యంత్రాంగం నుంచి వారికి రిపోర్టులు రావడమే లేదా ? వచ్చినా ప్రతిపక్ష సభ్యులు ఎన్నిక అయినారు కాబట్టి ఏ పనులు జరుపవలసిన అవసరం లేదు అనుకుంటున్నారా ? సిద్ధవటం, రాజంపేట తాలూకాలు ఫలవృక్షాలు, తోటలు ఎక్కువగాఉన్న తాలూకాలు ఇప్పుడు 1952-53 వ సంవత్సరం కంటె ఎక్కువ క్షామం వచ్చింది. ఫలవృక్షాలను కొట్టి వేసే పరిస్థితులలో ఉన్నారు, పైరు పంటల సంగతి అట్లా ఉంచండి. క్షామ ప్రాంతాలు అని declare చేయలేదు కాబట్టి ఏ పనులు చేయించలేము అని అధికారులు అంటు న్నారు దీనికి కారణం ఏమిటి ? రాయలసీమలో ఎప్పుడూ వస్తున్న పరిస్థితే. క్షామం అనేది ఒక tradition అయిపోయింది. గత మూడు సంవత్సరాలు దేవుని దయవల్ల కొంతబాధ తగ్గింది. ఇప్పుడు మరల మొదలుపెట్టింది. రాయలసీమ క్షామాన్ని శాశ్వతంగా నివారించే పద్ధతి ఆలోచించారా, లేదా అని ముఖ్యమంత్రి గారిని అడుగు తున్నాను. బ్రిటిషు ప్రభుత్వం ఉండే రోజులలో సక్రమంగా ఏదీ చేయలేదని అంటూ వచ్చాము; ప్రజా ప్రభుత్వం వచ్చి 11 సంవత్సరాలైనా ఇంతవరకు శాశ్వతంగా క్షామాన్ని నివారించే పద్ధతి కాని, పథకం కాని, ప్రయత్నం కాని ప్రభుత్వం చేయక పోవడం శోచనీయం. ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. సభ్యులు 200 కు పైబడి సవరణల నిచ్చారు. ఇందులో నూటికి డెబ్బై వంతులు ప్రభుత్వ పాలక దృష్టిని గురించి ఇచ్చారు. ప్రతిపక్షులు చేస్తుండే మామూలు ఆరోపణలే అని జవాబు చెప్పవచ్చును. ఒకసారి ఆంధ్ర దేశం మొత్తంమీద జరిగే వ్యవహారాలను చూస్తే ఈ ఆరోపణలలో నిజం లేకపోలేదని తెలుస్తుంది. బ్లాకు కమిటీల నిర్మాణం విషయమై చాలా మారులు శాసనసభలో ప్రస్తావన వచ్చింది. ఒక పార్టీకి చెందిన వ్యక్తులనే కమిటీ

13th August, 1958]

లలో పెడుతున్నారు, ఆ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికకు తోడ్పడ గలిగిన వ్యక్తులున్నా, ఇతర పార్టీలకు సంబంధించిన వారిని, సభ్యులుగా తీసుకోవడం లేదు. శాసనసభలో ప్రశ్నలు వేస్తే మంత్రిగారు సమాధానం చెబుతూ వచ్చారు. "పార్టీ దృష్టితో సభ్యులను తీసుకోవడం లేదు; అభివృద్ధి కార్యక్రమాలకు ఎవరు తోడ్పడతారో వారినే తీసుకుంటున్నాము" అని ఈ విధంగా పాక్షిక దృష్టిలేకుండా ఏ పార్టీకి చెందిన వారైనా అభివృద్ధి పనులకు తోడ్పడే వారినందరిని చేర్చి ఒక example గా ఉండ డానికి వేశాము అని చెప్పుకో గలిగిన కమిటీ ఒక్కటైనా ఉన్నదా? కాంగ్రెసుపార్టీ వారినే చేర్చి కమిటీలుగా వేస్తున్నారే కాని అన్ని పార్టీలకు ప్రాతినిధ్యం ఇచ్చిన కమిటీ ఒక్కటైనా ఉన్నదా ? క్రిందనుంచి ఆ విధంగా వస్తే పైకి వచ్చిన తరువాత మంత్రివర్గం మార్చింది అన్నా అర్థం ఉన్నది. కేవలం తమ పార్టీకి చెందిన వ్యక్తులను పెట్టుకోడానికి ఆ విధంగా చేశారు అనుకోవచ్చును, క్రిందనుంచి కూడా ఆవిధంగానే రిపోర్టులువస్తున్నా యంటే ఏమనుకోవాలి ? ప్రభుత్వ యంత్రాంగం అంతా కాంగ్రెసు పార్టీ వ్యక్తులకు ఏజెంట్లుగా అయినట్లు కనిపిస్తున్నదే తప్ప నిష్పాక్షికమైన దృష్టితో వ్యవహరిస్తున్నట్లు లేదు. తాసిల్దారు నుంచి కలెక్టరు వరకు ఆ పేర్లనే వేస్తుంటే నిష్పాక్షికంగా నిజాయి తీగా ప్రభుత్వం నడుస్తోందని చెప్పగలమా అని అడుగుతున్నాను. అనేకమంది "కేరళ రాష్ట్రంలో భద్రతలేని పరిస్థితులు వచ్చినాయి" అని అంటున్నారు. వాస్తవం అవునో కాదో నాకు తెలియదు. కమ్యూనిస్టు పార్టీని నేను support చెయడంలేదు: వ్యతిరేకించడమూ లేదు; ప్రధానమంత్రి నెహ్రూ దగ్గరనుంచి కేరళ పరిస్థితుల విషయమై impartial enquiry చేయాలని అంటున్నారు. నేను కూడా అదే మాదిరి అడుగుతున్నాను. పరిపాలన అంతా stinking గా తయారైనది; కలుషితం అయినది. ఈ వ్యవహారాన్ని విచారించే నిమిత్తం అన్ని పార్టీలతో కూడిన కమిటీని వేయడానికి కాంగ్రెసు పార్టీవారు కాని, ప్రభుత్వంవారు కాని పూనుకుంటారా ? కాంగ్రెసు ప్రభుత్వం చేస్తున్న రాష్ట్రాలు చాలా ఉన్నాయి కదా, పరిపాలన నిష్పాక్షికంగా జరగడం లేదని అలజడి ప్రతిపక్షాలనుంచే కాక కాంగ్రెసు పార్టీలోని కొన్ని వర్గాలనుంచే వస్తున్నది కదా. కాంగ్రెసు పార్టీలోని ఒక మురాకు అనుకూలంగా ప్రభుత్వ యంత్రాం గం పనిచేస్తున్నదనే విమర్శ కాంగ్రెసు పార్టీలోనుంచే వస్తున్నది. నిష్పాక్షికమైన కమిటీని వేసి విచారణకు పూనుకుంటారా? ఆ మాత్రం మానసిక స్థైర్యం ఉన్నదా? అని ప్రభు త్వాన్ని అడుగుతున్నాను. ప్రతి జిల్లాలోను Irrigation Advisory Committees ను ఏర్పరిచారు. బ్లాకు కమిటీలలో శాసన సభ్యులను వేయకుండా తప్పించడానికి వీలు లేనందున వారిని వేశారు. Irrigation Advisory Committees లో ప్రతిపక్షానికి చెందిన శాసన సభ్యులను తీసివేసి కాంగ్రెసు శాసన సభ్యులనే వేశారు. అంతేకాదు; కాంగ్రెసు పార్టీకి చెందిన బైట వ్యక్తులను కూడా తెచ్చి అందులో పెట్టినారు. Irrigation కు సంబంధించిన allotment కాంగ్రెసు పార్టీకి మాత్రమే చెందినదా అని అడుగుతున్నాను. Law and Order గురించి ప్రస్తావిస్తూ గవర్నరుగారు అంతా సంతృప్తికరంగా ఉన్నదని చెప్పారు. చాలాసార్లు Law and Order గురించి ప్రత్యే కించి కడప జిల్లా గురించి ప్రస్తావించే అవకాశం వచ్చింది. ఈ ప్రకటన మరొకదృష్టితో

13th August, 1958]

చూస్తే చాలా ఆశ్చర్యకరంగా కూడా ఉన్నది కొద్ది రోజుల క్రితం ముఖ్యమంత్రిగారు కర్నూలులో Law and Order గురించి మాట్లాడారు కర్నూలు, కడప జిల్లాలలో Law and Order పరిస్థితి తీవ్రంగాను, అసహ్యంగాను ఉన్నదని ప్రధాన మంత్రిని కలుసుకున్నప్పుడల్లా ఆయన అడుగుతారమో అని భయపడుతూ ఉంటానని ముఖ్యమంత్రిగారు అన్నారు ఈ విషయం పత్రికలలో వచ్చినది. ప్రధానమంత్రి అడిగితే ఏమి సమాధానం చెప్పాలనే స్థితి వచ్చినదన్న మాట, కడప, కర్నూలు జిల్లాల Law and Order పరిస్థితి అయితే గవర్నరుగారు మాత్రం రాష్ట్రం అంతటా Law and Order పరిస్థితి సంతృప్తి కరంగానే ఉన్నదని చెప్పారు ఈ రెండింటిలో ఏది నిజమో తెలియదు రెంటిని కలిపి చూస్తే నిజం బోధపడుతుంది. ప్రతిపక్ష సభ్యునిగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా నేను చెప్పగలిగిందేమంటే కడప, కర్నూలు జిల్లాలలో Law and Order పరిస్థితులు నిజంగా అధ్వాన్నంగా ఉన్నాయి. ఈ పరిస్థితి ఎందువల్ల వచ్చినదో చెప్పలేను ప్రభుత్వపార్టీ పరిపాలనలో సంచలనం కలిగించడం వల్ల వచ్చినదో, పార్టీని అనుసరించి పరిపాలన నడిపే దృష్టిలో వచ్చినదో నేను చెప్పలేను కాని ప్రతి పోలీసు అధికారి చిన్న నియంత, petty నీరోగా తయారైనాడు బద్వేలు తాలూకాలో జరిగే సంఘటనల విషయమై సోషలిస్టు పార్టీవారు ఒక కమిటీవేసి విచారణ జరుపుతున్నారు Dy. S. P. పదవినుంచి depromote అయి condemn అయిన ఒక సర్కిల్ ఇనస్పెక్టర్ అక్కడ ఉన్నాడు, నిజంగా చెప్పాలంటే బద్వేలు తాలూకాను loot చేస్తున్నాడు Innocent ప్రజలను జైళ్ళలో వేస్తున్నారు, లంచాలు తీసుకొంటున్నారు తాలూకా అంతా ఈ రకంగా ఘాతత్వం, అఘాయిత్యం జరుగుతున్నది రాజకీయ కారణాలేమైనా ఉన్నాయో వ్యక్తిగతమైన దుర్మార్గమే కారణమో నాకు తెలియదు ఈ విషయమై విచారించాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను

శ్రీమతి ఎ. కమలాదేవి— (ఆలేరు) మూడురోజులనుంచి గవర్నరుగారి ఉపన్యాసముపైన చర్చజరుగుచున్నది, గవర్నరుగారి ప్రసంగంలో ఇంతవరకు ప్రభుత్వం అమలు పరచిన కార్యక్రమాలను గురించి రెవ్యూ చేయటంమాత్రం జరిగిందని, జరగబోయే సంగతులు ఏవి లేవని చాలమంది గౌరవ సభ్యులు విమర్శించారు గవర్నరుగారిని అభినందించే తీర్మానాన్ని బలపరుస్తామని చెప్పినవారుకూడా గవర్నరుగారి ప్రసంగంలో లేని విషయములను గురించి కూడా విమర్శచేశారు. ఇదేవిధంగా శ్రీనివాసరావుగారు కూడా మాట్లాడుతూ ప్రతిపక్ష సభ్యులకు అభివృద్ధి కనబడదు, లోపాలు మాత్రమే కనపడుతాయి, అని విమర్శించారు. ఐతే వారి ప్రసంగంలో హెచ్చుభాగము విమర్శించటమే కనపడింది. ఆయన చెందినటువంటి హరిజన కులస్థులకు హెచ్చు ఉపయోగం కలగడంలేదని, వారు అభివృద్ధిచెందుట లేదని కూడ చెప్పారు రాష్ట్రంలోని కొన్నిచోట్ల కొన్ని పనులు జరిగితే జరిగి ఉండవచ్చు. నా నియోజకవర్గానికి సంబంధించినంతమట్టుకు అభివృద్ధి జరుగలేదని మాత్రం నేను చెప్పగలను గవర్నరుగారి ప్రసంగంలో భూసంస్కరణగురించి చెప్పారు. ఐతే యీ భూ సంస్కరణలకు సంబంధించిన బిల్లు శాసనసభలోకి వచ్చినపుడు నేను వివరంగా మాట్లాడుతాను. ఎంతభూమి పంపకానికి లభ్యమౌతుంది. ఎంతవరకు

13th August, 1958]

భూమిలేని పేదవారికి భూమి ఇవ్వగలుగుతాము అనేవిషయాలను గురించి అప్పుడు మాట్లాడుకుందాము.

ఇక పంచాయతీసమితుల ఏర్పాట్లను గురించి పరిశీలించవలసియున్నది. ప్రతిజిల్లాలో ఒక సమితి ఏర్పాటు చేశారు. అలాగే మా నల్లగొండలో కూడ ఒక సమితి ఏర్పాటుచేశారు. ఐతే ఎక్కడ ఎన్నికలు జరుపలేదో, అక్కడనే యీ సమితులు ఏర్పాటుచేయటం జరిగింది, నల్లగొండ తాలూకాలోని నలభై గ్రామాలలో పంచాయితీ ఎన్నికలు జరిగాయి. ప్రెసెడెంట్లు ఉన్నారు. ఐతే యీ అధ్యక్షులను చేర్చి సమితి ఏర్పాటుచేశారా అనే విషయం పరిశీలించవలసి యున్నది. ఆ విధంగాచేయలేదు. భువనగిరితాలూకాలోని గ్రామాలలో పంచాయతీ ఎన్నికలు జరిగినాయి. 29 గ్రామాలలో పంచాయతీ ఎన్నికలు జరుపుతామని మార్చినెలలో ప్రకటనచేశారు. ఐతే ఇంతవరకు ఎన్నికలు జరుపలేదు. ఎన్నికలు జరిపినట్లయితే ప్రతిపక్షసభ్యులు ఎన్నికవుతారనే కారణంవల్ల ఎన్నికలు వాయిదావేస్తున్నారని వాదించవలసి వస్తున్నది. భువనగిరితాలూకాలోని రెండు శాసనసభ స్థానాలకు ప్రతిపక్షంవారే ఎన్నికైనారు. కమ్యూనిస్టు పార్టీవారు ఎన్నికైనారంటే అది ఆ ఇద్దరు సభ్యుల ప్రచారంవల్లనే కాక, ఎంతోమంది కార్యకర్తల సహకారంవల్ల కూడా జరిగి ఉంటుందనేది మరచిపోరాదు. ప్రజలలో పనిచేస్తూ పలుకుబడి కలిగిన కార్యకర్తలు ప్రతిపక్షానికి చెందినవారు అనేకమంది ఉన్నప్పటికూడా వారెవరికీ పంచాయతీ సమితులలో స్థానంలేదు. ఈ పంచాయతీ సమితులలో పటేల్‌పట్వారీలు, మండలి అధ్యక్షులు మాత్రమే హెచ్చుగా ఉన్నారు. వీరుచాలక ఇంకా ఏగురు సభ్యులను కోఆప్ట్ చేసుకొన్నారు. పంచాయతీ ఎన్నికలు జరిగిన తరువాతకూడ మెజారిటీ ఉంటుందో లేదో అనే ఉద్దేశంతో కూడ యీ కోఆప్ట్‌పద్ధతి అవలంభించారు, ఇది సరైన పద్ధతి కాదని నా ఉద్దేశము. ఈ మండలి సభ్యులలో ఆ తాలూకాకు చెందనివారు ఒకరిద్దరు ఉన్నారనికూడా నాకు తెలిసినది, యీ విధంగా ఒక కాంగ్రెసు పార్టీకి చెందినవారిని మాత్రమే పంచాయతీ సమితులలో చేర్చుకోవడం జరుగుతున్నది. రెండు అసెంబ్లీస్థానాలు గెలుపొందినచోట్ల కూడా కమ్యూనిస్టుపార్టీవారికి పంచాయతీ సమితులలో స్థానం లేకపోవడం చాలా శోచనీయం, ప్రజలతో కలిసి మెలసి పనిచేసేవారు కమ్యూనిస్టుపార్టీలోలేరా అని అడుగుతున్నాను. లేనిచో పంచాయతీ సమితులు పెట్టడంలో ఉద్దేశమేమిటని అడుగుతున్నాను. ఎన్నో ప్రజాసంస్థలనుంచి కమ్యూనిస్టు పార్టీ వారిని తొలగించ టానికి ఏవిధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి అనేదానికి ఉదాహరణంగా ఒక విషయం మనవిచేస్తాను. భువనగిరి పట్టణంలోని ఒక Backward class హాస్టల్‌ను మా పార్టీకి చెందిన ఒక కార్యకర్త కార్యదర్శిగా ఉండి ఒక సంవత్సరం దానిని నడిపారు. యీ సంవత్సర కాలంలో అది ఏ విధంగా నడిచినదో విచారించి చూస్తే తెలుస్తుంది. మిగులు బడ్జట్ చూపిస్తూ ఆ హాస్టలును నిర్వహించాడు. ఐతే యీ సంవత్సరం అయనను పిలవకుండానే సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసరుగారు కమిటీ సమావేశాన్ని జరిపి ఆ హాస్టలును తీసుకున్నారు. కార్యదర్శికి ఆ సంగతి తెలియదు.

ఇంతవరకు రికార్డులను తీసుకోనేలేదు. యీ విధంగా ప్రతి పక్షానికి చెందిన వారిని ఆయా సంస్థలనుంచి తొలగించి వేస్తున్నారు.

ఇక ఎన్. ఇ. యస్. బ్లాక్సు విషయం ఆలోచిద్దాము. మా జిల్లాలో కమ్యూనిస్టు పార్టీవారు నెగ్గిన కేంద్రాలలో ఎన్. ఇ ఎస్. బ్లాక్సు ఇవ్వలేదు. గత బడ్జట్ చర్చ సందర్భంలో కూడ నేను యీ విషయం చెప్పాను, జిల్లా ప్లానింగ్ కమిటీలో మేము కలెక్టరుగారిని యీ విషయమై అడిగితే మీ తాలూకా విషయము వ్రాసి పంపమని వారు చెప్పారు, ఐతే ఆలేరుకు మాత్రం అది రాలేదు. ఇంకోదారికి పోయింది. అందరిని ఒకేవిధంగా అభివృద్ధికి తీసుకునిరావలెనని చెపుతూకూడా యీ విధంగా పాక్షిక వైఖరి ప్రదర్శించడం బాగుండలేదు హుజూరునగర్ కు ఇంతవరకు బ్లాకులేదు. రెండవ పంచవర్ష ప్రణాళికలో మూడవ సంవత్సరం ఇవుడు నడుస్తున్నది. ఐతే దేవరకొండ తాలూకాలో సి. డి. బ్లాకుఉన్నది. 5, 6 సంవత్సరములుగా అక్కడ అభివృద్ధిచెందుతున్నది ఈ సంవత్సరంకూడా అక్కడే ఇంకో బ్లాకు ఇచ్చారు. దీని ఉద్దేశమేమిటి? వరంగల్లు జిల్లాకు సంబంధించినంతవరకూ వరంగల్లు జిల్లా ప్లానింగ్ కమిటీవారు ఏకగ్రీవముగా జనగాంకు ఈ సంవత్సరం బ్లాకు ఇవ్వాలని తీర్మానంచేశారు. కాని ప్రభుత్వస్థాయికి వచ్చేటప్పటికి మార్చివేయడం జరిగింది వరంగల్లు జిల్లా కమిటీలో కమ్యూనిస్టులకు మెజారిటీలేదు, నల్లగొండ కమిటీలోకూడ 18 మందిని కో ఆప్టేచేసుకొని మా మెజారిటీని తగ్గించారు. జిల్లా ప్లానింగు కమిటీచేసిన సిఫార్సులను ప్రభుత్వం అమలుచేయడంలేదు. ప్రభుత్వం అన్ని ప్రాంతాలనుంచి డబ్బు వసూలు చేస్తున్నది. అన్ని ప్రాంతాల ప్రజలు యిస్తున్నారు. అటువంటప్పుడు అందరిని సమదృష్టితో చూడాలి. అందుకు విరుద్ధంగా కమ్యూనిస్టులు ఎన్నికైన చోట్లపనులు చేయమని చెప్పడం భావ్యంకాదు, క్రింద ఉద్యోగులు ఈ కమిటీలకు ఒకరినో ఇద్దరినో ప్రతిపక్షం వారిని సూచించడం జరిగినా ప్రభుత్వ స్థాయిలో వారి పేర్లను తొలగిస్తునారు. ఈ విషయం మాకు స్పష్టంగా తెలుసు వెంటనే అన్ని గ్రామాలలో పంచాయితీ ఎన్నికలు పెట్టవలయునని పక్షపాత విధానాన్ని వదలాలని మనవి చేయుచు, ముగిస్తున్నాను.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్నం - రిజర్వుడ్): అధ్యక్షా, గవర్నరుగారు చక్కని ఉపన్యాసం చేసినందుకు సంతోషిస్తూ వారికి తమద్వారా నా అభివందనలు తెలియజేస్తున్నాను, భూసంస్కరణలు అమలు పరచుటకు వారు సెలవిచ్చారు. అందుకు నా ధన్యవాదాలు ప్రభుత్వం బస్సులను జాతీయం చేయదలచినట్లు మనకందరకు తెలుసును. ముఖ్యంగా కృష్ణాజిల్లాలో ప్రజలు చాలా సంతోషిస్తున్నారు. ఐతే ఇవుడు నూరు బస్సులను కొత్తగా యీ హైదరాబాదు పట్టణంలో ఏర్పాటు చేయదలచుకున్నట్లు తెలుస్తున్నది ఆ నూరు బస్సులను హైదరాబాదు పట్టణంలోనే కాకుండా ఇక్కడ 50 బస్సులను, మిగతావాటని ఆంధ్ర దేశంలోని ప్రతి జిల్లాలోనూ, జిల్లాకు 5 బస్సుల చొప్పునను ఏర్పాటుచేసి ప్రజలు సంతోషపడునట్లు చేయమని ప్రార్థిస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య: అధ్యక్షా, గవర్నరుగారి ఉపన్యాసంలో ప్రభుత్వం ఇంతవరకు వ్యవసాయక, పారిశ్రామిక, విద్య, వైద్య తదితర రంగాలలో సాధించిన

అభివృద్ధిని గురించి వివరించబడింది. చేసినపని లేదని ఎవరూ చెప్పరు. కాని ఆ పనుల వల్ల ప్రజల జీవనస్థాయి ఎంత అభివృద్ధిచెందినది అనే విషయమును మనం గమనింపవలసి యున్నది.

(Srimathi T. Lakshmikanthamma in the Chair)

ఒక్క విషయంలో మాత్రం గవర్నరుగారిని అభినందించవలసి యున్నది. గవర్నరుగారు యీ నగరంలో కారులో వెళుతూంటే ఇతర ట్రాఫిక్‌ను మళ్ళించటమనే పద్ధతి నిలుపుచేశారు. అందుకు వారిని నేను అభినందిస్తున్నాను. ఇదేవిధంగా జిల్లాలలో కూడ చేసినట్లయితే ప్రజలు సంతోషిస్తారు. గవర్నరుగారిపైన విమర్శ తగ్గుతుంది.

ప్రభుత్వం ఇంతవరకు సాధించిన ఫలితాలవల్ల ప్రజల జీవనస్థాయి పెరిగిందా అనే విషయం మనం ముఖ్యంగా గమనించాలి. ఎన్నో ప్రాజెక్టులు అమలు జరుపుతున్నామని, ఇకముందు మరికొన్ని అమలు పరుస్తామని చెప్పడం జరిగింది. కదం ప్రాజెక్టు పూర్తి అయినదన్నారు. మూసిప్రాజెక్టు త్వరగా జరుగుతుందన్నారు. ఐతే 4, 5 సంవత్సరాలలో పని పూర్తి కాదలచిన యీ ప్రాజెక్టులకు 10 సంవత్సరాల వరకు పట్టడంవల్ల ప్రజలకు జరగవలసినంత మేలు జరగడంలేదు. కదం ప్రాజెక్టు నేటికీ పూర్తి కాలేదు. కడప, కర్నూలు కాలువకు సంబంధించిన పిల్లకాలువల పని ఆవిధంగానే ఉంది. కృష్ణాబ్యారేజి తలుపులకు తగినంత ఉక్కులేనందువల్ల తలుపులు పెట్టలేదు. ఎప్పుడో పూర్తికావలసిన మూసీ ప్రాజెక్టు అసంపూర్ణంగానేఉంది. తుంగభద్ర ఎగువ కాలువపని ప్రారంభించలేదు. వంశధార ప్రాజెక్టు పరిశీలనలోనేఉంది. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు కావలసిన డబ్బు సమకూడడంలేదు. కేంద్రప్రభుత్వమువారు సగం డబ్బు మాత్రమే ఇవ్వగలుగుతామని చెప్పుతున్నట్లున్నది. నీటిపారుదల ప్రాజెక్టు పనులు, ముంపు నివారణ పథకాలు సకాలంలో అమలు జరగడంలేదు. 4, 5 ఏళ్లలో జరగవలసిన పనులు 10 ఏళ్లవరకు జరుగవలసివస్తున్నది. తత్ఫలితముగా ప్రజలకు కావలసిన సౌకర్యాలు కలుగడంలేదు.

దీని ఫలితంగా అధికాహారోత్పత్తి చేయగలుగుతామంటున్నారు. మనం అధికాహారోత్పత్తి ఎంత చేశాము? 40 లక్షల టన్నులనుండి 54 లక్షల టన్నులదాకా మొదటి పంచవర్ష ప్రణాళికలో చేశాము. నిజానికి మనం ఇరిగేషన్ సౌకర్యాలు ఎక్కువ చేయటంవల్ల, ఎరువుల సౌకర్యాలు ఎక్కువ చేయటంవల్ల అధికాహారోత్పత్తి చేయగలిగామా, లేక, యీ మూడు నాలుగు ఏళ్లలో కాలం అదునుగాఉండి వర్షాలు బాగాపడబట్టి అధికాహారోత్పత్తి జరిగిందా అని ఆలోచిస్తే ప్రధానంగా వర్షాలు సక్రమంగా పడటంవల్లనే అధికాహారోత్పత్తి జరిగింది తప్ప వేరొకటికాదు. కాని గత సంవత్సరం వర్షాలు కొంత ఆలస్యంగా పడటం జరిగింది. ఈ సంవత్సరం వర్షాలు మరీ ఆలస్యంగా పడటంతో రాయలసీమ ప్రాంతంలో కొన్ని తాలూకాలలో నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలలోని కొన్నికొన్ని తాలూకాలలో పంటలు దెబ్బతిని కరువువచ్చే పరిస్థితి ఉన్నట్లు మనం చూస్తున్నాము. అదేవిధంగా నల్లగొండజిల్లాలో కలరావ్యాధి రావటం జరిగింది. మనం ఇంకా వర్షముమీదనే ఆధారపడవలసిన పరిస్థితిలో ఉంటు

13th August, 1958]

న్నాము. భారీ ప్రాజెక్టులతోపాటు మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులనుకూడ తీసుకోవాలనే విషయం ఖావ్యమైనప్పటికీ, వర్షము లేనప్పుడు మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకోసం డబ్బు ఖర్చుపెట్టినంతమాత్రమున ఫలితంలేదు మనము ప్రధానంగా వర్షంలేని రోజుల్లో యీ కరువుప్రాంతాన్ని ఏరకంగా రక్షించాలి అని ఆలోచిస్తే ఈ భారీ ప్రాజెక్టుల నిర్మాణం తప్పనిసరి అవుతుంది. కాని ఆ ప్రాజెక్టుల నిర్మాణంలో జాగు జరుగుతున్నది. దానికి కావలసిన రీతిగా కేంద్రప్రభుత్వం దగ్గరనుండి మనం డబ్బు తేలేకపోతున్నాము. దాని ఫలితంగా ఆహారపరిస్థితి రోజురోజుకు తీవ్రతరమవుతున్నది తప్ప వేరొకటి కాదని ప్రభుత్వం, గవర్నరుగారు కూడ గుర్తించి వుండవలసినది. ప్రభుత్వం యీనాడు ఉన్న వాస్తవిక పరిస్థితులను గుర్తిస్తున్నదా అని అడుగుతున్నాను. ఈనాడు ఆహార ధాన్యాల ధరలు పెరిగిపోతున్నవి. జనవరి నుండి జూన్ వరకు, యీ ఐదారు మాసాలలో 10 పర్సెంట్ చొప్పున ఆహారధాన్యాల ధరలు పెరిగిపోయాయని లెక్కల ద్వారా తెలుస్తున్నది. ఆ విధంగా ధరలు పెరిగినపుడు, ఆ పది పర్సెంట్ మామూలు జనాభాయొక్క జీవితస్థాయి పెరిగిందా అంటే లేదు. నూటికి పదిపాళ్లు చొప్పున ఆహారధాన్యముల ధరలు పెరగటంవల్ల, వ్యవసాయకార్మికుల, మధ్యతరగతి ప్రజల చిన్నచిన్న ఉద్యోగస్తుల జీవితస్థాయి ఆ వాసి పడిపోయిందని మనం అనుకోవలసివస్తుంది. అంచేత ఏవో నాలుగు ప్రాజెక్టులు కట్టామని, కొన్నివేల ఎకరాలు అదనంగా సాగులోకి తెచ్చామని చెప్పి సంతృప్తిపడినందువల్ల లాభంలేదు మన ఆహారపరిస్థితి రోజురోజుకు తీవ్రతరమవుతున్నది. మన ప్రజలకు సరిఅయిన తిండిలేక, కలరా మొదలైన వ్యాధులు విపరీతంగా వ్యాపిస్తున్నవి అన్న సంగతి మనం గుర్తుపెట్టుకోవాలి. అయితే ఇరిగేషన్ ప్రాజెక్టులతోనే అధికాహారోత్పత్తి అవుతున్నదని నేను అనుకోవటం లేదు. ప్రజలలో ఉత్సాహము కలుగజేసి "మనము ఎంత కష్టపడితే, మన ఆదాయము అంత పెరుగుతుంది" అనే అభిప్రాయం ప్రజలలో కలిగించినపుడే, అధికాహారోత్పత్తి చేయగలము. అందుకోసమే అన్ని పార్టీలు భూసంస్కరణలు ప్రధానంగా చేయాలని చెప్పటం జరిగింది. భూసంస్కరణలు అంటే, ఏదో భూమి పరిమితం చేయటం అన్నదే సమస్య కాదు. భూమి లేనివారికి కాస్తో, కూస్తో భూమిపంపకం జరిగినపుడే యీ అధికాహారోత్పత్తి సాధ్యమవుతుంది తప్ప లేకపోతే సాధ్యంకాదు. భూసంస్కరణలబిల్లు వచ్చినపుడు, దానిని గురించి వివరంగా చెబుతాను.

నేను యీ సందర్భంలో ఒక విషయం చెబుతున్నాను. నేను చైనా ఉదాహరణ తీసుకువస్తే "చైనా విషయం చెబుతున్నారు" అని అంటే అనవచ్చును. అధికారంలోకి వచ్చిన మూడేళ్ళలో చైనాలో భూసంస్కరణలు జయప్రదంగా చేశారు. దాని ఫలితంగా గత సంవత్సరం 20 కోట్ల టన్నుల ఆహారధాన్యాలు తయారుచేసినటువంటి చైనా, ఈ సంవత్సరం 30 కోట్ల టన్నుల ఆహారధాన్యాలు తయారు చేయగలుగుతున్నది. గత 8 నెలల లోపల, 7 కోట్ల ఎకరాలకు కావలసిన నీటి సదుపాయాన్ని కలుగజేశారు. 10 కోట్లమంది 8 నెలలు పనిచేసి, 7 కోట్ల ఎకరాలు అదనంగా సాగులోకి తీసుకువచ్చారు. నేను మా కమ్యూనిస్టుపార్టీ గొప్పతనం గురించి చెప్పడంలేదు. దాని గొప్పతనము దానివద్దనే ఉంటుంది. ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించాలంటే, భూసంస్కరణలు

13th August, 1958]

గురించి తీవ్రంగా ఆలోచించి కేవలం కళ్ళనీళ్లు తుడిచేందుకు ఈచట్టం తీసుకురాకుండా, నిజమైన భూసంస్కరణలు తేచ్చేదానికి పూనుకోవలసివుంటుంది. నిజమైన భూసంస్కరణలు లేనంతకాలం ప్రాజెక్టులు కట్టటం ఆలస్యం అవుతుంది. కట్టిన ప్రాజెక్టుల క్రింద భూములు సాగులోకి రావటానికి ఆలస్యం అవుతుంది. సాగులోకి తెచ్చిన భూములలోకూడ, అదికపంటలు పండించటం అసాధ్యం అవుతుంది. ఈ విషయాన్ని గురించి జాగ్రత్తగా ప్రభుత్వం ఆలోచించాలి.

"భారీపరిశ్రమలకు మనం అనుకొన్న రీతిగా కేంద్రప్రభుత్వం సహాయం చేయటంలేదు." అని చెప్పటం జరుగుతున్నది. అది నిజమే. ఆంధ్రరాష్ట్రానికి సంబంధించినంతవరకు ఎరువుల ఫ్యాక్టరీ విషయంలోగాని, బోధన్‌లో కాగితాల ఫ్యాక్టరీ విషయంలోగాని, కేంద్రం తగినంత సహకారం చూపించటంలేదు. కేంద్రం ఆలస్యంగా సహాయం చేయటమో, లేక అసలే సహాయం చేయకపోవటమో జరుగుతున్నది. కొత్త ఫ్యాక్టరీల సంగతి అలా వదలిపెట్టండి. ఇదివరకటి హైదరాబాదు ప్రభుత్వం దాదాపు 9 కోట్ల రూపాయలు అప్పు రూపంగానో, వాటాల రూపంగానో ఇచ్చింది. అక్కడ మెషనరీ ఉన్నది. దానిని సక్రమంగా ఉపయోగించలేకపోవటంవల్ల, అది నష్టంగా నడుస్తున్నది. ఆ పరిశ్రమలు ప్రయివేటువ్యక్తుల చేతులలోకి పోవటంవల్ల నష్టం వస్తున్నది. సోషలిస్టు సమాజాన్ని నిర్మించాలి అని అనుకొనేటటువంటి కేంద్రప్రభుత్వం, కేంద్ర కాంగ్రెసు ప్రభుత్వం, ప్రభుత్వ రంగంలోఉన్న ముఖ్యమైన పరిశ్రమలకు లక్షలు, కోట్లు రూపాయలు ఖర్చుపెట్టి పరిశ్రమలు సక్రమంగా నడిచేదానికి కావలసిన పెట్టుబడి ఇచ్చేందుకు తయారుకాకుండా "ఆ పరిశ్రమలు ప్రయివేటు వ్యక్తులకు ఇచ్చేయండి! బిర్లా, టాటాలకు ఇచ్చేయండి" అనిచెప్పే ధోరణి అవలంబిస్తున్నారు. ఇక్కడి ప్రభుత్వంకూడ (స్టేట్‌గవర్నమెంట్) "ఇది చేసేదానికి మార్గం లేదనో, మనం ఇవన్నీ నడపలేమనో, మనం నడిపితే నష్టం వస్తుందనో" చెప్పి, ఈ పరిశ్రమలకు నష్టం వస్తున్నదని వ్రాసి, షేర్సు ధరలు తగ్గించి మరల విర్లాలకు ఈ ఫ్యాక్టరీలు అధీనముచేసే పరిస్థితి ఏర్పడింది. భారీపరిశ్రమల విషయంలో ఈ పరిస్థితి జరుగుతున్నది.

పోతే, చిన్నచిన్న పరిశ్రమల విషయం తీసుకోండి. భారీపరిశ్రమలు పెట్టి గ్రామసీమలలో నిరుద్యోగులుగా ఉన్నవారికి ఉద్యోగాలు ఇచ్చే సంగతి అట్లా ఉంచండి. ఈరోజు చిన్నచిన్న చేతివృత్తులు చేసుకొంటున్నవారిలో ఆర్థిక దుస్థితి ఏర్పడింది. చేనేత పరిశ్రమలో ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితి ఏమిటి? గుడ్డ మిగిలిపోతున్నదని, ఇదివరకు ఉన్నవారికికూడ పని చూపించలేకపోవటం, చేనేత పరిశ్రమలో నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోవటం జరుగుతున్నది. చిన్నచిన్న పరిశ్రమలపైన ప్రభుత్వం కొంతడబ్బు ఖర్చు పెడుతోంది కాని, దానివల్ల ఎంతమందికి ఉద్యోగాలు దొరుకుతున్నవి, ఎంతమంది పరిస్థితి బాగుపడింది, అన్న సంగతి ఆలోచిస్తే, అందరికి ఉద్యోగం చూపించే విషయంలో, అందరి ఆర్థికస్థితి బాగుచేసే విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని చెప్ప

13th August, 1958]

వలసివున్నది. గ్రామసీమలలోను, పట్టణాలలోను కూడ నిరుద్యోగులసంఖ్య రోజు రోజుకు పెరిగిపోతున్నది. "మేము ఏదో కాస్తోకూస్తో పనిచేస్తున్నాము, ఏవో పరిశ్రమలు పెడుతున్నాము, ఏవో ప్రాజెక్టులు కడుతున్నాము, వ్యవసాయము అభివృద్ధి చేస్తున్నాము" అని అంటే, ఏప్రభుత్వమైనా ఆమాత్రము చేయక తప్పదు. ఉన్నదగ్గరే కూర్చొని, వెనక్కుపోయే పరిస్థితి ఉండదు. పెరిగే జనాభాబట్టి, మనకుఉన్న అవసరాలనుబట్టి మనము రోజురోజుకు ముందుకుపోతున్నామా అన్నదిచూస్తే, ఈనాడు ఆహారధాన్యాల ధరలు పెరుగుతున్నవి. వర్షాలులేక పంటలు తక్కువ కావటం, నిరుద్యోగము గ్రామసీమలలో పెరగటము జరుగుతున్నది. ఈ రోజున ప్రజల జీవితస్థాయి పడిపోతున్నది తప్ప అభివృద్ధి చెందటం లేదనేది ప్రభుత్వము అంగీకరించకతప్పదు. దానిని గురించి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించాలి. ఏవో నాలుగు ప్రాజెక్టులుచూసి సంతోషపడటం కాదు. "ఏవో రెండు పరిశ్రమలు పునరుద్ధరించగలిగాము. సింగరేణిలో 15 లక్షల టన్నులనుండి 30 లక్షల టన్నుల వరకు బొగ్గు తీయటానికి ప్రణాళిక వేశాము" అని సంతృప్తిపడటం కాదు. మొత్తం ప్రజలయొక్క జీవితస్థాయిని పెంచటానికి తీవ్రంగా ప్రయత్నం చేయవలసిఉంటుంది. ఈనాడు మొత్తం ప్రజల జీవిత స్థాయి ఏవిధంగా ఉన్నదో చూడాలి. కార్మికుల పరిస్థితి ఆలోచిద్దాము. అన్ని పరిశ్రమలకు సంబంధించింది కాకపోయినా, ప్రభుత్వయాజమాన్యంక్రింద ఉన్న పరిశ్రమలకు సంబంధించి హనుమంతరావు కమిటీని ఏర్పాటుచేశారు. అంతకు పూర్వం వేజ్‌బోర్డు అని ఒకబోర్డు వేశారు. హనుమంతరావు కమిటీ నివేదిక పూర్తివివరాలు నాదగ్గరలేవు. కాబట్టి అందులో ఉన్న అన్ని సంగతులు గురించి నేను చెప్పలేనుగాని, ప్రభుత్వం ప్రకటించిన విషయాలనుగురించి మాత్రం నేను కొన్ని సంగతులు తెలియజేస్తాను. హనుమంతరావు కమిటీ 60 రు.లు కనీసం వేతనం ఉండాలని చెప్పింది అని ప్రభుత్వమువారు చెప్పారు. ఆ 60 రు.లు అంగీకరించకుండా 53 రు.ల వరకు ప్రభుత్వం అంగీకరించింది. అసలు హనుమంతరావు కమిటీ తన నివేదికలో 70 రు.లు కనీసవేతనం ఉంటేగాని సాధ్యం కాదు" అని అంటూ "ఈనాటి ఆర్థిక పరిస్థితులను దృష్టిలోవుంచుకొంటే, కనీసం 60 రు.లు అయినా ఇవ్వాలి" అని చెప్పింది. కాని ప్రభుత్వం కమిటీ చెప్పిన దానిలో 7 రూపాయల దాకా కోతపెట్టటందురదృష్టకరము. ప్రజల జీవితస్థాయినిఆవిధంగా తగ్గించటముసరైనది. కాదు. అంతేకాదు. హనుమంతరావుకమిటీవారుచేసినటువంటి సూచనలక్రిందికిఎంతమంది వర్కర్సు వస్తున్నారు? ఆఇచ్చే 53 రూపాయలు అయినా ప్రతివర్కరుకుగూడ యిస్తామని ప్రభుత్వంగ్యారంటీ అయినాచేస్తే కొంతవరకు కాకపోతేకొంతవరకైనసుసంతృప్తికరముగ ఉండవచ్చు. ముందు ముందు వారియొక్క జీవిత స్థాయిని పెంచటానికి ఆలోచించవచ్చు. ఎక్కువమంది Trade Union నాయకులు నాతోచెప్పిందిచూస్తే, ఆ కమిటీవారు చేసిన సూచనలు ఏ ఏ Category కి వర్తిస్తాయో, వాటికి సంబంధించిన వివరాలు ఏమిటో చెప్పటానికి వీలులేనటువంటి పరిస్థితిలో ఉంటూఉన్నామని అన్నారు. వారు చెప్పినదానిని బట్టి ప్రభుత్వం ఆధీనములోఉన్న పరిశ్రమలలోని వర్కర్సు నూటికి 15 మందికంటే ఎక్కువ మందికి లాభదాయకముగలేవు అని అంటున్నారు. అయితే తక్కిన 85 మందికి

ఉపయోగపడకపోవటానికి కారణమేమిటి ? Nominal muster roll లో ఉన్న వారికి, Temporary గా ఉన్నవారికి లేకపోతే Workcharges లో ఉన్నవారికి రెండు మూడు పండ్లు తాత్కాలికంగా పెట్టుకున్నవారికి కాకుండా పోయినా, అయిదు, పది, పదిహేను సంవత్సరాలుగా పని చేస్తున్నవారికి కూడ Workcharge అనే basis మీదనైనా వర్తింపచేయకుండ ఉన్నారు. "మేము అయిదు రూపాయలకు ఎక్కించాము, 7 రూపాయలకు యెక్కించాము. ఈ రోజున ఉన్నపరిస్థితులనుబట్టి అంతకంటె ఎక్కువ ఇవ్వలేము" అని చెప్పడం జరిగింది. దానికిబదులు కనీసము "చేసినంతవరకైనా అది ఇతర వర్కర్సుకుకూడ ఉపయోగపడటానికి వీలుగా ఆరు నెలలు ఒక సంవత్సరము ఆగండి" ఏవనస్థాయి పెంచటానికి చూస్తామని చెప్పక, హనుమంతరావు కమిటీ యేమి చెప్పినాసరే మేము 53 రూపాయల కంటె ఎక్కువ ఇవ్వటానికి వీలులేదు, ఇతర Categories కు కూడ ఇది వర్తించదు. అనే గుడ్డి సూత్రము పెట్టుకుంటే మాత్రం, కార్మిక వర్గమును సంతృప్తిపరచడమనేది యెవరితరముకాదు. వారు సమ్మెలుచేశారంటే సమ్మెలు చేయక ఏమి చేయగలరు? పిటిషను తరువాత పిటిషను పెట్టుకున్నప్పటికినీ ఆ సమస్యను పరిష్కారము చేయకుండ నెలలకొద్దీ, సంవత్సరముల కొద్దీ జరపడము ఏ విధంగాను లాభములేదు. మిగత ప్రభుత్వోద్యోగస్తులను గురించి కాకుండా, Local Boards' employees ను గురించి, Municipal Employees గురించికూడ, ఆలోచించి, వారియొక్క Pay Scales, emoluments ఏ విధముగ ఉండాలి, అనేది ఆలోచించటానికి ఒక Pay Committee ని ఏర్పాటుచేయడం జరిగింది. సరే Pay-committeeలో ఒకసత్సాంప్రదాయముకొంతవరకైనప్రభుత్వంఅవలంబించినందుకుప్రభుత్వాన్ని అభినందించవలసిందే. అందులో ఒకరినయినా Opposition Party సభ్యుడిని పెట్టారు. కానిఅదేమాదిరిగNon - Gazetted Officers తరపునకూడ,వారిప్రతినిధిని ఆ కమిటీలో సభ్యుడుగాచేర్చితే కొంత సంతృప్తికరముగ ఉండేది. ఆకమిటీ ఎంతవరకుచేసింది అంటే, ఈ ఉద్యోగస్థులు ఆశించిన దానిలో కొంతవరకు కాకపోతే కొంతవరకయిన లాభించలేదు. అందులో ఉన్నవివరాలు ఏమిటో రిపోర్టు బైటికివచ్చినప్పుడు ఆలోచించుకోవలసి ఉంటుంది. ఏమైనప్పటికినీ కనీస వేతనాలవరకైనా ప్రభుత్వం గ్యారంటీ చేయకపోతే ప్రభుత్వోద్యోగస్థులలో, కార్మికులలోను, వ్యవసాయ కార్మికులలోను ఉన్నపరిస్థితిమాదిరిగ ఉంటే మన దేశములో జాతీయ పునర్నిర్మాణాభివృద్ధి కొరకుగాని, పారిశ్రామికాభివృద్ధికొరకుగాని లేక పోతే వ్యవసాయరంగములో అధికోత్పత్తికొరకు గాని ఏవిధముగా సాధ్యపడుతుంది ? అందువల్ల ఈ దృష్టితో ఈ సమస్య పరిష్కారానికి చూడాలి. కాని కేవలము మా వద్ద డబ్బు లేదని చెప్పడమో, మరేదో చెప్పడమో జరుగుచున్నది. డబ్బు లేకపోతే మరే విధముగా చేయవలసి ఉంటుంది అనే వివరాల లోనికి ఇప్పుడు నేను పోదలచుకోలేదు. అసలు ఆదాయములకుకూడ పరిమితి పెట్టాలి అనే మేము పదేపదే చెబుతున్నాము. అది చేయటానికి ఈ ప్రభుత్వమునకు అధికారము లేదు అని అదిచేయటానికి అవసరమైన చట్టములు, కేంద్ర ప్రభుత్వంనుంచి రావలసి ఉంటుందని అంటున్నారు. ఇప్పుడు ఆ వివరాలలోనికి నేను వెళ్ళటానికి వీలు లేక పోతున్నది.

13th August, 1958]

తరువాత వైద్య, విద్య సౌకర్యాలనుగురించి చాలామటుకు చెప్పడము జరిగింది. వైద్య సౌకర్యాలను గురించిచూస్తే, మన ఆంధ్ర దేశములో దాదాపు 120 హాస్పిటల్సులో డాక్టర్లు లేకుండా ఖాళీగానే ఉంటూఉన్నవని చెప్పడము జరుగుతున్నది. అంతేకాకుండా అయుర్వేదము, యునాని, వైద్యములగురించి బ్రహ్మాండమైన Research Scheme ఒకటి పెట్టామని చెబుతున్నారు. మొన్న ఈ మధ్య ఇక్కడ హైదరాబాదు నగరములోనే యీ ఆయుర్వేద కళాశాల విద్యార్థులు మరల సమ్మె చేయడముకూడ జరిగింది, ఈ ఆయుర్వేదము, యూనాని వైద్యములను గురించికూడ ప్రభుత్వం ఒక స్పష్టమైన policy ప్రకారము పోవలసి ఉన్నది. వీటినికూడ encourage చేస్తామని ఒక ప్రక్కన చెబుతూ, దానికి ఒక కాలేజీని ఏర్పాటుచేసి, అందులో కొంత మంది విద్యార్థులనుకూడ చేర్చుకున్నారు. కాని అందులో పని చేసేవారికి ఇచ్చే Grades గాని, వారికి చెప్పే subjects గానీ ఏవీకూడ సంతృప్తికరముగ లేకుండా ఉండడము జరుగుతున్నది. ఆయుర్వేద వైద్యము మనము నేర్చుకున్నా, నేర్చుకోక పోయినా, గ్రామాలలో యీ రోజులలో సాధారణముగా ప్రతి వారికి ఆయుర్వేద వైద్యముతో అంతో ఇంతో అవసరము ఉన్నది. గ్రామాలలో ఏ వైద్యముకూడ తెలియకుండానే, కొంతమంది చేతినాడి చూచి అది ఏ జబ్బు అని తోస్తేదానికి మందులు ఇవ్వడము జరుగుతున్నది. ఇది మనము చూస్తునేఉన్నాము. గ్రామాలలో ప్రజలందరికి సరైన వైద్య సదుపాయములు చేసేటంతవరకు యిలాంటి పరిస్థితి తప్పదు. అయితే మనము ఆయుర్వేద డాక్టర్లకు తరఫీదు ఇచ్చి పంపదలచుకున్నప్పుడు వారిని గ్రామాలలో గౌరవింపబటానికి, M. B. B. S. వారితో L. M. P. వారితోనో సమానంగా పరిగణించమని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ విషయములో ప్రభుత్వంయొక్క Policy ఏమిటి అని అడుగుతున్నాను. ఆయుర్వేద వైద్యమునుకూడ ఆధునిక వైద్యముగ ప్రభుత్వం గుర్తించేటట్లయితే, అల్లోపతి వైద్యముతోబాటు దీనికిగూడ same status ఇవ్వవలసి ఉంటుంది, ఆయుర్వేద వైద్యము గత రెండు సంవత్సరములుగామన భారతదేశములో ఉన్న అనుభవమునుబట్టి, అనేక మూలికలు అనేక ప్రత్యేకమైన జబ్బులకు జ్వరములకు ఉపయోగపడకపోవచ్చు. అలాంటి వాటిని research చేసి ఆధునిక వైద్యములో ఆయుర్వేదముకూడ ఒక భాగముగచేస్తామని అనుకున్నప్పుడు, విద్యార్థులకు ఆ విషయమును గురించి స్పష్టముగ చెప్పవచ్చును. ప్రజలకు కావలసిన వైద్యసదుపాయములు కలిగించటానికి అవసరమైన Licentiate Courses ను ప్రవేశపెట్టి తర్ఫీదునివ్వండి, దానికి మూడుసంవత్సరములు అనిగాని ఐదు సంవత్సరములనిగాని నిర్ణయించి, ఆ కోర్సేస్‌ను open చేయండి. ఆయుర్వేద వైద్యమునకు సంబంధించిన మూలికలు ఆధునిక వైద్యములో ఇమిడ్చి, దానికి ప్రత్యేకమైన Research చేయవలసి ఉన్నది. Ayurveda పరిపూర్ణమైన system కాజాలదు అని చెప్పి, ఆ కళాశాలలో ఉన్న విద్యార్థులకు అసంతృప్తి కలుగజేస్తు, ప్రభుత్వం యీ రకమైన Policy అవలంబించడమువల్ల అది ఎవ్వరికిగూడ ప్రయోజనకారికాదు. Three years' course పెట్టండి. Licentiate courses ను ప్రవేశపెట్టండి

13th August, 1958]

అని అడిగితే, A India Medical Council వారు అంగీకరింపలేదు, ఆయుర్వేద వైద్యము ఆధునికవైద్యమంతటి పరిపూర్ణమైనవైద్యమా? పరిపూర్ణమైన విజ్ఞానము ఇస్తేనే గాని దానిని ముందుకు తీసుకునిరాలేమని అన్నారు. దానిని ముందుకు తీసుకునిరావాలన్నప్పుడు దానికి ఒక status ఇవ్వండి. M. B. B. S. తో కాక పోయినను, L. M. P. తో నైనను సమానముగ Status ఇవ్వటానికి ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరము ఏమిటో అర్థం కావడములేదు. మొత్తముమీద యీ ఆయుర్వేద వైద్య విధానాన్ని గురించిప్రభుత్వం ఒక నిర్దుష్టమైన Policy కి రావడములేదు. వస్తే బహిరంగముగ ప్రజలకు చెప్పటానికి సాహసములేకుండా పోవడం దానికి తగిన సౌకర్యాలు ఇవ్వకపోవడము, ఇచ్చిన సౌకర్యములైన సరియైన పద్ధతిలో పెట్టకపోవడమువల్ల అశాంతికి దారితీయడము తప్ప ఇంకొకటి ఏమి కన్పించడము లేదు. తరువాత విద్యా సౌకర్యాలను గురించి చాలా విషయములుచెబుతున్నారు. Basic Schools అంటే Elementary Schools అని అర్థము తీసుకుంటే ఈ Elementary Schools అన్నీ Basic Schools గా మార్చుతామని అంటున్నారు. అసలు ఈ Elementary విద్య అంతా కూడ ప్రతివారికి Basicగా పెట్టి వాటికి కావలసిన work shops తోను అన్ని వృత్తుల వాటికి అవసరమైన సౌకర్యాలు ఏర్పాటుచేస్తే చాలా సంతోషమే. కాని అక్షరములువ్రాయడము, లెక్కలు, వగైరాలు వేయటానికి ప్రాథమిక విజ్ఞానము ఇవ్వటానికి విద్యావిధానమును కేంద్రీకరించటానికి ప్రభుత్వము పూనుకోకుండా, elementary schoolsను అన్నింటినీ basic schools గా మార్చుతున్నామని అంటున్నారు. విద్యను అంతా క్రొత్త పద్ధతిలో చేర్పటానికి పూనుకుంటున్నామని చెప్పడము చూస్తే, అది అంతా హాస్యాస్పదముగ ఉన్నది. తప్ప, ఇంకొకటి ఏమీ కన్పించడములేదు. ఈ రోజున అయిదవ తరగతిలోని విద్యార్థులు వేసే లెక్కలు చూస్తేతెలుస్తుంది. ఆ వయస్సులో ఉన్నవారు మొత్తముమీద నూటికి 22 మంది కంటే మనపాఠశాలలో లేరు. ఆవయస్సుగలవారుకనీసము అయిదవ తరగతిఅయినా చదవకపోతే వాళ్ళకు అక్షరాలు అన్నీ కూడవచ్చినవని అనుకోవడంలో అర్థములేదు. కొన్ని కొన్ని గ్రామాలలో రెండేసి స్కూల్సు ఉంటున్నాయి. కొన్ని గ్రామాలలో అవికూడలేవు. ఒక ప్రక్కన Retrenchment ను ఆరంభిస్తున్నారు. ఈ విధముగ చేసేబదులు ఈ రెండు స్కూల్సును Combine చేసి ప్రతి ఒక్కరికి ఎనిమిదవ తరగతిదాకా, అంటే Middle School దాకానైన యేర్పాటు చేయటానికి ఎందువల్ల వీలుకాదు? Basic Schools అంటే ఈ నాడు కనీసము ఎని మిదవ తరగతి దాకా Elementary Education పూర్తిగా ఇవ్వటానికి ఆ స్కూల్సుకు తగినంతడబ్బు లేకుండా ఉంటే, డబ్బు ఉన్న స్కూల్సునయినా ఒకటిగాచేసి, అందులో ఎనిమిదవ తరగతి వరకుపెట్టి, ఉపాధ్యాయులను Retrench చేయకుండా చూడటానికి ప్రభుత్వం పూనుకోవడములేదు. అలాంటి విధానమును గురించి

ప్రభుత్వం ఆలోచించటములేదు. కాని ప్రాథమిక పాఠశాలలుగా ఉన్న Aided Schools ను అన్నింటినికూడ ప్రభుత్వం స్వాధీనము చేసుకుంటున్నది. ఇలాంటి విధానము ప్రభుత్వం అవలంబించి నాలుగు సంవత్సరములు కావచ్చింది. ఇప్పటికి ఒక జిల్లాయే పూర్తి అయినది. ఈ సంవత్సరము మరి రెండు జిల్లాలలోనివి తీసుకుంటామని అంటున్నారు. ఈ రేటున మన ప్రాంతములో ఉన్న పదకొండు జిల్లాలలో ఉన్న స్కూల్సు అన్ని స్వాధీనముచేసుకోటానికి ఎన్ని సంవత్సరములు అవుతుందో ఆలోచించండి, 1985 అవుతుందో, 1971 అవుతుందో తెలియదు. సంవత్సరమునకు ఒక్కొక్క జిల్లా చొప్పున అయితే, ఇప్పుడు మిగిలిన జిల్లాలలోని స్కూల్సు అన్నీ స్వాధీనము చేసుకోటానికి ఇంకను ఏ ఏడు ఎనిమిది సంవత్సరాలో పడుతుంది. ఇంత ఆలస్యము ఎందుకు చేయాలి? ప్రభుత్వము ఒక పాలసీని నిర్ణయించుకుని దానిని అమలుపరచవలెనని అనుకున్న తరువాత అది వెంటవెంటనే ఒక్క సంవత్సరములోనో, కాకపోతే రెండు సంవత్సరములలోనో పూర్తిచేయడము మంచిది. అట్లా చేయకుండా అనవసరమైన కాలయాపన జరిగితే, అది అసంతృప్తికి దారితీస్తుంది. ఉపాధ్యాయులకు తగినంత జీతము లేకుండా ఉన్న పరిస్థితి కల్పిస్తున్నది. ప్రాథమిక విద్య విషయము ఏ మాత్రము కూడ సంతృప్తికరముగ లేదు. First Form లో విద్యార్థులు చేరటానికి High Schoolsలో చాలినన్ని సీట్లు లేవు అని చెప్పే పరిస్థితి అనేకచోట్లలో ఉంటూ ఉన్నది. 14 సంవత్సరములు వచ్చిన విద్యార్థులను మాత్రమే పై తరగతులకు తీసుకుంటున్నారు. పారిశ్రామికాభివృద్ధి, ఆర్థికాభివృద్ధి, వ్యవసాయాభివృద్ధి చూస్తే, ప్రజల జీవిత స్థాయి పెరగడములేదు. నిరుద్యోగము పెరుగుతున్నది, తిండికి కరువు వస్తున్నది. ధరలు కూడ పెరుగుతున్నవి. కాని జీతాలు మాత్రము పెరగడములేదు. వారియొక్క ఆదాయము కూడ పెరగడములేదు. తరువాత గ్రామాలలో ఇళ్ళ సౌకర్యాల కొరకు 90 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెప్తున్నారు. ఈ విషయము Social Welfare Department ను నిర్వహిస్తున్న సంజీవయ్యగారే యిక్కడ శాసనసభలో చెప్పారు. మొత్తముమీద వెనుకబడిన కులాలలో ఉన్నవారందరికీ ఇళ్ళ స్థలములు ఇప్పించాలని అంటే, ఇప్పుడు ప్రభుత్వము వెళ్ళే పద్ధతి ప్రకారము అయితే ఒక్క హరిజనులకే నూరు సంవత్సరాలు అయినా పట్టవచ్చునని సంజీవయ్యగారు అన్నారు. అలాంటప్పుడు ఇతరులు అందరికీ గూడ ఇళ్ళ స్థలములు యివ్వవలెనంటే, ఆ లెక్క ప్రకారము ఏ 1,500 సంవత్సరాలో పడుతుందని నేను అన్నాను. ఈ విషయము యీ సభవారే ఒప్పుకున్నారు.

కనీసం గుడిసె వేసుకొనేదానికి 3 సెంట్లో, 5 సెంట్లో స్థలం యివ్వడానికి చేతకాని ఈ ప్రభుత్వం మేము ఏదో గ్రామసీమలలో వెనుకబడినటువంటి వాళ్ళకు ఇళ్లు కట్టించి ఇచ్చేదానికి 90 లక్షల ఖర్చుపెట్టబోతున్నాం అంటున్నారు. ఇది ఒక ప్రక్కన హాస్యాస్పదంగాను, ఇంకో ప్రక్కన వృథాగా డబ్బు తగలేసే పద్ధతిగాను ఉన్నది తప్పితే ఇళ్లు కట్టడానికి ఉపయోగపడే పద్ధతిగా లేదు. 500, 200 రూపాయలు

13th August, 1958]

subsidy గా గాని, loan క్రిందగాని ఇచ్చేదానికన్నా గుడిసె వేసుకోవడానికి 3 సెంట్ల ఇళ్ళ స్థలం ఇవ్వడంవల్ల ఎక్కువమందికి ఉపయోగంగా ఉంటుంది. తమాషాగా ప్రదర్శన గ్రామాల క్రింద 30, 40 గ్రామాలలో చేసేదానికన్నా ఉన్న పరిస్థితులలో ఎక్కువ గ్రామాలలో ఎక్కువమందికి ఇచ్చేదానికోసం ప్రభుత్వం ఆలోచించవలసి ఉంటుంది.

ఇక పట్టణాలలో ఇళ్ళ సంగతివి గురించి చెప్పవలసిన అవసరం లేదు ఆద్దెలు విపరీతంగా పెరిగిపోతున్నాయనే సంగతి మన అందరికి కనపడుతూనే ఉన్నది. ఈనాడు ఇండియాలో ఎక్కడ ఆరంభించని పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు ముందుగా మేమే ఆరంభించాము. ఇది దేశానికంతకు ఆదర్శప్రాయమని కూడా స్థానిక స్వపరిపాలన శాఖవారు అంటున్నారు. ఈ ఆదర్శప్రాయం ఏమిటో అనేక మంది సభ్యులు వివరించారు పంచాయితీ సమితులలో పక్షపాతబుద్ధితో అధికారంలో ఉన్న పార్టీకి అనుకూలించిన వాళ్ళతోనే nominations ద్వారా భర్తీ చేయడం జరుగుతూ ఉన్నది జిల్లా కలెక్టర్లు ఇద్దరు, ముగ్గురిని ప్రతిపక్ష సభ్యులను వేసినా, వాళ్ళను కూడా తీసివేయడం జరిగింది. వీటన్నింటికి అనేక ఉదాహరణలు ఉన్నాయి. భువనగిరి గురించి, మెదక్ జిల్లా గురించి ఇంకా అనేక పంచాయితీ సమితులను గురించి చెప్పడం జరిగింది. ఇవన్నీ కూడా ఒక experiment కింద జిల్లాకు ఒకటి అని అంటున్నారు. ఈ రకంగా experiment కింద జిల్లాకు ఒకటి చొప్పున పెట్టినట్లయితే ఆంధ్రప్రదేశ్‌లో అన్ని ఏరియాలలో ఏర్పాటు చేసేదానికి ఎన్ని ఏండ్లు పడుతుందో తెలియదు. ప్రభుత్వానికి ఏమైనా ఒక విధానం ఉన్నదా? ఇవన్నీ చేయడానికి కొంత time కావలసి ఉంటుంది అంటే, కనీసం 1959 ఆఖరు లోపలన్నా చేయవలసి ఉంటుందా? లేదా? ఆంధ్ర ప్రాంతంలోని జిల్లా బోర్డులన్నీ రద్దు చేశారు. ఇక Nominated Boards ద్వారానే పరిపాలన సాగుతుంది. Nominated Boards మానివేసి కొత్త జిల్లా బోర్డు Act తెచ్చి ఎన్నికలు పెట్టాలని మేము చెబుతున్నాం. "ఎన్నికలు పెట్టేదానికి వీలులేదు. కొత్తగా జిల్లా పరిషత్తులు ఏవో చేయబోతున్నాం" అని చెప్పారు ఆ బిల్లు ఎప్పుడు తెస్తారు? ఎప్పుడు ఏర్పాటు చేయబోతున్నారు? పంచాయితీ సమితులన్నీ 1959 లోపల ఏర్పాటు చేస్తారా? అంటే—అదీ లేదు. Government of India National Extension Schemes ను ఏర్పాటువేసిన తరువాత చేస్తాము అంటే, అది వాళ్ళ Plan ప్రకారం 1964 వరకు ఉన్నది. అవి నిజంగా పూర్తి అయ్యేటప్పటికి 1965 కూడా అవుతుందని మనం అంచనా వేసుకోవలసి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం Block Councils ఏర్పాటు చేసేదాకా మేము పంచాయితీ సమితులు అన్నిచోట్ల ఏర్పాటు చేయబోమనే పద్ధతికి ప్రభుత్వం వచ్చినట్లయితే- ఈలోపల జిల్లా బోర్డులను కూడా రద్దుచేసిన పరిస్థితిలో-ఇక స్థానిక స్వపరిపాలన ఏమి మిగిలింది? ఆ విధంగా చూసుకున్నప్పటికి 1959 ఆఖరుకు అన్ని ప్రాంతాలలో పంచాయితీ సమితులకు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నది. దానికోసం కృషి చేయాల్సినటువంటి అవసరం కూడా ఉన్నది. అయితే Central Government డబ్బు ఇవ్వకపోతే పంచాయితీ సమితులకు డబ్బు ఎక్కడనుంచి

వస్తుంది? అని అంటారు. దానికి మా సూచన ఏమిటంటే—National Extension Schemes పెట్టడానికిగాను కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బు వ్యవసాయానికి, పరిశ్రమలకు, విద్య మొదలైన పనులకు ఉపయోగపడుతూ ఉంటుంది. ఆ పనులకు మన department ద్వారా ఖర్చుపెట్టే డబ్బును ఆ మేరకు తగ్గించి, ఆ డబ్బును, కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసినటువంటి National Extension Blocks లేనటువంటి Area లలో ఖర్చు చేయడం మంచిది. అన్ని స్థలాలలో కూడా Block Councils వెను వెంటనే ఏర్పాటు చేయడం అవసరం. ఒక రోడ్డే కావచ్చు, ఒక చిన్న స్కూలే కావచ్చు, చిన్న చిన్న పనులే కావచ్చు ఏమైనప్పటికీ అందరికీ వర్తించేటట్లుగా మన Plan లు ఉండాలి తప్పితే ఆంధ్రప్రదేశ్ లో 3 వ వంతుకో, 4 వ వంతుకో చేసి మిగిలిన వాటికి 1965 దాకా ఆగండి, అంతవరకు మీరు వస్తులతో ఉండండి అనే పద్ధతులు ఏమి ఉపయోగం లేని పద్ధతులు. అంతేకాదు. పంచాయితీ సమితులు ఏర్పాటు చేసేటప్పుడు nomination పద్ధతి పోవాలి. పంచాయితీలు లేనిగ్గదర nomination చేయాలనిచెపుతున్నారు. లేనిచోట్లNominations చేసేటప్పుడు "అదంతా కలెక్టరుదే, మేమేమిచేయలేదు. ప్రతిపక్షం వాళ్ళను చేర్చుకోవద్దని మేము ఇక్కడనుంచి order లు పంపించలేదు. కలెక్టర్లు ఇష్టం వచ్చినట్లు చేయమని చెప్పాము" అని చెపుతున్నారు. కలెక్టర్లకు ఎందువల్ల సర్వాధికారాలు ఇవ్వవలసివచ్చింది? Final గా ఏది అంగీకరించాలో, ఏది అంగీకరించకూడదో, ఆ విషయాలలో ప్రభుత్వానికి—అది ఏ ప్రభుత్వమైనప్పటికీ—సర్వాధికారాలు ఉన్నాయి. ప్రతిపక్షం అనేది ఒకటి ఉన్నప్పుడు, వాళ్ళు కూడా ఇందులో పాల్గొని ప్రజలకు ఉపయోగకరమైన పనులు చేయాలనేదే ప్రభుత్వ విధాన మయినట్లయితే వాళ్ళను కూడా కలుపుకొని, వాళ్ళు చెప్పేది కూడా విని అన్ని దశలలో పని సాగించేదానికోసం ఈ కమిటీలు ఉన్నప్పుడు వీటిల్లో ప్రతిపక్షాలను తప్పకుండా చేర్చుకోవాలి. ఆ విధంగా మీరు ఎందువల్ల Collector లకు circular పంపించకూడదు? కమిటీలలో nomination చేసేటప్పుడుగాని, లేక కమిటీలను constitute చేసేటప్పుడుగాని ఏయే జిల్లాలో, ఏయే దామాషాన ప్రతిపక్ష పార్టీలకు ఓట్లు వచ్చినాయో ఆ దామాషాప్రకారం ప్రతిపక్షాలకుకూడా స్థానాలు ఇవ్వాలని ఎందుకు అనకూడదు? ఎన్నికలు పెట్టలేదు. ఎన్నికలు పెట్టినట్లయితే వచ్చినవాళ్ళు వస్తారు. లేనివాళ్ళు లేరు. Nomination పెట్టినప్పుడు కూడా ఇదివరకుజరిగిన ఎన్నికలనుబట్టి ఆ దామాషా ప్రకారం ప్రతిపక్షాలకు కూడా కమిటీలలో స్థానాలు ఉండేటట్లుగా చూచినప్పుడే ప్రతిపక్షాలు వాటిలో పాల్గొనేదానికిగాని, ఏమైనా సలహాలు ఇచ్చేదానికిగాని అక్కడ ఉన్న ఉద్యోగస్థులు ఎవరైనా తప్పుమార్గాన పోతూఉంటే విమర్శ చేసేదానికిగాని వీలు ఉంటుంది. అంతేగాని, "మీరు ఉన్నా ఒకటే, లేకున్నా ఒకటే మాతోనే మేము జరుపుకొంటాము" అని చెప్పేపద్ధతే అయినట్లయితే, అదే మీ విధానం అయినట్లయితే, ఈ రోజు మీకు majority ఉన్నది. మేము చేయగలిగింది ఏమీ లేదు. తప్పు అని మాత్రమే మేము చెప్పగలము. ప్రతిపక్షాలు ఏ కమిటీలోను ఉండాల్సిన అవసరంలేదు. మా యిష్టం వచ్చినట్లు మేము పరిపాలన చేస్తాము అంటే—దానికి సమాధానం ప్రజల ముందు చెప్పవలసినదే తప్ప ఈ శాసనసభా వేదికనుంచి చెపుతూ కూర్చుంటే ఉప

13th August, 1958]

యోగం లేదు. అధికారంలో ఉన్న పార్టీ అన్ని కమిటీలలోను, అన్ని స్థాయిలలోను అధికారం కలిగించుకొని పరిపాలన జరుపుతూ ఉన్నదనేది స్పష్టమైన విషయం. ఈ సందర్భంలో నేనొక ఉదాహరణ చెబుతాను. Irrigation Advisory Committee ఉన్నది. అది కేవలం Advisory Committee తప్ప దానికేమి అధికారాలు లేవు. కృష్ణా జిల్లా Advisory Committee గురించి నిన్న శ్రీ విశ్వేశ్వరరావు గారు చెప్పారు. ఇదివరకు ఆ కమిటీలో అక్కడ ఉన్న M. L. A s, కొంతమంది M. P.s యింకా ఇతరులు ఉండేవారు. ఇప్పుడది చాలా unwieldy గా ఉన్నదని రద్దుచేశారు. అక్కడ ప్రధానంగా కమ్యూనిస్టు పార్టీ, కాంగ్రెసు పార్టీ రెండూ ఉన్నప్పటికీ కూడా ఒక్క కమ్యూనిస్టు M. L. A. అయినా లేకుండా, కమ్యూనిస్టు ప్రజను ఒక్కరినైనా అందులో వేశారా ? Irrigation సమస్య గురించి ఎవరికీ తెలియదని, అంతా అక్కడ ఉన్న కాంగ్రెసువారికే తెలుసునని అనుకుంటున్నారా ? కలెక్టరు పంపించిన పేర్లలో కమ్యూనిస్టువాళ్ళ పేర్లు ఉంటే వాటిని రద్దుచేశారు. కలెక్టరుకు సర్వాధికారాలు యిస్తున్నాం అన్నారు. అటువంటప్పుడు ఎవరు రద్దుచేశారు ? రెవెన్యూ బోర్డుచేసినదా? లేక Irrigation మంత్రిగారు చేశారా ? రెవెన్యూ బోర్డు ఎందుకు చేయాల్సివచ్చినది ? కలెక్టరు పంపించిన దానిని తోసిపారేసి ఆ మనిషికి ఈ మనిషి అని చెప్పే అవకాశాలు ఎందుకు వస్తున్నాయో నాకు అర్థం కావడంలేదు. అదే రకంగా అన్ని departments లోను జరుగుతూ ఉన్నది. 100 కి 50 పాళ్లా, 10 పాళ్లా అనే విషయం గురించి లెక్కలు సేకరించనిదే చెప్పడం సాధ్యంకాదు. ఈ రకంగా అధికారంలో ఉన్న పార్టీ కేవలం తమ వర్గానికి చెందినటువంటి, తమ రాజకీయాలకు చెందినటువంటి, తమ పార్టీకి చెందినటువంటి వారినే కమిటీలలో నింపుకొని చేసే పద్ధతే తమ విధానమని బహిరంగంగా ప్రకటిస్తే అది వేరే సంగతి.

ప్రభుత్వ పక్షానికి అన్ని కమిటీలలోనూ మెజారిటీ ఉంటుంది. అంతిమ నిర్ణయాలు చేసే అధికారం కూడా ప్రభుత్వ పక్షానికే ఉంటుంది. కాని అటువంటి కమిటీలలో ప్రతిపక్షానికి స్థానం లేకుండా ఒక్క కాంగ్రెసు పార్టీ దృష్టితోనే వ్యవహరించడమనేది సరైన పరిపాలనా విధానం కాదని మనవిచేస్తున్నాను.

మున్సిపాలిటీల విషయం పరిశీలిద్దాము. ప్రభుత్వం సూపర్సీడ్ చేసిన మున్సిపాలిటీలన్నీ ప్రతిపక్షం మెజారిటీగా ఉన్నవే. ఈ విధంగా ప్రతిపక్షం మెజారిటీగా ఉన్న వాటిని రద్దుచేయడం జరుగుతోంది. కాంగ్రెసుపార్టీ మెజారిటీగా ఉన్న ఏ మునిసిపాలిటీని రద్దుచేసిందో నాకు తెలియదు. ఒకవేళ అటువంటిది ఏమైనా ఉంటే మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. ఇదివరకు గుంటూరు మునిసిపాలిటీ, ఈ మధ్య బెజవాడ, తెనాలి మునిసిపాలిటీల విషయంలోనూ అదే దృక్పథంతో వ్యవహరించడం జరిగింది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : గుంటూరు మునిసిపాలిటీని రద్దుచేసినప్పుడు కాంగ్రెసు పక్షమే మెజారిటీలో ఉన్నది.

13th August, 1958]

శ్రీ పి. సుందరయ్య : ఏమో, ఏ కారణంచేత రద్దుచేశారో, నేను ఇప్పుడు ఆ వివరాలలోనికి పోదలచుకోలేదు. వెంటనే చెప్పలేను. అయితే అయివుండవచ్చు. తెనాలి విషయంలో ఏమి జరిగింది? ఖమ్మం మునిసిపాలిటీ విషయంలో కూడా అదే దృక్పథాన్ని అవలంబించుతున్నారు. దానిని సూపర్ సీడ్ చేయడానికి పునాదులు వేస్తున్నారు, ప్రయత్నాలు చెస్తున్నారు, అందులో నామినేటెడ్ అఫిషియల్స్ మెంబర్సుగా ఉన్నారు. అధ్యక్షులు సరిగా పని చేయలేదంటే విశ్వాసరాహిత్య తీర్మానం పెట్టవచ్చు. విశ్వాసరాహిత్య తీర్మానం పెట్టడానికి తగిన మెజారిటి లేకపోతే నామినేటెడ్ అఫిషియల్స్ చేత సంతకాలు చేయించి, ప్రభుత్వోద్యోగులమీద ఒత్తిడి చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఉద్యోగస్తులు విశ్వాసరాహిత్య తీర్మానం మిద సంతకాలు పెడితే ప్రభుత్వం జోక్యం చేసుకున్నదని తెలుస్తుంది. అంతకంటే ఇంకొక అర్థం ఏమీలేదు. ఆ విధంగా ప్రతి విషయంలోనూ ప్రభుత్వం జోక్యం చేసుకుంటోంది ప్రతిపక్షాలను తొలగించడానికి అధికారంలో ఉన్న పార్టీ ఈ పనులు చేస్తున్నది. ఇది సరయినది కాదు. ఈ పరిపాలనా విధానం మంచిదికాదు. మిగిలిన చిన్న చిన్న విషయాలకు సంబంధించి కమిటీలు వేసినప్పుడు అందులో ప్రతిపక్షంతో నిమిత్తం లేకుండా అధికారంలో వుండే పార్టీయే ఉండాలంటే అది వేరేసంగతి. మాకు అధికారం ఉన్నది, మెజారిటీ ఉన్నది అంటే వారికి మెజారిటీ ఉన్నంతకాలం మేము చేయగలిగిందేమి లేదు. కాని, అన్ని కమిటీలలో ప్రతిపక్షాలకు కూడా తగిన ప్రాతినిధ్యం ఇచ్చి, వారు చెప్పే విషయాలను విని, ఆ తరువాత ప్రభుత్వం మెజారిటీ ప్రకారం ఏమిచేసినా అది వేరుసంగతి అసలు ప్రతిపక్షాలకు కమిటీలలో స్థానమే లేకుండా చేయడం న్యాయం కాదు. ఈ పక్షపాత విధానం పోవాలని మనవి చేస్తున్నాను. నేను ఒక ముఖ్యవిషయం గత బడ్జెట్ సమావేశంలో చెప్పాను. అదే ఇప్పుడు మళ్ళా చెబుతున్నాను. ప్రతి డిపార్టుమెంటుకు సంబంధించి అక్కడ ఉండే శాసనసభ్యులతో-10 మంది సభ్యులకు మించకుండా-చిన్న చిన్న కమిటీలను వేయండి. ఆ కమిటీలు 3 నెలలకు ఒకసారి 4, 5 రోజుల పాటు సమావేశములు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఆ కమిటీలలో ప్రతిపక్ష శాసన సభ్యులకు కూడా ప్రాతినిధ్యం ఇవ్వాలి. ఆ సమావేశంలో వచ్చే సలహాలనూ, విమర్శలనూ దృష్టిలో పెట్టుకొని, అన్ని శాఖల యొక్క ఫంక్షన్సునూ ఇంకా సక్రమంగా సరిదిద్దేందుకు వీలుకలుగుతుంది. ఈవిధంగా ఏర్పాటు చేసినట్లయితే ప్రజలను ఉత్సాహవంతులను చేయడానికీ, శాసనసభ్యుల యొక్క అనుభవాలను తెల్సుకోడానికి వీలుంటుంది. అంతేకాని, మాది అధికారంలో వున్న పార్టీ, అన్ని విషయాలూ మాకే తెలుసు, మా ఇష్టం వచ్చినట్లు చేస్తాము అనే పద్ధతి మాత్రం సరైనదికాదు. ఈ విధానం ప్రజలకు వ్యతిరేకమైన విధానమే అవుతుంది. ప్రతిపక్షాల సహకారం కోరమనడంలో అర్థంలేదు. సహకారం చేయడానికి మాకు అవకాశం ఉండదు. ప్రజలకు సంబంధించిన వ్యవహారములలో సహకారం లేకపోతుంది. నష్టం కలుగుతుంది. అందువల్ల ఈనాడు పరిపాలనా విధానంలో ఉన్న పక్షపాత దృక్పథం పోవలసి ఉంటుంది.

ఎన్నికల సందర్భంలో కాంగ్రెసు పార్టీవారికి ఓట్లు ఇవ్వకపోతే, వారిని గెలిపించకపోతే మీకు ఏమీ పనులు చేయబడవు అని మంత్రులు పర్యటనలకు వెళ్ళినపుడు

చెప్పడం జరుగుతున్నది. మొన్న కోయిలకుంట్ల విషయం వచ్చింది. దానికి సంబంధించిన వివరాలలోనికి నేనిప్పుడు పోదలుచుకోలేదు. మీరు మాకు ఓటు ఇవ్వలేదు, పనులు కావాలని అడిగితే ఎక్కడనుంచి జరుగుతాయి అనే భావమే చాలా తప్పు. ఈనాడు నిజంగా కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉంది, మెజారిటీలో ఉంది, నేను అంగీకరిస్తాను మంత్రులు కూడా పర్యటనలకు పోయి వారి పార్టీని బలపర్చుకోటానికి సర్వాధికారాలు ఉన్నాయి. ప్రయత్నాలు చేసుకోవచ్చు కాని అట్లా ప్రయత్నం చేసేటప్పుడు మాది అధికారంలో వున్న పార్టీ, ఇక్కడనుంచి కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించి, పంపించలేదు. మరి మీ నియోజకవర్గములో మేము ఎందుకు పనులు చేయవలసి ఉంటుంది ? అని అడిగే విధానం యొక్క అర్థం ఏమిటి ? అధికారంలో ఉన్న పార్టీ తరఫునవున్న అభ్యర్థిని గెలిపించితేనే పనులు చేయుస్తాము. మిగిలిన ప్రాంతాలను అట్లానే వదులుతాము. మమ్ములను త్రోసిపారేసినప్పుడు విషయం ఆలోచించుకుందాము అనే పద్ధతులు అవలంబించడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. మంత్రులు వెళ్ళవచ్చు. ప్రచారం చేసుకోవచ్చు. మళ్ళీ ఎన్నికలు వచ్చినప్పుడు, బహుశః ఇంతకన్న ఎక్కువ మెజారిటీతో రావచ్చు. అంతేకాని ఓట్లు వేయని మీకు ఎందుకు పనులు చేయాలి ? అనే దృక్పథం మంచిదికాదు. ఈ విధానాన్ని ఏమనాలో నాకు మాటలు రావడం లేదు. ఇది ప్రజా పరిపాలనకు పూర్తిగా వ్యతిరేకమైన విధానం. ఇటువంటి ప్రభుత్వం అది ఏ ప్రభుత్వం అయినప్పటికి కూడం అధికారంలో ఉండడానికి కూడా అర్హతలేదు. ప్రజాతంత్ర ప్రభుత్వమని చెప్పుకోడానికి అవకాశం లేదు ఓటుకు విలువ, అర్థం లేదు అధికారంలో ఉన్నవారు ఎల్లకాలం అధికారంలోనే ఉండాలంటే ఇదికాదు చేయవలసినపని. మేము చెప్పినట్లు చేయాలి, మాకు తోచినట్లు చేస్తాము అని ఒక్కమాట చెబితే సరిపోతుంది, ఈ ఎన్నికల తతంగం అంతా వృథా, అర్థంలేని విధానం. కాబట్టి ఈ దృక్పథాన్ని ప్రభుత్వం తప్పనిసరిగా మార్చుకోవలసి ఉంటుంది. నేను ఇప్పటికే ఎక్కువ టైము తీసుకున్నాను. ఇక ఇంతకంటె ఎక్కువ టైము తీసుకోదలచుకోలేదు. కాబట్టి నా ఉపన్యాసమును ముగించుచున్నాను.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: అధ్యక్ష మహాశయా, మూడు రోజులుగా చాలా మంది సభ్యులు చాలా వివరంగానే మాట్లాడారు. మొత్తం 42 మంది సభ్యులు మాట్లాడినారు. శ్రీ లక్ష్మణ్ గారు. చాలా సమర్థవంతంగానే యీ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ కొన్ని విలువైన సూచనలనిచ్చారు. ఇరుపక్షాల నుంచి దాదాపు సరిసమానంగానే మాట్లాడారు. మొత్తం మాట్లాడినవారిలో సగం కాంగ్రెసువారు, సగం ప్రతిపక్షంవారు మాట్లాడినారు. దీనినిబట్టి అధ్యక్ష స్థానంలోవున్న మీరు న్యాయంగా, కాంగ్రెసు పక్షంకంటే కొంచెం ఎక్కువగా ప్రతిపక్షంవారికి అవకాశం ఇచ్చినట్లు తెలుస్తున్నది. నేను అంకెలనుబట్టి చెబుతున్నాను. గవర్నరుగారి ఉపన్యాసముపై మాట్లాడిన ప్రతిపక్ష సభ్యులందరు చెప్పినది ఒక్కటే మేజర్ పాయింటు. అది "బ్లాక్కు పర్సాటులో తమ పార్టీవారినే నామినేట్ చేసుకున్నారు. మాకు ప్రాతినిధ్యం ఇవ్వలేదు," అనేది. ఇక డెల్టా

13th August, 1958]

ప్రాంతంనుంచి వచ్చినవారు మాత్రం ఇరిగేషన్ కమిటీలలో మాకు ప్రాతినిధ్యం ఇవ్వలేదు. కాంగ్రెసు పార్టీవారినే వేసుకొంటున్నారు అని చెప్పారు. ఈ మూడు రోజులనుంచి జరిగిన ఉపన్యాసాలలోని పెద్ద విషయం ఇదే. ఇంకా కొన్ని విషయాలు మరికొంతమంది చెప్పారు. నాగిరెడ్డిగారివంటివారు కొంచెం ఘాటుగా చెప్పారు. ఇప్పుడు వచ్చిన కంప్లెయింట్స్‌లో సర్దుకోడానికి వీలుగా ఉన్న పాయింట్సును గురించి నేను చెబుతున్నాను. ఈ విషయం గురించి ప్లానింగ్ ఎడ్వయిజరీ కమిటీలో చర్చకు వచ్చింది, అందులో ఎల్లారెడ్డిగారు సభ్యులుగా ఉన్నారనుకుంటాను. పార్లమెంటు సభ్యులు నాగిరెడ్డిగారు కూడావచ్చారు. వీరిద్దరూ కమ్యూనిస్టు సభ్యులు, సోషలిస్టుపార్టీ తరఫున కూడా ఎవరో వచ్చి ఉంటారు, నాకు సరిగా జ్ఞాపకంలేదు. ఈ కమిటీని పక్షపాతంతో వేయలేదు. అన్ని పార్టీలవారూ నేను చెప్పినవారందరూ కూర్చుని చర్చించారు. అన్ని జిల్లాలలోనూ ప్రభుత్వమే నామినేషన్సు చేయలేదు. అటుప్రక్క ఆంధ్రదేశంలో హెచ్చుభాగం ఎన్నికైన పంచాయతీలే ఉన్నాయి. ఒకరిద్దరు నామినేట్ చేయబడి వచ్చివుండవచ్చు. కాని హెచ్చుమంది ఎన్నుకోబడినవారే. గుంటూరు, కృష్ణా, అనంతపూర్‌లలో ఎలెక్టెడ్ ప్రెశిడెంట్సు ఉన్నారు. గుంటూరులో నూటికినూరుమంది ఎన్నుకోబడినవారే. అనంతపూర్‌లోకూడా అంతే. ఎక్కడైనా ఒకటి, రెండు నామినేషన్సు ఉన్నాయేకాని, మిగిలినవారంతా ఎన్నుకొనబడినవారే. ఇప్పుడు వచ్చిన తగాదా అంతా తెలంగాణా జిల్లాకు సంబంధించినదే. ఎడ్వయిజరీ కమిటీలో యీ విషయం ప్రసంగానికి వచ్చినపుడు ఈ శాఖ మంత్రిగారు, అంతాగూడా కనీసం సమితులుగా ఏర్పడిన బ్లాకులలోనయినా 6 నెలల లోపున ఎన్నికలు పూర్తి చేయాలని నిర్ణయించాము. పంచాయతీలు కూడా ఒక్క సంవత్సరంలోపల రి-కాన్‌స్టిట్యూట్ కావాలని నిర్ణయించుకున్నాము. ఎన్నికలు ఒకటి, రెండు నెలలో జరిపి ఉండవచ్చు. కాని వచ్చిన చిక్కు ఏమంటే---ఒక బ్లాకులో జనసంఖ్య 60 వేలే అయినా గ్రామాలు మాత్రం ఒక్కొక్కచోట 100, 150, 200 ఉంటున్నాయి.

200 మంది Presidents ను బ్లాకుసమితిలో పెట్టడం చాలాకష్టం. అందులో ముఖ్యంగా ప్రతి చిన్న గ్రామానికి, 400 మంది జనాభా గలిగిన గ్రామానికికూడా ఒక పంచాయితీ అధ్యక్షుని చేయడం చాలా కష్టమైన సంగతి. అనవసరమైనదికూడా. కాబట్టి ఈ గ్రామాలను group చేసి, ఆగ్రామాలకు సంబంధించి చట్టం సవరించవలసియుంటే సవరించి, వీలైతే 6 నెలల లోపల ఎన్నికలు జరిపి- ఊరికే ఎన్నికలు జరపడమే కాదు. ఆ కాలంలోగా బ్లాకుకూడా ఏర్పాటవుతుంది. ఆ ఏడాది పూర్తికాకముందే బ్లాకుసమితి ఏర్పాటయినప్పటినుండి కొత్తగా constitute చేయాలనే నిశ్చయానికి వచ్చాము. ఇది మిత్రులు సుందరయ్యగారికి, తదితర సోషలిస్టు మిత్రులకు అందరకూ సంతృప్తికరంగా ఉండాలనీ, ఉంటుందనీ నేను విశ్వసిస్తున్నాను. ఈ 6 నెలల సమయంలో బ్లాకుసమితి చేయగల తారుమారు ఏమీ ఉండదు. ఇటువంటి assurances అన్నీ opposition వారికున్నవి, ఇక "ఏ కమిటీలలోను మా పార్టీవారు సభ్యులుగా

లేరు" అనిఅంటున్నారు. వీటన్నింటికంటె **highest committee, Block Samithi Advisory Committee** లోనే వారికి **representation** ఇచ్చాముగదా!

ఆక్కడేమీ ఓట్లు **system** పెట్టి కాంగ్రెసువాళ్లు నలుగురు ఎక్కువ ఉన్నారు కాబట్టి చేతులెత్తండి" అనేవిధమైన తీర్మానమేమీ అక్కడ పెట్టలేదుగదా! నలుగురమూ కూర్చుని ఏవిధంగాచేస్తే బాగుంటుందని చర్చించుకున్నామేగాని-ఎక్కువమంది కాంగ్రెసువాళ్ళు ఉన్నారుగదా! చేతులెత్తండి అనే తీర్మానమేమీ ప్రవేశపెట్టలేదు. ఏ విధంగా దీనిని**effective** గా **function** చేయించడానికివీలుంటుంది, ఏవిధంగా మనం దీనినియింకా **democratise** చేయాలి అనేవి ఆలోచించాలి. అందులో ఒకరో, యిద్దరో లేక పదిమందో కమ్యూనిస్టులు రావచ్చు. ఇంకో బ్లాకులో కమ్యూనిస్టుదే మెజారిటీ రావచ్చు. ఇంకోబ్లాకులో సోషలిస్టులు రావచ్చు. అందువలన ఎలక్షన్సుపెట్టి, ఒక సంవత్సరం లోపలనే బ్లాకుసమితులనన్నీ **reorganise** చేయాలనే నిశ్చయానికి వచ్చాము. అందరమూ కలిసి చేయవలసిన పనియిది. ఏదో ఒకవిధంగా దీనిని సర్దుబాటు చేసుకుందామనే విషయాన్ని నేనిక్కడ తెలియజేస్తున్నాను.

ఇక సుందరయ్యగారు, మిగిలినవారు యిరిగేషన్ కమిటీ గురించి చెబుతూ అందులో అందరినీ కాంగ్రెసు **M. L. A.** లనే సభ్యులుగా తీసుకున్నారు అన్నారు. ఈ **Irrigation Committees,** డెల్టాప్రాంతం కానిచోట అంత **important** కాదు. డెల్టా జిల్లాలలో మాత్రం **irrigation problems** ఎక్కువగా ఉంటాయి కాబట్టి అక్కడ కొంచెం ప్రాముఖ్యం ఉన్నమాట నిజమే. ఈ విషయంలో **opposition** కు-అంటే కమ్యూనిస్టులు కానివ్వండి, సోషలిస్టులు కానివ్వండి, స్వతంత్రులు కానివ్వండి ఎవరికైనా **representation** యివ్వడానికి- అంటే యిప్పుడున్న సభ్యులసంఖ్యను యింకా ఒకటి, రెండు పెంచడానికి వీలుంటుందేమో పరిశీలన చేస్తానని చెబుతున్నాను. అంతేగాని, యిక్కడ హామీ యిస్తున్నాననిగాని, ఏదో తల్లక్రిందులు చేస్తాననిగాని చెప్పడం భావ్యంగాదు. వారు చెప్పినట్లు నూటికి నూరుపాళ్లూ అందులో కాంగ్రెసు సభ్యులేవుంటే, యితరులెవరూ లేకపోతేమాత్రం - కాంగ్రెసుతో (యిక్కడ శాసన సభలో కానివ్వండి, బయట కానివ్వండి) అంగీకరించనటువంటి వారిని ఒకరినో, యిద్దరినో అందులో సభ్యులుగా చేర్చడానికి వీలుంటుందేమో నేను పరిశీలన చేస్తానని మాత్రం చెబుతున్నాను.

శ్రీ సుందరయ్యగారు "ఆహారధాన్యాలు ఎక్కువగా పండించాము అని చెబుతున్నారు గదా! ధరలు మాత్రం పెరిగినవి; పెరుగుతూనే ఉన్నవి" అని అన్నారు. రెండూ నిజమే. ఒక రాష్ట్రంలో ఆహారధాన్యాలు కొంచెం హెచ్చుగా పండించినంత మాత్రాన **All India picture** అంత చూపవలసిందేగాని, వేరే విధంగా చూపడానికి వీల్లేదు. ఇదివరకు యీ వేదికమీదనే ఈ విషయాన్ని గురించి నేను మూడు పర్యాయాలు చెప్పడం జరిగింది. ఒక **separate unit** క్రింద రాష్ట్రాన్ని తీసుకొని "యిక్కడ నుండి ఒక్కగింజకూడా బయటికిపోడానికి వీల్లేదు" అనే శాసనం చేసుకొని మనం కూర్చుంటేతప్ప ఆ విధంగా చేయలేము. ఈ విషయంలో మనది **surplus** రాష్ట్రం.

13th August, 1958]

ఒకరాష్ట్రంలోనే ధరలను control చేయడం ఏ దేశంలోనూ అసలు సాధ్యంకాదు. ధరలు పెరగడానికి కారణం ఉత్పత్తి తగ్గిందనికాదు. ఉత్పత్తి పెరిగింది ఉత్పత్తిపెరిగింది కాబట్టి ధర తగ్గిందాఅంటే, తగ్గలేదని నేను చెబుతాను, దీనిని All India basis గా తీసుకున్నప్పుడు ధరలు పెరగడము, తగ్గడము సరిచేసుకోవచ్చును కాని, ఒక రాష్ట్రంలో ధరను control చేయడం మాత్రం కష్టసాధ్యమైన విషయం. సుసాధ్యం కాదని మనవిజేస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య : ఉత్పత్తి పెరిగితేనే ధరలు పెరుగుతాయని నా point కాదు. పంట పెరిగినప్పటికీ, వాటికితోడు ధరలు పెరుగుతున్నప్పుడు అది ప్రజలకు అందుబాటులో లేకుండా పోతున్నది. దీనిని జాగ్రత్తగా ఆలోచించాలని, ప్రజల జీవనస్థాయి పడిపోయిందని నా భావం.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : అదే నేనుకూడా చెప్పాను. దానితో వారుకూడా అంగీకరిస్తే చాలా సంతోషం. అయితే జీవనస్థాయి అనేది - It is a major problem; It is a very big problem. జీవనస్థాయిని పెంచడం, ధరను కంట్రోలు చేయడం ధరను తగ్గించడం అనేవి అంత సులభమైన పనులుకాదు, అంత సులభంగా ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా చేయగలుగుతుందనుకుంటే చూడాలి. ఇతర రాష్ట్రాలవారేమైనా చేశారేమో. ఇతర రాష్ట్రాలేమైనా చేసివుంటే - ఆ పద్ధతులే నేనుకూడా అవలంబించడానికి సిద్ధంగావున్నానని మీద్వారా సుందరయ్యగారికి చెబుతున్నాను (Interruption) ఏదైనా ముఖ్యమైన విషయంఉంటే నేను interruption తప్పకుండా like చేస్తాను. I like interruptions. "After all we are trying to elucidate some information between ourselves.

మరికొంతమంది "భూములు లేనివారికి భూములు పంచితే ఆహారసమస్య తీరుతుంది" అన్నారు. theoritical గా యిది చాలాబాగానే వున్నది, పేదతనం పోగొట్టాలనే విషయంలో ఎవరూ వ్యతిరేకించరుగదా ! కాని యిది ఎంతవరకు సాధ్యం, ఏ విధంగా సాధ్యమవుతుంది? అందరికీ భూమినిపంచే స్థితిలో ఉన్నామా? ఆ విషయం నేను చెప్పవలసిన అవసరంలేదు. ఇక్కడ అన్ని పార్టీలలోని పెద్దలందరికీ తెలుసు. ఈ భూసంస్కరణలు ప్రవేశపెట్టిన తరువాత మాత్రం ఎంత భూమి వస్తుంది? దానిని ఎంతమందికి పంచగలం - ఈ విషయాలు ఆలోచించాలి.

చాలామంది మిత్రులు భూసంస్కరణల గురించి మాట్లాడారు. కొందరు ఘాటైన language కూడా ఉపయోగించారు. 'ఇది భూస్వాములను రక్షించడానికి చేసినబిల్లు" అనేక విధంగా కొంతమంది విమర్శించారు. 10 వేల ఎకరాలు గల భూస్వామికి Income 5,400 అని సీలింగుపెట్టి, అతనిదగ్గర ఉన్నది యింకొకరికి-మనంపంచినా-అతను పంచినా - అది అతన్ని రక్షించడము ఏ విధంగా అవుతుంది ? హాయిగా ఒక

13th August, 1958]

10 వేల ఎకరాలతో ప్రతి సంవత్సరం కొన్ని లక్షల రూపాయల ఆదాయం సంపాదించుకుంటున్న వారున్నారు. ఒక్కొక్కరి పేర యింతకంటే ఎక్కువ - అది 50 ఎకరాలు కానివ్వండి, 100 ఏకరాలు కానివ్వండి - dry land కానివ్వండి, wet land కానివ్వండి, యిది అతన్ని రక్షించడమెట్లా అంటాను. ఈ అభిప్రాయం తప్పు అను కుంటాను. ఏదో విమర్శించవలయును గదా! అనే ఉద్దేశంతో కొంచెం ఘాటైన language నుపయోగించి ఆవిధంగా మాట్లాడారు అనుకుంటాను. ఇక భూసంస్కర ణలు వచ్చినంత మాత్రాన భూములు వస్తాయనిగాని, పేదవారందరికీ విరివిగా భూములు పంచిపెడతామని గాని ఆశలేదు. వేల కువేల ఎకరాల భూములు గలవారు కొందరు - ఏమీ లేనివారు కొందరు వున్నారు. యింత హెచ్చుతగ్గులుండడం అన్యాయమే. కాని సమాన స్థాయికి ఎప్పుడూ తేలేము. ఏ దేశంలోనూ యిప్పటి వరకూ తేలేదు. ఆవిధంగా కాకపోయినా - యింత హెచ్చుగా హెచ్చుతగ్గులు వుండ కూడదని యితరదేశాల్లో అనుకుంటున్నట్లుగానే, యిక్కడకూడా ఈ భావం పెరిగినది. మేముకూడా యింత హెచ్చుతగ్గులు ఉండడం మంచిదికాదని ఒక upper ceiling ను పెట్టాము - lower ceiling ఎక్కడా పెట్టలేదు. ప్రతివారికి యిన్ని ఎకరాలుండా లని పెట్టలేదు - ఎందుకంటే physical గా అది అసాధ్యం కాబట్టి. ఇన్ని వేల ఎకరాల ఒక్కరిపేరుతో ఉండడం మంచిదికాదు - అది పదిమందికీ పంచితే కొంతవరకూ అందరూ సమానస్థాయికి రాగలుగుతారు - cent percent వస్తారు అనిగాదు. అనే వుద్దేశంతో మొదటిమెట్టుగా ఈ సంస్కరణలు తేబడినవి. సీలింగు రు. 3600 నుండి రు.5400 కు పెంచారు. ఎందువల్ల? భూసంస్కరణల పేరుతో మాకు ఉన్నదేదో ఉండనివ్వ కుండా ఏదో కొత్తగా తెచ్చిపెడుతున్నారు తెలంగాణాలో - భూస్వాములను రక్షించ డానికి - అంటూ కొందరు మిత్రులు మాట్లాడకపోలేదు. ఇది చాలా పొరపాటు అభిప్రాయమని నా వుద్దేశం. ఒకటి దరలు కారణం కావచ్చు. ఆరు ఏళ్లనాటి రు. 3600 లకు ఈనాడు value ఎంత పెరిగిందో యింతకుముందు సుందరయ్యగారు యిచ్చిన statistics ద్వారా తెలుస్తుంది, అది అలా వుండనివ్వండి. ఇదివరకు తెలంగాణా ప్రాంతంలో ఎన్నో limitations ఉండినవి; exemptions ఉండినవి. తోటలు హెచ్చుగా పెట్టుకుంటే - అవి exempt చేశారు. 3600 రూ॥లు ఆదాయంవస్తూ, వేరే పది వేలో, పాతికవేలో ఆదాయంవచ్చే తోటలుంటే - ఎన్నివేలైనా వుండనివ్వండి - అవి exempt చేశారు. 'Well managed farm-ఈ పెద్దమనిషి చక్కగా వ్యవసాయం చేస్తు న్నాడు అని ఎవరైనా అంటే అది మంత్రి సంజీవరెడ్డి కావచ్చు, బ్రహ్మానందరెడ్డికావచ్చు ఆవిధంగా అంటే exempted. Law and administration వారికి ఈ వివరాన్ని పరిశీలించడం ఎంత కష్టం. ఎన్నో evil influencees రావడానికి యిందులో అవకాశా లున్నాయి. ఈ అవకాశాలన్నీ తప్పించుకొని, వున్నది వున్నట్లు ఒకచట్టం రూపంగా పెడితే exemptions అందరికీ సమానంగా వస్తాయి. అంతేగాని ఈ విధంగా exemptions యివ్వడం ప్రభుత్వం లేనిపోని బాధ్యతలు నెత్తిన వేసుకున్నట్లే అవుతుంది.

ఇప్పటి చట్టంలో well-managed farms కు, తోటలకు కొన్ని exemptions ఉన్నవి. ఇలా exemptions ఉండడం మంచిది కాదనే ఉద్దేశంతో ఈ farms; తోటలలో capital invest చేయకపూర్వం వచ్చుచున్న ఆదాయాన్నిబట్టి ఒక సీలింగును నిర్ణ

యించుటకు బిల్లులో అవకాశం కల్పించాము. ఈ విధంగా exemptions లేకుండా చేశాము. కాని, ఆ బిల్లును నూటికి నూరుపాళ్లు అందరూ అంగీకరిస్తారని అనుకోలేదు. ప్రభుత్వం ఒక చట్టమును ప్రవేశపెట్టినప్పటికి దానిలో లోపాలున్నా సవరించుకొనుటకు ఎప్పుడూ అవకాశం ఉండనే ఉంటుంది. బిల్లు 18వ తేదీన ప్రవేశ పెట్టబడుతుంది. అప్పుడు విపులంగా చర్చించుకోవచ్చును. చాలా రాష్ట్రాలు Land Reforms గురించి ఇంకా ఆలోచిస్తున్నవి. existing holdings మీదగాక future holdings మీద ceiling ను పెట్టాలని చాలా రాష్ట్రాలు అభిప్రాయపడుచున్నవి. మన రాష్ట్రంలో existing holdings మీదనే ఒక సీలింగును పెట్టి ఇంతకంటె ఆదాయం ఎక్కువ రాకూడదని ఒక బిల్లును ప్రవేశపెట్టనున్న ఈ తరుణంలో కనీసం ఒకరిద్దరైనా అటునుండి అభినందించి ఉన్నా చాలా సంతోషించి ఉండేవాడిని. అటుప్రక్క వారంతా విమర్శిస్తూ ఉన్నారు. కాన ఇటునుండి కూడ విమర్శించకపోతే బాగుండదనే ఉద్దేశంతో శ్రీ కేశవరెడ్డిలాంటి వారు కూడ విమర్శించారు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : ఆ సీలింగును అటునుండి కూడా ఎవరూ అభినందించలేదండి.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : చాలావరకు అభినందించారు.

ఎల్లారెడ్డిగారు మాట్లాడుతూ "కొండను త్రవ్వి ఎలుకను పట్టినారు గాని అది కూడ తప్పించుకొని పారిపోయింది" అని అన్నారు. నిజంగా ఎలుకనే పట్టిఉన్నా అది ఎంతోకాలం ఉండదు. ఆ కొండను త్రవ్వలేనివారే చాలామంది ఉండగా మనము ఎలుకే వస్తుందో, సింహమే వస్తుందో చూద్దామనే పట్టుదలతో త్రవ్వుటకు ప్రయత్నిస్తున్నాము. ఒకరు అనుకొనే ఎలుకకు బదులు ఇంకేదో సత్ఫలితం వస్తుందనే ఆశతో ఈ బ్రహ్మాండమైన పనికి పూనుకున్నాము.

తరువాత నాగిరెడ్డిగారికి అనుకూలంగా ఎలెక్షన్‌లో పని చేశాడని ఎవరికో ఉద్యోగం ఇవ్వలేదన్నారు. ఆ విధంగా ఉద్యోగం ఇవ్వకపోతే మంచిదే కదా! అతడు పర్మనెంటుగా కమ్యూనిస్టు ఔతాడుకదా! మీకు అనుకూలం చేసినా ఎందుకు అభ్యంతర పెడతారు? కమ్యూనిస్టులుగాని, కాంగ్రెస్‌వారుగాని ఎవరైనా active politics లో ఉన్నవారిని తీసుకోరు నాలుగేండ్లు రాజకీయాలలోను, నాలుగేండ్లు ఉద్యోగంలో ఉండువారిని నమ్ముకొని ఏ ప్రభుత్వమైనా వారిచేత పని చేయించుకుంటుందా? కాబట్టి పర్మనెంటుగా రాజకీయాలలోనైనా పెట్టుకోవాలి. లేదా పర్మనెంటుగా ఉద్యోగానికైనా పంపాలి. కాని రెండూ సాధ్యంకాదు.

తరువాత ఎల్లారెడ్డిగారు, కాశిరెడ్డిగారు 'Congress men are interfereing with the administration' అని అన్నారు. వారు జనరలైజ్ చేసి చెబుతున్నారు. కాశిరెడ్డిగారికి ఎందుకు అంత ఉద్రేకం వచ్చిందో నా కర్థం కావడంలేదు. లాబీలోకి పోయిన తరువాత ఆయననే అడగాలి. నాలుగేండ్లనుండి కలిసి ఉన్నాం. కాని ఎన్నడూ అంత ఉద్రేకంగా మాట్లాడలేదు. బంధుప్రీతి, లంచగొండితనం ఉన్నాయన్నారు. కాని

ఒకసారైనా అలాంటిది నా దృష్టికి తెచ్చిఉన్నచో మాకు, వారికి గూడ ఎంతో బాగుండేది. ఇక్కడ ఏ మంత్రి బంధువులు వారి నియోజకవర్గంలో ఉన్నారో నాకు తెలియదు. వారికేమైనా పర్మిట్లు, భూములు ఇచ్చారా ? అలాంటిది పొరపాటునైనా జరిగిఉన్న ఈ సభలో క్షమాపణ అడిగిఉండేవాడిని. Prove చేయగలిగిఉంటే తప్ప ఇంత పెద్ద సభలో ఇంకొకసారి చెప్పరాదని కనీసం వారి మనస్సులోనైనా అనుకోవాలి. బయట ఎప్పుడైనా నాతో చెప్పవచ్చును. బయట రాజకీయాలలో మేమూ చెప్పుతుంటాము. అంతా వారి యిష్టం వచ్చినట్లు మాట్లాడవచ్చు. కాని ఇక్కడ మాత్రం ఎక్కువ బాధ్యతాయుతంగా మాట్లాడడం మంచిదని కోరుతున్నాను.

నర్సింగరావుగారు మాట్లాడునప్పుడు చాలా smooth గాను, reasonable గాను ఉన్నట్లు ఉంటుంది. కాని తరువాత ఆలోచిస్తే చాలా ఘాటుగా ఉంటుంది. "Education Minister must resign" అన్నారు. దానికి alternative కూడ లేదు. పుస్తకాలు రావడంలో ఆలస్యమైన మాట వాస్తవమే. దానిని గురించి మంత్రిగారు, నేను చర్చించాము. Text books selection లో ఉన్న కొన్ని irregularities ఉన్నాయనీ, సెలెక్షన్సులో తప్పులున్నాయని eleventh hour లో కొన్ని representations వచ్చాయి. ఇప్పుడు పునఃపరిశీలన చేసిన ఆలస్యమౌతుందని తెలిపినాము. కాని ఆ మిత్రులు కొంచెం ఆలస్యమైనా ఆ irregularities rectify చేయాలని కోరినారు. ఆ సలహా ప్రకారం rectify చేయుటకు ప్రయత్నించడం వల్ల ఈ ఆలస్యం ఐనది. చిన్న పిల్లలు పరీక్ష ప్యాసైన తరువాత పైక్లాసుకు పోయి వెంటనే క్రొత్త పుస్తకాలను కొని చదువాలనే కాంక్ష ఉంటుంది. ఈ ఆలస్యం వారి ఉత్సాహంపై నీళ్లు చల్లినట్లే ఔతుందని నేను అంగీకరిస్తున్నాను. ఇందుకు వారు, రాష్ట్రంలోని పిల్లలు ఎంత విచారిస్తున్నారో నేనూ అంతగానే విచారిస్తున్నాను. కాని ఇది రాజీనామా చేయవలసినంత ప్రమాదకరమైనది కాదు. వచ్చే సంవత్సరానికి కనీసం ఆరు నెలల ముందుగానే action తీసుకొని స్కూళ్ళు తెరచేలోపల సప్లై చేయాలని విద్యా మంత్రిగారు, నేను కలిసి మాట్లాడుకొని నిర్ణయించుకున్నాము. ఏ కంట్రాక్టరైనా లేక ఏ పబ్లిషరైనా ఆలస్యానికి కారకులైనచో వారిని బ్లాక్ లిస్టులో వేసి కఠిన చర్యలు తీసుకోవడమో లేక remove చేయడమో చేసి వచ్చే సంవత్సరమైనా త్వరగా చేయించుటకు నిశ్చయించుకున్నాము.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: తెలంగాణలో సెలెక్షన్సులో difficulties వచ్చినవని అన్నారు. ఆంధ్రలో అలాంటి ఇబ్బంది లేక పోయినా ఎందుకు ఆలస్యమైనదండి ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: నాకా details తెలియవు.

శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావు: ఆంధ్ర, తెలంగాణ రెంటికి కలిసి ఒకే సెలెక్షనండి.

శ్రీ యన్. సంజీవరెడ్డి: తరువాత నర్సింగరావుగారు మాట్లాడుతూ పంచాయతీ సమితుల ఎన్నికలు త్వరగా పూర్తిచేయాలన్నారు. నేనా విషయం ముందే చెప్పాను.

ఆరు నెలల లోపున ఎన్నికలు జరగాలనే నిశ్చయానికి వచ్చాము. ఒక సంవత్సరం లోపున పంచాయతి సమితులన్ని elected representatives తో reconstitute కావాలి. దానిలో నామినేటెడ్ మెంబర్సు ఉండరు.

అప్పారావుగారు పంచాయితీ సమితుల్లోని ఉద్యోగులందరు ఎక్కువగా తిరుగుతున్నారనియు, అందువల్ల ఎక్కువ ఖర్చవుతోందని చెప్పారు. National Extention Services Blocks లో officers హెచ్చుగా ఉన్నారనియు, వీరి జీతభత్యాలకే చాలా ఖర్చవుతోందని, నేను చాలాచోట్ల, చాలామంది పెద్దలు చెప్పగా విన్నాను. ఒక Block కు additionl గా ఒక Agricultaral Officer ఉంటే ఆయనవల్ల ఎంతప్రతిఫలం వచ్చింది. దానిని రూపాయి, అణా, పైసలతో మనం చెప్పలేము. ఆయనను అక్కడ నియమించడానికి గల కారణం, అతడు చుట్టు ప్రక్కల గ్రామాలకు పోయి రైతాంగానికి క్రొత్త పద్ధతులు చెప్పాలనియు, అతని విజ్ఞానాన్ని వినియోగించుకొని పల్లెటూళ్ళలోని రైతాంగం బాగుపడాలనేది మా ఉద్దేశ్యం, కానీ అతడు రూపాయి, అణా, పైసలలో లాభం చూపించాలని కాదు. అప్పారావుగారు మాట్లాడుతూ, తాము 59.6 బస్తాలు పండించామనియు, అందుకు తనకు gold medal కూడా ఇచ్చారని చెప్పారు. ఈలాంటి వారికి బాగా పండించే అవకాశం కలిగించడానికే ఈ officers అక్కడ ఉన్నారు. ఒక్క అప్పారావుగారే కాదు, ఈలాంటి వారు ఊరూరా తయారు కావాలని ఆశిస్తున్నాము. అప్పారావుగారు అనుసరించిన పద్ధతులను యితర రైతులుకూడా అనుసరిస్తే వచ్చే సంవత్సరానికే మన ఆహార సమస్య పరిష్కారమౌతుంది. ఒక్క ఎకరంలో 60 బస్తాలు పండించడానికి వీలుంటే ఇప్పుడు రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో 10, 12 బస్తాలు మాత్రమే పండుతున్నాయి. మంచి డెల్టా భూముల్లోకూడా 20 బస్తాలు మాత్రమే పండుతున్నాయి. 20 బస్తాలకు మూడురెట్ల పంటను పండించే అవకాశంఉండికూడా, ఎందువల్ల మనం పండించలేకపోతున్నాము ? దీనికి ముఖ్యకారణం సరైన opportunity లేక ఎలా నాట్లు వేయాలో, ఎప్పుడు కలుపుతీయాలో తెలియకపోవడం, intensive cultivation చేయకపోవడంవల్ల అప్పారావుగారు పండించినట్లు 60 బస్తాలు యితర రైతులు పండించలేకపోతున్నారు. అందుకే మన ఆహార సమస్య పెరిగిపోతోంది. Agricultural Officers యొక్క purpose అధికాహారోత్పత్తిని సాధించడమే. దానికి returns చూపమంటే ఏమి చూపుతాము ? అతని కిచ్చేది వందో లేక నూటయాభైయ్యో ఖర్చయితే, ఎకరానికి ఒకబస్తాయో లేక అరబస్తాయో అందరు ఎక్కువ పండించి, ఒక్కొక్క Blockలో అప్పారావుగారిలాంటి వారు ఒక్కరు తయారైనా సరే ఎంతో ఉపయోగం జరిగిందని మనం ఆశించవచ్చు. ఆ ప్లానుననుసరించే Agricultural Officer ను అక్కడ పెట్టాము. అట్లాగే ఇతర Departmental officers కూడాను. వారు సరిగాపనిచేస్తారని, చెయ్యాలని, Blocksలో పెట్టాము. వీరు సరిగా పనిచేయడం లేదంటే, యింక మనం Blocks ఏర్పాటు చేసుకొన్నది దేనికి ? ఏ మంత్రో ఉత్తరువులు పంపించాలని, జిల్లా కలెక్టర్ పరిశీలనలు చేయాలని, వారంతా ఏదో శ్రద్ధచూపుతారని కాకుండా; Block సమితులు ఇతోధికంగా ప్రజాశ్రేయస్సుకు తోడ్పడతాయని వాటిని పెట్టాము. ఇన్ని ఏర్పాట్లు చేసి, యింతమంది officers ను

యిస్తున్నా, ప్రజలు బాగుపడకపోతే ఎట్లా ? వారికి "ఇనిషియేటివ్" పెడదామనే ఉద్దేశ్యంతో ఈ Block సమితులను ఏర్పాటు చేశాము. ఈ పద్ధతి బాగానే ఉన్నదని అందరూ అంగీకరించారు. కానీ భారత దేశంలో ఎక్కడా చేయని పద్ధతిని మన తలపైన వేసుకున్నామని చెబుతున్నాను. ఈ బ్లాకు సమితులలో elected ప్రతినిధులనే పెడతామని హామి ఇస్తున్నారు. రేపు వచ్చే ఎన్నికలలో 10-25 మంది, ఏ పార్టీవారైనా సరే ఒక బ్లాకులో, రావడానికి ప్రయత్నం చేయండి. ఎన్నుకోబడిన body ఉంటుంది కాబట్టి ఈ బ్లాకు సమితులను జయప్రదం చేసినట్లయితే, కనీసం ఒక్క దానిలోనైనా ఇతర రాష్ట్రాలవారు మనలను చూసి కాపీ చేశారని గర్వించడానికి వీలవుతుంది.

శ్రీ అప్పారావుగారు N. G. O.s జీతాలను గురించి చెప్పారు. వారికి యింకా జీతాలు పెంచమని, కావలిస్తే తమ పైన యింకా ఎక్కువ పన్నులు వేయండని, అందుకు తాము సిద్ధంగా ఉన్నామని కూడా చెప్పారు. పన్నులువేసి N. G.O.s కు జీతాలివ్వమని శాసన సభ్యులందరూ చెప్పలేదు. మన "బడ్జట్" లో N.G.O s జీతాల క్రిందే రు 19 కోట్లు ఇప్పుడు ఖర్చు చేస్తున్నాము. మన "బడ్జట్" లో వారికి యింకో రు. 2-4 కోట్లు యివ్వగలమని అందరూ భావిస్తే, నాకు ఎట్టి అభ్యంతరమూ లేదు. నేనే యిదివరకు ఒక సూచన చేశాను. N.G.O.s జీతాలు పెంచడానికి, ప్రజలపై అదనపు పన్ను (సర్ ఛార్జి రూపంలో) వేసి, అట్లా collect అయిన దానిని కాలేజీలకు, రోడ్లకు వినియోగించకుండా, వారికే వినియోగిస్తామని చెప్పాను. ఈ సూచనకు N.G.O.s అంగీకరించలేదు. మూడు కోట్లమంది ప్రజలు తమ్ము తిట్టుకొంటారని వారు చెప్పారు. పైగా గ్రామాలలోని వారు "మేము బురదలో ఉన్నాము, ఎక్కడో పట్టణాలలో ఉండే వారి జీతాలు పెంచడానికి మాపై అదనపు పన్ను వేయడం ఏమి న్యాయమని అడుగుతారు. నేను ఆ సూచన చేశానేకాని, I have withdrawn that proposal. మీ నాలుగు పార్టీల నాయకులు ఆ సూచనకు అంగీకరిస్తే నాకు ఎట్టి అభ్యంతరం లేదు.

శ్రీ డి. కొండయ్యచౌదరి (కందుకూరు): వారందరూ ఒప్పుకుంటే మేము ఒప్పుకోవద్దా ?

శ్రీ యన్. సంజీవరెడ్డి: That is what I actually said. It is an unpopular measure. అందులో N. G. O. లే అంగీకరించలేదు. వారుయీడ public support పైనే ఆధారపడి ఉంటారు గనుక, వారు దానికి అంగీకరించరు.

శ్రీ డి. కొండయ్య చౌదరి: నేషనలిష్టుపార్టీ రద్దయినట్లు పేపర్లలో పడింది. ముఖ్యమంత్రిగారు రద్దుకాలేదంటే ఎట్లాసాధ్య మౌతుందది?

శ్రీ యన్. సంజీవరెడ్డి: గోపాలకృష్ణయ్యగారు పార్టీ పెట్టినట్లు, అక్కడో 8 మంది చేరితే అదోపార్టీ అవుతుంది. వారికి అభ్యంతరం చెప్పటానికి ఎవరికి మాత్రం హక్కుఉంది? ఏమైనా అంటే వారికి కోపం వస్తుంది. నేను అంతకంటే ఏమీ ఎక్కువ చెప్పను.

13th August, 1958]

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి). మళ్ళీ నేషనలిస్టు పార్టీని ఏర్పాటు చేయటానికి ముఖ్యమంత్రి గారేమైనా ప్రయత్నం చేస్తున్నారా?

శ్రీ యన్. సంజీవరెడ్డి: తప్పకుండా ప్రయత్నం చేస్తాను. వావిలాల గోపాలకృష్ణయ్యగారి నాయకత్వాన అక్కడ ఒక పార్టీ ఉన్నప్పుడు, ఇటుకూడా అప్పారావుగారు నాయకులుగా పార్టీ పెట్టడంలో ఏమీ తప్పులేదు. గోపాలకృష్ణయ్య గారికంటె కొంచెం హెచ్చు సహకారం ఇస్తారనే అపేక్ష ఉన్నప్పుడు, అట్టిదానిని అపేక్షించడంలో ఏమాత్రం తప్పులేదని గోపాలకృష్ణయ్యగారికి సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీయుతులు సండా నారాయణప్ప, రాజగోపాలనాయుడు, సోషలిస్టు పార్టీ నాయకులు-రాయలసీమ నుంచి వచ్చిన మిత్రులందరు అక్కడి కరువు పరిస్థితులను గురించి వివరంగా మాట్లాడారు. నేను అన్నిజిల్లాలను, అన్ని తాలూకాలను చూశానని చెప్పలేను. ఈమధ్య కర్నూలు జిల్లాలోని అన్ని తాలూకాలకు వెళ్ళి, హెచ్చు ప్రాంతాలను చూసివచ్చాను. కర్నూలు జిల్లాలో ఒక్క కోయిలకుంటలో తప్ప తక్కిన ప్రాంతాలలో అంతో, ఇంతో వర్షం కురవడం; ముఖ్యంగా నంది కొట్కూరు, ఆలూరు, ఆదోని ప్రాంతాలలో పంటలు కొంచెంబాగా ఉన్నాయన్న విషయాన్ని శాసన సభ్యుల ద్వారాను, ఇతరుల ద్వారాను తెలిసికొన్నాను. నేను కూడా చూశాను. కోయిల కుంట్లలో మాత్రం నేను వెళ్ళేవరకు వర్షం రాలేదు. నేను వచ్చిన తర్వాతనుంచి వర్షం పడిందని విన్నాను. కోయిలకుంట్ల తాలూకా ప్రాంతమంతా black cotton area. వరి, జొన్న ప్రత్తి మొదలైనవి వాటికి season హెచ్చు ఆలస్యంకాలేదు. 10-20 రోజులు మాత్రమే ఆలస్యమైందని చెప్పవచ్చు. కానీ చోళ్ళు, ప్రత్తి వేసికోవడానికి అంతఆలస్యం కాలేదు, కాబట్టి ఇప్పుడు వారు ఆ కార్యక్రమానికి పూనికొని ఉంటారని తలుస్తున్నాను. యిక చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాలోని అన్ని తాలూకాలలోను వర్షం వచ్చిందని నేను చెప్పలేను. కానీ అక్కడక్కడ 2, 3 దుక్కుల వర్షం పడింది. బావులలో నీరు చాలా తక్కువగా ఉన్న విషయాన్ని గడచిననెల నేను అక్కడకి వెళ్ళినపుడు చూశాను. ఆ బావులలో నీరు యింకా తగ్గుతుందనే భయం అనవసరం. ఫాటర్ లేక పోవడంవల్ల నెల్లూరు ప్రాంతాలనుంచి లారీలలో తీసుకువస్తున్నట్లు చెప్పారు. ఇప్పుడు కురిసిన వర్షాలవల్ల కనీసం forest areas లో పచ్చికైనా పడుతుందని ఆశిస్తున్నాను.

శ్రీరత్న సభాపతి మాట్లాడుతూ ప్రక్కనున్న బద్వేల్ తాలూకాలో అభివృద్ధి కరువు పనులు ప్రారంభించి తమతాలూకాలో ప్రారంభించ లేదని చెప్పారు. దీనికి కారణం మిత్రులు తిమ్మారెడ్డిగారు చెప్పారు. బద్వేల్ తాలూకాలోగడచిన సంవత్సరంకూడా పంటలు పోయాయి. అక్కడ గడచిన సంవత్సరం, కరువు పరిస్థితులు ఉండెను. గతసంవత్సరం sanction చేసిన రు॥ 5, 6 లక్షలు ఇప్పుడు రావడంవల్ల

13th August, 1958]

ఆ స్కీము్స ఇప్పుడు అమలు జరుగు తున్నాయి. బద్వేల్, సిద్దవటం తాలూకాలు, కడప జిల్లా మొత్తానికి బీద ప్రాంతాలు.

శ్రీ బి. రత్నసభాపతి: ఇప్పుడు బద్వేల్ తాలూకాలో చేయాలి. వద్దని నేను చెప్పలేదు, సిద్దవటం తాలూకాలోను అవేపరిస్థితులు గడచిన సంవత్సరం, ఈ సంవత్సరం కూడావున్నాయి. ఆతాలూకాలో చేసి ఈ తాలూకాలో ఎందుకు చేయలేదు? ఎందుకు చేయకూడదు? అని అడుగుతున్నాను.

శ్రీ యన్. సంజీవరెడ్డి: బద్వేల్, సిద్దవటం తాలూకాలు రెండూగూడా కాంగ్రెస్ నియోజక వర్గాలుకావు. అందువల్ల శ్రీరత్నసభాపతి ఎట్టి ఆరోపణ చేయడానికి వీల్లేదు.

శ్రీ బి. రత్నసభాపతి: బద్వేలునుంచి నేషనలిష్టుపార్టీవారు వచ్చారు.

శ్రీ యన్ సంజీవరెడ్డి: నేను ఒక్క విషయం చెబుతాను, సిద్దవటం తాలూకాలో N. E. S. Block కావాలని ఎవ్వరూ, ఎప్పుడు అడగలేదు. నేను ఆ Block ను అక్కడ ఏర్పాటు చేయించాను. ఆనాడు కాంగ్రెసు మిత్రులునాకు pressure ఇచ్చినా కోటిరెడ్డిగారి లాంటి పెద్దలు తమ తాలూకాలో కావాలని అడిగారు, యింకా ఆదినారాయణరెడ్డి వచ్చి మా ఆదోని తాలూకాలో యింకా ప్రారంభం కాలేదన్నారు; ఈలాంటివారు అడిగినా వారు అడక్కపోయినా, నేను సిద్దవటం ఎరిగి ఉన్నాను గనుక, మరొక చోటపెట్టడం న్యాయం కాదని, అక్కడ N. E. S. Block పెట్టించాను. ఆవిధంగానే కోయిలకుంట్ల తాలూకాలో కూడా ఒక Block ఏర్పాటు చేశాము. వచ్చిఅడిగిన వారికి ఇస్తారంటే, అది మనిషి స్వభావం కాదా? అని అడుగుతున్నాను. కొంచెం ముందు వెనుకలేకాని, అందరికి Blocks వస్తాయి It is a matter of one or two years. ఇప్పుడు బద్వేల్ తాలూకాలో జరుగుతున్న పనిని నేను పరిశీలిస్తున్నాను. ఏ ఏతాలూకాలలో వర్షం పడున్నదో నేను పరిశీలిస్తున్నాను, వర్షంపడ్డా పంట ఇప్పుడు చేతికిరాదు. నవంబరు నెలలో ఏదో కొద్దిగా ధాన్యం చేతికి వస్తుంది, ఏ ఏతాలూకాలలో పరిస్థితి ఎట్లాఉందో పరీక్షచేసి, అవసరమైనచోట్ల పనులు ప్రారంభించడానికి పూనుకుంటాము.

శ్రీ జి. లచ్చన్న:- శ్రీకాకుళం విశాఖపట్టణం జిల్లాలలో కురిసినవానల గురించి ప్రభుత్వమునకేమైన రిపోర్టులు అందాయా?

శ్రీ యన్. సంజీవరెడ్డి:— రిపోర్టులు అందాయి. మేమంతా వెళ్ళిచూచి, 5 లక్షలు Sanction చేయించి పనులు చేయించాము. దేవరకొండ తాలూకాలో ఈ వర్షాలవల్ల ఎక్కువనష్టం కల్గిందని కూడా కలెక్టర్ల రిపోర్టులవలన తెలుస్తున్నది. అక్కడ ప్రజలకు సహాయపడటానికి గంజి కేంద్రాలు పెట్టడమా, లేక Work camps ను ప్రారంభించటమా అని ఆలోచిస్తున్నాము. Work camps పెట్టటం వల్ల lazy men కు కూలి యివ్వవలసిన అవసరం వుండదు.

శేషాద్రిగారు విద్యుచ్ఛక్తి సరఫరా చాలా slow గా నడుస్తుందని చెప్పారు. వారి ప్రాంతాయ విద్యుచ్ఛక్తి సరఫరా చేసుకొన్నారు. భైరవాని తిప్ప ప్రాజెక్టు వల్ల ఆ ప్రాంతాలకు, రాయదుర్గం ప్రాంతానికి విద్యుచ్ఛక్తి లభించింది. అదీగాక సూపరెంటెంటు ఇంజనీర్లు ఛీఫ్ ఇంజనీర్ల వద్దవున్న గ్రాంటులో నుండి ఏదో విధంగా ప్రయత్నం చేసి వారి ప్రాంతాలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయించుకొన్నారు. ప్రతి తాలూకు విద్యుచ్ఛక్తిని సరఫర చేయటానికే ప్రయత్నిస్తున్నాము. ఒకేసారి ఇవ్వటం సాధ్యం కాకపోవచ్చు. కొన్నిచోట్ల పవర్ లైన్సు లేక పోయినా డీజిల్ ఇంజనులు పెట్టి చిన్న చిన్న పరిశ్రమలకు, బావులకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తున్నాము. ముందు head-quarters లో విద్యుత్తు వుంటే తరువాత ప్రాంతాలకు త్వరగా రావటానికి వీలు వుంటుంది.

బసవ మానయ్య గారు మాట్లాడుతూ 3600 ను 5400 కు పెంచామని చెప్పారు, వ్యాపారులవలె Income tax free గా వస్తే 6000 అయినా పెట్టే వాళ్ళమే. రైతు పొలములో పగలు, రాత్రి కష్టపడి పని చెయ్యాలి. కౌన్సిల్ లో ఒక సభ్యుడు మాట్లాడుతూ "కార్మికుడు పనిచేస్తూ మరణిస్తే అతని కుటుంబానికి నష్ట పరిహారం లభిస్తుంది. అతని కుమారులకు విద్యా సౌకర్యాలు లభిస్తాయి. రాత్రులు పొలంలో రైతు పాము కరచి మరణిస్తే అతని కుటుంబానికి ఒక్క-కాని యిచ్చేవారు వుండరు" అని చెప్పారు. వారు యదార్ధమైన విషయాన్ని చెప్పారు. ఆ సభ్యుడు రైతుల భూమిని అంతా తీసి కొని వారి పిల్లలకు విద్యా వైద్య సౌకర్యం కల్పించమని, బోనసులు, కాంపెన్సేషనులు ఇవ్వమని కోరారు. మిగతా ఆదాయాంపై కూడా ఎందుకు పరిమితులను పెట్ట రాదని వారు ప్రశ్నించారు. నేను అదే విషయాన్ని అనేకసార్లు అనేకమార్లు చెపాను. పది కార్లమీద తిరిగి, 4, 5, బంగళాలపై వుండేవారి ఆదాయాన్ని కంట్రోలు చేయాలనే నా ఉద్దేశ్యము. కాని మన రాష్ట్రానికి ఆ అధికారము లేదు. మనకా అధికారమే వుంటే నేను చేసి వుండేవాడిని అనేక చట్టాలను, నిర్బంధాలకు లోబడి మనం అనేక పనులు చేయాలి.

27 నుండి కార్మికులు సమ్మె చేయబోతున్నారు. ప్రభుత్వము ఏమి చేయ బోతున్నదని అనేకమంది ప్రశ్నించారు. ఆ విషయమే మేము ఆలోచిస్తున్నాము. వత్తిడి చేసి నప్పుడల్లా శాంక్షన్ చేస్తే పనులు జరగటము కష్టము. హనుమంతరావు కమిటి రిపోర్టు ప్రకారం కొంతవరకైనా సహాయము చేశాము. అదికాక Pay Committee ని వేశాము. మన ఆర్థిక స్థితిని చూచి మీరు recommend చేయమనే మేము Pay Committee ని కోరాము. ఇంతవరకు పెంచిన దానివల్లనే 2, 3, కోట్లు ఖర్చవు తున్నది. మరల Pay Committee ఎంత re commend చేస్తుందో తెలియదు. దానివల్లి యింకా ఖర్చు పెరుగుతుంది. ప్రాజెక్టులను నిలిపి, టాక్సులను పెంచి జీతాలు పెంచమని అప్పారావుగారు చెప్పారు కాని దానికి N. G. O లే అంగికరించరు. Pay Committee రికమెండేషన్స్ వల్ల పంచాయితీ, మునిసిపాలిటీల భారాన్ని కూడ భరించవలసి వుంటుంది. ఆ విషయాలన్ని శ్రద్ధగా ఆలోచించాలి.

వారికేమీ ఇవ్వకూడదని, మరొక 40 రూపాయిలు ఇస్తే విచారమని కాదు. Comprehensive గా ఆలోచించడానికే వీలులేకుండా, సమ్మె చేస్తామని నోటీసులు ఇచ్చినప్పుడల్లా, బెదిరించినప్పుడల్లా, నువ్వు ఈ కోటి రూపాయలు తీసుకోఅని చెప్పే పక్షంలో ఈ రాష్ట్రాన్ని ఎన్నాళ్లు పరిపాలించగలము? ఈ రకంగా కోట్ల కొలది ప్రజలకు ఏమైనా చేయగలమా? ఈ పరిస్థితులలో సలహా ఇచ్చేది ఏమి ఉన్నది? తొందర పడవద్దని మాత్రమే సలహా ఇవ్వగలను. **Let us have a comprehensive picture.** ఈ **Increments** అన్ని కలిపి బడ్జెటులో ఎంతఖర్చు అవుతుందో చూసుకొని ఇంకా హెచ్చుగా ఇవ్వడానికి **Capacity** ఉన్నదా అనే విషయాన్ని చూచుకొని ఏమైనా చేయవచ్చును, ప్రతి నెలకు రెండు నెలలకు మనం కూర్చుంటూనే ఉన్నాము. తొందర పడవద్దు; సమ్మె నోటీసుల వల్ల లాభంలేదు; దానివల్ల అందరికి నష్టమే అని మాత్రమే చెప్పగలను, ఇంతకంటె ఎక్కువగా చెప్పడానికి సాధ్యంకాదు, ఫెర్నాం డెజ్ గారు మాట్లాడుతూ ఆంగ్లో ఇండియనుల వారి చదువు విషయమై మాట్లాడారు.

I hope Sri Pattabhirama Rao. the Education Minister will make a note of those things and will do the needful. I am glad Sri Hernander has congratulated us for giving facilities to Harijan christians etc. I thank him for it. With regard to Anglo-Indian Schools etc the Minister for Education will naturally consider it.

కనకరత్నమ్మగారు చాలా చక్కగా మాట్లాడిన వారిలో ఒకరు. మాకు అనుకూలంగా మాట్లాడినారని మాత్రమే కాదు. ఆడవారు మాట్లాడితే చక్కగా బాగా చెబుతారు, చక్కని సలహాలు ఇచ్చారు. ఆసుపత్రిలలో మందులు సరిగా లేవని చెప్పారు, దీనిని గురించి చూస్తాము. **'The Plan amount must be utilised completely'** అనిచెప్పారు. అదే ఇప్పటి **effort. Plan amount** ను పూర్తిగా ఖర్చుచేయాలనే శ్రమ పడుతున్నాము. తెలంగాణాలో తక్కువగా ఖర్చు చేస్తున్నా, ఆంధ్రదేశంలో **full percentage** ఖర్చు పెట్టలేక పోయినా, ఎన్నో ఇబ్బందులున్నా, **plan amount** పూర్తిగా ఖర్చుపెట్టాలనే మా ఆశయం. అందుకే ప్రయత్నం చేస్తున్నాము, జయప్రదం కావచ్చును; కాకపోవచ్చును, నరసింహమూర్తి గారు **drainage facilities** గురించి చెప్పారు. గవర్నరుగారి ఉపన్యాసములో ఉన్న వరద నివారణ పథకాలన్నీ కృష్ణాజిల్లాలోను గోదావరి జిల్లానేలో ఉన్నాయి, తూర్పు గోదావరి జిల్లా విషయమై ఏమీలేదని వారివిచారం కావచ్చును. ఒకటి ఒకటే వస్తున్నాయి, కృష్ణా జిల్లాలో బుడమేరు వరదల వల్ల చాలానష్టం కలుగు తున్నదని ఆస్కీము తీసుకున్నారు, ఉప్పుటేరు విషయమై కూడ తీసుకున్నారు, కరకట్టలు వేయడం మొదలైనవి తీసుకున్నారు, ఒకటొకటే వస్తాయి. గోదావరి డెల్టా ప్రాంతానికి సంబంధించిన వరదనివారణ పథకం కూడా ఒకటి తీసుకుంటారనిచెబుతున్నాను. వారు ఇంకా కొన్ని సలహాలు ఇచ్చారు. సహకార వ్యవసాయం గురించి **irrigation** గురించి చెప్పారు. చిన్న రైతులందరు కలిసి సహకార పద్ధతిని చేస్తే ఎక్కువ **production** వస్తుందని చెప్పారు. అటువంటి **co-operation** సంపాదించడానికే ప్రయత్నం చేస్తున్నాము. నరసింహారెడ్డి

గారు మాట్లాడుతూ small savings గురించి సమితులను గురించి చెప్పారు. T. C. C. presidents fnction as unofficial tahsildars అన్నారు. అంత effective గానే ఉంటే తాసిల్దారులు వేరే ఎందుకు ? వారిని తీసివేయవచ్చు! economy కూడా ఉంటుంది. కాని అంత సులభంగా లేదు. ఎక్కడైనా పరిచయాన్నిబట్టి, స్నేహాన్నిబట్టి ఏమైనా జరగవచ్చును. అంతేకాని వారు చెప్పినమాటలన్నీ వింటున్నారని అనుకోవడం పొరపాటు. ప్రజలకు సంబంధించిన వ్యవహారాలలో కాంగ్రెసువారేకాదు, కమ్యూనిస్టులు సోషలిస్టులు అందరూ అధికారుల దగ్గరకు వెళ్ళవలసినదే. వ్యక్తిగతమైన విషయాలలో పోవద్దని మాత్రమే అందరికి అన్ని పార్టీలవారికి చెప్పుతుంటున్నాము. ఎక్కడైనా అలాంటిది జరిగినట్లు మాదృష్టికి వచ్చినప్పుడు అటువంటి దానిని ప్రోత్సహించడం లేదని మాత్రమే చెబుతున్నాను. అన్ని తాలూకాలలోను సక్రమంగానే జరుగుతున్నాయి. అంతే చెప్పలేను. Individual cases లోను మిత్రులకు సంబంధించిన కేసులలో జోక్యం కలిగించుకుంటే అభినందించలేము. అని మాత్రం బహిరంగంగా చెబుతున్నాను.

అధ్యక్ష మహాశయా, తమరు మాట్లాడుతూ చక్కని సలహాలు ఇచ్చారు. Intensive cultivation కావాలిఅన్నారు. Extensive cultivation కన్న, కొండలను బ్రద్దలుకొట్టి అడవులను నరికి వ్యవసాయం చేయడం కంటే ఉన్న ఎకరాలలోనే ఎక్కువ పండించడం మంచిది. కొండలను పాడుచేయడం అంత లాభం లేదు, అని చెప్పారు. కర్నూలులో Paper mill పెట్టడానికి ప్రయత్నం చేయాలని చెప్పారు.

మిస్టర్ ఛైర్మన్ : మొన్ననే Hindustan Times పత్రికలో చదివాను, కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నది. నాలుగు రాష్ట్రాలలో మాత్రమే paper Industry extend చేయటానికి వీలున్నదని, అందులో ఆంధ్ర ప్రదేశ్ ఒకటి అని ఉన్నది,

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: It is good news, I hope it will fructify. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఎక్కడో ఉన్న టి. టి. కృష్ణమాచారి, వి. టి. కృష్ణమాచారి గార్లను గంభీరంగా తిట్టి నందువల్ల ఏమీ లాభం లేదు. వారు ఇక్కడ లేరు. మనలో మనం ఎంత తిట్టుకున్నా సరసంగానే ఉంటుంది. మన పార్టీలు, మన రాజకీయాలు మన కున్నాయి. గోపాలకృష్ణయ్య గారితో మేము పోటీ చేయాలి, మాతో వారు పోటీ చేయాలి. అది అంతా సరసంగానే ఉంటుంది. ఈ రకంగా తిట్టినందువల్ల మాత్రం ఆంధ్ర దేశం ఒక్క అంగుళం కూడా ముందుకు పోదు. వారు ఎక్కడ అష్టం వస్తున్నారు. ఈ వేదిక పైనుంచి వి. టి. కె. టి. టి. కె. గార్ల గురించి అంత ఘాటుగా మాట్లాడడం అంత మంచిదికాదనుకుంటాను. దానికి నేను సమాధానం చెప్పడం మరీ మంచిదికాదు. నారాయణప్పగారు తుంగభద్ర ఎగువ కాలువ గురించి చెప్పారు. ఈ విషయమైనా భావాలను గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. తుంగభద్ర ఎగువ కాలువ, వంశధార రెండూ ముడిపడి కూర్చున్నాయని పలుమారులు చెబుతూ వచ్చాను. రెండింటిని త్వరగా సాధించడానికి 1958 లోనే పని ప్రారంభం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. దీనికి క్రొత్తగా డబ్బు ఇవ్వనవసరం లేదు. రెండవ ప్రణాళికలో కేటాయించబడిఉంది. దానిని ఖర్చు చేయడానికి మనం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయని తప్పకుండా

13th August, 1958]

ప్లానింగ్ కమిషన్ వారు, ఇండియా ప్రభుత్వంవారు అంగీకరిస్తారని ఆశిస్తున్నాను. మన ప్రయత్నాలు ఫలించకుండా ఇబ్బందులేమైనా వస్తే సభవారికి తెలియ చేస్తాను. ఈరెండు పనులు తప్పకుండా ప్రారంభించగలమని నాకుమాత్రం విశ్వాసం ఉన్నది. వీటిని త్వరగా ప్రారంభిస్తే కరువు పనులుక్రింద రోడ్లు వేయించడం మొదలైన పనులు చేయించే బదులు కాలువలు త్రవ్వడం ద్వారానే కరువు ప్రాంతాలలో పని కల్పించడానికి వీలు అవుతుం దన్న నారాయణప్పగారి సలహాతో నేను అంగీకరిస్తున్నాను. ఆ ప్రయత్నమే చేస్తు న్నాము, రాజాసాగి సూర్యనారాయణరాజుగారు విశాఖ పట్టణంలోని ప్రాజెక్టులను గురించి చంపావతి గురించి చెప్పారు. మంత్రి నరసింగరావుగారు అన్నీ వింటున్నారు. ఏ stage లో ఉన్నదో నేను చెప్పలేను. వారు తప్పకుండా ఈ విషయమై చూచి చేయవల సినది చేస్తారు. ఎలాగైనా విశాఖపట్టణం జిల్లాలో ఒక medium project ప్రారంభిం చాలనే ఆశ ఉన్నది త్వరగా ప్రారంభించడానికి వీలు అవుతుందనే అనుకుంటున్నాను. రిక్షావారి కష్టాలను గురించి వారు చెప్పారు. భార్యాభర్తలు కలిసి వెడుతున్నా కలిసి వెళ్ళనివ్వడం లేదు, అని అన్నారు. భార్యాభర్తలేకాదు, ఇద్దరిద్దరు శాసనసభ్యులు ఒకే రిక్షాలో వెడుతుంటే నేను చూశాను. మనమైనా మానివేస్తే భార్యాభర్తలైనా వెళ్లడా నికి వీలుంటుందేమో, rickety గా ఉంటే ప్రమాదాలు జరుగుతాయేమో అనే ఉద్దే శంతో రూల్సు enforce చేస్తుంటారు. అందులో భార్యా భర్తలు కలసి వెడుతుంటే ఇద్ద రికి ఒకే పర్యాయం దెబ్బలు తగిలితే మరీకష్టం కదా! ఒకరికీ దెబ్బతగిలితే మరొకరైనా సేవ చేస్తారు. డాక్టర్ బి. వి. ఎల్. నారాయణగారు డాక్టరు కాబట్టి వైద్యశాస్త్రం విషయమై సలహాలు ఇచ్చినారు. కోదండ రామయ్యగారు గోదావరి గట్లను గురించి సల హాలు ఇచ్చారు. ఇది చాలా రోజులుగా ఉన్న subject. 1953లో వరదలు వచ్చిన తరు వాత గట్లను భద్రం చేయడం వగైరా పనులు జరిగాయి. ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఏమైనా ఇబ్బందులుంటే కొన్నిలక్షల రూపాయిలు ఖర్చుచేసి భద్రం చేయడానికి అభ్యం తరం లేదు. ఒక స్కీముగా చెబితే పరిశీలిస్తారు.

శ్రీ పి. కోదండరామయ్య (పోలవరం): గట్టుకు సంబంధం లేదు. గట్టుకుపైన ఉండేవారికి వరదలు వచ్చినప్పుడు పడవలు ఏర్పాటు చేయాలని.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: ఇపుడు కాదు! ఆ విషయమై వేరే నాదృష్టికి తీసుకు రండి. తప్పకుండా పరిశీలన చేస్తాము.

శ్రీ వెంకటరెడ్డిగారు మిరియాలగూడెం విషయం చెప్పారు. శ్రీ కోటయ్య గారు పరిపాలనా వ్యవస్థను మార్చడానికి ఒక స్కీము గవర్నరుగారి ప్రసంగములో కనుపించలేదని అన్నారు. వారే యిందుకు ఒక స్కీము ఇచ్చినట్లయితే బాగుంటుంది. మంత్రులకే అన్ని విషయాలు వదలనక్కరలేదు. వారే సంస్కరణ పథకాన్ని సూచించ వచ్చు. దానిని మంత్రులు, ఇతర ప్రవీణులు పరిశీలించి అమలుజరుప సాధ్యమా అనే విషయం నిర్ణయిస్తారు.

తెలంగాణా ఉద్యోగస్థులకు స్పెషల్ ఫేవర్సు చూపిస్తున్నారని కొందరు చెప్పారు. ఎవరికీ స్పెషల్ ఫేవర్సు చూపించడం మా అభిమతం కాదు. ఇరు పక్షాల

[13th August, 1958

వారికి న్యాయం జరిపించడమే మా ధ్యేయం. ఈ విషయమై గవర్నరుగారి ప్రసంగంలో కూడా తెలియజేశారు. ఉద్యోగులకు సంబంధించిన విషయాలను పరిశీలించేందుకు ఒక కమిటీని వేశారు. ఆ కమిటీలో ఇద్దరు తెలంగాణా ఆఫీసర్లు, ఛీఫ్ సెక్రటరీగారు ఉన్నారు. వారిలో అభిప్రాయభేదాలు రాలేదు. ఛీఫ్ సెక్రటరీగారు ఉన్నారు కనుక న్యాయం జరుగుతుందో లేదో అన్నారు. దానికి కూడా అంగీకరించి ఢిల్లీనుంచి ఒక ఆఫీసరును రమ్మన్నాము. డిస్ప్యూటెడ్ కేసెస్ విషయం వారిని పరిశీలన చేయమన్నాము. ఈ సర్వీసెస్ విషయంలో మేము జోక్యము పెట్టుకోకూడదని అనుకున్నాము.

భారత ప్రభుత్వానికి చెందిన కమిటీ కూడా ఉన్నది. ఆ కమిటీ అప్పీల్సును విచారిస్తుంది. ఈ కమిటీలవారు నిర్ణయాలు చేయవలసినదే కాని ప్రభుత్వం ఎట్టి ప్రమేయం పెట్టుకోదు.

ఆంధ్ర ప్రాంతంనుండి వచ్చిన ఉద్యోగులకు అన్యాయము జరుగుతున్నదని వారికి బాధగా ఉన్నది. ఆ విషయం నాకు తెలుసు. సహించి ఉండాలి. తమ్మునికి కోపం వచ్చినప్పుడు అన్నగారు శాంతముగా ఉండునట్లుగానే కొంత సహించి ఉండాలి.

శ్రీమతి కమలాదేవిగారు గవర్నరుగారి ప్రసంగాన్ని కాంగ్రెస్‌వారు కూడా విమర్శించారని అన్నారు. "అదేనమ్మా, మాలో ఉండే ప్రత్యేకత" అని అధ్యక్షుల ద్వారా చెబుతున్నాను. ఇక ఎక్కడా అది సాధ్యము కాదు. భారతదేశంలోని కాంగ్రెస్ పార్టీలో ఉండే ప్రత్యేకతే అది. అందరికి కాంగ్రెసువారితోసహా, ఆ స్వేచ్ఛ ఉండాలంటే ఎంత అదృష్టము ఉండవలెనో!

శ్రీ అచ్చన్నగారు వెనుకబడిన తరగతులవారి గురించి చెప్పారు. తెలంగాణాలో ఇదివరకు 15 శాతం రిజర్వేషన్ ఉండేది. దానిని మేము 25 శాతం వరకు పెంచాము. ఇదే ఒక హరిజనులకు 16 శాతం రిజర్వేషన్ ఉంది. అంటే మొత్తం 41 శాతం రిజర్వేషన్‌కు ఉన్నదన్నమాట. ఈ 41 శాతం కాకుండా జనరల్ పూల్‌లోనుంచి కూడా కొన్ని సీట్లు బాగా మార్కులు వచ్చినవారికి ఇప్పించమని శ్రీ అచ్చన్నగారి అభిప్రాయము. వారు వెనుకబడలేదు. పరీక్షలలో మంచి మార్కులు తెచ్చుకుంటున్నారు. వారు ఇంకా బాగా చదివి ఇంకా మంచి మార్కులు సంపాదించవలెనని వాంఛిస్తున్నాను. ముందుముందు వెనుకబడిన తరగతులవారని, అభివృద్ధి చెందిన తరగతులవారని విభేదాలు లేకుండా అందరు సమాన స్థాయిలో ఉండాలని మా ఆశయము. ఈ 41 శాతం కాకుండా జనరల్ పూల్‌లోనుంచి కూడా 20 శాతం లేక 30 శాతం సీట్లు వెనుకబడిన తరగతులవారికి ఇచ్చినట్లయితే అడ్వాన్స్‌డ్ కమ్యూనిటీ అనుకొనేవారు కొంతకాలానికే తమకు రిజర్వేషన్ కావలెనని కోరే పరిస్థితులు రావచ్చు.

శ్రీ జి. అచ్చన్న: మార్కులను బట్టి ఎన్నుకొనే స్థానాలకు కూడా వెనుకబడిన తరగతులవారు అభ్యర్థులుగా ఉండాలని, వారిలో మంచి మార్కులు వచ్చినవారికి సీట్లు ఇవ్వాలని నా అభిప్రాయం. హైకోర్టువారు ఇచ్చిన తీర్పు ఇందుకు అనుగుణంగాఉంది.

13th August, 1958]

శ్రీ యన్. సంజీవరెడ్డి: హైకోర్టువారి తీర్పుకు పాటించే మేము చేస్తున్నాము. హైకోర్టువారు యింత శాతం రిజర్వేషన్ ఉండాలని చెప్పలేదు హైకోర్టువారు పెంచమంటెనే 15 శాతం ఉన్నదానిని 25 శాతంకు పెంచామా!

శ్రీ జి. లచ్చన్న: జనరల్ సీట్సుకు కూడా వెనుకబడిన తరగతులవారు కన్టెస్టు చేసే అవకాశం ఉండాలని ప్రభుత్వంవారికి తెలియజేశారు. అది న్యాయమేకదా? అని నేను అడిగాను.

శ్రీ యన్. సంజీవరెడ్డి: ఇది బాక్వర్డు క్లాసెస్ కులతత్వమని వ్యాఖ్యానించడం శోచనీయమని అన్నారు. బాక్వర్డు క్లాసెస్‌వారికి రిజర్వేషన్ కూడదని మన రాష్ట్రంలో ఎవరూ చెప్పరు. ఎవరైనా వ్యాఖ్యానం చేశారేమో నాకు తెలియదు. ఇతర కమ్యూనిటీస్‌లో కూడా పేదవారు సెక్షన్స్‌వారు ఉన్నారు. రామనాథశాస్త్రిగారి కుమారుడు, భోజనానికి లేనివారు ఎవరైనా చదువుకోవడానికి సహాయం కోరవచ్చు. అట్టివారు ఎవరైనా ఉంటే మనము ఏదైనా సహాయం చేయడమా, లేక 'నీవు రామనాథ శాస్త్రిగారి కుమారుడవు కనుక నీకు ఛాన్సు లేదు' అని చెబుదామా? బాక్వర్డు క్లాసెస్‌కు చెందిన శ్రీ లచ్చన్నగారి కుమారుడుగారినుండి ఇంకెవరి కుమారుడుగాని ఒక రకంగా జీతంలో స్టేటస్ ఉన్నవారికి ఆటోమాటిక్‌గా సీట్లు రావడం కడు పేదవాడై ఉండి, ఫస్టుక్లాస్ మార్కులు వచ్చినా రాకపోవడం మంచిదా, పేదతనాన్ని క్రైటీరియన్‌గా తీసుకోవాలా, వద్దా అనే విషయాలు ఆలోచించాలి. బాక్వర్డ్ క్లాసెస్‌కు ఇచ్చిన రిజర్వేషన్ తీసివేయమని నేను చెప్పలేదు. బీదతనాన్ని క్రైటీరియన్‌గా తీసుకోవాలని నేను అన్నాను. ఆ విధంగా చేసినట్లయితే హరిజనులకు 99 శాతం ఆటోమాటిక్‌గా వస్తారు, పట్టాలు, పొలాలు, బస్‌లు మేడలు, కలవారు ఎంతమంది ఉన్నారు. వారిలో ఆ విధంగా బాక్ వర్డ్ క్లాసెస్‌వారు కూడా వస్తారు. కాని బాక్వర్డ్ క్లాసెస్ పేరుతో కొద్దిమంది బాగున్నవాండ్లు అన్ని ఫెసిలిటీస్ అనుభవించడం న్యాయమా? హైయ్యరు కమ్యూనిటీ కాబట్టి most deserving candidate కూడా సహాయము పొందడానికి, స్కూల్ ఫీజ్ మినహాయింపు కోరడానికి కూడా వీలులేదా? అని నేను ఒక పబ్లిక్ ఫీలర్ మాత్రమే వేశాను. ఇంకా ఎట్టి చర్య తీసుకోలేదు. ఒక press statement మాత్రమే ఇచ్చాను. ప్రజల వద్దనుండి అభిప్రాయాలు వస్తే 6 నెలల తరువాతనో ఒక సంవత్సరం తరువాతనో అందరం భోగోగులు చర్చించుకొని ఇప్పటి పద్ధతి మార్చవలెననుకొంటే ఆ విధంగా చేయవచ్చునవనే దృష్టితో ఆ ఫీలర్ ఇచ్చాను. మద్రాసులో మారుస్తున్నారు. మైసూరువారు ఇంకో పద్ధతి పెట్టుకున్నారు. రాష్ట్రం, రాష్ట్రంవారు వేరువేరు పద్ధతులు పెట్టుకున్నారు. కాన్‌స్టిట్యూషన్‌కు వ్యతిరేకంగా ఎవరూ చేయరు. ఏదో ఒక న్యాయమైన పద్ధతిని పెట్టుకోవాలి.

శ్రీ జి. లచ్చన్న: అడ్వాన్సుడ్ తరగతులవారికి సౌకర్యాలు కలుగజేయకూడదు అనే పద్ధతి కాని, ఆలోచనగాని ఎవరికి లేదనే సంగతి ఇందాకనే-నేను స్పష్టపరచి

ఉన్నాను. ఇతర వర్గాలకు సౌకర్యాలు కలుగజేయడమనేది అభినందనీయమే. కాని రిజర్వుచేయబడిన వర్గాలవారి సౌకర్యాలు తగ్గించరాదని నా అభిప్రాయము. షెడ్యూల్డ్ క్లాసెస్‌కుగాని, వెనుకబడిన తరగతులవారికి గాని సిఫార్సులనుబట్టి కాకుండా వారిలోని పెద్దరికాన్ని గుర్తించి అట్టివారికి ఇవ్వమని నా కోరిక.

శ్రీ యన్. సంజీవరెడ్డి : చాలా సంతోషం. శ్రీ సుందరయ్యగారు తెనాలి మునిసిపాలిటీని, కంభం మునిసిపాలిటీని గురించి చెప్పారు. ఏదో పార్టీ దృక్పథంతో చేసిన పనికాదది, కాంగ్రెసు వాండ్లకు కట్టబెడదామని చేసినది కాదు. కమ్యూనిస్టులు కూడా డిసెంటింగ్ నోట్ పంపించారు. వాళ్లు వాక్‌ఔట్ చేశారు. అది రొటీన్ కోర్సులో జరిగినదే కాని వ్యక్తిగత కారణాలవల్ల జరిగినదికాదు, కంభం విషయంలో నామినేటెట్ సభ్యులు ఏ విధంగా ఓట్ చేస్తామని అన్నారు. వారికి ఉన్న హక్కులను అనుసరించి ఓట్ చేస్తారు. హక్కులకు వ్యతిరేకంగా ఎవరు చేయరు.

శ్రీ కె. యల్. నరసింహారావు : (ఎల్లందు - జనరల్) వాళ్లు నామినేటెడ్ ఆఫీసరులు.

శ్రీ యన్. సంజీవరెడ్డి : వారి హక్కులేమో నాకు తెలియదు. ఫుల్ మెంబర్‌షిప్ ఇచ్చారో, లేక లిమిటెడ్ మెంబర్‌షిప్ ఇచ్చారో తెలియదు. వారికున్న హక్కులను అనుసరించి చేస్తారు. చట్టాన్ని, అధికారాన్ని అతిక్రమించి ఎవరూ చేయరు.

పంచాయితీ సమితుల ఏర్పాటు చాలా ఆలశ్యంగా జరుగుతున్నదని, అందుకు 1965 వరకు వేచి ఉండవలసి వస్తుందని అన్నారు. నిజమే. ఆలశ్యము అవుతోంది. నేను అంగీకరిస్తాను. "దినమూ పెట్టని అమ్మ పెట్టలేదు, కాని దినమూ పెట్టే అమ్మకు ఏమి వచ్చినది" అన్న సామెతగా ఉన్నది వారి విమర్శ. పంచాయితీ సమితులు పెడదామని అనుకోనని వాళ్లు ఉండనే ఉన్నారు. పెడతామని మేము అంటే 1965 వరకు ఆలస్యం అవుతుందని విమర్శించడంలోని అర్థమేమో బోధపడడం లేదు. కొంచెం ఆలస్యం కావచ్చు. 1965 వరకు ఆలస్యం కాకుండా ఉండే విధానం ఏదైనా ఉండేదానిని పరిశీలిద్దాము: అన్న విషయాలను పరిశీలించాలి. ఈ సంవత్సరమే కొన్ని చోట్ల ఏర్పాటు చేశాము. అవి కొంతకాలం పని చేసిన తరువాత అన్ని విషయాలను పరిశీలించవలసి ఉంది. ఆ విధంగా కాకుండా వెనువెంటనే సమితుల నిర్మాణానికి సిద్ధంగా లేమని మాత్రం మనవి చేస్తున్నాను.

శ్రీ రాఘవులుగారు, శ్రీ బాలయ్యగారు, మహబూబ్ అలీఖాన్‌గారు, చంగలరాయనాయుడుగారు,(in his shortest and sweetest speech)చాలా మంచిసూచనలు చేశారు. శ్రీ శ్రీనివాసరావుగారు, చక్కని తెలుగులో, కవిత్వ ధోరణిలో మాట్లాడారు. శ్రీ కొండయ్యగారు కొన్ని సలహాలిచ్చారు. శ్రీరామచంద్రారెడ్డిగారు 'A Bill to reduce other incourses' తీసుకొనిరమ్మని చెప్పారు. వీలుంటే ఈ సమావేశంలోనే దానిని తీసుకొని రాగలిగేవాడను. కాని కాన్‌స్టిట్యూషను ప్రకారం మనకు ఆ అధికారం ఉన్నట్లు లేదు. ఇతర ఆదాయాలను కూడ తగ్గించుటకు సంబంధించి నెక్స్ట్ సెషన్‌లోనే ఒక బిల్లు

తీసుకురమ్మనమని ఒక గౌరవసభ్యులు అన్నారు. మనకు వీలుంటే, వేరే ఆలోచన లేకుండా యీ సెషన్‌లోనే తెచ్చేవాడిని. కాని ఆ ఆదాయాలను రెడ్యూస్ చేసే హక్కు మనకులేదు, కాన్‌స్టిట్యూషన్ ప్రకారం మనకు పర్మిషన్‌లేదు. ఒక చట్టం చేసి, ఇతర ఆదాయాలను కూడ తగ్గించటానికి మనకు అధికారము లేదు. అందుకు నేను విచారపడుతున్నాను. వరంగల్‌లో స్థాపించ దలచుకున్న ఇంజనీరింగ్ మెడికల్ కాలేజీలను త్వరగా, నెక్స్ట్ ఇయర్ తప్పకుండా స్థాపించమని ఒకరు అన్నారు. అదే మా ఆశయము. దాదాపు ఢిల్లీ ప్రభుత్వంవారు సెంట్రల్ ఇంజనీరింగ్ కాలేజి పెట్టటానికి అంగీకరించినట్లే. అక్కడినుండి వచ్చిన సెక్రెటరీ, ఠాకర్ గారితో నేను మాట్లాడినాను. దాదాపు అంగీకరించినట్లేనని వారు చెప్పారు. వరంగల్‌లో సెంట్రల్ ఇంజనీరింగ్ కాలేజీ పెట్టబోతున్నాము. మెడికల్ కాలేజి పెట్టటానికి కూడా సర్వవిధాలా ప్రయత్నిస్తున్నాము. త్వరలోనే వాటిని ప్రారంభిస్తామని మా ఆశ.

ఇక, ఎక్కువ హీట్‌గా రైజ్ చేసిన సబ్‌జక్ట్ ఒకటి ఉన్నది. దానిని గురించి ఆఖరున చెప్పదలచుకొన్నాను. అది కోయిలకుంట్లలో నేను చేసిన ఉపన్యాసము. నేను చేసిన ఉపన్యాసములో, ఆ పబ్లిక్ స్పీచ్‌లోని మాటలలో కఠినత్వము ఉన్నది అని అంటే నేను అంగీకరిస్తాను. అక్కడి కాంగ్రెసు సంఘాలు నన్ను అడిగినపుడు, నేను కాంగ్రెసు వాదిగా ఏ ప్రోగ్రాము వేసుకోకుండా, అక్కడకు వెళ్ళి ఉపన్యాసము చేసే హక్కు నాకు లేదు అని అంటే, దానిని నేను అంగీకరించే పరిస్థితిలో లేను. నా ఉపన్యాసములో కొంచెము ఘాటుగా మాటలు వడ్డాయంటే, పడిఉండవచ్చును. ఆ మరుసటి దినమే సుబ్బారెడ్డిగారు ఉపన్యాసము పెట్టారు. వారు ఎన్నో ఘాటైన మాటలు అనిఉంటారు. "సంజీవరెడ్డే కాదు, జవహర్‌లాల్ వచ్చి, ఎలెక్షన్స్‌లో కంటెస్ట్‌చేసి, ఈ తాలూకాలో డిపాజిట్ తెచ్చుకోమని" అంటే, అంతటితో నేను కోప్పడితే ఎట్లా చెప్పండి? కాంగ్రెసు పార్టీ మీటింగ్స్‌లో, ఎలెక్షన్స్‌లో ఎవరో ఏదో అంటారు. ఆ దినము నేను అక్కడకు పోవాలని పోలేదు. నాకు ప్రోగ్రాము లేదు, ఏమీ లేదు. "మీరు తొమ్మిదేళ్లు, పదేళ్లుగా రాలేదు; మీరు వచ్చి ఒక మీటింగు పెట్టండి" అని జిల్లా కాంగ్రెసు కమిటీవారు, తాలూకా కాంగ్రెసు కమిటీవారు అంటే నేను వెళ్లాను. నేను కర్నూలునుండి అక్కడకు వెళ్ళాను. కలెక్టర్‌ను రావద్దని చెప్పినాను. అక్కడ ఉన్న డి. యస్. పి.ని రావద్దని చెప్పినాను. నంద్యాలలోఉన్న లోయర్ అఫీషియల్స్ నేచురల్ గావస్తారు. అక్కడికిపోయి నేను ఉపన్యాసము చేసివచ్చినాను. ఆ ఉపన్యాసములో నేను ఘాటైన మాటలు అని ఉండొచ్చు. నేను ఏదో తప్పించుకోవటానికి అది అనలేదు, ఇది అనలేదు, అని చెప్పటంలేదు. ఒక్క ఇండి విడ్యువల్ పేరుకూడ, ఆ గంటన్నరసేపు ఉపన్యాసంలో నేను అనలేదు. ఆ ఉపన్యాసంలో నేను ఒకరినికూడ ఏమీ అనలేదు. ఇక, భాష విషయం అంటే-కొందరు పండితులు ఉంటారు. కొందరు చాకచక్యంగా మాట్లాడగలిగినవారు ఉంటారు. కొందరు తెలివైన వారు ఉంటారు. కొందరు గోపాలకృష్ణయ్యగారిలాంటి పండితులు ఉంటారు. అంత నాజూకుతనం తెలియనటువంటి నాలాంటి రైతులుకూడ ఉంటారు. కొంచెము మాటలో,.....

13th August, 1958]

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి : (కోయిలకుంట్ల) అధ్యక్షా ! ముఖ్యమంత్రిగారి ఉపన్యాసం విన్నది నేను ఒక్కడినే కాదండి. నేనే కాకుండా, అక్కడ ఉన్న ప్రజలు చాలా మంది వారి ఉపన్యాసం విని బాధపడ్డారు. కాబట్టి, ఆ విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

శ్రీ యన్. సంజీవరెడ్డి : నేను కఠినంగా మాటలు వాడితే వాడి ఉండవచ్చును. సుబ్బారెడ్డి గారు, వారి స్నేహితులు, బంధువులు బాధపడితే పడి ఉండవచ్చును. కాని మీరు ఛీఫ్ మినిస్టర్ కాబట్టి రాజకీయ సభలకు పోయి, మీరు ఉపన్యాసం ఇవ్వ కూడదు అని అనరనుకొంటాను. ఎందుకంటే, దేశంలో మిగిలిన పార్టీలవారు అందరూ చేస్తూనే ఉన్నారు ఎవరినో నొప్పి కలిగించాలి, ఎవరినో ఏదో అమర్యాద చేయాలి అనే ఉద్దేశం ఏ మాత్రం కాదని మనవిచేస్తున్నాను. నేను కాంగ్రెసు వాదిగా, కాంగ్రెసు పార్టీని స్ట్రెంగ్‌దెన్ చేసుకోవటంలో నా ఉపన్యాసంలో కొన్ని ఘాటు మాటలు అంటే అని ఉండవచ్చును. అక్కడ ఏదో పొరపాటు జరిగింది. కాని, మరునటి రోజు వారు ఉపన్యాసము పెట్టారు. అంతకన్నా నాలుగంతలుగా ఘాటుగా మాట్లాడారు. పోతే, నా ఉపన్యాసం పెద్దగా రిపోర్టు చేశారు. వారి ఉపన్యాసం చేయలేదు. అంతకన్నా నాలుగంతలు ఘాటుగా, మిరపపొడి దంచి చల్లినంత ఘాటుగా ఉపన్యాసాలు చేసు కొన్నారు. దానికి నాకు ఆక్షేపణ లేదు. నేను ఆక్షేపించను. అక్కడికి సంజీవరెడ్డేకాదు, జవహర్‌లాల్ నెహ్రూకూడ దిగివచ్చాడు..." దానికి నేను ఆక్షేపించను.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి-వారిపేరు నేను చెప్పలేదు అది పొరపాటు. నెహ్రూగారి పేరే తీసుకురాలేదని నేను చెబుతున్నాను. మంత్రిగారు పొరపాటు పడి ఉండవచ్చును.

శ్రీ యన్. సంజీవరెడ్డి : సుబ్బారెడ్డిగారు ఇక్కడ మాట్లాడుతూ రాయలసీమ వారు చాలా ఉద్రేకవంతులు, కోయిలకుంట్లవారు మరీ ఉద్రేకవంతులు అని చెప్పారు. నాకు రాయలసీమ తెలియదా ? నాకుమాత్రం కోయిలకుంట్ల తెలియదా ? వన్ ఇన్ ఎ మిలియన్ అలాంటివారు ఉన్నారు. రత్నసభాపతిగారు నేను కర్నూల్‌లో ఏదో చెప్పానన్నారు, నిజమే. "ఇట్లా ఖూనీలు జరిగితే ఎట్లా ? జవహర్‌లాల్‌కు తెలిస్తే నాకు సిగ్గు అవుతుందని" అన్నాను. నందికొట్కూరు వెళ్ళినా, ఆలూరులో ఉపన్యాసం ఇచ్చినా అదే చెప్పాను. "ఎట్లా అయ్యా ? మీరంతా రైతులు. కష్టపడి మీరు ఇంత సంపాదిస్తారు. వేలకొలది సంపాదిస్తారు. నాలుగేళ్లు కష్టపడి సంపాదించింది ఒక్క ఖూనీ కేసుతో అంతా పోతుంది. మీకు ఏమి సుఖము ?" అని నేను ప్రతి మీటింగులో చెబుతూ ఉన్నాను. "మీ కొడుకులను చదువుకు పంపించండయ్యా, మీ కొడుకులను మంచి ఇంజనీర్స్‌ను చేయండి. మీరు తగాదాలు పడుతూంటే నాకు సిగ్గు అవుతున్నది" అని మీటింగ్‌లలో చెబుతున్నాను. వాళ్ళలో మంచి పద్ధతులు తీసుకురావటానికి చెబు తున్నాను." మనము కల్చరల్‌గా పైకి వద్దాము, మన పిల్లలను చదివించుకొంటాము," అన్న రకంగా వాళ్ళ ఆలోచనలు ఉండటానికి ఆ విధంగా నేను చెబుతున్నాను. మెడికల్ కాలేజీ ఓపెన్ చేస్తూ నేను చెప్పాను. మనం ఏదైనా ప్రాజెక్టు కావాలన్నా, లేక ఇటువంటి కాలేజెస్ కావాలన్నా, దానికి డబ్బు కావాలని పైకి పోయి అడగాలంటే

13th August, 1958]

నాకు సిగ్గు అవుతోంది. ఈ విధంగా తగాదాలు పడటం, ఖూనీలు జరుపుకోవటం బాగా లేదు అని చెప్పాను. నేను కోయిలకుంట్ల మీటింగ్‌లోకూడ కాం|గెసువారికి చెప్పాను. ఏ ఊళ్ళో అయినా పార్టీలు ఉన్నాయంటే నీవు రెండు ఇళ్లకు పోయి వచ్చినవాడవు అయితేనే నీవు నిజమైన కాం|గెసు వాడవవుతావని నేను ఆ మీటింగ్‌లో చెప్పాను. You must be a friend of both the parties. అప్పుడే నీవు కాం|గెసును బలపరుస్తావు. లేకపోతే కాం|గెసుకు నీవు |దోహము చేస్తావు'' అని నేను ఆ కోయిలకుంట్ల మీటింగ్‌లో చెప్పాను కాబట్టి యీ రకంగా ఉ|దేకంగా పోయి ఏదో చేసుకోనేవారు వారు చాలా తక్కువ పర్సెంటేజి ఉంటారు. అటువంటివారు లక్షకు ఒకరు ఉంటారు. మిగిలినవారంతా చాలా మంచివారు. కష్టపడి పొలము దున్నుకొంటారు పంటలు పండిస్తున్నారు. "బాబూ-ఈ పార్టీలు లేకపోతే, యీ ఇద్దరు రెడ్లు ఖూనీ చేసుకోకపోతే సుఖంగా |బతుకుతాం బాబూ-'' అని అంటూ |గామాల్లో రైతులు అంటున్నారు. ఈ తగాదాలు పెట్టుకొంటున్నవారు చాలా తక్కువ పర్సెంటేజిలో ఉన్నారు. దేశంలో అలాంటివారు ఉంటూనే ఉంటారు. ఎప్పటికైనా వాళ్ళ మెంటల్ అవుట్‌లుక్ మారి, వాళ్లుకూడ తగాదాలు పడటం మంచిదికాదని తలచి "అతని కొడుకును మెడికల్ కాలేజిలో చదివిస్తున్నాడు నా కొడుకును కూతురును కూడ మెడికల్ కాలేజీలో చదివిస్తాను. అతడు ఎకరానికి వంద రూపాయల పంట పండించాడు. నేను రెండువందల రూపాయల పంట పండిస్తాను'' అన్న కాంపిటీషన్ ఎప్పుడు వస్తుందా అని నేను నిరీక్షిస్తున్నాను. రత్నసభాపతిగారు, సుబ్బారెడ్డిగారు కూడ |ప్రయత్నం చేస్తే అది అసాధ్యం కాదు.

|శ్రీ బి. రత్నసభాపతి : ఈ ఉపన్యాసాలకంటే, పోలీసువారికి యీ విషయాలు చెబితే బాగుంటుందని నేను సలహా ఇస్తున్నాను.

|శ్రీ ఎన్. సంజీవరెడ్డి : పోలీసువారే కాదు, ఎం.ఎల్.ఏ.లు కూడ తమ కాన్‌స్టిట్యుయన్సీలో తగాదాలు లేకుండా చూడాలి. ఎం.ఎల్.ఏ.లు కాం|గెసు పార్టీవారు, సోషలిస్టు పార్టీవారు, అందరు కూడ ఇటువంటివాటికి |ప్రోత్సాహం యివ్వకుండా, తగాదాలు రెచ్చగొట్టకుండా ఉంటే, ఎంతో సహాయము చేసినట్లు అవుతుంది. నేను ఒకటే చెబుతున్నాను ఇక మర్చిపోదాం. I would request all the Members of the opposition including Sri Vavilala Gopalakrishnayya. I say that he is very perturbed. But the other friend is much more perturbed than Sri Subba Reddi. Take it that it is a forgotten chapter.
నన్ను మీటింగ్‌లలో ఎన్ని తిట్లు తిడుతున్నారు? పేపర్లలో ఎన్ని |వాతలు |వాస్తున్నారు? I would request any one of them to read the papers. మాకు |ప్రివిలేజెస్ లేవా? మమ్మల్ని తిడుతూ |వాస్తున్నవాళ్ళను, |వాస్తున్నవాళ్ళను |ప్రోత్సహిస్తున్నవాళ్ళను నేను |ప్రార్థిస్తున్నాను. ఏ విధంగా తిడుతూ |వాస్తున్నారో మీరు ఒకసారి తిరిగి ఆ పేపర్లు చూడండి. అలాంటి భాష, అలాంటి వర్ణన ఇంకా ఎవరైనా చేయగలరా అనిపిస్తుంది. అలాంటి వర్ణనలతో, అలాంటి భాషతో మమ్మల్ని తిడుతూ, ప|త్రికలలో |వాస్తూ ఉన్నారు. అవన్నీ వారికి న్యాయం అనిపించుకొన్నప్పుడు, మేము

ఏదైనా పబ్లిక్ మీటింగ్‌లో కాంగ్రెసువాదిగా, (ప్రోగ్రాము పంపించకుండా పోయి నప్పటికి కూడ) ఏదైనా ఉపన్యాసం చేస్తే అది తప్పు అంటే, మేము కాషాయ వస్త్రాలు కట్టుకొని, సన్యాసము చేయాలో, మరి ఏం చేయాలో నాకు తెలియదు. Any way, I do not want to defend it. I only say let us forget about it. మిత్రులు చక్కని సలహాలు ఇచ్చారు. సభ్యులందరు యీ తీర్మానాన్ని ఏకగ్రీవంగా బలపర్చండి సభ్యులు ఇచ్చిన అమెండ్‌మెంట్స్‌లో చెప్పిన లోపాలు లేకపోలేదు. అవన్నీ మనము సరిచేసుకొందాము. ఇప్పుడు యీ తీర్మానాన్ని సభ్యులందరు ఏకగ్రీవంగా బలపర్చవలసిందిగా నేను అందరిని ప్రార్థిస్తున్నాను.

Mr. Speaker : The question is :

1. Add the following at the end :

"But regret for not declaring the Telugu as the State Official language."

2. Add the following at the end :

"But regret for not solving the unemployment in the Educated and other youth."

The motions were negatived.

Mr. Speaker : The question is :

3. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే తెలుగును రాజ్యప్రభుత్వ అధికార భాషగా నిర్ణయించుచూ, ప్రకటించనందుకు విచారించుచున్నాము."

The motion was negatived.

Sri P. Narasinga Rao : I demand a division, Sir.

The House divided: Ayes: 48, Noes: 105. The motion was negatived.

Mr. Speaker : The question is :

4. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే హరిజన క్రైస్తవ విద్యార్థులకు తోడుగా యితర బీద విద్యార్థులకు ఉచిత విద్య యివ్వబడునని తెలియజేయనందుకు విచారించుచున్నాము."

5. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే నిరుద్యోగ నిర్మూలనకు తగు పరిష్కార మార్గాలు సూచించనందుకు చింతించుచున్నాము."

6. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే ఎన్. జి. ఓ. లకు తాత్కాలిక జీతాల పెంపుదల ప్రకటించనందుకు విచారించుచున్నాము."

13th August, 1958]

7. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి

"అయితే భూకమతాల గరిష్ఠ ప్రమాణం తెలంగాణాలో ఇప్పుడున్నంతవరకు అయినా రాజ్యవ్యాప్తంగా నిర్ణయించనందుకు విచారించుచున్నాము."

The motions were negatived.

Mr. Speak: The questien is!

8. Add the following at the end :

"But regret to note the omission about the failure of the Government to implement the recommendations of the Hanumantha Rao Committee *in toto* and the failure of the Government in making arrangements for the timely supply of text books and other course books to the students; and for not mentioning a definite date to bring a bill about the constitution of Panchayat Samithis, Zila Parishads etc."

The motion was negatived.

Sri P. Narsing Rao · I demand a diuision, Sir.

The House then divided. Ayes: 48, Noes: 105. The motion was negatived.

Mr. Speaker : The question is :

9. Add the following at the end :

"But regret to note that the safeguards given to the Linguistic minorities are not properly protected in Educational affairs."

10. Add the following at the end :

"But regret to note that in nominating in Block Panchayat Samithis of Laxettipeth and the District Planning and Development Committee, Adilabad, congressites are included which shows the partial attitude of the Government."

11. Add the following at the end :

"But regret to note that the Government is not taking proper and necessary steps to root out the corrupt practices in Administration."

The motions were negatived.

Mr. Speaker : The question is :

12. Add the following at the end :

"But regret to note the omission to make mention about the implementation of recommendations made by Sri T. N. Venkatasubba Reddy Committee for the supply of sugar cane to the sugar factories in the State."

13. Add the following at the end :

"But regret to note that no mention has been made for providing medical relief to Rural population in the State."

13th August, 1958]

14. Add the following at the end :

"But regret to note that no mention has been made for the reasons in not taking up the execution of Vamsadhara Project so far."

The motions were negatived.

Mr. Speaker : The question is :

15. Add the following at the end :

"But regret to note the failure of the Government to accept the recommendations of the Hanumantha Rao Committee fully thereby giving raise to a serious situation of strike to begin from 25th of August which will involve about 30,000 workers belonging to various trade unions in the State."

16. Add the following at the end :

"But regret to note the failure of the Government to expedite introduction of a comprehensive Bill fixing up minimum wages in respect of the Agricultural labour in various districts of the State."

17. Add the following at the end .

"But regret to note faieure and incompetency of the Government to impress and prevail upon the Centre for allocation of adequate funds for the Nagarjunasagar project as also for starting new industries like Fertilizer factory, News print factory etc., besides securing sanction of the Centre for the High Level Canal of Tungabhadra Project."

18. Add the following at the end :

"But regret to note the failure of the Government to evolve effective and immediate measures for preventing and eliminating wastage in the execution of the project and red tapism and corruption in Administration."

19. Add the following at the end :

"But regret to note the undemocratic and authoritarian attitude of the Government in superceding the Tenali Municipality in flimsy and untenable grounds on consideration of party politics thereby striking at the roots of the concept of Democracy and Self Government in the Local Bodies."

20. Add the following at the end :

"But regret to note the deliberate and purposive introduction of party and group politics in the sphere of Co-operative movement at the instance and under the inspiration and patronage of the Ministers thereby creating unhealthy and sectarian outlook resulting in untoward incidents in certain places which undermine the basic concept of the

13th August, 1958]

Cooperative movement as evidenced by the recent elections to the Central Co-operative Bank, Srikakulam which were adjourned sine die amidst grim scenes of tension of conflict calling for the intervension of the Police force."

21. Add the following at the end :

"But regret to note the recent decision of the Government to take the waters of Gosthami reservoir at Thatipudi in Srungavarapu kota taluq to Visakhapatnam for the supply of waters to Caltex Oil Refineries, Railway stations and Vizagapatnam town totally ignoring the ayacut lands in Vizianagaram, Srungavarapukota and Bhimuni taluqs for the purpose of irrigation requirements of which lands the said scheme was originally contemplated and investigated."

22. Add the following at the end :

"But regret to note the failure of the Government to prevent and check the incessant price loot in respect of the Agricultural produce which has been repeating year after year in the process of steep raise of prices between the harvest season and afterwards."

The motions were negatived.

Mr. Speaker : The question is :

23. Add the following at the end :

"But regret to note that no mention has been made about the prohibition in Telangana area."

The motion was negatived.

Mr. Speaker : The question is :

24. Add the following at the end :

"But regret to state that the problem of unemployment in our State was not dealt with in his address.

25. Add the following at the end :

"But regret to state that the problem of Minor Irrigation was not given its due place in his address."

26. Add the following at the end :

"But regret to state that the policy of political discrimination in matters of planning persued by the Minister and the party in power was not criticised in his address."

27. Add the following at the end :

"But regret to state that the reasons for not implementing the

Hanumantha Rao Committee Report in full, were not given in his address."

28. Add the following at the end :

"But regret to state that the failure of the Government in checking corruption was not dealt within his address."

29. Add the following at the end :

"But regret to state that the taking over of all private Colleges in Telangana area was not given due consideration in his address."

30. Add the following at the end :

"But regret to state that the failure of the Government in getting Text books ready by the time Schools started this year and the failure of the Government in sending sufficient number of teachers to schools was not dealt with in his address."

The motions were negatived.

Mr. Speaker : The question is :

31. Add the following at the end :

"But regret to note that no mention has been made as to how much land be extracted from the landlords and distributed among the landless poor peasants."

32. Add the following at the end :

"But regret to state that the existing system of the State into Zilla Parishads is an undemocratic performance to begin with."

33. Add the following at the end :

"But regret to note that the Govornment is not capable of utilising the full amount of money allotted for the Second Five Year Plan in both the regions."

34. Add the following at the end :

"But regret to note that while on account of drought and heavy rains the crops of Andhra Pradesh seem to be failure in many districts and the address mentions the programme for an additional production of 5-39 tons."

35. Add the following at the end :

"But regret to note when the prices of raw materials of handloom industry raising high dav by day and the finished products of the industry accumlating in the godowns without sale depriving live-

13th August, 1958]

lihood of thousands of weavers, the address did not even touch the matter."

36. Add the following at the end ·

"But regret to note that no mention has been made about the supply of electricity to the villages for agricultural purposes since electricity is the key to the economic development of the State."

37. Add the following at the end :

"But regret to state that no mention was made about the rotten and feudalistic system of the village offiicers of the heriditory right which is a great hinderance to the progress of the people of the State."

38. Add the following at the end :

"But regrets for not mentioning the introduction of free education upto third form in Telangana area."

The motions were negatived.

Mr. Speaker : The question is :

39. తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి ·

"అయితే లంచగొండి విధానమును ప్రభుత్వ యంత్రములో అణచనందులకు విచారము."

40. తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే పెద్ద ఉద్యోగుల జీతములు తగ్గించనందులకు విచారము."

The motions were negatived.

Mr. Speaker: The question is :

41. తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి :

"రాష్ట్రంలో ఆహార పదార్థములు, జీవితావసర వస్తువుల ధరలు పెరిగినందున ప్రజల యొక్క జీవిత పరిస్థితులు రోజురోజుకు దుర్భరమై పోతున్న విషయం ప్రస్తావించ నందులకు."

42. తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి :

"రాయలసీమ, శ్రీకాకుళం జిల్లాలలో అనావృష్టి వల్ల ఏర్పడిన కరువు పరిస్థితులను గురించి, అందుకు ప్రభుత్వం తీసుకొన్న చర్యలను గురించి ప్రస్తావించ నందులకు."

43. తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి :

"ప్రభుత్వ పరిపాలనలో ఆనాటికానాడు హెచ్చు పెరుగుతున్న పక్షపాత వైఖరిని గురించి ప్రస్తావించనందులకు."

44. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి —

"ప్రభుత్వం ఏర్పర్చిన జిల్లా యిరిగేషన్ అడ్వయిజరీ కమిటీలు పక్షపాతంతో అధికారవర్గంలో నింపటం."

45. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి -

"బ్లాకు కమిటీలు, బ్లాకు సమితులును ప్రభుత్వం తమ అనుయాయులతో నింపుట."

46. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి -

"ప్రభుత్వం విశాల సహకార సంఘం డైరెక్టర్లను నామినేషనులలో తగు ఆశ్రిత కోటితో నింపుట."

47. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి -

"భూసంస్కరణలు తెస్తామని ఎన్నికలలో చేసిన వాగ్దానంకు విరుద్ధంగాను, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక సూచనలకు విరుద్ధంగాను సీలింగును రూ. 5,400-ల ఆదాయం పేర్కొనండి."

48. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:-

"తెలంగాణాలో రైతాంగం అనేక పోరాటల ఫలితంగా సంపాదించుకొన్న వ్యవసాయ సంస్కరణల చట్టంను వెనుకకు పెట్టుటకు తీసుకుంటున్న చర్యలు."

49. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

"వ్యవసాయ సంస్కరణల బిల్లు ప్రజానీకంలో వున్న వ్యత్యాసాలను తొలగించి అధికాహారోత్పత్తికి సహాయపడేదిగా తీసకొనిరాకుండా భూస్వాములకు రక్షణ కలుగచేసేదిగా తేచ్చే విషయంగా పేర్కొనండి."

50. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

"బీద ప్రజలను బంజరు భూములనుండి తొలగించు విషయం, అధిక పెనాల్టీలు విధిస్తున్న విషయం పేర్కొనక పోవడం."

51. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

"స్థానిక పంచాయితీ పాలన ప్రజానీకంకు అప్పజెప్పతామంటూ అధికార పార్టీ మాటాతో పంచాయితీ సమితులను నింపి పక్షపాత దృష్టితో వ్యవహరించడం."

52. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

"కృష్ణా బ్యారేజి తలుపులు అమర్చకపోవుటను గురించి ప్రస్తావించకపోవుట."

53. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి·

"బుడమేరు డైవర్షను స్కీము పని పూర్తిచేయక జాప్యం చేయుటను గురించి ప్రస్తావించకపోవుట."

54. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

బుడమేరు డైవర్షను స్కీము కాల్వకు పని సకాలములో పూర్తిచేయక రైలు బ్రిడ్జి నిర్మాణమును వెనువెంటనే పూర్తిచేయక పోవుటవలన కాలవలో సిల్టు పేరు కొనుట, కృష్ణవరదవలన కాలువ కట్టలు కొట్టుకొని పోవుటవల్ల చాల డబ్బు వృధా ఖర్చు కావడం ప్రస్తావించక పోవుట."

55. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

"అధికహారోత్పత్తికిగాను బంజరు భూములు సాగుదార్లపై అధిక పెనాల్టీలు విధించుట. భూములలో నుండి తొలగించుట ప్రస్తావించక పోవుట."

56. "తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

"అనావృష్టివలన రాయలసీమలో కొన్ని ప్రాంతాలలో కరువు పరిస్థితు లేర్పడగా అధికంగా ఉత్పత్తి పెరిగి పోతున్నదనే భ్రమలు కలుగజేయు చున్నందులకు."

57. "తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

"కరువు ప్రాంతాలలోని ప్రజానీకంను ఆదుకొనుటకు వెంటనే చౌకబియ్యం దుకాణాలు, కరువు బాధితులకు పనులు కల్పించుటకు సత్వర చర్యలు పేర్కొనక పోవుట."

58. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

"ఆంధ్ర ప్రదేశంలో పరిశ్రమలు ప్రోత్సహించుటను గూర్చి పేర్కొనక పోవుట."

59. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

"నిరుద్యోగ సమస్య పెరిగిపోవుటను ప్రస్తావించక పోవుట," ఎ

60. "తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

"చేనేత కార్మికుల రక్షణ గురించి ప్రస్తావించకపోవుట,"

61. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

"నూలు ఖరీదు విపరీతంగా పెరిగి పోవుటను అరికట్టుటకు ప్రభుత్వం తీసుకునే చర్యలను ప్రస్తావించక పోవుట."

62. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

నాగార్జున కాలువలకు, అనకట్టకు తక్కువ మొత్తంను కేటాయించుటవలన కలిగిన పరిస్థితులను ప్రస్తావించక పోవుట."

63. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి:

"ఆంధ్ర తెలంగాణాలో ప్రయాణ సౌకర్యములు కలుగచేస్తూ ఆదనంగా మరి కొన్ని బస్సులను నడుపుటను గురించి ప్రస్తావించక పోవుట."

13th August, 1958]

64. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"ఆంధ్ర తెలంగాణా బస్సు కార్మికుల జీతాలకు ఒకే స్కేలు నిర్ణయించుటను ప్రస్తావించక పోవుట."

65. "తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"రహదారి శాఖ కార్మికులందరికి ఉద్యోగాలను ఖాయపర్చుటను ప్రస్తావించక పోవుట."

66. "తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"రహదారిశాఖ కార్మికులందరికి కరువుభత్యమును యిస్తూ ప్రభుత్వం ప్రకటించకపోవుటను ప్రస్తావన లేదు."

67. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"విద్యార్థులకు పాఠ్య పుస్తకములను 2 నెలలు గడచినను అందజేయకపోవుటను ప్రస్తావన చేయకపోవుట."

68. "తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"ఎడెడ్ ఎలిమెంటరీ స్కూల్సు యాజమాన్యంను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనుటలో అన్ని స్కూల్సును స్వాధీనం చేసుకొనక సరిగా లేనివాటిని స్వాధీనం చేసుకోక పోవుటంను ప్రస్తావన చేయకపోవుట."

69. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"సహకార సంఘాల నూతన చట్టంను గురించి ప్రస్తావన చేయకపోవుట."

70. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"ప్రతి గ్రామీణ కుటుంబం సహకార సంఘాలలో చేరే అవకాశం కలుగజేయక పోవుట ప్రస్తావన లేక పోవుట."

71. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"నల్లగొండ జిల్లాలో కలరా చాల ప్రబలంగా వున్నది. దాని కారణం గురించి ప్రస్తావన చేయకపోవుట."

72. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"నాగార్జునసాగర్ ప్రాజెక్టును ఒకే దినం పనిగా నిర్ణయిస్తూ, ప్రాజెక్టు పూర్తి ప్రయోజనం లేకుండా చేస్తున్న విషయం, తక్కువ మొత్తాలు కేటాయిస్తూ ద్వితీయ పంచవర్ష ప్రణాళికాకాలం పూర్తి అయ్యేలోగా నీరు అందించేందుకు తగు చర్యలు తీసుకొనుటకు పూనుకోనందులకు, ప్రాజెక్టును బహుళార్థ సాధక ప్రాజెక్టుగా కేంద్ర ప్రభుత్వం గుర్తించని విషయాన్ని గురించి ప్రస్తావించనందులకు."

73. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"చిన్నచిన్న ఉద్యోగులు, ప్రభుత్వ పరిశ్రమలలోని కార్మికులు ఆగస్టు 27 నుండి

13th August, 1958]

తమ కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించనందుకు నిరసనగా చేయుచున్న సమ్మెను గురించి, కోర్కెలను పరిష్కరించుటకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను గురించి ప్రస్తావించనందులకు."

74. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"ప్రొబేషను పూర్తిచేసి, కొన్ని ఇంక్రిమెంట్లు తీసుకొని ఎన్నో సంవత్సరాలు సర్వీసు కలిగిన గుంటూరు జిల్లా బోర్డు ప్రాథమికోపాధ్యాయులను వందల సంఖ్యలో రిట్రెంచిచేసి నిరుద్యోగాన్ని ఎక్కువ చేస్తున్న విషయాన్ని గురించి ప్రస్తావించనందులకు."

75. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి .

"ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వ యాజమాన్యం తనిఖీ తీసుకొనుటకు అన్ని జిల్లాలకు వర్తింపజేయకపోవుటను గురించి ప్రస్తావించనందులకు."

76. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"నాగార్జునసాగర్ ప్రాజెక్టు పనులలో వున్న కార్మికులందరికి ఇండ్ల వసతి కల్గించకపోవుట, తగు వైద్యసౌకర్యాలు కల్గించకపోవుట, గాయపడినవారికి వెంటనే నష్టపరిహారం చెల్లించకపోవుట, వందల సంఖ్యలో ఉద్యోగులను రిట్రెంచి చేయుట, ఎన్నో పర్యాయములు అగ్నిప్రమాదములు సంభవించినప్పటికీ అగ్నిమాపక దళాలను పెట్టక పోవుటను గురించి ఉద్యోగులు, కార్మికులు ఎన్నో పర్యాయములు ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోని విషయాన్ని గురించి ప్రస్తావించనందులకు."

The motions were negatived.

Mr. Speaker : The question is:

77. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"గోదావరి డెల్టాలో నానాటికీ నీటికొరత ఏర్పడుతూన్న పరిస్థితిని చక్కబరచుటకు ధవళేశ్వరం ఆనకట్ట షట్టర్లను 3 నుండి 6 అడుగులకు పెంపుచేయు విషయమును ప్రస్తావించనందులకు."

78. "తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"ప్రభుత్వ ఆస్పత్రులలో మందుల కొరతవల్ల వైద్యసౌకర్యం దాదాపు కుంటుపడుతూ ఉండడం, వట్టి చేతులతో వైద్యశాఖ నిరుత్సాహ నిస్పృహాలు వెల్లడిఔతూన్న విషయం ప్రస్తావించనందుకు."

79. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"మత, ధర్మాదాయ సంస్థలు, ఆస్తులు వ్యక్తుల భుక్తంలో చిక్కుకొనియున్న లక్షలు ఆదాయం వచ్చేవాటియెడ పాక్షిక వైఖరి అవలంబించబడుతూన్న విషయమును ప్రస్తావించనందుకు."

13th August, 1958]

80. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"ప్రొహిబిషను అనేది పూర్తిగా వికృతరూపం దాల్చి ప్రజలలో నగుబాట్ల పాలై లంచగొండితనం విచ్చలవిడిగా ప్రోత్సహించబడుతున్న విషయం ప్రస్తావించ నందుకు."

81. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"శాసనమండలి ఎన్నికల సందర్భంలో నామినేషన్లు పూర్తి కాబడిన పిదప సప్లిమెంటరి లిస్టులు ప్రవేశ పెట్టిన క్రమవ్యతిరేక పద్ధతులను ప్రస్తావించనందుకు."

82. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"తేదీలు నిర్ణయించబడిన పురపాలక సంఘాల ఎన్నికలను వాయిదావేసి శాసనమండలి ఎన్నికలలో ఓటు హక్కును మృగ్యం చేసిన విషయమును ప్రస్తావించ నందుకు."

83. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"తక్షణ అధిక ఆహారోత్పత్తి అవసరమైన రసాయన ఎరువులు సక్రమ ధరలకు అందుబాటు చేయు బాధ్యతను విడనాడి అధిక ధరలకు రైతాంగాన్ని గురిచేసి ఉత్పత్తిని కుంటుపరుస్తూన్న విధానమును ప్రస్తావించనందుకు."

84. "తీర్మానమునకు చివరయీ క్రింది విషయమును చేర్చాలి :

"మన్య ప్రాంతాలలోని పోడు వ్యవసాయమునకు నరకబడ్డ కర్రను తీసుక పోవుటకు అనే పేరుతో లీజుదార్లులో మన్యములో కుత్రిమ పోడులు సృష్టించి అతి విలువగల కర్రలను బాహాటంగా తీసుకుపోతూన్న ప్రభుత్వ ధనాన్ని అదుపులో పెట్టని విషయమును ప్రస్తావించనందులకు."

85. "తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"మన భూసంస్కరణల విధానం కర్షక జనాభ్యుదయ మహా సౌధానికి పునాదులనే నిరాకరించి, రాష్ట్ర వ్యవసాయాభివృద్ధికి, ఆర్థికాభ్యుదయానికి తిలోదకాలిచ్చిందనడంలో సందేహం లేదు. అంతేగాక భూమి శిస్తులు (వృద్ధి క్రమానుసారంగాక) అధిక మొత్తంలో అధికాధికమైన సంఖ్యలో చెల్లించేవారికే చెల్లించుకునేవారికే గుర్తింపు లేని సంఖ్యలో విధించి, సాధించిన స్వాతంత్ర్యాన్నే (సామాన్య ప్రజలు, రైతాంగం) కించపరచే స్థితిని గూర్చి ప్రస్తావించనందుకు."

86. "తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"సహకార సంస్థల స్వభావం కొద్దిమంది వ్యక్తుల ప్రయోజనాలకూ, వ్యాపారీలభ్యానికే కేంద్రాలుగా దాదాపు మారిపోయాయి. స్వరూపం, చట్ట నిబంధనలను తిరస్కరించడం, బైలాలను పాటించకపోవడం, డిపార్టుమెంటులను తమ అదుపులో పెట్టుకొనడం, అజమాయిషీలను ఆదిరించడం పరిపాటైన విషయమును ప్రస్తావించ నందుకు."

13th August, 1958]

The motions ware negatived.

Mr. Speaker : The question is:

87. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

విశాఖ, శ్రీకాకుళం జిల్లాల్లో బస్సు రవాణా జాతీయముచేయు విషయమై గవర్నరు ప్రసంగములో లేకపోయినందుకు విచారించుచున్నాను."

88. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"భూ సంస్కరణల విషయమై రూ. 3600-లు నికరాదాయముగా గరిష్ట ప్రమాణమును నిర్ణయించుచూ ప్రసంగము లేకపోయినందులకు."

89. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి.

"విశాఖపట్నం జిల్లాలో, మైనరు, మేజరు యిరిగేషను స్కీములు గురించి గవర్నరుగారి ఉపన్యాసములో లేకపోయినందులకు విచారించుచున్నాను."

90. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"విపరీతంగా పెరిగిపోయిన ఆహార ధాన్యాల ధరలు తగ్గింపు విషయమై గవర్నరుగారి ఉపన్యాసములో లేకపోయినందులకు విచారించు చున్నాను."

91. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"విశాఖ శ్రీకాకుళము జిల్లాలో తోలు పరిశ్రమలు ఏర్పాటుచేసే విషయమై గవర్నరుగారి ఉపన్యాసములో లేకపోయినందులకు విచారించు చున్నాను."

92. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"దినదినము భీకర స్వరూపము దాల్చుచున్న నిరుద్యోగ సమస్య విషయమై ఒక్క వాక్యము కూడ లేకపోయినందులకు విచారించు చున్నాము."

93. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"సముద్రతీర ప్రాంతీయుల కష్టనిష్ఠురాల విషయమై గవర్నరుగారి ఉపన్యాసములో ఒక వాక్యము కూడ లేకపోయినందులకు."

94: తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"మునిసిపాలిటీలలో పాకీ పనివారల గృహ నిర్మాణముల విషయమై గవర్నరు గారి ఉపన్యాసములో లేకపోయినందులకు విచారించు చున్నాను."

95. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"విశాఖ శ్రీకాకుళము జిల్లాలో గ్రామ ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి సరఫరా చేయుడంలో ప్రభుత్వం పూర్తిగా అశ్రద్ధ చేయుచున్నను గవర్నరుగారి ఉపన్యాసములో లేకపోయినందులకు."

96. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"హరిజనులకు బంజరు భూముల పంపకం విషయమై గవర్నరుగారి ఉపన్యాసములో లేకపోయినందులకు విచారించు చున్నాను."

The motions were negatived.

Mr. Speaker : The question is :

97. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే ఫ్లూ వ్యాధి సందర్భంలోనూ, మసూచి వ్యాధి సందర్భంలోను నల్లగొండ జిల్లా గ్రామాలలో ప్రజల ఆరోగ్యమును కాపాడుటకు తగు ఏర్పాట్లు చేయని విషయం ప్రస్తావించనందుకు."

98. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి.

"అయితే నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడెం, నల్లగొండ హుజూరునగరు తాలూకాలలో కలరా వ్యాధి ఉద్భృతంవల్ల రెండు వారాలలోనే (210) మంది చనిపోయిన విషయం ప్రస్తావించనందుకు."

99. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే నల్లగొండ జిల్లాలో గత సంవత్సరం పంటలు దెబ తిని కరువు పరిస్థితులు దాపురించిన విషయం ప్రస్తావించనందుకు."

100. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే మేతకొరత ఏర్పడి దేవరకొండ, మిర్యాలగూడెం, నల్లగొండ తాలూకాలలో వేల సంఖ్యలో పశువులు చనిపోయి వ్యవసాయం దెబ్బతిన్న విషయం ప్రస్తావించనందుకు."

101. తీర్మానమునకు చివర ఈ క్రింది సవరణలు చేర్చాలి :

"అయితే హరిజనుల ఇండ్ల స్థలాలు మంజూరు ఇచ్చుటలో విపరీతమైన జాప్యం జరుగుతున్న విషయం ప్రస్తావించనందుకు."

102. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే పోలీసు అధికారులు హుజూరునగరు తాలూకాలో రాజకీయ కక్షలతో ఒక పక్షముమీద హద్దులు మీరిన నిర్బంధాలు ప్రయోగించుచున్న విషయం ప్రస్తావించనందుకు."

103. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే నల్లగొండ తాలూకాలోని నారాయణపురం పోలీసు సానుభూతిపరుల మీద తప్పుడు కేసులు సృష్టించుచున్న పోలీసు అధికారుల చర్యలను ప్రస్తావించనందులకు."

13th August, 1958]

104. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే నల్లగొండ తాలూకా మొదలగు ప్రదేశములలో గ్రామాధికారులు కాంగ్రెసు మండల కమిటీలలాంటి స్థానాలలో వుండి ప్రజలపైన దౌర్జన్యచర్యలు కొనసాగించుతున్న విషయం ప్రస్తావించనందుకు."

105. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే వేములూరు ప్రాజెక్టు నిర్మాణం పూర్తిగా నిర్లక్ష్యపరచుతున్న విషయం ప్రస్తావించనందుకు."

106. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే మునగాల పరగణా భాగంలో జాతీయ రోడ్డు ఎలాంటి మరమ్మత్తు చేయకుండా వుంటున్న విషయం ప్రస్తావించనందుకు "

107. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి

"అయితే హుజూరునగరు తాలూకాకు రెండు సంవత్సరములుగా వాగ్దానం చేస్తూ రాజకీయ దృష్టితో బ్లాకు ఏర్పాటు చేయకుండుటను ప్రస్తావించనందుక "

108. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి .

"అయితే మునగాల పరగణాలో అభివృద్ధి స్కీములు నిర్లక్ష్యం చేయబడుతున్న విషయం ఉదహరించనందుకు."

109. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే జగ్గయ్యపేట తాలూకాలో విడిపోయివున్న మునగాల పరగణాకు ప్రత్యేక బ్లాకుగా నడిగూడెంను బ్లాకు సెంటరుగా నిర్ణయించని విషయం ఉదహరించ నందుకు."

110 తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి .

"అయితే వ్యవసాయాభివృద్ధి, అధికాహారోత్పత్తి స్కీముల క్రింద వచ్చు తక్కావీ అప్పులు, సబ్సిడీలు రాజకీయ వివక్షతతో పంపకం చేయబడుతున్న విషయం ప్రస్తావనలో లేనందుకు."

111. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి .

"అయితే గత సంవత్సరం మిర్యాలగూడెం తాలూకాలో వర్షాలు లేక క్షాటక పరిస్థితులు ఏర్పడ్డవని కలెక్టరు రిపోర్టులున్నప్పటికీ రాజకీయ దృష్టితో కొరత ప్రాంత ముగా ప్రకటించని విషయం ప్రస్తావనలో ఉదహరించనందుకు."

112. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి

"అయితే 3 సంవత్సరాలుగా నల్లగొండ జిల్లాలో కల్లుగీత పారిశ్రామికులు సహకార సంఘములలో చేరినప్పటికీ సహకార పద్ధతి మీద నిర్ణయించిన దుకాణములు వేరే ప్రదేశములకే కేటాయించ బూనుకున్న విషయం ఉదహరించనందుకు."

13th August, 1958]

113. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే గ్రామీణ సహకార సంఘాలకు తగినంత మొత్తములు సమయంమీద అప్పు ఇవ్వకపోవడంవల్ల వడ్డీ వ్యాపారుల వత్తిడికి రైతులు గురి అవుతున్న విషయం ప్రస్తావించనందులకు."

114. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే అన్ని స్థాయిలలో ప్రభుత్వము నామినేటు చేసే సంస్థలలోకి కమ్యూనిస్టు పార్టీ వారిని తీసుకోవడంలో పక్షపాత వైఖరి అనుసరించుతున్న విషయాన్ని ప్రస్తావనలో ఉదహరించనందుకు."

115. "తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే దినదినము ప్రభుత్వ కార్యాలయాలలో పెరిగిపోతున్న లంచగొండి విధానమును గురించి ప్రస్తావించనందుకు."

116. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే వ్యవసాయ తకావీ అప్పులు ఇచ్చుటలో భూమి విలువను కట్టుటలో చిన్న రైతాంగమునకు మంజూరులు లభించని పాలిసీలు అమలు జరుగుతున్న విషయం ప్రస్తావనలో లేనందుకు."

117. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే పైర్లకు వచ్చే క్రిమి కీటకాదుల సంబంధమైన నిరోధక చర్యలు తీసుకోక పోవడంవల్ల జరుగుతున్న ఉత్పత్తికి నష్టమును ఉదహరించనందుకు."

118. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే ఎరువులు, మందులు మొదలగునవి వ్యవసాయశాఖవారినుండి సమయం మీద లభించకపోవడం వల్ల జరుగుతున్న నష్టము గురించి ప్రస్తావనలో లేనందుకు."

119. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే ప్రతి రెవున్యూ ఫిర్కా కేంద్రముకొక వ్యవసాయశాఖవారి బ్రాంచి ఎరువుల డిపో నెలకొల్పడంను గురించి ప్రస్తావించనందుకు."

120. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే హుజూరునగరు మొదలగు అనేక ప్రదేశములలో వున్న చేనేత సహకార సంఘములలోని సొమ్ము దుర్వినియోగం చేయబడుచున్న విషయం ప్రస్తావనలో లేకపోవడం గురించి."

121. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

"అయితే హుజూరునగరు టాకా సంస్థ ఎన్నికలు రూలింగు పార్టీవారి

13th August, 1958]

ప్రాబల్యం పోతుందని బుద్ధిపూర్వకంగా అప్పుచేస్తున్న విషయం ప్రస్తావనలో లేనందుకు.''

122. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

''అయితే గ్రెయిన్ బ్యాంకుల నిలవలు కాజేసినవారినుండి రాబట్టుటకు ఏ మాత్రం ప్రయత్నం చేయకపోవడంను ఉదహరించనందుకు.''

123. తీర్మానమునకు చివర యీ క్రింది విషయిమును చేర్చాలి :

''అయితే గ్రామ పంచాయితీ ఎన్నికలు హుజూరునగరు తాలూకాలో జరుప కుండా వాయిదావేస్తున్న విషయం ప్రస్తావనలో ఉదహరించనందుకు.

124. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

''అయితే గడువు గతించిపోయినప్పటికి హుజూరునగరు మున్సిపాలిటీ ఎన్నికలు రాజకీయ దృష్టితో వాయిదావేస్తున్న విషయం ప్రస్తావనలో ఉదహరించ నందుకు.''

125. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి ;

''అయితే నాగార్జునసాగరు ముంపు గ్రామాల ప్రజలకు పునర్నిర్మాణం గురించి ప్రభుత్వం తగినంత శ్రద్ధ కనబరచక పోవడం గురించి ప్రస్తావనలో ఉదహరించ నందులకు.''

126. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

''అయితే విశ్వవిద్యాలయాల స్వతంత్ర ప్రతిపత్తికి భంగకరమైన పరిస్థితులు తలపెట్ట బోతున్న విషయం ప్రస్తావనలో ఉదహరించక పోవడం గురించి.''

127. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమును చేర్చాలి :

''అయితే హుజూరునగరు తాలూకా అమీనాబాద హరిజనకాలని నిర్మించిన వెంటనే కూలిపోయి కాపురముండుటకు పనికి రాకుండా పోయిన విషయం ఉదహరిం చక పోవడం గురించి.''

128. తీర్మానమునకు చివర యీ క్రింది విషయమునుచేర్చాలి:

''అయితే హుజూరునగరు తాలూకా చిలుకూరు బంజారా కాలనీ 3 సం వత్సరాలుగా వాగ్దానం చేస్తూ ప్రారంభించక పోవడం గురించి, ప్రస్తావనలో ఉదహరిం చక పోవడం గురించి.''

The motions were negatived.

Mr. Speaker : The question is :

129. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

''ములుగు తాలూకాలో పశువులు రోగములవల్ల విపరీతముగా చనిపోవు

చున్నవి. ప్రభుత్వ అధికార్లను తగు చర్యలు తీసుకోమంటే మందులు సరిగా సరఫరా కావడంలేదని చెప్పుచున్నారు. అదికోత్పత్తికి చాల నష్టము జరుగుచున్నది ఈ విషయం గురించి ప్రస్తావన లేనందుకు విచారము తెల్పుచున్నాము.''

180. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

''ములుగు తాలూకాలో లకునారం, రామప్ప చెరువుల కాల్వలు బాగులేక గండ్లుపోయి పైర్లకు నీరు సక్రమముగా రాక ఎండిపోవుచున్నవి. ఈ చెరువుల వెనక వృధాగా పోవు నీరుకు బంధములు లేక, మట్టిమాట్లు వర్షములచేత కొట్టుకొని పోవు చున్నందున యెక్కువ నష్టములు జరుగుచున్నవి. అదికోత్పత్తికి అవసరమగు ఈ విషయము గురించి ప్రస్తావన లేనందుకు విచారము తెల్పుచున్నాము ''

181. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

''ములుగు తాలూకాలో పెద్ద భూస్వాములగు చక్రవర్తి కుటుంబమునకు 850 ఎకరాలు లక్ష్మీదేవిపేట 850 ఎకరాలు రామాంజపురం గ్రామాదులలో గవర్నమెంటు భూములు (ఎక్సైస్సు ల్యాండు) ఆక్రమించుకున్నట్లు బందోబస్తు సర్వేలో తేలినందున పై భూములనుంచి తొలగిపోయే కొరకు భూస్వామి 1955-56 లో రాజీనామా చేసినాడు. జమాబందిలో ఖారజ చేసినారు. తిరిగి భూస్వామి భూములనుంచి తొలగక తమ కుటుంబము పేర పట్టా యిప్పుటకు ప్రయిత్నము చేస్తూవున్నారు ఇంతవరకు తొలగించి భూములు లేనివారలకు ఇవ్వనందుకు యీ విషయం గురించి ప్రస్తావన లేనందుకు విచారము తెల్పుచున్నాము.''

182. తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్పవలెను :

''ములుగు తాలూకాలో రామాంజపురంలో రోడ్డు సైడు ఇండ్లు కట్టుకొను టకు బుగ్గారం, చాతరాజపల్లె, వెలుతుర్లపల్లె వగైరా గ్రామాదుల రైతులు తమ తరీ భూములు రామప్పచెరువు వెనక (పైరోడ్డు సైడుదగ్గిరలో వుండి) తమ గ్రామాదులు 5, 6 మైళ్లు పైన ఉన్నందున హరిజన, వ్యవసాయకూలీల కుటుంబాలకు పై గ్రామాదు లలో ఇండ్లకు చోటు లేక మరియు 5, 6 మైళ్లు పైన వచ్చి కూలి చేసుకోవలెనని. మరియు గుంటూరుపల్లె మోరవంచ నది వొడ్డున వుండి వర్షాకాలములో గ్రామంలోకి నీరు వచ్చి నానా బాధలు పడుతూ పై కారణములచేత వ్యవసాయము మైముమీద సేద్యము కాక నష్టములు జరుగుచున్నవి. పై గ్రామాదులనుండి 200 కుటుంబములవారు 1955 లో కమ్యూనిటీ ప్రాజెక్టు బ్లాకు ఆఫీసరుగారికి దరఖాస్తులు పెట్టుకొనగా వారు సైటు సర్వే చేయించి, ప్లాను వేయించి రైతులకు సైడు క్లియర్ చేసుకొమ్మన్నాడు. సైడు క్లియర్ రైతులు చేసుకున్న తరువాత ల్యాండు ఆక్యుపేషన్ చేయలేదు. రైతులు 6 సంవత్సరములనుంచి దరఖాస్తులు పెట్టుకొనుచున్నారు. అధికోత్పత్తికి చాలా నష్టము జరుగుచున్నది. ఈ విషయము గురించి ప్రస్తావన లేనందుకు విచారము తెల్పు చున్నాము.

13th August, 1958]

133. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"ములుగు తాలూకాలో బందోబస్తు సర్వే జరిగి 10 సంవత్సరముల పైన అయినది. ఇంతవరకు సెటిల్‌మెంటు ప్రకటించకపోవుటవల్ల రైతాంగానికి కలిగిన చిక్కుల గురించి, ముఖ్యముగా అధికోత్పత్తి గురించి అప్పులు వగైరా తీసుకొనుటలో ఆటంకములు కల్గుచున్నవి. భూస్వాముల స్వాధీనములో ఉన్న ప్రభుత్వ భూములను బైటకు తీయుటకు సెటిల్‌మెంటు ప్రకటన తోడ్పడుతుంది. అట్టి భూములను భూములు లేనివారికి యిచ్చినా అధికోత్పత్తి జరుగగలదు. ఇట్టి అధికోత్పత్తి గురించి ప్రస్తావన తెల్పనందుకు విచారము తెల్పుచున్నాము."

The motions were negatived.

Mr. Speaker : The question is :

134. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని గౌరవనీయులైన గవర్నరుగారు తమ ఉపన్యాసములో యీనాం గ్రామాలలోను, గవర్నమెంటు గ్రామానికి మజరాలుగా నున్న యీనాం కంద్రిగల లోనూ రైతుల హక్కులను కాపాడేందుకు సదరు గ్రామాలు, మజరాలు ఎస్టేట్ల క్రిందికు వచ్చునట్లు మద్రాసు ఎస్టేటు ల్యాండు ఆక్టును సవరించుతామని ప్రభుత్వం యిచ్చిన హామీ ఎప్పుడు నెరవేర్చబడుతుందో తెలుపనందులకు విచారము తెలుపుచున్నాము."

135. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"గౌరవనీయులైన గవర్నరుగారు తమ ఉపన్యాసములో ఎస్టేట్ల క్రిందగాని యీనాం గ్రామాల రైతుల యొక్క, యీనాం కంద్రిగలలోని రైతుల యొక్క హక్కులను తాత్కాలికంగానైనా కాపాడుతూ రైతులను భూములనుండి వెళ్ళగొట్టకుండా ఉండేందుకు తగిన సూచనలు చేయనందులకు విచారము తెలుపుచున్నాము."

136. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"గౌరవనీయులైన గవర్నరుగారు తమ ఉపన్యాసములో యీనాం గ్రామాల లోనూ, యీనాం కంద్రిగలలోను చెరువుల మరమ్మతు లేక వ్యవసాయం క్షీణించి పోతున్నా సదరు చెరువుల మరమ్మతుకు ఎట్టి సూచనలు చేయనందులకు విచారము తెలుపుచున్నాము."

137. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"గౌరవనీయులైన గవర్నరుగారు తమ ప్రసంగంలో—ఆంధ్ర ప్రాంతంలో భూస్వాముల భూములు సాగుచేస్తున్నట్టి, దేవాలయ సంస్థల భూములు సాగుచేస్తున్నట్టి కౌలుదార్లకు రక్షణ ఇచ్చిన కాలపరిమితి యీ సంవత్సరముతో పూర్తి అవుతున్నా సదరు కాలపరిమితిని పొడిగిస్తూ ఆంధ్రా టెనెంట్సు ఆక్టు సవరణ బిల్లు తేవలసిన అవసరాన్ని గురించి చెప్పనందులకు విచారిస్తున్నాము."

13th August, 1958]

138. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

గౌరవనీయులైన గవర్నరుగారు తమ ఉపన్యాసములో పేదలు సాగుచేసు కొంటున్న శివాయి భూములనుండి పేదలను తొలగించి ధనికులైన రాజకీయ బాధితుల కివ్వాలని ప్రభుత్వం జరిపే ఎలెక్షన్లు వలన ప్రజలలో విపరీతమైన అసంతృప్తి, అశాంతి కలుగుచున్నా ఎలెక్షన్లు ఆపి పేదలలో యేర్పడిన అసంతృప్తి, అశాంతి తొలగించవలసిన అవసరాన్ని గురించి తెలుపనందులకు"

139. తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి :

గౌరవనీయులైన గవర్నరుగారు తమ ఉపన్యాసములో పేదలు సాగుచేసు కొంటున్నా శివాయి జమా భూములకు విపరీతంగా వేయబడిన పెనాల్టీలు ఆపుచేయ వలసిన అవసరాన్ని గురించి తెలుపనందులకు."

140. తీర్మానమునకు చివర ఈ క్రింది సవరణలు చేర్చాలి :

గౌరవనీయులైన గవర్నరుగారు తమ ఉపన్యాసములో మంత్రివర్గము వారి అనుయాయులు దైనందిన సమస్యలలో కలుగజేసుకొని ప్రభుత్వ ఉద్యోగుల విద్యుక్త ధర్మములు నెరవేర్చకుండా పక్షపాతముతో వ్యవహరింపచేసే విషయాలను ఆపుచేసి పరిపాలన నిష్పాక్షికంగా నడుపవలసిన అవసరాన్ని గురించి తెలుపనందులకు విచారించు చున్నాము."

141. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"నెల్లూరు జిల్లా మెట్టతాలూకాలు ముఖ్యముగా దర్శి, పొదిలి, కనిగిరి తాలూ కాలలో గత సంవత్సరము అనావృష్టివల్ల పైర్లు పోయినప్పటికి ఇంతవరకు ఆ విషయము గాని, కరువు పనులు ప్రారంభించే విషయముగాని గవర్నరుగారి ఉపన్యాసములో ప్రస్తా వించనందుకు విచారము తెలుపుచున్నాము."

142. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

పొదిలి, దర్శి తాలూకాలలో గత రెండు మాసముల నుండి అగ్నిప్రమాదము నకు గురి అయిన వాగుమడుగు, గానుగపేట, కమవరము, దర్శి మొదలగు గ్రామము లలో పేద ప్రజలకు ఇంతవరకు అప్పులు ఇచ్చుటను గురించి గౌరవనీయ గవర్నరుగారు ప్రస్తావించనందుకు."

143. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

రాష్ట్రములో జీవితావసర వస్తువుల ధరలు విపరీతముగా పెరిగినప్పటికి ప్రభు త్వము చర్య తీసుకొనని విషయము గవర్నరుగారు ప్రస్తావించనందుకు."

144. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"రాష్ట్రములో జీవితావసర వస్తువుల ధరలు పెరిగినప్పటికి చిన్న ఉద్యోగుల జీతములు, పెరిగిన ధరల కనుగుణముగా పెంచుటను గురించి గౌరవనీయులైన గవ ర్నరుగారు ప్రస్తావించనందుకు."

13th August, 1958]

145. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కేంద్ర ప్రభుత్వము నాగార్జున సాగరు ప్రాజెక్టు రెండవ దశను రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చుటకు నిరాకరించినప్పటికి దాని ఆవశ్యకతనుగురించి గౌరవనీయులైన గవర్నరుగారు తమ ప్రసంగములో ప్రస్తావించనందుకు."

146. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"తుంగభద్ర ఎగువ కాలువ, కావలి కనుపూరు కాలువ, సోమశిల ప్రాజెక్టు పథకాలను కేంద్ర ప్రభుత్వము రెండవ ప్రణాళికలో చేర్చనందున దాని ప్రాముఖ్యతను గురించి గౌరవనీయులైన గవర్నరుగారు ప్రస్తావించనందుకు."

147. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"నెల్లూరు జిల్లాలో పొదిలి, కనిగిరి, దర్శి తాలూకాలలో దశాబ్దాలనుండి మూలబడియున్న దాదాపు నూరు చెరువులను పునరుద్ధరించి అధికాహారోత్పత్తికి తోడ్పడుటను గురించి గౌరవనీయులైన గవర్నరుగారు ప్రస్తావించలేదు."

The motions were negatived.

Mr. Speaker : The question is :

148. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"మూసీ ప్రాజెక్టు నిర్మాణం ప్రకటిత ప్లాను ప్రకారం పూర్తిగానందుకు రైతాంగానికి వాటిల్లుతున్న లక్షలాది విలువచేసే నష్టం విషయం ప్రస్తావించనందుకు."

149. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"పరిపాలనా విధానంలో ప్రబలియున్న అవినీతి, ఆశ్రిత పక్షపాతం విషయమై ప్రస్తావించనందుకు."

150. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"గ్రామాల్లో సాంఘిక సంక్షేమ కార్యక్రమాల్లో ప్రభుత్వం దారుణంగా విఫలమవుతున్నందుకు."

The motions were negetived.

Mr. Speaker : The question is :

151, తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"అయితే యీనాడు జీవితావసర వస్తువులకు ధరలు పెరగటం వలన గ్రామాలలో వ్యవసాయ కూలీలు, ఇతర కూలీలు అనేక బాధలకు గురి అవుచున్నారు. అందు కొరకు ప్రభుత్వము ఇంతవరకు కనీస వేతనాల చట్టాన్ని చేసి వేతనాలు, కూలి రేట్లు పెంచలేనందుకు విచారిస్తున్నాను."

13th August, 1958]

152. "తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి.

"అయితే గ్రామాలలోని జనానికి ఆరోగ్య వసతుల గురించి తాలూకా సెంటర్లలోనే ఆస్పటల్సు ఉన్నవి వాటిద్వారా అన్ని గ్రామాలకు వైద్య వసతులు అందక నానా రోగాలకు గురి అవుచున్న ప్రజలకు ప్రభుత్వము తాలూకాలోని కొన్ని పెద్ద గ్రామాలలో వైద్య సెంటర్లుపెట్టి సకాలములో ప్రజలకు వైద్యం అందించలేక పోయినందులకు విచారించు చున్నాను."

153. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి.

"అయితే నల్‌గొండ జిల్లాలో హరిజనులకు ఇండ్ల జాగాలను కావాలని పెట్టుకున్న దరఖాస్తులు గత 5, 6 సంవత్సరాలనుండి ఉన్నా వాటిని పరిశీలించి సకాలంలో ఇండ్ల స్థళాలు ఇవ్వలేనందునకు విచారించుచున్నాము."

154. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి.

"అయితే యీనాడు రాష్ట్రంలో పల్లె గ్రామాలలో వున్న అస్పృశ్యతా నివారణ కార్యక్రమం చట్టరీత్యా చర్యలు తీసుకొని దానిని నివారింపలేనందుకు విచారిస్తున్నాను"

155. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి:

"అయితే పల్లెలలోగాని, పట్టణాలలోగాని ఉచిత నిర్బంధ విద్యా విధానం, దానిలో వెనుకబడిన జాతులవారి పిల్లలకు కల్పించవలసిన సౌకర్యాలను సక్రమ పద్ధతిలో సకాలానికి కల్పించలేక పోయినందులకు విచారిస్తున్నాను."

156. తీర్మానమునకు యీ క్రింది సవరణలు చేర్చాలి:

కాని ఈ భూ సంస్కరణలను ప్రవేశ పెట్టడంలో ప్రభుత్వం సక్రమమైన విధానాన్ని అవలంబించ లేకపోయింది."

157. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి:

బంజరు భూముల పంపకముకోసం 25-7-58న ఒక జి. ఓ. ను విడుదలచేస్తూ తన అభివృద్ధి నిరోధక విధానాన్ని ప్రభుత్వం యింకా బలపర్చు చున్నది."

158. 1952, 1943, 1945, సంవత్సరాలలో జి. ఎమ్. ఎఫ్. స్కీము క్రింద సాగుచేయబడి ఇప్పటికి సాగుచేయబడుతూవున్న అభ్యంతరములేని బోరంబోకు భూములకు పట్టాలు ఇవ్వకుండా సాగుదార్లను అనేక బాధలకు గురిచేస్తూవుంది."

159. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి:

"కమిటీల నిర్మాణంలోను-ఉద్యోగుల నియామకం విషయంలోను ప్రభుత్వము పక్షపాత వైఖరిని అవలంబిస్తూవుంది."

13th August, 1958]

160. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"రోజు రోజుకు ప్రభుత్వ ఉద్యోగులలో అధికమవుతూవున్న లంచగొండి తనాన్ని అరికట్టడానికి ఏ మాత్రము శ్రద్ధవహించడంలేదు."

161. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి:

"జీవన ప్రమాణం పెరుగుదలను బట్టి ఉద్యోగుల జీతాలను పెంచే విధానాన్ని ప్రభుత్వం అవలంబించలేదు."

162. తీర్మానమునకు చివర యీక్రింది సవరణలు చేర్చాలి ·

"సమానమైన పనిచేసేవారికి సమానమైన కూలిగాని, జీతాలుగాని ఇచ్చే విధానాన్ని యీ ప్రభుత్వము అవలంబించలేదు."

163. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి ·

"కేంద్ర ప్రభుత్వవేతనాల చట్టాన్ని అనుసరించి ఆంధ్ర ప్రభుత్వం 1953 లో వ్యవసాయ కూలీలకు నిర్ణయించిన 1-8-0 కనీస వేతనాన్ని యింతవరకు ఆంధ్రలో గాని, తెలంగాణాలోగాని అమలు జరపడంలోను-కనీసం, ముందు ఏట్లా ప్రాంతాలలో నయినా అమలు జరపడంలోను ఈ ప్రభుత్వం ఇంతవరకు ఏమాత్రమైన శ్రద్ధ వహించ లేదు."

164. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిపోయినప్పటికి, జనాభాలో ఈ ఆహార ధాన్యాలను కొనుక్కొని తినే సామాన్య ప్రజలు అత్యధిక సంఖ్యలో ఉన్నప్పటికి, యింకా ధరలు పెరిగితేనేగాని రైతులకు గిట్టుబాటుకాదు అనే పరజాలాన్ని ఉపయోగించి ఈ ప్రభుత్వం భూస్వాములకు మేలు చేసే విధానాన్ని అవలంబిస్తూ వుంది."

165. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"ప్రతి సంవత్సరం ఆంధ్ర ప్రదేశ్‌లో కరువుకు గురయ్యే ప్రాంతాలను ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకుని సకాలములో అటువంటి ప్రాంతాల్లో కరువుకు గురయ్యే ప్రజలను రక్షించడానికి ఒక నిర్దిష్టమైన విధానాన్ని ఈ ప్రభుత్వము అవలంబించలేదు."

166. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"ప్రతి సంవత్సరం గోదావరి వరదలవల్ల నష్టపోతూవున్న ఏనుగుపల్లి-వై.కొత్తపల్లి (కొత్తపేటతాలూక) మొదలైన గ్రామాలను రాజోలు తాలూకా మొగటపల్లి-గోగునమఠం-మొదలైన గ్రామాలను రక్షించడానికి వైంతేయం నదికి ఇరుప్రక్కల ఏటిగట్టు పొడిగించే చర్య తీసుకోలేదు."

167. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"గోదావరి-కృష్ణా లంక భూములను సాగుచేసే లేబర్ సొసైటీ పట్లు-3 సంవ

13th August, 1958]

త్సరముల నగటు రేటులు తగ్గించడానికి బదులు-దీనిపై 100 కి 40 రూపాయలు అదనంగా చెల్లించాలనే ఆర్డరును సొసైటీలు అత్యధిక భాగం అంగీకరించకపోయినా - ప్రభుత్వం యీ ఆర్డరును రద్దుచేయలేదు."

168. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి:

"వేలానికి పెట్టబడే లంకల్లో వ్యాపార పంటలు పండించుకోడానికి అవకాశమ ఇచ్చి లేబరు సొసైటీలకు (లీజు)కు ఇచ్చే లంకల్లో అటువంటి అవకాశాన్ని ఇవ్వకుండా పెనాల్టీలను విధించే విధానాన్ని అవలంబిస్తూ వుంది."

169. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి:

"లంకభూముల్లో 3వ వంతును పశువుల మేతకొరకు మినహాయించి వేలానికి పెడుతూ వుంది. వేలం పాడుకుంటూవున్న భూస్వాములు ఈ 3వ వంతులో పశువుల మేతకుంచకుండా పంటలు పండించుకుంటూన్నట్టు ప్రభుత్వ దృష్టికి అనేకసార్లు రుజువులు వచ్చినప్పటికి 3వ వంతును పాటకు పెట్టాలనే ఆర్డరును రద్దుచేసి ఆ 3 వంతులు కూడ సొసైటీలకు ఇవ్వడానికి ప్రభుత్వం ఇంతవరకు పూనుకోలేదు"

170. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి:

"ఆంధ్రలో ఎఫ్.ఎల్.సి. మొదలైన లేబర్ సొసైటీలు చాలకాలంగా ప్రభుత్వంచే లీజుకు ఇవ్వబడుతూవున్న ముఖ్యంగా పోరంబోకు భూములను - బంజరు భూములను సాగుచేస్తూ ఉన్నాయి. కాని ప్రభుత్వము ఇంతవరకు వాటికి పట్టాలు ఇవ్వలేకపోయింది."

171. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి:

"తూర్పు గోదావరి జిల్లా రాజోలు తాలూకాలో అంతర్వేదికసబ, శంకర గుప్తం ఎఫ్.ఎల్.సి. సొసైటీలకు 1942 లో ప్రభుత్వము లీజుకు ఇచ్చిన బంజరు భూములను తిరిగి రాజకీయ బాధితులకు యివ్వాలని ప్రభుత్వము చేస్తూన్న ప్రయత్నాన్ని విరమించుకుని ఆ సొసైటీలకు ఇంతవరకు పట్టాలు ఇవ్వలేకపోయింది."

172. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి:

"తూర్పు గోదావరి జిల్లా రాజోలు తాలూకా కేశవదాసుపాలెం ఎఫ్.ఎల్.సి. సొసైటీ ప్రభుత్వంచే లీజుకు ఇవ్వబడిన బంజరు భూమిలో తాటిచెట్లు, కొబ్బరిచెట్లు పెంచుకుంటే ప్రభుత్వము 1956 లో యీ చెట్లకు సుమారు 1400 రూపాయలు అన్యాయంగా పన్ను వసూలుచేసి - ఆ మొత్తాన్ని తిరిగి......

173. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి:

"1956-57 లో తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట తాలూకా నరేంద్రపురం హరిజనులు 1942 నుండి సాగుచేస్తూవున్న 80 ఎకరాల పోరంబోకు సాగుపై గ్రామాధికార్లు సెంటుకు రూ. 1-0-0 చొప్పున పెనాల్టీ వసూలుచేసి జమాబంది తేదీని సాగు

దార్లకు తెలియజేయనందుకు గ్రామాధికార్లపై చేసిన ఫిర్యాదును యింతవరకు ప్రభుత్వం విచారణ జరుపలేదు."

174. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి:

"హరిజనుల ఇండ్ల స్థలాలకుగాను వచ్చిన పిటీషన్లను అంచనావేసి ప్రతి సంవత్సరం తగిన మొత్తాన్ని కేటాయించక, సంవత్సరాల తరబడి ఇండ్లు లేనివారు అనేక బాధలకు గురవుతూన్నా ప్రభుత్వము చూస్తూ ఊరుకుంటున్నందుకు."

175. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి:

"20 సంవత్సరాల కాలమున వాయిదాలలో ఇండ్ల స్థలాల ఖరీదును తీర్చుకుంటామనే వ్యవసాయ కూలీలకు ఇండ్ల స్థలాలను కొనిపెట్టడానికి ఒక ప్రత్యేక మొత్తాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వము పూనుకోలేదు."

176. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి:

"ప్రభుత్వము ఇండ్ల స్థలాలను గ్రాంటు చేయడములో వరద ప్రాంతాల ప్రజలకు యిచ్చిన మొదటి ప్రాముఖ్యత తరువాత - రైతు భూములలోను - భూస్వాముల భూములలోను ఉంటూ అనేక కష్టాలకు గురవుతూవున్న వ్యవసాయ కూలీలకు రెండవ ప్రాముఖ్యత (సెకండ్ ప్రయారిటీ) ఇచ్చుటకు ప్రభుత్వము పూనుకోలేదు."

177. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి:

"ఇండ్ల స్థలాలు గ్రాంటు చేయబడిన తరువాత ఇండ్లు కట్టుకోలేని వ్యవసాయ కూలీలకు ప్రభుత్వము 20 సంవత్సరములలో వాయిదాలలో తీర్చుకోడానికి రూ. 250 లకు తక్కువ కాకుండా అప్పు ఇచ్చే పద్ధతిని ప్రభుత్వము అవలంబించలేకపోయింది."

178. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి:

"హరిజన పాఠశాలల్లో మధ్యాహ్నం కంట్రాక్టరుచే పెట్టబడుతూవున్న (మిడ్డే మీల్స్) భోజనాలను ఆంధ్ర ప్రభుత్వము రద్దుచేసి అ. 0-2-6 లను తల్లిదండ్రులకు ఇచ్చే పద్ధతిని ఏర్పాటుచేస్తే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తిరిగి పిల్లల పొట్టకొట్టే కంట్రాక్టర్లకు అవకాశమిచ్చింది."

179. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి:

"1952 నుండి హరిజన, హరిజనేతర హాస్టల్సును ప్రభుత్వమే తీసుకుని నడపాలని తీవ్రమైన ఆందోళన జరుగుతూ వున్నప్పటికి సగానికి పైగా డబ్బు కాజేస్తూవున్న ప్రయివేటు మేనేజర్ల క్రిందనే ఉంచి చూస్తూ వూరుకుంటూంది."

180. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి:

"తూర్పు గోదావరి జిల్లా రాజోలు, అమలాపురం జనరల్ ఆస్పత్రిలో మంచాల సంఖ్యను ఎక్కువ చేయడంలోను - అమలాపురం ఆస్పత్రిలో ఆపరేషన్

థియేటరును నిర్మించిన తరువాత "ఎక్స్-రే" థియేటరును నిర్మించడములోను ప్రభుత్వము ఏమాత్రము శ్రద్ధవహించలేదు."

181. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"అయితే ప్రభుత్వం తెలంగాణా అంతటా గీత సహకార సంఘాలు నెలకొల్పుటలో విఫలతజెంది ముస్తాజమ అనుకూల పద్ధతిని అవలంబిస్తున్నందుకు విచారాన్ని తెలుపుతున్నాను."

182. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని, ముస్తాజమ విధానాన్ని రద్దుచేయుటకై గ్రూపు పద్ధతిని రద్దుచేయక, ఒక నిర్ణీత శిస్తు విధానం అవలంబించకపోవటంవల్ల విచారాన్ని తెలుపుతున్నాను."

183. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని, నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట, నకిరెకల్లు, నారాయణపురం, చిట్యాకరు తాటికల్లు గీత సహకార సంఘాలు 1956లో రిజిస్టర్ చేయబడినప్పటికి మామిలాలు అప్పగించకపోయినందుకు విచారాన్ని తెలుపుతున్నాను."

184. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని, ఆబ్కారి బకాయిలంటూ ప్రకటించి లక్షాధిపతులైన ముస్తాజరులను మాత్రమే కాపాడి పేద గీత కార్మికులను నిర్లక్ష్యం చేస్తూ ఆస్తులు జప్తులుచేయు . . నాన్ని మార్చుకోనందుకు విచారాన్ని తెలుపుతున్నాను."

185. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని, హరిజన, కాస్మాపాలిటన్, వెనుకబడ్డ జాతుల విద్యార్థి వసతి గృహాలకి ఇవ్వాల్సిన డబ్బు నెలలు గడిచినప్పటికి ఇవ్వకపోవటం, విద్యార్థి ఒక్కింటికి 15 రూపాయలు మాత్రమే భోజన, మొదలగు ఖర్చులకై ఇవ్వటంవల్ల అర్థాకలికి గురిచేయటం జరుగుతుంది. గాన, విచారాన్ని తెలుపుతున్నాను."

186. తీర్మానమునకు చివర యీ క్రింది వివరణలు చేర్చాలి :

కాని, కాస్మాపాలిటన్, మొగల్‌పుర హాస్టల్సును తెరచుటలో యథారీతిని కాకుండా నెలలుగ ఆలస్యం చేయటంద్వారా విద్యార్థులను వీధులపాలు - జేసినందుకు విరాచాన్ని తెలుపుతున్నాను."

187. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని, నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ హాస్టల్సు తెరచుటకుగాను జిల్లా శాసన సభ్యుల విజ్ఞప్తిని అంగీకరించి, నేటికి అమలులో పెట్టకపోయినందుకు విచారాన్ని తెలుపుతున్నాను."

13th August, 1958]

188. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వేసిన ట్రస్టు కమిటీలు వెనుకబడ్డ జాతుల హాస్టల్సు నడుపుటలో అవకతవకలు చేసి డబ్బు లెక్కలు చూపకుండా కాజేస్తున్న కేసులు విచారించుటకు పూనుకొనుటకు పెద్దపడని ప్రభుత్వ విధానముపై విచారాన్ని తెలుపుతున్నాను."

189. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని, జిల్లా కేంద్రమైన నల్లగొండ, ఇతర తాలూకా కేంద్రాల్లో బస్సు ప్రయాణీకుల విశ్రాంతికి, ఎండ వానల రక్షణకై షెల్టర్సు నిర్మించుటలో అశ్రద్ధ చూపుతున్నందుకు విచారాన్ని తెలుపుతున్నాను."

190. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని, ఆంధ్రలోని బస్సు రేట్సు లెవెల్లో తెలంగాణాలోని బస్సు రేట్సు తగ్గిస్తామని ఇప్పటికి అమల్లో పెట్టక పోయినందుకు విచారాన్ని తెలుపుతున్నాను"

191. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని, తెలంగాణా జిల్లాలలో బస్సుల సంఖ్యను పెంచక ప్రయాణీకుల రవాణా ఏర్పాట్లను నిర్లక్ష్యం చేస్తున్నందుకు విచారాన్ని తెలుపుతున్నాను."

192. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని, గవర్నమెంటు ఎంప్లాయీస్, ప్రైవేటు వర్కర్సు, మునిసిపల్ వర్కర్సు, విద్యుచ్ఛక్తి వగైరా కార్మికుల కనీస కోర్కెలను అంగీకరించక ఆగష్టు 27వ తేదీ సమ్మెకు దోహదమిచ్చు ప్రభుత్వ విధానంపై విచారాన్ని తెలుపుతున్నాను."

193. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని, మాచ్ఖండ్ విద్యుచ్ఛక్తిని జగ్గయ్యపేట మీదుగా నకిరెకల్లు నుండి నల్లగొండ, నార్కట్పల్లి నుండి హైదరాబాదుకు అవిస్తృతపరచుటలో, వ్యవసాయ అవసరాన్ని తీర్చుటలో విఫలత చెందినందుకు విచారాన్ని తెలుపుతున్నాను."

194. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని, మేళ్లమ్మ చెరువు (దేవరకొండ) దోరెపల్లి చెరువు (నల్లగొండ) మామిడ్యాల ఆనకట్ట (నల్లగొండ) మొదలగు మధ్యధికపు ఆనకట్టల నిర్మాణాలు ప్రభుత్వం ఆరంభించకపోవుటపై విచారాన్ని తెలుపుతున్నాను."

195. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని, మూసీ ప్రాజెక్టు నిర్మాణంలో కాంట్రాక్టర్సు కార్మికుల వేతనాలు ఎగేయటం తక్కువ కూలి ఇవ్వటం వల్ల కార్మికులు తగ్గి నిర్మాణానికి ఆటంకం జరుగుతున్నప్పటికి ప్రభుత్వం జోక్యం కల్పించుకోనకపోతున్నందుకు విచారాన్ని తెలుపుతున్నాను."

196. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి.

"బ్లాకు నామినేషన్సు, పంచాయతి సమితుల నామినేషన్సు సందర్భాన ప్రతి పక్షాల నిర్లక్ష్యం చేయు పాలిసీపై విచారాన్ని తెలుపుతున్నాను."

197. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని, తెలంగాణా ప్రాంతంలోని ప్రాథమిక పాఠశాలలకు ప్రభుత్వ భవనాలు నిర్మించక పశువుల దొడ్లలో, కూలిపోతూవున్న కిరాయి ఇండ్లలో విద్యార్థులను పెట్టుతున్నందుకు విచారాన్ని తెలుపుతున్నాను."

198. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని, తెలంగాణాలోని హైస్కూల్, మల్టి పర్పస్ హైస్కూల్కు కావాల్సిన సంఖ్యలో అధ్యాపకుల నియామకం జరుపకపోవటం, టెక్నికల్ పాఠాలకై శిక్షణ పొందిన అధ్యాపకుల పంపకపోవటంవల్ల ఏర్పడిన సమస్యల పరిష్కరించ పూనుకోనందుకు విచారాన్ని తెలుపుతున్నాను."

199. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"నల్లగొండ, సూర్యాపేట హైస్కూళ్ల విద్యార్థుల పరీక్షా ఫలితాలు పడిపోవటానికి గల కారణాలు పరిశీలించి పరిష్కరించ పూనుకోక పోవటం గూర్చి విచారాన్ని తెలుపుతున్నాము.

200. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవ దశను కేంద్ర ప్రభుత్వము గుర్తించక పోవటము, ఇంతవరకు విద్యుచ్ఛక్తి పథకాలను, దానికి సంబంధించినవి ఆమోదించక పోవటమును గురించి ప్రస్తావించనందుకు విచారాన్ని తెలియజేస్తున్నాను."

201. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"నెల్లూరు జిల్లా మెట్ట తాలూకాలకు త్వరగా విద్యుచ్ఛక్తిని సప్లయి చేయని విషయమును గూర్చి ప్రస్తావించనందుకు విచారిస్తున్నాము,"

202. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి .

"తుంగభద్ర హైలెవెల్ ఛానలు నిర్మాణ విషయములో జరుగుతున్న తీవ్రమైన నిర్లక్ష్యతను, జాప్యాన్ని గూర్చి ప్రస్తావించనందుకు విచారాన్ని తెలియజేస్తున్నాను."

203. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"నెల్లూరుజిల్లా మెట్ట తాలూకాల్లోనున్న కరువు పరిస్థితులను ప్రస్తావించక పోవటానికి విచారాన్ని తెలియజేస్తున్నాను"

204. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"కాని, హరిజనులకు నివేశన స్థలములను మంజూరుచేయుట, బంజరు భూముల

13th August, 1958]

పంపిణి చేయుట, విద్యాభివృద్ధి, ఆరోగ్య విద్యా సౌకర్యములు కల్పించుట చేయలేక పోయినందుకు ప్రభుత్వ అసమర్థత శోచనీయముగా ఉన్నది."

The motions were negatived.

Mr. Speaker : The question is :

205. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"జిల్లా ప్లానింగు కమిటీల, డెవలప్ మెంటు బ్లాకుల సలహా సంఘాలలోనికి అనధికారుల తీసుకొనుట గురించి, ఇతర విషయముల గురించి ప్రభుత్వం పూర్తిగా పక్షపాతంగా, పాలకవర్గ పార్టీ కోర్కెల అనుసరించి మాత్రమే పనిచేస్తున్నదని, ప్రతిపక్షాలనేమాత్రం ఖాతరు చేయటంలేదని గత అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వ దృష్టికి తేబడింది. అటు తర్వాతగూడ పై విషయాల గురించి అదే పద్ధతి కొనసాగించ బడుచున్నది. ప్రజల సమస్యల పరిష్కారం విషయంలో, ఆయా సమస్యల న్యాయా న్యాయ దృష్టితో కాక అధికార పార్టీవారి అవసరాలే గణనంలోకి తీసుకోబడుచున్నవి. ఇట్టి దృష్టితో వ్యవహరించని ఉద్యోగుల ట్రాన్సుఫరు చేయటం, పాలకవర్గ పార్టీ, స్థానిక కాంగ్రెసు నాయకుల కనుకూలంగా పనిచేసే వారినే ప్రత్యేకంగా నియమించటం జరుగుచున్నది. ఇట్టి వారిపై ప్రజలుచేసే కంప్లయింట్సును విచారించి, చర్యలను ప్రభుత్వం తీసుకొనుట లేదు."

ప్రభుత్వపు ఈ విధానంవల్ల అడ్మినిస్ట్రేషన్ మొత్తంమీద పాలకవర్గ పార్టీ అనుయాయుల కోర్కెల, అవసరాల దృష్టితోనే ప్రధానంగా నడుపబడుతూ ప్రజల సమస్యల న్యాయంగా పరిష్కరించక, వారిలో తీవ్ర అసంతృప్తిని, భయాందోళనకు కారణం అగుచున్నది.

ఇట్టి ముఖ్య విషయాలను గురించి గవర్నరుగారు ప్రసంగించనందులకు విచారిస్తు న్నాము.

The motion was negatived.

Sri S. V. K. Prasad: I demand a division, Sir.

The House divided. Ayes: 48; Noes: 106. The motion was negatived.

Mr. Speaker: The question is:

206. తీర్మానమునకు చివర ఈ క్రింది సవరణలు చేర్చాలి :

"షెడ్యూల్డు కాస్టు సంక్షేమం గురించి, ముఖ్యంగా వారికి ఇండ్ల వసతి, బంజరు, లావని భూముల పంపకం మొదలైన సమస్యల గురించిన ప్రభుత్వ పథకాలు ఏ మాత్రం సక్రమంగా అమలు జరుగుటలేదని అసెంబ్లీలో తెల్పబడినా, ఇప్పటివరకు ఈ విధానంలో ఎట్టి మార్పు రాకపోవటం గురించి, ముఖ్యంగా హరిజనులకు ఇండ్ల వసతి కల్పించుటలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్న విషయం గురించి, రెవెన్యూ మంత్రిగారు శాసన

సభలో చేసిన వాగ్దానాలకు విరుద్ధంగా బంజరు, లావనీ భూములను గురించి కొత్తగా ప్రకటించిన రూల్సు ఇప్పుడున్న కొన్ని హక్కులనుగూడ రద్దుచేస్తూ, పేద ప్రజల బేదఖలీకి దారితీసే విధంగా ఉన్న విషయాన్ని గురించి ప్రస్తావించనందులకు విచారిస్తున్నాము."

207. తీర్మానమునకు చివర ఈ క్రింది సవరణలు చేర్చాలి:

"ఆంధ్ర ప్రదేశ్‌లో టెక్నికల్ విద్యా సౌకర్యాలు అభివృద్ధి చేయుటకు, ముఖ్యంగా ఈ విషయంలో మరీ వెనుకబడి ఉన్న తెలంగాణాలో టెక్నికల్ విద్యా వసతులు త్వరగా అభివృద్ధిచేసేందులకు అవసరమైన ఇంజినీరింగు, మెడికలు కాలేజీలను ఈ సంవత్సరమే ప్రారంభించు అవసరాన్ని గురించి ప్రస్తావించనందులకు విచారాన్ని తెలియచేస్తున్నాను."

208. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి:

జనగామ తాలూకా కడవెండి గ్రామంలో అదనంగా ఉన్న బంచరాయిని 1952కి పూర్వం నుంచి కాస్తు (సాగు) చేస్తున్నవారికి పట్టాలివ్వమని ఆ భూమిలేని రైతులు ఎన్ని దరఖాస్తులు పెట్టుకున్నా, ఆ తాలూకా కాంగ్రెసు నాయకునికి ఇది గిట్టనందున ఆయన పెట్టు అభ్యంతరాలననుసరించి ఇంతవరకు యీ సమస్యను తేల్చలేదు. రైతులు వేయు పంటలను ప్రతి సంవత్సరము మేపించటం జరుగుచున్నది. అధికోత్పత్తికి నష్టాన్ని కలిగించు ఇట్టి సమస్యను ప్రస్తావించనందులకు విచారాన్ని తెలియచేస్తున్నాను."

209. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి:

జనగామ తాలూకాలో అశ్వారావుపల్లి గ్రామంలో హరిజన కాలనీ నిర్మాణంలో జిల్లా సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసరు, తన బంధువులను, అన్నదమ్ములను దీని నిర్మాణంలో ప్రత్యేకస్థానం కల్గించుటద్వారా, ఇతర విధంగా ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తాడని ఆ గ్రామ ప్రజల దరఖాస్తుల నింతవరకు సక్రమంగా విచారించక, పాలక పార్టీ కోరినట్లు ప్రవర్తిస్తున్న ప్రభుత్వ విధానాన్ని గురించి ప్రస్తావించనందులకు విచారిస్తున్నాను."

210. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి:

"వరంగల్లు తాలూకా, ఆత్మకూరు గ్రామంలో హరిజనుల కాస్తు చేయమని ఇచ్చిన పనికిరాని పోరంబోకు భూమికి బదులు, ఆగ్రామ రైతాంగపు పశువులకు అవసరంలేని, సేద్యయోగ్యమైన గైరాన్ భూమికి దరఖాస్తు పెట్టి కాస్తుచేస్తున్న హరిజన పేదరైతుల పంటలను నాశనం చేయుటకై స్థానిక కాంగ్రెసు నాయకులు చేసిన ప్రయత్నములను అరికట్టుటకు ప్రభుత్వం సక్రమచర్యలు తీసుకోక పోవటమే కాక హరిజన, రైతులపై దాడిచేసి వారిని తీవ్రంగా గాయపరచిన స్థానిక కాంగ్రెసు నాయకునిపై తగినచర్య తీసుకోకపోవటంవల్ల అధికోత్పత్తికి నష్టం కలుగుటయే గాక ఆ గ్రామ ప్రజలలో కల్గిన భయాందోళన గురించి ప్రస్తావించనందులకు విచారిస్తున్నాము."

13th August, 1958]

211. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"నెల్లికుదురు(మహబూబాబాద్ తాలూకా), పోచంపల్లి (జనగామ తాలూకా) గ్రామ హరిజనులు ఇండ్ల స్థలంకోసం దరఖాస్తులు పెట్టి 8 సంవత్సరములు అయినా, ఇంతవరకు యీ విషయంలో ఎట్టి పరిష్కారము చేయకపోవుటవల్ల హరిజనులలో ఏర్పడిన అసంతృప్తి పరిస్థితుల గురించి ప్రస్తావించనందులకు విచారిస్తున్నాను."

212. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"మహబూబాబాద్ తాలూకా మేతరాజుపల్లి గ్రామంలో లంబాడీ రైతులు తమ తాతముత్తాతల కాలంనుండి కాస్తుచేస్తూ, రక్షిత కవులుదారీ ఫారంలను కలిగి యున్నా, వారిని బేదఖలు చేయుటకై తుపాకులు, ఈటెప్, బర్సెలతో మాకేడు దేశ ముఖు, నాయని కృష్ణారెడ్డి యీ లంబాడీరైతులపై దాడిచేసి, ఒక రేయి విరగగొట్టశం, ఇంకా కొందర్ని గాయపరచినా, పోలీసు అధికారులు సక్రమమైన చర్య తీసుకోక పోవటంచే, ఆ ప్రాంత ప్రజల్లో కలిగిన భయాందోళనల పరిస్థితులను గురించి ప్రస్తావించ నందులకు విచారిస్తున్నాను."

213. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి :

"వరంగల్లు జిల్లాలో ఏర్పరచిన మల్టీ పర్పస్ ట్రైబల్ బ్లాక్ అడ్వయిజరీ కమిటీని, ములుగు పోస్టు ఇంటెన్సివ్ బ్లాక్ అడ్వయిజరీ కమిటీని, వర్గాల, పరిశెం ఎన్. ఇ. ఎస్. బ్లాక్ అడ్వయిజరీ కమిటీలు దాదాపు పూర్తిగా పాలక పార్టీవారితో నింపుటచే ప్రజలకు కల్గుచున్న కష్టనష్టాలను గురించి ప్రస్తావించనందులకు విచారిస్తు న్నాము."

214. తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి :

"మహబూబాబాద్ తాలూకా (వరంగల్లు జిల్లా)లో, ఆ తాలూకాకు చెందిన కాంగ్రెసు పెద్ద నాయకునికి అనుకూలంగా ఉండే ఉద్యోగులను (పోలీసు రెవిన్యూ డెవలప్‌మెంట్) మాత్రమే పోస్టు చేయటం వీరిలో ఎవరైనా వారి ఆగ్రహానికి గురి అయినచో తక్షణం ట్రాన్స్ఫరు కావించబడటం జరుగుచున్నందున, ఆ తాలూకాకు చెందిన పై శాఖల ఉద్యోగులు పై కాంగ్రెసు నాయకుని అనుచరులను బడా భూస్వా ముల ప్రజావ్యతిరేక చర్యల గురించి తగుచర్యలు తీసుకోక పోవటంవల్ల, ఆ తాలూకా ప్రజల్లో ఇంతవరకు కల్గిన, ఇప్పుడు ఉన్న భయాందోళనల పరిస్థితులను గురించి ప్రస్తా వించనందులకు విచారిస్తున్నాము."

215. తీర్మానమునకు చివర ఈ క్రింది సవరణలు చేర్చాలి :

"ఐనోలు దేవాలయ కమిటీ సభ్యుడు, ఆ దేవస్థానపు ధనాన్ని వేలకొలది దుర్వినియోగం చేసినా వారిపై వచ్చిన కంప్లయింట్సును సంవత్సరముల తరబడి విచా రించక మూలపెట్టబడి ఉన్నది. ఈ కమిటీ సభ్యులు జిల్లా కాంగ్రెసు నాయకుల ప్రాబల్యంతో తమ అక్రమాలను బయటికి రాకుండా చేస్తూ, విచారణ జరుపకుండా

చేయగల్గుచున్నారు. ప్రజోపయోగమునకు దేవస్థానపు ధనము ఇట్టి దుర్వినియోగాన్ని గురించి ప్రస్తావించనందులకు విచారాన్ని తెలుపుచున్నాము."

216. తీర్మానమునకు చివర యీ క్రింది సవరణలు చేర్చాలి:

"అధికాహారోత్పత్తికి అవసరమగు చలివాగు ప్రాజెక్టును (వరంగల్లు జిల్లా) ప్రారంభించకపోవుటచే ఆ ప్రాంతపు జిల్లా పరిస్థితులగురించి ప్రస్తావించనందులకు విచారిస్తున్నాము."

The motions were negatived.

Mr. Speaker: The question is:

That an Address be presented to the Governor as follows:

"That the Members of the Andhra Pradesh Legislative Assembly assembled in this Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to both the Houses of the Legislature assembled together on the 9th August, 1958."

The motion was adopted.

Mr. Speaker: Now we shall adjourn till 8-30 a.m. tomorrow.

(The House then adjourned till Half Past Eight of the Clock on Thursday, the 14th August, 1958.)